సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 321
SUNDAY Special | ఆదివారం | 11-2-2024
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'

ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25%

2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్ ఖాతాల్లో ఉన్న డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీ రేటు చెల్లించాలని ఈపీఎఫ్‌వో నిర్ణయించింది. ఈపీఎఫ్ చందాదార్లకు 2020-21 తర్వాత ఇదే అత్యధిక వడ్డీ రేటు కావడం గమనార్హం. - 6లో

ఎన్నికలకు ముందే సీఏఏ



పాక్, బంగ్లాదేశ్, అఫ్గాన్ నుంచి 2014కు ముందు వలస వచ్చిన ముస్లిమేతర మైనారిటీలకు పౌరసత్వం కల్పించేందుకు ఉద్దేశించిన పౌరసత్వ (సవరణ) చట్టాన్ని ఎన్నికలకు ముందే అమల్లోకి తెస్తామని అమిత్ షా చెప్పారు. - 6లో

తరాల నిరీక్షణకు తెర



17వ లోక్‌సభలో కీలక నిర్ణయాలు: మోదీ

- బలమైన భారత్‌కు పునాదులు వేశాం
- ఆర్టికల్ 370 రద్దు, మహిళా బిల్లు ప్రస్తావన
- ఐదేళ్లలో 'రిఫార్మ్, పెర్ఫామ్, ట్రాన్స్‌ఫార్మ్'
- రానున్న ఎన్నికలు దేశ ప్రజాస్వామ్య ఘనతను పెంచుతాయి
- బడ్జెట్ సెషన్ చివరి రోజు తుది ప్రసంగం

➤ పలు కీలకాంశాలపై దశాబ్దాల నిరీక్షణకు 17వ లోక్‌సభ తెర దించిందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతించారు. ఆర్టికల్ 370 రద్దు చేయడంతోపాటు చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఈ సభలోనే ఆమోదం లభించిందని గుర్తు చేశారు. ''ఈ ఐదేళ్లూ రిఫార్మ్ (సంస్కరణలు), పెర్ఫామ్ (పనితీరు), ట్రాన్స్‌ఫార్మ్ (మార్పు) కాలంగా సాగాయి. దేశమంతటికీ ఒకే రాజ్యాంగం ఉండాలన్న ప్రజల కలను నిజం చేశాం. మరెన్నో సవాళ్లను దీటుగా ఎదుర్కొని అధిగమించాం. దేశానికి సరైన దిశానిర్దేశం చేశాం. ఫలితంగా భారీ మార్పుల దిశగా అమిత వేగంతో భారత్ దూసుకుపోతోంది. ఈ ప్రయాణంలో సభ్యులంతా భాగస్వాములయ్యారు'' అంటూ కొనియాడారు. ఈ ఐదేళ్లలో పలు కీలక సంస్కరణలతో బలోపేతమైన భారత్‌కు పునాదులు వేశామని పేర్కొన్నారు. - 6లో



పాక్‌లో సంకీర్ణం..!



చేతులు కలుపుతున్న నవాజ్, బిలావల్

- పాకిస్తాన్‌లో మరోసారి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ జైలుపాలవడమే గాక పాకిస్తాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ ఎన్నికల గుర్తూ రద్దవడంతో స్వతంత్రులుగా బరిలోకి దిగిన ఆయన మద్దతుదారులు 100 స్థానాల్లో నెగ్గి ప్రబల శక్తిగా ఆవిర్భవించారు. అయితే 73 సీట్లు సాధించిన మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సారథ్యంలోని పీఎంఎల్ (ఎన్), 54 సీట్లొచ్చిన బిలావల్ భుట్టోకు చెందిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ మరోసారి చేతులు కలిపాయి. ప్రభుత్వ ఏర్పాటుకు 133 సీట్లు అవసరం కాగా ఆ రెండింటికి కలిపి 127 స్థానాలున్నాయి. నవాజ్ ప్రయత్నాలు ఫలిస్తే నాలుగోసారి పాక్ ప్రధాని అవుతారు. - 6లో

NECC | Venco Chicken
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate	Ex Farm Live Bird	Dressed with Skin
₹ 72	122 kg	209 kg
	Retail Live Bird	Skin Less
	144 kg	238 kg

Issued in the interest of consumers

రామ రాజ్యమా.. రాక్షస రాజ్యమా..?



- ఎవరి పాలన కావాలో ప్రజలే తేల్చుకోవాలి.. - 5లో
- ప్రజాహిత యాత్రలో బండి



ఆరుకు.. ఊరుకు

ఆరు గ్యారంటీలకు రూ.53 వేల కోట్లు.. గ్రామీణాభివృద్ధికి రూ.40,080 కోట్లు

రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

బడ్జెట్‌లో కొన్ని కీలక అంశాలివీ..

➤ ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్
➤ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో రెండు ఎంబీఏ కాలేజీలు
➤ ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ గృహాలు
➤ త్వరలో ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనం
➤ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే సిలిండర్‌పై త్వరలో మార్గదర్శకాలు
➤ మూసీ ప్రక్షాళనకు రూ.1,000 కోట్లు
➤ కాంగ్రెస్ చేపట్టిన ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం

- కాంగ్రెస్ సర్కారు తొలి పద్దులో మూడోవంతు గ్యారంటీలు, గ్రామాలకు
- గణనీయంగా తగ్గిన రెవెన్యూ రాబడుల అంచనా
- వ్యవసాయ శాఖకు భారీగా తగ్గిన కేటాయింపులు
- గృహ నిర్మాణ శాఖ అడిగిన మొత్తంలో.. ఇచ్చింది మూడో వంతే..
- గత ఏడాదితో పోలిస్తే అప్పుల అంచనాలు ఏకంగా 50 శాతం పెంపు
- అప్పుల ద్వారా సమీకరించేది రూ.68,585 కోట్లు.. ఇది మొత్తం బడ్జెట్‌లో నాలుగో వంతు!.. పాత అప్పుల వాయిదాలు, వడ్డీల చెల్లింపు కోసం బడ్జెట్‌లో 12 శాతం వ్యయం
- సొంత పన్ను ఆదాయంపై ఆశలు.. అదనంగా రూ.7 వేల కోట్లు వస్తాయని అంచనా.. పూర్తిస్థాయి బడ్జెట్‌లో మొత్తం వ్యయం, శాఖల కేటాయింపులు మారే అవకాశం
- అసెంబ్లీలో భట్టి, మండలిలో శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రసంగం - వివరాలు 2,3,5,10లో

ప్రభుత్వం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి..



అప్పులు, మిత్తీలతో తీవ్ర భారం

ఇన్నాళ్లూ తెలంగాణను అబద్ధాలకు పర్యాయపదంగా మార్చారు. ఆ అబద్ధాలు వినడం అలవాటైన వారికి మా బడ్జెట్ కొత్తగా అనిపించవచ్చు. అప్పులు చేసిన రైతులు మిత్తీలు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నట్టుగా.. ఇరిగేషన్ శాఖ అప్పులు, మిత్తీలతో ప్రభుత్వం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉంది.

- సీఎం రేవంత్ రెడ్డి

నూరు రోజుల్లో 'ఆరు'కు అమలెట్లా?

కావాల్సింది..
రూ. 80 వేల కోట్లపైనే

ఇచ్చింది..
రూ. 53 వేల కోట్లు

100 రోజుల్లోగా పూర్తిస్థాయిలో ఆరు గ్యారంటీల అమలు అనుమానమే

ఏ హామీకెంత కేటాయించారో స్పష్టత ఇవ్వని సర్కారు

రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదు

మూలధన వ్యయం 'తగ్గింది'

గతేడాది కంటే రూ.8వేల కోట్లు తక్కువగా బడ్జెట్ ప్రతిపాదన




కొండంత ఆశలు.. గోరంత అమలు లేని బడ్జెట్: హరీశ్

ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ మోసం బయటపడింది: కిషన్‌రెడ్డి




బడ్జెట్‌కు సంబంధించిన ఏఐ చిత్రాలు: సీతారాం









బడ్జెట్ 2024

ఇందిరమ్మ ఇళ్లకు అప్పులే దిక్కా?

రూ.20,000 కోట్లు కావాల్సి ఉండగా.. కేటాయించింది రూ.7,740 కోట్లే

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లను భారీ ఎత్తున చేపట్టాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కావాల్సిన నిధుల విషయంలో మాత్రం స్పష్టతనివ్వలేదు. తాజా బడ్జెట్‌లో పేదల ఇళ్ల కోసం రూ.7740 కోట్లను ప్రతిపాదించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆ ఇళ్లను పూర్తి చేయాలంటే రూ.20 వేల కోట్ల వరకు అవసరమవుతాయి. గృహనిర్మాణ శాఖ కూడా రూ.25 వేల కోట్లు కావాలని ఆర్థిక శాఖను కోరింది. కానీ నిధులు అతి తక్కువగా ప్రతిపాదించటం విశేషం.

అందుకే కేటాయింపులు తగ్గించారా?

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయించకుండా, కేంద్రం ఇచ్చే సాయం, రుణాలతో చేపట్టనుందన్న మాటలూ వినిపిస్తున్నాయి. ఇప్పటికే హడ్కో నుంచి రూ.3 వేల కోట్లను రుణంగా తీసుకోవాలని గృహనిర్మాణ సంస్థ నిర్ణయించింది.



పట్టణ ప్రగతి పక్కకే!

పురపాలనకు రూ.11,692 కోట్లు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులే జరిగాయి. హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) మినహా రాష్ట్రంలోని 129 మునిసిపాలిటీలు, 12 కార్పొరేషన్లలో అభివృద్ధి పనులు, జీతభత్యాలు, నిర్వహణ వ్యయాల కింద ఈ మొత్తం కేటాయించారు. గత ఏడాది బడ్జెట్‌లో జరిపిన రూ. 11,372 కోట్ల కేటాయింపుల కన్నా ఈసారి రూ.320 కోట్లు మాత్రమే అధికం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని భావిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు ఈసారి రూ.1,000 కోట్లు కేటాయించారు. కాగా గత ప్రభుత్వంలో పట్టణ ప్రగతి పేరిట చేపట్టిన కార్యక్రమాల ఊసు ఈసారి లేకపోవడంతో ఆ కార్యక్రమాన్ని ఎత్తివేసినట్టేనని పురపాలక వర్గాలు చెబుతున్నాయి. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం గమనార్హం.



‘రైతుబంధు’పై పునఃసమీక్ష

బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టీకరణ... పెద్దలకు పథకం కట్!

సాక్షి, హైదరాబాద్: రైతుబంధుపై పునఃసమీక్ష జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతుబంధులో అసలైన రైతులకన్నా పెట్టుబడిదారులు, అనర్హులే ఎక్కువ లాభం పొందారని గుర్తించిన సర్కారు దీనిపై సమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద ఎకరాకి రూ. 15 వేలు ఇవ్వనుంది. కౌలు రైతులకూ రైతు భరోసా సాయం ఇవ్వడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

90 శాతం మంది రైతులు ఐదెకరాలోపు వారే..

గతేడాది వానాకాలం సీజన్ లెక్కల ప్రకారం రైతుబంధు సొమ్ము తీసుకున్న రైతుల సంఖ్య 68.99 లక్షలు. అందులో ఐదెకరాల్లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య 62.34 లక్షలుకాగా వారి చేతిలో కోటి ఎకరాల భూమి ఉంది. అంటే మొత్తం రైతుబంధు అందుకుంటున్న రైతుల్లో ఐదెకరాల్లోపు రైతులే 90.36 శాతం ఉండటం గమనార్హం. ఐదెకరాలకు పైబడి ఉన్న రైతుల సంఖ్య కేవలం 6.65 లక్షలే అయినా వారి దగ్గర ఏకంగా 52 లక్షల ఎకరాలున్నాయి. 1.52 కోట్ల ఎకరాలకు చెందిన రైతులకు ఎకరాకు ఏడాదికి రూ. 15,000 రైతు భరోసా ఇవ్వాలనుకుంటే రూ. 22,800 కోట్లు అవుతుంది. అలాకాకుండా ఐదెకరాలలోపు ఉన్న రైతులకే ఇవ్వానుకుంటే రూ. 15 వేల కోట్లు ఇస్తే సరిపోనుంది.

గతంకంటే తగ్గిన వ్యవసాయ బడ్జెట్...

వ్యవసాయరంగానికి రూ. 19,746 కోట్లనే కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే రూ. 7,085 కోట్లు తక్కువగా నిధులు చూపింది. మరోవైపు వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్, కౌలు రైతులకూ రైతు బీమా అమలు, పంటల బీమా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించింది. రూ. 2 లక్షల రుణమాఫీపై విధివిధానాలను రూపొందిస్తోంది.

ఆరుకు.. ఊరుకు

కాంగ్రెస్ సర్కారు తొలి 'పద్దు'లో మూడోవంతు గ్యారంటీలు, పల్లెలకే..


గణనీయంగా తగ్గిన రెవెన్యూ రాబడుల అంచనా

వ్యవసాయ శాఖకు భారీగా తగ్గిన కేటాయింపులు

ఆరు ‘గ్యారంటీ’లకు.. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ సర్కారు తమ తొలి బడ్జెట్‌ను తెచ్చింది. మొత్తంగా రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టగా.. అందులో ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.40,080 కోట్లు కేటాయించింది. మొత్తం బడ్జెట్ పద్దులో ఈ రెండింటికి కలిపి మూడో వంతు మేర నిధుల కేటాయింపు ఉండటం గమనార్హం. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం హామీల అమలుకు కట్టుబడి ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల వికాసానికి తోడ్పడేలా రాష్ట్ర ఆర్థిక సంఘం సూచించిన మేరకు భారీగా నిధులు ఇస్తున్నట్టు పేర్కొంది. ఈ రెండింటితోపాటు సంక్షేమం, విద్యా రంగానికి గణనీయంగా ప్రతిపాదనలు చేసింది. అయితే కీలకమైన వ్యవసాయ శాఖతోపాటు వైద్యారోగ్య రంగానికి కోతపెట్టింది.

- సాక్షి, హైదరాబాద్

రూ. 2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సర్కారు



అప్పుల సమీకరణ ఎక్కువే..

శనివారం ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గతబడ్జెట్‌లో ప్రతిపాదించిన రుణాలకంటే ఏకంగా 50 శాతం ఎక్కువగా ఈసారి అప్పుల పద్దు చూపారు. 2023-24లో బహిరంగ మార్కెట్ నుంచి రూ.40,615.68 కోట్లు రుణ సమీకరణ చేయనున్నట్టు పేర్కొనగా, ఈసారి ఏకంగా రూ.59,625 కోట్లకు పెంచారు. ఇతర రుణాలు కూడా కలిపి గత బడ్జెట్‌లో రూ.55,277.698 కోట్లు చూపగా.. ఈసారి మొత్తంగా రూ.68,585.21 కోట్ల మేర రుణాలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం బడ్జెట్‌లో ఇది 25శాతం కావడం గమనార్హం. ఇక గతంలో చేసిన అప్పుల వాయిదాలు, వడ్డీల చెల్లింపుకోసం తాజా బడ్జెట్‌లో రూ.35,868 కోట్లు చూపెట్టారు. ఇది మొత్తం బడ్జెట్‌లో 12శాతానికిపైనే.

తగ్గిన రాష్ట్ర వృద్ధిరేటు

రాష్ట్ర వృద్ధిరేటు 2022-23తో పోలిస్తే 14.7 శాతం నుంచి 2023-24లో 11.3 శాతానికి తగ్గిందని, వ్యవసాయ వృద్ధిరేటు మైనస్‌లో పడిపోయిందని భట్టి వెల్లడించారు. అయితే ఇది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమేనని, జూన్‌లో ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్‌లో.. బడ్జెట్ పరిమాణం, శాఖల కేటాయింపుల్లో మార్పులు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

పన్ను ఆదాయంపైనే ఆశలు

ఈ సారి బడ్జెట్‌లో పన్నుల ఆదాయం అంచనా రూ.20 వేల కోట్లు పెరిగింది. రాష్ట్ర వృద్ధిరేటు నిలకడగా ఉన్న నేపథ్యంలో సొంత పన్ను రాబడుల అంచనాను రూ.1.38 లక్షల కోట్లుగా చూపారు. గత బడ్జెట్ ప్రతిపాదనలతో పోలిస్తే ఇది రూ.7వేల కోట్లు ఎక్కువ. దీంతోపాటు కేంద్ర పన్నుల్లో వాటా, పన్నేతర ఆదాయం, గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లు కలిపి ఈసారి రెవెన్యూ రాబడుల రూపంలో రూ.2,05,601.50 కోట్లు సమకూరుతాయని అంచనా వేశారు. గత బడ్జెట్‌లో రెవెన్యూ రాబడుల అంచనా రూ.2,16,566.97 కోట్లుకాగా.. తాజాగా సవరించిన అంచనాల్లో రూ.1,78,172.95 కోట్లుగానే ఉంది. అంటే గత బడ్జెట్ కంటే రూ.11వేల కోట్లు తక్కువగా.. సవరించిన అంచనాల కంటే రూ.27 వేలకోట్లు ఎక్కువగా రెవెన్యూ రాబడులను చూపారు.

కీలక కేటాయింపుల తీరు ఇదీ..

సంక్షేమ రంగాలకు గత బడ్జెట్‌లో రూ.33,416 కోట్లు కేటాయించగా.. ఈసారి రూ.45,149 కోట్లకు పెంచారు. అయితే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, కల్యాణలక్ష్మి కోసం ప్రత్యేక పద్దులు చూపలేదు. సంక్షేమశాఖలకు కేటాయించిన నిధుల్లోంచే వీటికి ఖర్చు చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. విద్యాశాఖకు గత బడ్జెట్‌కన్నా ఒక శాతం అధికంగా రూ.21 వేల కోట్లు ఇచ్చారు. వ్యవసాయ రంగానికి గతంలో కంటే రూ.7వేల కోట్లు తక్కువగా.. రూ.19,746 కోట్లే చూపారు. రైతుబంధు పథకం అమలును సమీక్షించే క్రమంలో నిధులు తగ్గాయి. వైద్యారోగ్య శాఖ పద్దులో గతంతో పోలిస్తే రూ.700 కోట్లు తగ్గాయి. 4 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వీలుగా గృహనిర్మాణ శాఖ రూ.25వేల కోట్ల నిధులు కోరగా.. రూ.7,400 కోట్లు మాత్రమే కేటాయించారు. హౌజింగ్ శాఖ భూములు అమ్మి ఇళ్లు కట్టించే అవకాశం ఉందని అంటున్నారు.

ప్రతిపాదనలు, వాస్తవ ఖర్చుకు భారీ వ్యత్యాసం

2023-24 బడ్జెట్‌లో ప్రతిపాదించిన నిధులు, చేసిన వాస్తవ ఖర్చులకు చాలా తేడా ఉందని కాంగ్రెస్ సర్కారు బడ్జెట్ గణాంకాల్లో పేర్కొంది. గత ఏడాది బడ్జెట్ రూ.2,90,296 కోట్లుకాగా.. సవరించిన అంచనాల ప్రకారం ఇది రూ.2,24,624.87 కోట్లకే పరిమితమైంది. ఆ మొత్తానికి రూ.50 వేల కోట్లు అదనంగా కలిపి.. తాజాగా రూ.2,75,890.69 కోట్లతో 2024-25 బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

- పన్ను రాబడుల విషయానికి వస్తే.. 2023-24లో రూ.1,31,028.65 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేయగా, రూ.13 వేల కోట్లు తక్కువగా రూ.1,18,195.10 కోట్లు మాత్రమే సమకూరుతున్నట్టు సవరణ బడ్జెట్‌లో అంచనా వేశారు.
- కేంద్ర పన్నుల్లో వాటా కింద గత బడ్జెట్ ప్రతిపాదనల కంటే రూ.2 వేల కోట్లు ఎక్కువగా రూ.23,216.52 కోట్లు అందనున్నట్టు సవరణ బడ్జెట్‌లో పేర్కొన్నారు. అయితే పన్నేతర ఆదాయం అంచనాల మేరకు రూ.22,808.31 కోట్లు సమకూరుతున్నట్టు వివరించారు.
- 2023-24 బడ్జెట్‌లో గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ పద్దు కింద కేంద్రం నుంచి రూ.41,259.17 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. సవరించిన అంచనాల్లో కేవలం రూ.13,953.02 కోట్లే అందుతున్నట్టు తేల్చారు.
- బహిరంగ మార్కెట్ రుణాలు ఆశించిన మేర సమకూరాయి. కేంద్రం నుంచి రూ.4,102 కోట్లు వస్తాయనుకుంటే, రూ.1,500 కోట్లే అందనున్నట్టు సవరించిన అంచనాలు చెప్తున్నాయి.

డిక్లరేషన్లన్నీ అమలు చేస్తాం

బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు

సాక్షి, హైదరాబాద్: సంపూర్ణ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళిక అని.. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. రైతులకు ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్‌లో ప్రకటించిన యువ డిక్లరేషన్, చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డిలో ప్రకటించిన బీసీ, మైనార్టీ డిక్లరేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. శనివారం రూ.2,75,891 కోట్ల అంచనాలతో రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25ను అసెంబ్లీలో భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. తర్వాత సభలను ఉద్దేశించి ప్రసంగించారు. బడ్జెట్‌లో రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయాన్ని చూపారు. బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యాంశాలు వారి మాటల్లోనే..

> “కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో రెండింటిని ఇప్పటికే అమలు చేశాం. ఆరు హామీల కోసం ప్రజల నుంచి 1.29 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కోసం ప్రతి నెలా ఆర్టీసీకి రూ. 300 కోట్లు అదనపు నిధులిస్తున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసేవల పరిమితిని రూ.5లక్షల నుంచి రూ. 10లక్షలకు పెంచాం. మరో రెండు ముఖ్యమైన గ్యారంటీలైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీల అమలుకు కసరత్తు జరుగుతోంది. త్వరలోనే విధివిధానాలను సిద్ధం చేసి ప్రజలకు ఫలాలను అందిస్తాం.

పటిష్టమైన ఐటీ విధానం తెస్తాం

బడ్జెట్‌లో పరిశ్రమల శాఖకు రూ.2,543 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల జీవన స్థితిగతుల వృద్ధికి కృత్రిమ మేధ (ఏఐ)ని వినియోగించుకుంటాం. ఐటీని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. పటిష్టమైన ఐటీ విధానం కోసం అమెరికాలోని ఐటీ సర్వ్ అనే సంస్థతో సంప్రదింపులు చేస్తున్నాం. దేశంలో పటిష్టమైన ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్ ఉన్న రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం. బడ్జెట్‌లో ఐటీ శాఖకు రూ.774 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.

గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం

రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో 11శాతం నిధులను స్థానిక సంస్థలకు ఇవ్వాలని.. ఈ నిధుల్లో 61శాతం మేర గ్రామాలకే కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మా ప్రభుత్వం ఈ సిఫార్సులకు అనుగుణంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.40,080 కోట్లు కేటాయిస్తున్నాం. పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.11,692 కోట్లను కేటాయిస్తున్నాం.

మూసీ ప్రక్షాళనకు రూ.1,000 కోట్లు..

హైదరాబాద్ అభివృద్ధితో సృష్టించిన సంపద ఏ కొందరు అధికారులు, నాయకుల స్వార్థం కోసం కాదు. మూసీని ప్రక్షాళన చేసి, పరీవాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మార్చే కార్యాచరణ ప్రారంభించాం. హైదరాబాద్ మెడలో అందమైన మణిహారంలా మూసీని తీర్చిదిద్దడానికి రూ.1,000 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.

మూడు జోన్లుగా తెలంగాణ

తెలంగాణలో అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ప్రతిపాదిస్తున్నాం. ఔటర్‌రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ నగర ప్రాంతం, ఔటర్‌రింగ్ రోడ్డు-ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డు మధ్య ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ జోన్, రీజనల్ రింగ్‌రోడ్డు ఆవల ఉన్న భాగాన్ని గ్రామీణ జోన్‌గా నిర్ధారించి.. దానికి తగ్గట్టు అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని మా ఆలోచన.

- **గురుకుల ఎంబీఏ కాలేజీలు..:** ఎస్సీ గురుకుల భవనాల నిర్మాణానికి రూ.1,000 కోట్లు, ఎస్టీ గురుకుల భవనాలకు రూ.250 కోట్లు, బీసీ గురుకుల భవనాలకు రూ.1,546 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో రెండు ఎంబీఏ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నాం.
- **ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్..:** రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్‌హబ్‌గా రూపొందిస్తాం. ప్రతి మండలంలో ఆధునిక సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తాం. పైలట్ ప్రాతిపదికన వీటి ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఉస్మానియా వర్సిటీతో సహా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి రూ.500 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. విద్యారంగానికి బడ్జెట్‌లో రూ.21,389 కోట్లు ఇస్తున్నాం.
- **పాత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..:** గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాణహిత-చేవెళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్, ఇతర జిల్లాలకు సాగునీరు అందిస్తాం. పెండింగ్‌లోని ప్రాజెక్టుల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరివ్వగల శ్రీశైలం ఎడమగట్టు కాల్వ, కల్వకుర్తి, నెట్టెంపాడు, రాజీవ్ భీమా, కోయల్‌సాగర్, ఎస్సారెస్పీ వరద కాల్వ, దేవాదుల, కుమురంభీం, చిన్న కాళేశ్వరంప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తాం..” అన్నారు.

త్వరలో జాబ్ కేలండర్ ప్రకటన

“ఉద్యోగ నియామకాల కోసం జాబ్ కేలండర్ తయారీ ప్రక్రియ ప్రారంభించాం. మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నాం. 15 వేల కానిస్టేబుళ్ల నియామకాలను త్వరలో పూర్తిచేస్తాం. 64 గ్రూప్-1 పోస్టుల భర్తీకి అనుమతించాం.

- వైద్య రంగానికి బడ్జెట్‌లో రూ.11,500 కోట్లు ప్రతిపాదిస్తున్నాం. అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వైద్య-నర్సింగ్ కాలేజీలను త్వరగా పూర్తి చేస్తాం. నిమ్స్‌ను విస్తరిస్తాం. ఉస్మానియా ఆస్పత్రి కోసం నూతన భవనాన్ని నిర్మిస్తాం.
- రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలు, స్కూల్ యూనిఫారాలను ఇకపై చేనేత కార్మికుల నుంచి కొనుగోలు చేస్తాం. గిగ్ వర్కర్లకు రూ.5లక్షల ప్రమాద బీమాను అమల్లోకి తెచ్చాం.
- గృహజ్యోతి కింద అర్హత ఉన్న కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం బడ్జెట్‌లో రూ.2,418 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. త్వరలో ఈ పథకాన్ని ప్రారంభిస్తాం.
- వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గృహాలు, ఇతర వినియోగదారులకు రాయితీ విద్యుత్ కోసం ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,825 కోట్లను కేటాయిస్తున్నాం.
- ఇందిరమ్మ పథకం కింద.. ఇళ్లు లేనిపేదలకు ఇంటి స్థలం, స్థలమున్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు అందించే కార్యాచరణ ప్రారంభిస్తున్నాం. ఈ ఏడాది ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లను మంజూరు చేస్తాం. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.7,740 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.” అని తన ప్రసంగంలో చెప్పారు.

సంక్షేమానికి రూ. 45,149 కోట్లు

తాజా బడ్జెట్‌లో శాఖల వారీగా కేటాయించిన ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: సంక్షేమశాఖలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. గత కొన్నేళ్లుగా కేటాయింపులు అరకొరగా ఉండడంతో సతమతమవుతున్న సంక్షేమ శాఖలకు, అనుబంధ విభాగాలకు తాజా బడ్జెట్ కాస్త ఊరట ఇచ్చే విధంగా ఉందని ఆర్థిక నిపుణులు అన్నారు. సంక్షేమ శాఖలకు అనుబంధంగా ఉన్న ఆర్థిక సహకార సంస్థలకు కొత్త కార్యక్రమాలు చేపట్టేలా కేటాయింపులున్నాయి. గడిచిన రెండేళ్లతో పోలిస్తే ఈ దఫా కేటాయింపులు భారీగా పెరిగాయి. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, బీసీ సంక్షేమ శాఖలతో పాటు మైనార్టీ సంక్షేమ శాఖలకు 2024-25 సంవత్సరంలో రూ.45,149 కోట్లను తాజా బడ్జెట్లో కేటాయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ బడ్జెట్‌లో నాలుగు సంక్షేమ శాఖలకు గతేడాది కంటే రూ.11,733 కోట్లు అధికంగా కేటాయించారు. తాజాగా జరిపిన కేటాయింపుల్లో అత్యధికంగా ఎస్సీ అభివృద్ధి శాఖకు కేటాయించారు. గత కేటాయింపులతో పోలిస్తే ఈ దఫా గిరిజన సంక్షేమ శాఖకు అదనంగా రూ.9,048 కోట్లు కేటాయించడం గమనార్హం. 2023-24 వార్షిక బడ్జెట్లో దళితబంధు పథకం కింద రూ.17,700 కోట్లు కేటాయించినప్పటికీ ప్రభుత్వం పైసా ఖర్చు చేయకపోగా.. ఈసారి బడ్జెట్లో దళితబంధు ప్రస్తావనే లేదు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు కూడా గత బడ్జెట్ కంటే రూ.1,771 కోట్లు అధికంగా కేటాయించారు. మైనార్టీ సంక్షేమ శాఖకు కూడా గత బడ్జెట్ కంటే రూ.62 కోట్లు పెరిగాయి.



విద్యకు రూ. 21 వేల కోట్లు

గత ఏడాది కన్నా 1.05 శాతం అదనం

సాక్షి, హైదరాబాద్: గత ఏడాదితో పోలిస్తే విద్యారంగానికి మధ్యంతర బడ్జెట్‌లో 1.05 శాతం నిధులు పెరిగాయి. గత ఏడాది మొత్తం బడ్జెట్‌లో ఈ రంగానికి రూ.16,092 కోట్లు (6.7శాతం) ఇవ్వగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 21,389 కోట్లు (7.5శాతం) కేటాయించారు. అయితే పాఠశాల విద్యలోనే ఈ పెరుగుదల ఎక్కువగా కనిపిస్తోంది. గతంలో పోలిస్తే రూ.13 వేల కోట్ల నుంచి రూ.17,931 కోట్లకు నిధులు పెంచారు. టీచర్లకు ఇంక్రిమెంట్లు ఇవ్వడం వల్ల పెరిగిన వేతనాలు, పీఆర్‌సీ వల్ల పెరిగే జీతాలకే ఈ నిధులు సరిపోయే అవకాశముంది. గత ప్రభుత్వం చేపట్టిన ‘మన ఊరు-మనబడి’ఊసే బడ్జెట్‌లో కనిపించలేదు. మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్, బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించింది. ఉన్నతవిద్యకు రూ.2,959.10 కోట్లు, సాంకేతికవిద్యకు రూ. 487.64 కోట్లు కేటాయించారు. 65 ఐటీఐలను కొత్తగా తేబోతున్నట్టు చెప్పినా, ఇవి ప్రైవేట్ రంగంలోనే అని స్పష్టత ఇచ్చింది. నైపుణ్య వర్సిటీపై అధ్యయనం చేస్తున్నట్టు వెల్లడించింది.



కల్యాణలక్ష్మికి కానరాని ప్రత్యేక పద్దు

సంక్షేమ శాఖల నిధుల నుంచే ఖర్చు చేసే అవకాశం

సాక్షి, హైదరాబాద్: పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థికసాయం అందించే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ప్రత్యేక పద్దు తాజా బడ్జెట్‌లో కానరాలేదు. ఇదివరకు ఈ పథకాలకు ప్రత్యేకంగా పద్దులు కేటాయించగా, ఈసారి వాటి ఊసెత్తలేదు. ఈ పథకాలకు 2023-24, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో రూ.3210 కోట్లు, రూ. 2,750 కోట్లు కేటాయించారు. సంక్షేమ శాఖల ద్వారానే ఈ పథకాలు అమలవుతున్నాయి. ఈసారి సంక్షేమశాఖలకు నిధులు పెంచడంతో ఈ రెండు పథకాల నిర్వహణను వాటికే అప్పగించినట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని ప్రకటించారు. కానీ, తాజా బడ్జెట్‌లో ఆ రెండు పథకాల ప్రస్తావన లేకపోగా, తులం బంగారం అంశాన్ని కూడా చేర్చలేదు.



వైద్య, ఆరోగ్య శాఖకు తగ్గింపు

గత బడ్జెట్ కంటే రూ. 661 కోట్లు తగ్గుదల

సాక్షి, హైదరాబాద్: వైద్య, ఆరోగ్య శాఖకు 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిధులు తగ్గించారు. 2020-21 బడ్జెట్‌లో రూ.6,295 కోట్లు కేటాయిస్తే, 2022-23 బడ్జెట్లో రూ.11,237 కోట్లు కేటాయించారు. 2023-24 బడ్జెట్‌లో రూ.12,161 కోట్లు కేటాయించారు. కాగా, తాజా బడ్జెట్‌లో మాత్రం రూ.11,500 కోట్లు మాత్రమే కేటాయించారు. గత బడ్జెట్ కంటే రూ.661 కోట్లు తగ్గుదల ఉండటం గమనార్హం. ఇక రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల ఉచిత కవరేజీ పొందేలా చర్యలు తీసుకుంటున్నట్టు బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. 2023-24 బడ్జెట్‌లో ఆరోగ్యశ్రీకి రూ. 1,101 కోట్లు కేటాయించారు. ఈసారి రూ.1,500 కోట్లు కేటాయించినట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. అంతేగాక ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఇక అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ, ఇతర ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేసి వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. నిమ్స్ విస్తరణను పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించారు. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పటిష్టపరచి, వాటి నిర్వహణకు కావలసిన నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. నూతన మెడికల్ కాలేజీలకు అవసరమైన సిబ్బందిని, వనరులను సమకూరుస్తామని పేర్కొన్నారు.



ప్రత్యేక అభివృద్ధి నిధి ఏదీ?

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టం లేకుండానే రాష్ట్ర బడ్జెట్

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ ఉప ప్రణాళిక, ఎస్టీ ఉప ప్రణాళికలకు చట్టబద్ధత కల్పించి నిధులు కేటాయించారు. తెలంగాణలో బడ్జెట్ మార్పుల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) పేరిట చట్టబద్ధత కల్పిస్తూ నిధులు కేటాయించారు. అయితే ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి ఊసే లేదు. చట్టబద్ధతతో కూడిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధికి 2023-24 సంవత్సరంలో రూ.51,983.09 కోట్లు కేటాయించారు. దాదాపు 42 శాఖల ద్వారా ఖర్చు చేసే నిధులను ఈ ప్రత్యేక అభివృద్ధి నిధిలో చేర్చి పద్దుల్లో చూపించగా.. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 వార్షికంలో ప్రత్యేకంగా నిధుల కేటాయింపులు జరప లేదు.



బడ్జెట్ 2024

బడ్జెట్ సమగ్ర స్వరూపం 2024-25
(అంకెలు రూ. కోట్లలో)

కేంద్ర పన్నుల్లో వాటా	25,639.84
పన్ను ఆదాయం	1,38,228.07
పన్నేతర ఆదాయం	20,658.44
గ్రాంట్ ఇన్ ఎయిడ్	21,075.15
రెవెన్యూ రాబడులు	2,05,601.50
మార్కెట్ రుణాలు	59,625.21
కేంద్ర రుణాలు	3,900
ఇతర రుణాలు	1,000
నగదు డిపాజిట్ల లావాదేవీలు	4,000
రుణాలు-అడ్వాన్సులు	60
మూలధన రాబడులు	68,585.21
మొత్తం రాబడులు	2,74,186.71
రెవెన్యూ వ్యయం	2,01,177.50
మూలధన వ్యయం	29,669.14
రుణాలు-అడ్వాన్సులు	28,042.68
ప్రజారుణ చెల్లింపులు	13,117.60
కేంద్ర రుణాల చెల్లింపులు	397.66
ఇతర రుణాల చెల్లింపులు	3,486.10
మొత్తం వ్యయం	2,75,890.69
ప్రారంభ నిల్వ	758.56
ముగింపు నిల్వ	-945.42
రెవెన్యూ మిగులు	4,424
ద్రవ్యలోటు	53,227.82



బడ్జెట్ పత్రాలతో రేవంత్, భట్టి, శ్రీధర్‌బాబు తదితరులు

కావాల్సింది 80,000 కోట్లకు పైనే.. ఇచ్చింది 53,196 కోట్లు

6 గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు ఏవీ?

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'ఆరు గ్యారంటీ'లను ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లోగా పూర్తిస్థాయిలో అమలు చేయడం కష్టమేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే.. పూర్తిస్థాయిలో ఆరు గ్యారంటీల అమలుకు కనీసం రూ. 80 వేల కోట్లకుపైగా నిధులు అవసరమని అంచనాలు ఉండగా శనివారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25లో ప్రభుత్వం రూ. 53,196 కోట్లనే ప్రతిపాదించింది. అందులోనూ ఏ హామీ అమలుకు ఎన్ని నిధులు కేటాయించిందీ స్పష్టత ఇవ్వలేదు. ప్రాథమిక అంచనాల ప్రకారమే ఈ నిధులు కేటాయించామని, హామీలకు సంబంధించిన విధివిధానాలు ఖరారయ్యాక పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. 2 లక్షల రైతు రుణమాఫీని త్వరలోనే అమలు చేస్తామని ఆయన ప్రకటించినా పథకానికి నిధుల కేటాయింపులపైనా స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు పాక్షికంగానే జరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



మహాలక్ష్మికి రూ. 10 వేల కోట్లపైనే!

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 చొప్పున ఆర్థిక సాయం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. రాష్ట్రంలో దాదాపు 20 లక్షలకు పైగా పేద మహిళలకు కొత్తగా నెలకు రూ. 2,500 చొప్పున ఆర్థిక సాయం అందించాల్సి ఉంటుందని అంచనా. ఈ లెక్కన ఏటా రూ. 6 వేల కోట్ల వ్యయం కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌ను రూ. 955కు విక్రయిస్తున్నారు. రాష్ట్రంలో 1.28 కోట్ల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లుండగా రోజుకు 1.8 లక్షల నుంచి 2 లక్షల సిలిండర్లను విక్రయిస్తున్నారు. ఈ లెక్కన రూ. 500కే గ్యాస్ సిలిండర్‌ను అందించడానికి ఏటా కనీసం రూ. 2,923.65 కోట్ల మేర గ్యాస్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది. గ్యాస్ ధర పెరిగిన కొద్దీ ఈ భారం పెరుగుతుంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడానికి సుమారు రూ. 2,200 కోట్ల వ్యయం కానుందని అంచనా.



29 వేల కోట్లు కేటాయిస్తేనే రైతులకు భరోసా..

రూ. 29 వేల కోట్లు కేటాయిస్తేనే రైతులకు భరోసా..
రైతు భరోసా పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఎకరానికి ఏటా రూ. 15 వేల చొప్పున, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేల చొప్పున ఆర్థిక సాయం, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతు కూలీలున్నట్లు అంచనా. వారికి రూ. 12 వేల చొప్పున ఇవ్వడానికి ఏటా రూ. 3 వేల కోట్లు అవసరం కానున్నాయి. అలాగే ఎకరానికి రూ. 15 వేల చొప్పున 69 లక్షల మంది రైతులకు ఇచ్చేందుకు ఏటా రూ. 22,500 కోట్లు, 6 లక్షల మంది కౌలు రైతులకు ఏటా రూ. 3 వేల కోట్ల సాయం అందించాల్సి ఉంటుంది. ఏటా సుమారు కోటిన్నర టన్నుల ధాన్యం సేకరిస్తుండగా టన్నుకు రూ. 500 చొప్పున రూ.750 కోట్లను ఇవ్వాల్సి ఉండనుంది. ఈ లెక్కన మొత్తం రైతు భరోసాకు ఏటా సుమారు రూ. 29 వేల కోట్లు అవసరం అని అంచనా.

రూ.15 వేల కోట్లు ఇస్తేనే ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, రూ. 5 లక్షల ఆర్థిక సాయం, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దశలవారీగా ఈ పథకం అమలు చేసే అవకాశం ఉంది. ఏటా ఎన్ని కుటుంబాలకు వర్తింపజేస్తారన్న అంశంపై స్పష్టత వచ్చాకే నిధులపై స్పష్టత రానుంది. గతబీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద 15 లక్షల ఇళ్లులేని కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. ఇళ్లులేని పేద కుటుంబాలు దాదాపుగా ఇదే సంఖ్యలో ఉంటాయని అంచనా వేయవచ్చు. ఐదేళ్ల టర్మ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 15 లక్షల కొత్త ఇళ్లను నిర్మించాలని నిర్ణయిస్తే ఏటా 3 లక్షల ఇళ్లను నిర్మించాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఏటా 15 వేల కోట్ల నిధులు అవసరం అవుతాయని అంచనా.



యువ వికాసానికి 10 వేల కోట్లు కావాలి

విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు విషయంలో ఏ స్థాయి విద్య కోసం ఎందరు విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారనే అంశంపై స్పష్టత వస్తేనే ఈ పథకం అమలుకు అవసరం కానున్న నిధులను అంచనా వేయడానికి వీలుంది. ఏటా 2 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేస్తే రూ. 10 వేల కోట్ల నిధులు అవసరం కానున్నాయి.



గృహ జ్యోతికి 4,164 కోట్లు అవసరం..

గృహజ్యోతి పథకం కింద ఇళ్లకు ప్రతి నెలా 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరాకు ఏటా రూ. 4,164.29 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుందని రాష్ట్ర ఇంధన శాఖ అంచనా వేయగా తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 2,418 కోట్లను కేటాయించింది. రాష్ట్రంలో మొత్తం గృహ కేటగిరీ విద్యుత్ కనెక్షన్లు 1.20 కోట్లు కాగా అందులో 1.05 కోట్ల కనెక్షన్లు (87.9% గృహాలు) నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌నే వినియోగిస్తున్నాయి. తొలి విడతగా 35 లక్షల కుటుంబాలకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.


చేయూతకు 21 వేల కోట్లు అవసరం

చేయూత పథకం కింద నెలకు రూ. 4 వేల పెన్షన్, రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రస్తుతం ఆసరా పథకం కింద మొత్తం 43,68,784 మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత, కల్లు గీత, బీడీ కార్మికులు, ఫైలేరియా, ఎయిడ్స్, డయాలసిస్ బాధితులు, ఒంటరి మహిళలు ప్రతి నెలా పెన్షన్లు అందుకుంటున్నారు. వారికి రూ. 4 వేల పెన్షన్ చెల్లిస్తే ఏటా సుమారు రూ. 20,970 కోట్లు అవసరం అవుతాయి. రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా అమలుకు అదనంగా నిధులు అవసరం కానున్నాయి.

ప్రాణ'హిత'ం

నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.28,024 కోట్లు కేటాయింపు

సాక్షి, హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2024-25 మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనల్లో నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.28,024 కోట్లను ప్రభుత్వం ప్రతిపాదించింది. కొత్తగా చేపట్టే ప్రాజెక్టుల జాబితాలో ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును చేర్చింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పరిస్థితి ఆశాజనంగా లేక పోవడం



తో ఆ ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక వచ్చేవరకు ఒక్కపైసా కూడా ఖర్చుపెట్టే అవకాశాల్లేవని తెలుస్తోంది. కాళేశ్వరం, సీతారామ వంటి ప్రాజెక్టులకు భారీగా నిధులు అవసరం కావడం, ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు లేకపోవడంతో తక్కువ వ్యయంతో తక్కువ వ్యవధిలో అధికంగా ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. రూ.28 వేల కోట్లలో దాదాపు రూ.14600 కోట్లను కాళేశ్వరం కార్పొరేషన్ రుణాల తిరిగి చెల్లింపులకు, మరో రూ.3 వేల కోట్లను తెలంగాణ నీటి అభివృద్ధి సంస్థ రుణాల చెల్లింపులకు పోనున్నాయి. మిగిలిన రూ.9 వేల కోట్లను ప్రాజెక్టుల నిర్మాణానికి వెచ్చించనున్నారు. ప్రాధాన్య జాబితాలో పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కూడా ఉండనుంది.

'7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లిస్తాం

సాక్షి, హైదరాబాద్:2024-25 ఆర్థిక సంవత్సరంలో 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. ఈ దశలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఎస్ఎల్బీసీ టన్నెల్, కొడంగల్-నారాయణపేట వంటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. చిన్న కాళేశ్వరం, చనకా కొరాటా, మొడికుంటవాగు వంటి ప్రాజెక్టులను ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన (పీఎంకేఎస్వై) కింద కేంద్ర సహాయంతో చేపడతామని మంత్రి తెలిపారు.



వాస్తవికమా.. వాస్తవ దూరమా?

సాక్షి, హైదరాబాద్: వాస్తవిక అంచనాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి పద్దు వాస్తవ రూపం దాల్చడంపై ఆర్థిక నిపుణుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- వాస్తవిక గణాంకాల ప్రకారం 2023-24లో మొత్తం వ్యయం రూ. 2,24,624.87 కోట్లు మాత్రమే. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది రూ. 20 వేల కోట్లు మాత్రమే ఎక్కువ. కానీ ఈసారి బడ్జెట్‌లో 2023-24 సవరించిన అంచనాల కంటే ఏకంగా రూ. 50వేల కోట్లు ఎక్కువగా 2,75,890.69 కోట్లను ప్రభుత్వం మొత్తం వ్యయం కింద చూపెట్టింది. ఈ నేపథ్యంలో ఒక్క ఏడాదిలో రూ. 50 వేల కోట్ల అదనపు రాబడులు ఎలా సాధ్యమని నిపుణులు ప్రశ్నిస్తున్నారు.
- తెలంగాణ ఏర్పడ్డాక గత పదేళ్ల కాలంలో బడ్జెట్ పద్దు పెరుగుతూనే ఉంది. కానీ తొలిసారి బడ్జెట్ పరిమాణం తగ్గింది. ఈ పరిణామం బహిరంగ మార్కెట్‌లో రాష్ట్ర ప్రభుత్వ పరపతిని తగ్గిస్తుందని నిపుణులంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో రుణ సేకరణ, ఎఫ్ఆర్ బీఎం నిబంధనల అమలు, కేంద్ర ప్రభుత్వ లెక్కల్లో ఈ తగ్గుదల ప్రభావం చూపుతుందనేది కొందరు ఆర్థిక నిపుణుల వాదన.
- 2023-24లో అన్ని రకాల అప్పులు కలిపి రూ.55,277 కోట్లు వస్తాయని అంచనా వేయగా రూ.47,175 కోట్లు వచ్చినట్టు పేర్కొన్న ప్రభుత్వం 2024-25లో ఏకంగా రూ. 68,585.21 కోట్ల అప్పులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకోవడం గమనార్హం. అలాగే వృద్ధిరేటులో తగ్గుదల చూపుతూనే పన్ను ఆదాయంలో మాత్రం భారీ పెరుగుదల చూపడం ఆశ్చర్యకరం.

మూలధన వ్యయం 'తగ్గింది'

2023-24 రూ.37,524 కోట్లు
2024-25 రూ.29,669 కోట్లే

గతేడాది కంటే రూ. 8వేల కోట్లు తక్కువగా బడ్జెట్ ప్రతిపాదన

సాక్షి, హైదరాబాద్: రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మూలధన వ్యయానికి కేటాయింపులు బాగా తగ్గాయి. గత ఏడాది అంటే 2023-24 ఆర్థిక సంవత్సర ప్రతిపాదనల కంటే సుమారు సుమారు రూ.8వేల కోట్లను ఈసారి తక్కువగా చూపెట్టారు. 2023-24లో మూలధన వ్యయం రూ.37,524 కోట్లు చూపెట్టగా, ఈసారి ప్రతిపాదించింది కేవలం రూ.29,669.14 కోట్లు మాత్రమే. 2023-24 సవరణ అంచనాలకు అనుగుణంగా ఈసారి మూలధన వ్యయ పద్దును ప్రతిపాదించినట్టు అర్థమవుతోంది. 2023-24 ప్రతిపాదనల్లో రూ.37వేల కోట్లకు పైగా చూపెట్టినా వాస్తవంగా ఖర్చు పెట్టింది రూ.24,178 కోట్లు మాత్రమే కావడంతో, ఆ మొత్తానికి రూ.5,500 కోట్లు పెంచి చూపెట్టడం గమనార్హం. అంటే 2023-24 కంటే 2024-25లో రూ.5,500 కోట్లు ఎక్కువగా ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. మరి సవరణల బడ్జెట్‌కు వచ్చేసరికి 2024-25లో ఎంత ఖర్చవుతుందో వేచి చూడాల్సిందే.

ద్రవ్యలోటు పెంపు

రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదలకు అనుగుణంగా ఈసారి బడ్జెట్‌లో ద్రవ్యలోటు పెంచి చూపెట్టారు. 2023-24లో ద్రవ్యలోటు ప్రతిపాదన రూ.38,234 కోట్లు కాగా, వాస్తవిక ద్రవ్యలోటు రూ.33,785 కోట్లుగా నమోదైంది. అయితే, 2024-25లో ద్రవ్యలోటు అంచనాను ఏకంగా రూ.53,227.82 కోట్లుగా ప్రతిపాదించడం గమనార్హం. ఈ పెంపు జీఎస్‌డీపీకి అనుగుణంగానే జరిగిందని, జీఎస్‌డీపీలో 3.5శాతాన్ని ద్రవ్యలోటుగా చూపెట్టడంతోనే ఆ మేరకు పెరుగుదల కనిపించిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు



రెవెన్యూ మిగులు ప్రతిపాదనలోనూ ఈసారి తక్కువగా చూపెట్టారు. రూపాయి రాక, పోక అనంతరం రూ.4,881 కోట్లు రెవెన్యూ మిగులు ఉంటుందని 2023-24 బడ్జెట్‌లో చూపెట్టినప్పటికీ సవరించిన అంచనాల్లో అది రూ.9,031 కోట్లకు పెరిగింది.

అంచనాల మేరకే వ్యయం అనే ధీమాతో..

అంటే అప్పటి ప్రభుత్వం అంచనాలో రూ.4,200 కోట్లకు పైగా ఖర్చు కాలేదని అర్థమవుతోంది. ఈసారి మాత్రం 2023-24 ప్రతిపాదిత అంచనాల కంటే తక్కువగా రూ.4,424 కోట్ల రెవెన్యూ మిగులును ప్రతిపాదించారు. దీన్నిబట్టి బడ్జెట్ అంచనాల మేరకు వ్యయం ఉంటుందనే ధీమాను ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యక్తపరిచిందని అర్థమవుతోంది.

క్షీణించిన రాష్ట్ర వృద్ధిరేటు!

14.7 శాతం నుంచి 11.3 శాతానికి తగ్గుదల

మైనస్‌లోకి పడిపోయిన వ్యవసాయరంగ వృద్ధిరేటు

రూ. 49,059 కోట్ల నుంచి రూ. 45,723 కోట్లకు తగ్గిన వ్యవసాయ విలువ

తలసరి ఆదాయ వృద్ధిరేటులో సైతం క్షీణత

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర వృద్ధిరేటు క్షీణించింది. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ) విలువ 2022-23తో పోలిస్తే 2023-24లో ప్రస్తుత ధరల వద్ద రూ. 13,02,371 కోట్ల నుంచి రూ. 14,49,708 కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో వృద్ధి రేటు మాత్రం 14.7 శాతం నుంచి 11.3 శాతానికి క్షీణించింది. దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు సైతం 16.1 శాతం నుంచి 8.9 శాతానికి పతనమైంది. అయితే దేశ వృద్ధిరేటుతో పోలిస్తే తెలంగాణ వృద్ధిరేటు 2.4 శాతం అధికం కావడం గమనార్హం. అయితే స్థిర ధరల వద్ద తెలంగాణ వృద్ధిరేటు గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఏడాది 7.5 శాతం నుంచి 6.5 శాతానికి పడిపోయింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ 2024-25 ప్రవేశపెట్టిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వెల్లడించారు.

ద్రవ్యోల్బణంలో 5వ స్థానంలో రాష్ట్రం..

వినియోగదారుల ధరల సూచీ డిసెంబర్ 2023లో జాతీయ స్థాయిలో 5.69% ఉండగా తెలంగాణలో 6.65 శాతంగా నమోదైంది. ఈ లెక్కన దేశంలోనే అత్యధిక ద్రవ్యోల్బణం కలిగిన ఐదో రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

క్షీణించిన తలసరి ఆదాయం...

తెలంగాణ తలసరి ఆదాయం ప్రస్తుత ధరల వద్ద 2023-24లో రూ. 3,43,297 ఉంటుందని అంచనా. గతేడాది తలసరి ఆదాయం రూ. 3,09,912గా నమోదైంది. తలసరి ఆదాయంలో పెరుగుదల కనిపిస్తున్నప్పటికీ వృద్ధిరేటు మాత్రం క్షీణించింది.

పడిపోయిన వ్యవసాయరంగ వృద్ధిరేటు..

వ్యవసాయ రంగంలో పంటల ద్వారా వచ్చే స్థూల విలువ (జీవీఏ) రూ. 49,059 కోట్లతో పోలిస్తే రూ. 45,723 కోట్లకు తగ్గిపోయింది. దీంతో వ్యవసాయరంగ వృద్ధిరేటు మైనస్ 6.8 శాతానికి పతనమైంది. నైరుతి రుతుపవనాల ఆలస్యం, వర్షాభావం, కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత లేకపోవడం, భూగర్భ జలాల్లో క్షీణతతో వరి, పత్తి, మొక్కజొన్న, కంది, శనగ పంటల విస్తీర్ణం భారీగా తగ్గింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో ఇతర రంగాలైన విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, వాణిజ్యం, మరమ్మతు సేవలు, హోటళ్లు, రెస్టారెంట్లు, రైల్వేలు, వాయు రవాణా వంటి రంగాల్లో సైతం క్షీణత కనిపించింది. తయారీ రంగంలో మాత్రం వృద్ధిరేటు 1.3 శాతం నుంచి 5.9 శాతానికి పెరిగింది. రియల్ ఎస్టేట్, నిర్మాణం, మైనింగ్, క్వారీయింగ్ వంటి రంగాలు గతంతో పోలిస్తే 2023-24లో అధిక వృద్ధిరేటును నమోదు చేశాయి.

పన్నుల్లో వాటా పెంచారు.. గ్రాంట్ ఇన్ ఎయిడ్ తగ్గించారు

కేంద్రం చేయూతపై రాష్ట్ర బడ్జెట్‌లో భిన్న ప్రతిపాదనలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం అందించే చేయూత విషయంలో ఈసారి బడ్జెట్‌లో భిన్న ప్రతిపాదనలు కనిపించాయి. పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి వచ్చే నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై పూర్తిస్థాయి విశ్వాసాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధుల విషయంలో మాత్రం ఆచితూచి కేటాయింపులు చూపెట్టింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రాష్ట్రానికి పన్నుల్లో వాటా కింద రూ.25,369 కోట్ల పైచిలుకు నిధులు వస్తాయని అంచనా వేసింది. ఈ అంచనా మేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా 2024-25 బడ్జెట్ ప్రతిపాదనల్లో కేంద్ర పన్నుల్లో వాటా పద్దు కింద రూ.25,639.84 కోట్లు చూపెట్టింది. కానీ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధుల విషయంలో మాత్రం చాలా తక్కువ అంచనాలను చూపెట్టింది.




గత అనుభవాలకు అనుగుణంగానే..

గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంలో చాలా తక్కువగా నిధులు వస్తాయన్న రాష్ట్ర ప్రభుత్వ అంచనాలకు గత అనుభవాలే కారణమని అర్థమవుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దు కింద నిధులు చాలా తక్కువగా వస్తున్నాయి. 2023-24 విషయానికి వస్తే ఈ పద్దు కింద రూ. 41,259 కోట్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం గత బడ్జెట్‌లో అంచనా వేసింది. కానీ, వాస్తవానికి వచ్చింది రూ.13,953 కోట్లు మాత్రమేనని ఈ బడ్జెట్ సవరించిన అంచనాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇదే పరిస్థితి గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దును కేవలం రూ.21,075.15 కోట్లకు మాత్రమే పరిమితం చేయడం గమనార్హం. ఇక, పన్నుల్లో వాటా కింద గత ఏడాది ప్రతిపాదనలు రూ. 21,470 కోట్లు కాగా, అంతకంటే దాదాపు రూ.2వేల కోట్లు ఎక్కువగా వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్ ప్రతిపాదనల్లో అంచనా వేసింది. జాతీయ, రాష్ట్ర స్థూల ఉత్పత్తుల పెరుగుదల నేపథ్యంలో పెరిగిన పన్ను రాబడుల కారణంగా ఈ మేరకు పన్నుల్లో వాటా పెరిగింది. పన్ను రాబడులు దేశవ్యాప్తంగా ఆశాజనకంగా ఉన్న నేపథ్యంలో పన్నుల్లో వాటా కింద కేంద్ర అంచనాలు రూ.25వేల కోట్ల పైచిలుకు ఉండగా, ఆ ప్రతిపాదనలకు మరికొంత అదనంగా రాష్ట్ర బడ్జెట్‌లో చూపెట్టి ఆ మేరకు కేంద్రం నుంచి నిధులు రాబట్టుకునే ప్రయత్నం చేయాల్సి ఉందనే అభిప్రాయాన్ని ఆర్థిక నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

పల్లెకు పెద్ద పీట!

పంచాయతీరాజ్ శాఖకు రూ.40,080 కోట్లు




సాక్షి, హైదరాబాద్: తాజా బడ్జెట్‌లో పంచాయతీరాజ్, ,గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్, ఆర్‌డీ)కు అత్యధికంగా రూ.40,080 కోట్లు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోకి వచ్చే వివిధ కేటగిరిల పింఛన్ దారులకు రూ.2 వేల నుంచి రూ.4 వేలు, దివ్యాంగులకు పింఛన్ పెంపుదల, అదే విధంగా మహాలక్ష్మి పథకంలోని 18-58 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు (వృద్ధాప్య పింఛన్లు వర్తించని వారికి) నెలకు రూ.రెండున్నర వేల చొప్పున ఆర్థికసాయం కూడా ఉన్నాయి. అందువల్ల ఈ స్కీంలకు కేటాయించే మొత్తాలను కూడా కలిపితే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు అంటే పల్లెకే అత్యంత ప్రాధాన్యం కల్పించినట్టు అయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఆసరా పింఛన్లు, మహిళలకు డ్వాక్రా రుణాలు, ఉపాధి హామీ, రోడ్లు, గ్రామపంచాయతీలు, వడ్డీలేని రుణాలు, ఇతర పథకాలకు ఎంతెంత మొత్తాన్ని కేటాయించారనే దానిపై మాత్రం స్పష్టత కొరవడిందని అంటున్నారు.

కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023-24 బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.31,426 కోట్లు కేటాయించారు.

ఆర్టీసీ 'జీరో టికెట్'..

నెలకు రూ.300 కోట్లు కేటాయింపు..

సాక్షి, హైదరాబాద్: ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే మహాలక్ష్మి పథకానికి సంబంధించి ఆర్టీసీకి ప్రతినెలా రూ.300 కోట్లు విడుదల చేయనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈసారి బడ్జెట్ పద్దులో ఆ నిధులకు సంబంధించి ప్రభుత్వం పూర్తి స్పష్టత ఇవ్వలేదు. నెలకు రూ.300 కోట్లు చొప్పున ఇవ్వనున్నట్టు మాత్రం పేర్కొంది. గతంలో రెండు పర్యాయాలు ఆర్టీసీకి బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయిస్తూ వచ్చారు. అందులో రూ.850 కోట్లు బస్‌పాస్‌ల రాయితీ మొత్తాన్ని రీయింబర్స్ చేసేవి కాగా, మిగతావి గ్రాంటు రూపంలో అందించేవి. బడ్జెట్ ప్రసంగం అనంతరం మధ్యాహ్నం 100 కొత్త బస్సుల ప్రారంభోత్సవానికి సీఎం హాజరు అవుతున్నారని తెలియటంతో ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమైంది. సీఎం స్వయంగా కొన్ని వరాలు ప్రకటిస్తారని అంతా భావించారు. కానీ 2013 వేతన సవరణ బాండు బకాయిలకు సంబంధించి 280 కోట్ల విడుదల అంశాన్ని మాత్రమే ఆయన ప్రకటించారు. దీంతో ఆర్టీసీ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.



రోడ్లకు అరకొరే..

ప్రణాళిక పద్దు కింద రూ.1,018 కోట్లు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి అత్తెసరు నిధులే దక్కాయి. రాష్ట్ర రహదారుల్లో ప్రణాళిక పద్దు కింద రూ.1,018 కోట్లు ప్రతిపా దించారు. ఇది గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో సగం మాత్రమే కావటం విశేషం. ఇప్ప టికీ కాంట్రాక్టర్లకు 700 కోట్ల వరకు పాత బకాయిలున్నాయి. అవిపోను కొత్త రోడ్లకు ఈ నిధులు సరిపోయేలా లేవు. రాష్ట్ర రహదా రులకు రూ.4 వేల కోట్లు కావాలని ఆ శాఖ కోరింది. అందులో సగం కూడా దక్కలేదు.

- జిల్లా కలెక్టరేట్లు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు, ఇతర భవనాల నిర్మాణానికి కూడా భారీగా నిధులు కావాల్సి ఉంది. భవనాల పద్దు కింద రూ.800 కోట్లు కేటాయించినట్టు తెలిసింది.

రాష్ట్రంలో నాలుగోసారి.. భట్టి తొలిసారి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన నాలుగో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క. తొలి రెండు టర్మ్‌లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ముగ్గురు బడ్జెట్లను ప్రవేశపెట్టారు. తెలంగాణ తొలి ఆర్థిక మంత్రి అయిన ఈటల రాజేందర్ 2014 నుంచి 2018 వరకు వరుసగా బడ్జెట్లను ప్రవేశపెట్టారు. తర్వాత 2019 సెప్టెంబర్ 9న అప్పటి సీఎం కేసీఆర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అప్పుడు ఆర్థిక శాఖను కేసీఆరే పర్యవేక్షిస్తున్నారు. 2020 నుంచి 2023 వరకు టి.హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా బడ్జెట్లను ప్రవేశపెట్టారు. తాజాగా కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి నాలుగో ఆర్థిక మంత్రిగా నిలిచారు.



ఆదియందు వాక్యముండెను,
వాక్యము దేవునియొద్ద ఉండెను,
వాక్యము దేవుడై యుండెను.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** శు.విదియ రా.1.03 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** శతభిషం రా.9.20 వరకు, తదుపరి పూర్వాభాద్ర, **వర్జ్యం:** రా.3.18 నుండి 4.46 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.23 నుండి 5.09 వరకు, **అమృతఘడియలు:** ప.2.39 నుండి 4.06 వరకు.

సూర్యోదయం : 6.34
సూర్యాస్తమయం : 5.55
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు


ఏ నిర్ణయమూ తీసుకోలేని తాత్సారం కన్నా ఏదో ఒక నిర్ణయం తీసుకునే తొందరపాటు తక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. లేదా ఎక్కువ ప్రయోజనాన్ని చేకూర్చుతుంది.

లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్నాయా, ఇంకా దూరంగానే ఉన్నాయా అన్నది... ఏమీ తోచని పనుల్లో తలమునకలై ఉండే వాళ్లు మాత్రమే చేసే ఆలోచన.

ఏ రాష్ట్రంలో ఏ సీటుకు ఎవరు అభ్యర్థి, ఎవరి అభ్యర్థి అనేది కూర్చొని మాత్రమే నిర్ణయించవలసిన పనేముంది? పడుతూ లేస్తూ కూడా ఆ పని చేయవచ్చు. నిజానికి పడుతూ లేస్తూ చేసినప్పుడే పనులు గానీ, జాబితాలు గానీ చక్కగా కుదురుతాయి.

ఇండియా కూటమి ఏర్పడి ఏడు నెలలు కావస్తోంది. కాంగ్రెస్ ఎటూ తేల్చడం లేదు. ఎటూ తేల్చుకోనివ్వడం లేదు!

మోదీకి సమఉజ్జీగా ఒక గట్టి అభ్యర్థిని ప్రకటించే ఉత్సాహాన్ని కాంగ్రెస్ ఇంతవరకు ప్రదర్శించనే లేదు! కూటమి నుంచి నితీశ్ వెళ్లిపోయినందుకు, మమతాజీ వెళ్లిపోతానని అంటున్నందుకు కోపాన్నీ ప్రకటించలేదు!



ఆఖరికి ఎలక్షన్ కమిషన్ ఎన్సీపీని పవార్‌కు కాకుండా చేసినప్పుడు కూడా కాంగ్రెస్‌లో చిన్నపాటి కలవరమైనా కనిపించలేదు!

ఈ ఉదయం నిద్ర లేవగానే నాకు అనిపించింది... ఇప్పుడప్పుడే కాంగ్రెస్ నిద్ర లేవదని. వెంటనే అతిషికి కాల్ చేశాను. పంకజ్ గుప్తాని కూడా లైన్‌లోకి రప్పించాను. 'ఫైనల్ చేసేయండి. డిబ్రూగఢ్ మనోజ్ ధనోవర్, గువాహటి భాబెన్ చౌదరి, అండ్.. సోనిట్‌పూర్..' అని చెప్పబోతున్నాను.. 'రిషి రాజ్ కౌండిన్య కదా అరవింద్ జీ' అన్నారు అతిషి!!

"యెస్ మేడమ్" అని నవ్వుతూ ఫోన్ పెట్టేశాను. వియ్ ఆర్ దట్ ఫాస్ట్.

'మూడ్ ఆఫ్ ది నేషన్' అంటూ మళ్లీ ఒక సర్వే బయటికి వచ్చింది! ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మోదీ అండ్ టీమ్‌కి మొత్తం లోక్‌సభలో ఉన్న సీట్లన్నీ వచ్చేస్తాయని! అది 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలా లేదు. 'మూడ్ ఆఫ్ ది మోదీ' సర్వేలా ఉంది! అలాంటి సర్వేలను చూసైనా కాంగ్రెస్ ఎందుకు తను మూడ్ తెచ్చుకోదు?

రాహుల్ నవ్వుతూ ఉంటారు. సీరియస్‌గా ఒక్క పనీ చేయరు. ఖర్గేజీ సీరియస్‌గా ఉంటారు. నవ్వుతూ ఒక్క పనైనా రాహుల్‌తో చేయించలేరు.

అస్సాంలో 14 సీట్లుంటే ఈసారి వాటిల్లో మూడు సీట్లు పెరిగి మొత్తం 12 సీట్లు బీజేపీకి వచ్చేస్తాయట! ఆ మూడు సీట్లు గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుచుకున్నవి. ఈసారి కాంగ్రెస్‌కు.. వస్తే ఒక సీటు వస్తుందనీ, అదీ రాకుంటే మిగిలి రెండు సీట్లూ తక్కిన పార్టీలకు వెళతాయనీ 'మూడ్ ఆఫ్ ది నేషన్' అంటోంది!

వాష్‌రూమ్ నుంచి బయటికి రాగానే మళ్లీ పంకజ్ గుప్తాకి ఫోన్ చేశాను. "పంకజ్.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరగవు కనుక ఈలోపు మనం 'మూడ్ ఆఫ్ ది నేషన్' ని మార్చేయాలి" అన్నాను.

"అన్ని స్టేట్‌లలో 'ఆప్' టీమ్‌లతో కలిసి అతిషి, నేను అదే పనిలో ఉన్నాం అరవింద్‌జీ" అన్నారు పంకజ్. అతిషి కేబినెట్ మినిస్టర్. ఐదు శాఖల్ని చూస్తున్నారు. పంకజ్ నేషనల్ సెక్రెటరీ.

మోదీని ఓడించడమే ధ్యేయంగా పెట్టుకున్నప్పుడు మోదీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. కూటమి ధ్యేయానికి, లక్ష్యానికి మధ్య కాస్త గ్యాప్ దొరికినా చాలు మోదీ 'భారతరత్న'ల్ని ప్రకటించేస్తున్నారు!

జోడో యాత్రకు బ్రేక్ ఇచ్చి రాహుల్ ఢిల్లీ వచ్చారని తెలిసి ఆయనకు ఫోన్ చేశాను.

"చెప్పండి కేజ్రీవాల్‌జీ... ఏమిటింత ఉదయాన్నే ఫోన్ చేశారు?" అన్నారు రాహుల్ నవ్వుతూ!!

టైమ్ చూశాను. పన్నెండు దాటుతోంది!

మనం కొంచెం ఫాస్ట్‌గా మూవ్ అవ్వాలి రాహుల్‌జీ అంటే బాగుండదని... "మనం ఇంకొంచెం ఫాస్ట్‌గా మూవ్ అవ్వాలి రాహుల్‌జీ" అన్నాను... నేను ఆయన మూడ్‌లోకి వెళ్లి, ఆయన్ని కూటమి మూడ్‌లోకి తెచ్చే ప్రయత్నంగా.

అబద్ధాలే ఆయుధాలు!

జనతంత్రం



వర్ధెల్లి మురళి



వర్తమాన భారత రాజకీయాల్లో అలవోకగా అబద్ధాలు చెప్పగలిగే నేర్పరి ఎవరు? ఈ ప్రశ్నకు తెలుగు రాష్ట్రాల్లోని 90 శాతం మంది ప్రజలు తడుముకోకుండా... తక్షణమే సమాధానం చెప్పగలరు. అబద్ధం - ఆయనా కవల పిల్లలన్నంతగా అపఖ్యాతిపాలైన ఆ నాయక శిరోమణి పేరు చంద్రబాబని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 'నిజం చెబితే ఆయన తల వేయి ముక్కలవుతుందని ముని శాపం వున్నది, అందువల్లనే ఆయన నిజం చెప్పడ'ని వైఎస్సార్ తరుచూ చెబుతుండేవారు. 'కళ్లార్పకుండా అబద్ధం చెప్పగలిగే వాడే చంద్రబాబ'ని జగన్‌మోహన్ రెడ్డి పలుమార్లు చెప్పారు.

అటువంటి చంద్రబాబు రామోజీరావు చెంతకు చేరారు. లేదా, రామోజీయే చంద్రబాబును చేరదీశారు. రామోజీది గోబెల్స్ అంశ. అంతకంటే నైపుణ్యం గలవాడు. గోబెల్స్‌ను తొండ అనుకుంటే, రామోజీని ఊసరవెల్లి అనుకోవాలి. భౌతిక శాస్త్రంలో న్యూటన్ వంటివాడు గోబెల్స్ అనుకుంటే, ఐన్‌స్టీన్ మాదిరిగా అప్‌డేటెడ్ వెర్షన్ రామోజీ. ఆయనకు రాసుకోవడానికి పత్రికా, చూసుకోవడానికి టీవీలూ, తీసుకోవడానికి స్టూడియో ఉన్న సంగతి తెలిసిందే. వాటి సాయంతో ప్రాపగాండా అనే సబ్జెక్టును అసత్యశాస్త్రంగా అభివృద్ధి చేశారు. రామోజీ–బాబులకు ఇంకొందరు పిల్ల గోబెల్స్ తోడయ్యారు. ఇంకేముంది? అసలే కోతి... కల్లు తాగింది. ఆపై నిప్పు తొక్కింది. దాన్ని ఎగరకుండా ఆపడం ఎవరి తరం?

ఆ కల్లు తాగిన కోతికే జనం యెల్లో మీడియా అనే వాడుక పేరు తగిలించారు. ఈ యెల్లో మీడియాకు జగన్‌మోహన్ రెడ్డి మీద ప్రత్యేకమైన ఆసక్తి ఉన్నదనే సంగతి తెలియనిది కాదు. పొలిటికల్ బాసు బాబు మీద మన యెల్లో మీడియా ఈగనైనా వాలనీయదు. ఆయన్ను కుర్చీలోంచి లాగి గిరాగిరా తిప్పి నేలకేసి కొడుతుంటే చూస్తూ ఊరుకుంటుందా? ఊరుకోదు కనుకనే 2014లో, ఆ తర్వాత 2019లో జగన్‌మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కోటి అబద్ధాల నోము నోచింది. నూరు అబద్ధాలాడైనా సరే ఒక పెళ్లి చేయమన్నారు కదా పెద్దలు. ఇదే స్ఫూర్తితో కోటి అబద్ధాలాడైనా సరే బాబును కుర్చీలో కూర్చోబెట్టాలనే సంకల్పాన్ని యెల్లో మీడియా తలదాల్చింది.

ఈసారి ఇంకా పెద్దఎత్తున శతకోటి అబద్ధాల నోమును ప్రారంభించినట్టున్నారు. యెల్లో పత్రికలూ, ఛానెళ్లూ అబద్ధాల మందుగుండును అడ్డదిడ్డంగా పేలుస్తున్నాయి. ఈ అడ్డగోలు కాల్పులు లక్ష్యాన్ని తాకలేకపోతున్నాయి. జనంలో విశ్వసనీయత పూర్తిగా సన్నగిల్లింది. వీళ్లు పొరపాటున ఎప్పుడో ఒక నిజం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. దాంతో కొత్త వార్‌ఫ్రంట్స్‌ను చంద్రబాబు ఓపెన్ చేశారు. తెలుగుదేశం - యెల్లో మీడియాల స్క్రిప్టును చదవడానికి, అబద్ధాలను వల్లె వేయడానికి వేరే గొంతులు కావాలి. వేరే ముఖాలు కనిపించాలి. ఇటువంటి పరకాయ ప్రవేశపు వ్యూహాలను చంద్రబాబు చాలా కాలంగానే అమలు చేస్తున్నారు. కాకపోతే ఇప్పుడు ఆ వ్యూహాలకు మరింత పదును పెట్టారు.

ఇతర పార్టీల్లో, వ్యవస్థల్లో, సంస్థల్లో తన మనుషులను జొప్పించి తనకు అవసరమైనట్టుగా ఆడించుకోవడం చంద్రబాబు వెన్నుపోటుతో నేర్చిన విద్య. చంద్రబాబు ఉచ్చులోపడి ఆయన మెప్పుకోసం ముఖ్యమంత్రి జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఒక న్యాయమూర్తి పరిస్థితిని నిన్ననే చూశాము. ఆ న్యాయమూర్తి వ్యవహారశైలిని తప్పుపడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తొలగించింది. పైనున్న వారి అండ చూసుకొని అభ్యంతరకరంగా వ్యవహరించిన న్యాయమూర్తికి శృంగభంగం తప్పలేదు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గద్దె నెక్కాలన్న లక్ష్యంతో అధికార పార్టీ మినహా మిగిలిన అన్ని పార్టీలతోనూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పొత్తులు పెట్టుకోవడానికి చంద్రబాబు పడుతున్న ప్రయాస కనిపిస్తూనే ఉన్నది.

ఇప్పటికే జనసేనను హత్తుకున్న బాబు బీజేపీ పెద్దల కటాక్షం కోసం నిరీక్షిస్తున్న సంగతి గమనిస్తూనే ఉన్నాము. ఇక రాష్ట్రంలో ఖాయిలాపడిన కాంగ్రెస్ పార్టీని చంద్రబాబు కౌలుకు తీసుకున్న సంగతి కూడా జగమెరిగిన సత్యమే. జనసేన, బీజేపీలు తనకు ఓట్లను జోడించాలి. కాంగ్రెస్ పార్టీ వైసీపీ ఓట్లను చీల్చాలి. ఇదీ చంద్రబాబు–రామోజీల స్వీట్‌డ్రీమ్. ప్రత్యక్ష పొత్తు పార్టీలతో పాటు పరోక్ష పొత్తు పార్టీ కూడా జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అబద్ధాలను ప్రచారం చేయాలి. అపోహలు సృష్టించాలి. అవసరమైన అబద్ధాల స్క్రిప్టును టీడీపీ అందజేస్తుంది. ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అదే పనిలో ఉన్నది. చంద్రబాబు ఆకాంక్షల మేరకే రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలి నియామకం కూడా జరిగింది. పీసీసీ అధ్యక్షురాలితో పాటు ఆ పార్టీ నాయకులు కూడా తెలుగుదేశం, యెల్లో మీడియా భాషనే మాట్లాడుతున్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు కేవీపీ రామచంద్రరావుకు ఇంచుమించు చంద్రబాబుకున్నంత రాజకీయ అనుభవం ఉన్నది. ఆయన నిన్న విజయవాడలో ఒక ప్రెస్‌మీట్ పెట్టారు. అందులో ఒక అద్భుతమైన, అనూహ్యమైన పొట్టలు పగిలేలా విరగబడి నవ్వించే సంచలన ఆరోపణ చేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వం నుంచి భారతీయ జనతా పార్టీకి ముడుపులు అందుతున్నాయట! కుబేరుడికి చందాలివ్వడమేమిటో! ప్రపంచంలోనే అత్యంత సంపన్న పార్టీగా బీజేపీకి పేరున్నది. పదేళ్లుగా అవిచ్ఛిన్నంగా కేంద్రంలో అధికారం చలాయిస్తున్నది. మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వాలూ వారివే. దేశంలోని బడా పారిశ్రామికవేత్తలంతా ఆ పార్టీ కనుసన్నల్లోనే మసులుకుంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పుడిప్పుడే కాలు చేయి కూడదీసుకుంటున్న రాష్ట్రం నుంచి వారికి ముడుపులు కావాలా? ఈ నికృష్టమైన ఆరోపణ చేయడానికి టీడీపీకి ధైర్యం సరిపోదు గనుక 'బంతి'ని కాంగ్రెస్‌కు పాస్ చేసింది. బాల్ దొరికిందని గోల్ కొట్టబోయి కేవీపీ బొక్కబోర్లా పడ్డారు.

అసలే కోతి... కల్లు తాగింది. ఆపై నిప్పు తొక్కింది. దాన్ని ఎగరకుండా ఆపడం ఎవరి తరం? ఆ కల్లు తాగిన కోతికే జనం యెల్లో మీడియా అనే వాడుక పేరు తగిలించారు. ఈ యెల్లో మీడియాకు జగన్‌మోహన్ రెడ్డి మీద ప్రత్యేకమైన ఆసక్తి ఉన్నదనే సంగతి తెలియనిది కాదు. పొలిటికల్ బాసు బాబు మీద మన యెల్లో మీడియా ఈగనైనా వాలనీయదు. ఆయన్ను కుర్చీలోంచి లాగి గిరాగిరా తిప్పి నేల కేసి కొడుతుంటే చూస్తూ ఊరుకుంటుందా? ఊరుకోదు కనుకనే 2014లో, ఆ తర్వాత 2019లో జగన్‌మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కోటి అబద్ధాల నోము నోచింది. నూరు అబద్ధాలాడైనా సరే ఒక పెళ్లి చేయమన్నారు కదా పెద్దలు. ఇదే స్ఫూర్తితో కోటి అబద్ధాలాడైనా సరే బాబును కుర్చీలో కూర్చోబెట్టాలనే సంకల్పాన్ని యెల్లో మీడియా తలదాల్చింది.
ఈసారి ఇంకా పెద్దఎత్తున శతకోటి అబద్ధాల నోమును ప్రారంభించినట్టున్నారు. యెల్లో పత్రికలూ, ఛానెళ్లూ అబద్ధాల మందుగుండును అడ్డదిడ్డంగా పేలుస్తున్నాయి. ఈ అడ్డగోలు కాల్పులు లక్ష్యాన్ని తాకలేకపోతున్నాయి. జనంలో విశ్వసనీయత పూర్తిగా సన్నగిల్లింది. వీళ్లు పొరపాటున ఎప్పుడో ఒక నిజం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. దాంతో కొత్త వార్‌ఫ్రంట్స్‌ను చంద్రబాబు ఓపెన్ చేశారు. తెలుగుదేశం - యెల్లో మీడియాల స్క్రిప్టును చదవడానికి, అబద్ధాలను వల్లె వేయడానికి వేరే గొంతులు కావాలి. వేరే ముఖాలు కనిపించాలి. ఇటువంటి పరకాయ ప్రవేశపు వ్యూహాలను చంద్రబాబు చాలా కాలంగానే అమలు చేస్తున్నారు. కాకపోతే ఇప్పుడు ఆ వ్యూహాలకు మరింత పదును పెట్టారు.

కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తెలుగుదేశం పార్టీతో కలిసి ఉమ్మడిగా అక్రమ కేసును బనాయించి జగన్‌మోహన్ రెడ్డిని అన్యాయంగా పదహారు నెలలు జైల్లో పెట్టిన సంగతి తెలిసిందే. ఉత్తి పుణ్యానికి అంతకాలం జైల్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ నాయకత్వం సంతృప్తి చెందినట్లు లేదు. ఆంధ్రప్రదేశ్ మంత్రులెవరూ అరెస్టు కావడం లేదేమిటని ఆయన చాలా బాధపడ్డారు. రాష్ట్రంలో అవినీతి జరుగుతున్నదని టీడీపీ యెల్లో మీడియా చేస్తున్న విషప్రచారానికి వంత పాడటమన్న మాట. ఇక రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలి సంగతి సరేసరి. వైసీపీకి మద్దతునిస్తున్న మైనారిటీల ఓట్లు చీల్చడానికి బాబు అప్పగించిన బాధ్యత నిర్వహణ కోసం ఆమె తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు జరిగితే జగన్‌మోహన్ రెడ్డి ఖండించలేదట! అసలు మణిపూర్‌లో జరిగిందేమిటి? మతాల మధ్యన ఘర్షణగా ఎందుకు చిత్రిస్తున్నారు? రోజూ పత్రికలు చదివే వారికి మణిపూర్ ఘటనల నేపథ్యం తెలిసే ఉంటుంది. అది రెండు తెగల మధ్యన ఏర్పడిన పరస్పర అపనమ్మకం. ఒకరి పట్ల ఒకరిపై అనుమానం. ఇక్కడ మతం లేదు. కొండ ప్రాంత షెడ్యూల్డ్ తెగ కుకీలకు, మైదాన ప్రాంత మెయితీలకు మధ్యన ఏర్పడిన విభేదాలు కారణం. మెయితీల్లో మెజారిటీ ప్రజలు హిందువులు కావడం, కుకీల్లో అత్యధికులు క్రైస్తవులు కావడం యాదృచ్ఛికం. ఈ వివాదానికి అది కారణం కాదు. మెయితీల్లో క్రైస్తవులు, మహ్మదీయులు కూడా ఉన్నారు. మెయితీలకు షెడ్యూల్డ్ తెగ హోదా కల్పించే ప్రతిపాదన పట్ల కుకీల్లో అభద్రతాభావం ఏర్పడింది. తమ భూములు కూడా క్రమంగా మైదాన ప్రాంతాల వారి చేతుల్లోకి వెళ్లి పోతాయేమోననే భయం కుకీలను ఆందోళనకు పురికొల్పింది. ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకం వల్ల ఘర్షణలు చెలరేగి కొన్ని సిగ్గుపడాల్సిన సంఘటనలు జరిగాయి.

కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కలిసి పరిష్కరించవలసిన స్థానిక సమస్యకు మతం రంగులు పులమడం, మత వైషమ్యాలు లేని రాష్ట్రంలో చిలువలు పలువలు చేర్చి రెచ్చగొట్టడం అవాంఛనీయం. తమ పబ్బం గడుపుకోవడానికి కుటుంబాలను చీల్చడం, కులాల మధ్య కుంపట్లు పెట్టడం, మతాల మధ్య చిచ్చుపెట్టడం వంటి పనులకు కొందరు రాజకీయవేత్తలు వెనుకాడరు. తమ నోటి వెంట వస్తే రక్తి కట్టవనుకున్న సంభాషణల్ని ఇతరుల చేత పలికిస్తారు. ఆ స్క్రిప్టును చదివేవాళ్లు ఒకటికి పదిసార్లు ఆలోచించి చదవడం మంచిది.

అధికారపక్షం మీద అబద్ధాలనే ఆయుధాలుగా ప్రయోగించే కార్యక్రమంలో భాగంగా యెల్లో మీడియా, జనసేనలతోపాటు ఈ వారం కాంగ్రెస్ పరివారాన్ని కూడా చంద్రబాబు రంగంలోకి దించారు. దాంతోపాటు ఒకానొక సర్వే సంస్థను కూడా ప్రయోగించారు. దాని పేరు సీ–వోటర్. ఈ సంస్థకు విశ్వసనీయత లేదనీ, ఈ సంస్థతో చంద్రబాబుకు అక్రమ సంబంధం ఉన్నదనీ చెప్పడానికి కావలసినన్ని రుజువులున్నాయి. ఒక ప్రొఫెషనల్ సంస్థ ఎన్నికల కంటే ముందే ప్రజల మూడ్‌ను అంచనా కట్టి రిపోర్టు ఇస్తే అది కనీసం 90 శాతమన్నా వాస్తవానికి దగ్గరగా ఉండాలి. అప్పుడే దాని ప్రొఫెషనలిజం మీద నమ్మకం కుదురుతుంది. గత రెండు దశాబ్దాలుగా మన దేశంలో సెఫాలజీ ఒక శాస్త్రంగా బాగా వేళ్లూనుకున్నది. 90 నుంచి 95 శాతం వరకు కచ్చితత్వంతో చాలా సంస్థలు రిపోర్టులు ఇవ్వగలుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కచ్చితత్వం లేకపోయినా ట్రెండ్‌నయితే సరిగ్గానే పట్టుకుంటున్నారు. విజేతను ముందుగానే గుర్తించగలుగుతున్నారు.

2019లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 86 శాతం (151) అసెంబ్లీ సీట్లను, 88 శాతం (22) పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నది. ఇటువంటి భారీ విజయాల సందర్భాన్ని వేవ్‌గా, ప్రభంజనంగా పేర్కొంటారు. ప్రభంజనం ఉన్న సందర్భాల్లో ఔత్సాహిక సర్వే సంస్థలు సైతం విజేతను సరిగ్గానే ఊహిస్తాయి. సీట్ల సంఖ్యను చెప్పడంలో ప్రొఫెషనల్ సంస్థలు కొంతమేరకు దగ్గరగా రావచ్చు. ఇటువంటి సందర్భాల్లో కూడా సీట్ల సంఖ్యను పక్కనబెట్టి అసలు విజేతనే తప్పుగా ఊహించేవాడు ఎవడైనా ఉంటాడా? ఒక్కడున్నాడు. వాడే సీ–వోటర్. ముందస్తు సర్వేలో వైసీపీకి 10 సీట్లు, టీడీపీకి 15 సీట్లు వస్తాయని రిపోర్టు ఇచ్చాడు. పోలింగ్ జరిగిన రోజు ఎగ్జిట్ పోల్‌లో కొద్దిగా సవరించి వైసీపీకి 11, టీడీపీకి 14 ఇచ్చాడు. వాస్తవ ఫలితం తెలిసిందే. వైసీపీకి 22, టీడీపీకి 3 సీట్లు వచ్చాయి. ఆ మూడు సీట్లను కూడా పదివేల లోపు ఓట్ల తేడాతోనే టీడీపీ గెలిచింది. అంత వేవ్‌ను అంచనా వేయలేకపోతే అది ఒక ప్రొఫెషనల్ సంస్థగా పని చేయడం తగునా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004లో జరిగిన ఎన్నికలను పరిశీలిద్దాం. పోలింగ్ ముగిసిన రోజున సీ–వోటర్ సంస్థ ప్రెస్‌మీట్ పెట్టి తెలుగుదేశం 160 సీట్లు గెలవబోతున్నదని ప్రకటించింది. వాస్తవానికి ఆ ఎన్నికల్లో టీడీపీకి 47 అసెంబ్లీ సీట్లు మాత్రమే దక్కాయి. ప్రొఫెషనల్ సంస్థ చేసే సర్వే ఇంత దారుణంగా వికటిస్తుందా? వచ్చే ఎన్నికలకు సంబంధించి గడిచిన నెల రోజుల్లో 13 సర్వేలు వచ్చాయి. అందులో పన్నెండు సర్వేలు వైసీపీ గెలుస్తుందని చెప్పాయి. 47.7 నుంచి 51 శాతం వరకు ఆ పార్టీ వోట్ షేర్‌ను అంచనా వేశాయి. టీడీపీ గెలుస్తుందని అంచనా వేసినవాడు మళ్లీ ఒకే ఒక్కడు. వాడే సీ–వోటర్. టీడీపీకి 17 పార్లమెంట్ సీట్లు, వైసీపీకి 8 పార్లమెంట్ సీట్లు వస్తాయని ఆ సంస్థ అంచనా వేసింది. వైసీపీకి 41 శాతం, టీడీపీ కూటమికి 45 శాతం ఓటు షేర్ ఉన్నట్టు ప్రకటించింది. ఊరందరిదీ ఒక దారైతే ఉలిపి కట్టెది ఇంకో దారి అంటారు. ఇప్పుడు సీ–వోటర్ అనే సంస్థదీ అదే దారి.

చంద్రబాబుకు సంబంధించిన ఎన్నికలు జరిగే ప్రతి సందర్భంలోనూ ఈ సంస్థ ఆయన పార్టీయే గెలుస్తుందని రిపోర్టులు ఇచ్చింది. గడిచిన 25 సంవత్సరాలుగా ఈ సంస్థది ఇదే కథ. చంద్రబాబు అనగానే ఆటోమేటిక్‌గా విజేత అని వచ్చేట్టు కంప్యూటర్ ప్రోగ్రామింగేదో వీళ్ల దగ్గర ఉన్నట్టున్నది. సీ–వోటర్ అనే సంస్థ చంద్రబాబు పెంపుడు చిలక అనడానికి ఈ ఉదాహరణలు సరిపోతాయి. ఈ పెంపుడు చిలక పలికిందని గడిచిన రెండు రోజులుగా యెల్లో మీడియా పండుగ చేసుకుంటున్నది. కానీ క్షేత్రస్థాయి ఫీడ్‌బ్యాక్ ప్రకారం ఐదేళ్ల కిందటి ఫలితాలే ఆంధ్రప్రదేశ్‌లో పునరావృతం కాబోతున్నాయని ఘంటాపథంగా చెప్పవచ్చు.

vardhelli1959@gmail.com


2019లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 86 శాతం (151) అసెంబ్లీ సీట్లను, 88 శాతం (22) పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నది. ఇటువంటి భారీ విజయాల సందర్భాన్ని వేవ్‌గా, ప్రభంజనంగా పేర్కొంటారు. ప్రభంజనం ఉన్న సందర్భాల్లో ఔత్సాహిక సర్వే సంస్థలు సైతం విజేతను సరిగ్గానే ఊహిస్తాయి. సీట్ల సంఖ్యను చెప్పడంలో ప్రొఫెషనల్ సంస్థలు కొంతమేరకు దగ్గరగా రావచ్చు. ఇటువంటి సందర్భాల్లో కూడా సీట్ల సంఖ్యను పక్కనబెట్టి అసలు విజేతనే తప్పుగా ఊహించేవాడు ఎవడైనా ఉంటాడా? ఒక్కడున్నాడు. వాడే సీ–వోటర్. ముందస్తు సర్వేలో వైసీపీకి 10 సీట్లు, టీడీపీకి 15 సీట్లు వస్తాయని రిపోర్టు ఇచ్చాడు. పోలింగ్ జరిగిన రోజు ఎగ్జిట్ పోల్‌లో కొద్దిగా సవరించి వైసీపీకి 11, టీడీపీకి 14 ఇచ్చాడు. వాస్తవ ఫలితం తెలిసిందే. వైసీపీకి 22, టీడీపీకి 3 సీట్లు వచ్చాయి. ఆ మూడు సీట్లను కూడా పదివేల లోపు ఓట్ల తేడాతోనే టీడీపీ గెలిచింది. అంత వేవ్‌ను అంచనా వేయలేకపోతే అది ఒక ప్రొఫెషనల్ సంస్థగా పని చేయడం తగునా?
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004లో జరిగిన ఎన్నికలను పరిశీలిద్దాం. పోలింగ్ ముగిసిన రోజున సీ–వోటర్ సంస్థ ప్రెస్‌మీట్ పెట్టి తెలుగుదేశం 160 సీట్లు గెలవబోతున్నదని ప్రకటించింది. వాస్తవానికి ఆ ఎన్నికల్లో టీడీపీకి 47 అసెంబ్లీ సీట్లు మాత్రమే దక్కాయి. ప్రొఫెషనల్ సంస్థ చేసే సర్వే ఇంత దారుణంగా వికటిస్తుందా? వచ్చే ఎన్నికలకు సంబంధించి గడిచిన నెల రోజుల్లో 13 సర్వేలు వచ్చాయి. అందులో పన్నెండు సర్వేలు వైసీపీ గెలుస్తుందని చెప్పాయి. టీడీపీ గెలుస్తుందని అంచనా వేసినవాడు మళ్లీ ఒకే ఒక్కడు. వాడే సీ–వోటర్.

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com

కమ్యూనిస్టు విప్లవయోధుడు

కమ్యూనిస్టు విప్లవోద్యమ అగ్రనాయకుల్లో ఒకరైన కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి (టీఎన్) జన్మించి ఈ ఫిబ్రవరి 11 నాటికి 107 సంవత్సరాలు. భారత విప్లవ రాజకీయరంగంలో 35 ఏళ్లకు పైగా వెలుగొంది పీడిత ప్రజల హృదయాలలో ఆయన శాశ్వత స్థానం సంపాదించారు. తరిమెల నాగిరెడ్డి 1917లో అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో పుట్టారు. తాను భూస్వామ్య కుటుంబంలో జన్మించినా దేశంలో కొనసాగుతున్న ఫ్యూడల్ దోపిడీ వ్యవస్థను భూస్థాపితం చేయటానికి, సమ సమాజ స్థాపనకు తన సర్వస్వాన్నీ అర్పించి దేశవ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందారు. టీఎన్ ఎమర్జన్సీ కాలంలో వెంకట్రామయ్య అనే మారు పేరుతో ఉస్మానియా ఆసుపత్రిలో చేరి 1976 జూలై 28న అమరులైనారు. తన విద్యార్థి దశలోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. బెనారస్ విశ్వవిద్యాలయంలో చదువుతూ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. చదువు అయిన వెంటనే కార్మిక, కర్షకుల కొరకు ఉద్యమించారు. 1940లో 'యుద్ధం– దాని ఆర్థిక ప్రభావం' అనే పుస్తకాన్ని ప్రచురించి ఏడాది కఠిన కారాగారశిక్షను అనుభవించారు.

కా౹౹ టీఎన్ చక్కని వక్త. అసెంబ్లీ, పార్లమెంట్‌లో ఆయన ఉపన్యాసాలను అధికార, ప్రతిపక్ష సభ్యులు శ్రద్ధతో వినేవారు. కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు (డీవీ)తో కలిసి మనదేశ పీడిత ప్రజల విముక్తికి అవసరమైన సరైన విప్లవపంథాను రూపకల్పన చేయడంలో, ఈ పంథాను దేశమంతటా వ్యాపింప చేయటంలో చరిత్రాత్మకమైన పాత్రను నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనపైనా, మరో 60 మందిపైనా పెట్టిన కుట్రకేసు విచారణ సందర్భంగా జైలులో ఉన్నప్పుడు (1970–72) ఆయన ప్రస్తుత భారత ఆర్థిక వ్యవస్థపై 'తాకట్టులో భారతదేశం' అనే ప్రసిద్ధ గ్రంథాన్ని రచించారు. దానిని కోర్టులో ఒక ప్రకటన రూపంలో చదివారు. ఆ పుస్తకంలో ఆయన చేసిన నిర్ధారణలు నేటికీ అక్షర సత్యాలే.



కా౹౹ తరిమెల నాగిరెడ్డి


1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో తన బావ నీలం సంజీవరెడ్డిని ఓడించి అనంతపురం శాసనసభ్యునిగా తొలిసారిగా ఎన్నికయ్యారు. 35 ఏళ్ళ వయస్సులోనే మద్రాసు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకునిగా తన రాజకీయ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించారు. 1969 మార్చిలో తమ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి అసెంబ్లీలో సంచలనాత్మకమైన ఉపన్యాసాన్ని ఇచ్చారు. పాలకవర్గాలు దేశాన్ని విదేశీ పెట్టుబడిదారులకు తాకట్టు పెడ్తూ వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధానాలనూ, భూస్వాముల ప్రయోజనాలనూ పరిరక్షించే విధానాలను అనుసరిస్తున్నాయనీ అన్నారు. దేశాభివృద్ధి కంటే రక్షణ చర్యలకే ప్రాధాన్యతనిస్తూ పెరుగుతున్న ఆర్థిక సంక్షోభాన్ని నివారించే చర్యలను అసెంబ్లీ, పార్లమెంటులు చేపట్టకుండా ఈ సంక్షోభ తీవ్రతను మరింతగా పెంచే విధానాలను అవలంబిస్తున్నాయనీ అన్నారు.

ఆయన భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రవేశించిన మితవాద, అతివాద, అవకాశవాదాలకూ, తప్పుడు ధోరణులకూ వ్యతిరేకంగా డీవీతో కలిసి రాజీలేని పోరాటం నిర్వహించి సరైన విప్లవ పంథాను పరిరక్షించారు. ఈ క్రమంలోనే 1975లో కా౹౹ డీవీతో కలిసి యూసీసీఆర్ (ఎమ్‌ఎల్)ను స్థాపించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కా౹౹ టీఎన్ తన జీవితకాలమంతటా అత్యున్నత విప్లవ ప్రమాణాలను పాటించారు.

– సి. భాస్కర్, యూసీసీఆర్ (ఎమ్ఎల్)
(నేడు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి జయంతి)

ప్రాప్తి సూత్రం

పాలసముద్రం మధ్య ఏర్పడిన లంకలో ఉన్నది ఒక కొంగ. అది సామాన్యమైన కొంగ కాదు. శ్రీ విష్ణుమూర్తి నాభి కమలం నుంచి ఉద్భవించిన బ్రహ్మదేవునికి వాహనమైన హంసకు మిత్రురాలు. అయినప్పటికీ 'ఓహో ఇది నా వాహనమైన హంసకు మిత్రురాలు కదా, దీనికి క్షీరసముద్రంలోని క్షీరాన్ని ఆహారంగా చేద్దా'మన్న' ఆలోచన చెయ్యలేదు బ్రహ్మదేవుడు. అన్ని కొంగలకు లాగానే దానికి కూడా



నత్తగుల్లలనే ఆహారంగా చేసి యథావిధిగా దాని పొడువాటి ముక్కుతో వాటిని పట్టి పొట్టలో వేసుకుని ఆకలి తీర్చుకునేట్టు చేశాడు. అలా ఒకవేళ కొంగలను తీసుకెళ్ళి క్షీరసాగరంలో పడేసినా వాటికి ఆహారంగా నత్తగుల్లలే పనికొస్తాయిగాని, చుట్టూ పుష్కలంగా ఉన్న పాలు కాదని చెబుతూ 'క్షీరాబ్ధిలంకలో చేరినప్పటికీ, కొంగ తిండికి నత్తగుల్లలే కదా!' అని మనకు ఒక సామెత పుట్టింది. బ్రహ్మదేవుడు నిర్దేశించిన ఈ సంగతిని దృష్టిలో ఉంచుకునే చామర్తి శేషగిరి అనే కవి తాను రచించిన 'నమశ్శివాయ శతకము' లోని ఈ క్రింది పద్యంలో 'ప్రాప్తి సూత్రము' అనే పదబంధం ద్వారా ఒక మంచి విషయాన్ని చెప్పాడు:

గీ. ఎంత దొరనాశ్రయించిన నేమి? తనదు / ప్రాప్తి సూత్రంబు కొలది సంభవము గాంచు
నజుని మోపరి హంసకేమయ్యె భుక్తి / మథితగజదనుజాయ నమశ్శివాయ!

పద్యంలో చెప్ప తలపెట్టిన భావం పరిధి చాలా విశాలమైనదైనపుడు, అందుకు సరితూగే మాటలను ఒక్కొకపుడు కవికి తానే నూతనంగా రూపకల్పన చేసుకోవాల్సిన అవసరం కలుగుతుంది. 'ప్రాప్తి సూత్రము' అనే జోడు మాటల పదబంధం ఈ అవసరంతో రూపకల్పన చేసినదే! ఒక వ్యక్తికి ఏదైతే లభించేదిగా బ్రహ్మచే నిర్దేశించబడి ఉంటుందో అది ఆ వ్యక్తికి పుట్టడంతోటే బ్రహ్మ కల్పించిన 'ప్రాప్తి' అనబడుతుంది. అలా బ్రహ్మ లిఖితమైన 'ప్రాప్తి' నియమాన్ని దాటి ఎవరికీ ఏమీ సంభవించడం జరగదు. దానికి నిదర్శనం ఏమిటంటే, సాక్షాత్తూ బ్రహ్మదేవునికి వాహనమైన హంస, ఆహారంగా తామరతూండ్లలోని గుజ్జుతో సరిపెట్టుకొంటుంది. అది బ్రహ్మదేవుడు కల్పించిన నియమం. అందుకు తిరుగు ఉండదు. అలాగే ధనబలం, అధికారబలం పుష్కలంగా ఉన్న వాళ్ళ అండ ఒక్కటే సరిపోదు. ఆ అండతో సమకూరే లాభాన్ని అనుభవించే ప్రాప్తి ఉండాలి. అది లేనప్పుడు ఎంత పాకులాడినా ఏమీ ప్రయోజనం ఉండదు అని పై ఉదాహరణతో సారాంశంగా చెప్పబడింది.

– భట్టు వెంకటరావు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899

కాంగ్రెస్ 420 హామీలు నెరవేరాలంటే అదనంగా రూ.1.25 లక్షల కోట్లు కావాలి

- ఈ బడ్జెట్‌లో కేటాయించింది రూ.53 వేల కోట్లే
- కేసీఆర్‌ను తీస్‌మార్ ఖాన్ లే ఏమీ చేయలేకపోయారు... బుడ్డర్‌ఖాన్ నీవెంత
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్


సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో తలసాని, మహమూద్ అలీ తదితరులు

రాంగోపాల్‌పేట(హైదరాబాద్): ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు నెరవేరాలంటే అదనంగా రూ.1.25 లక్షల కోట్లు అవసరమని, ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.53 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన శనివారం సికింద్రాబాద్‌లోని ఎస్వీఐటీ ఆడిటోరియంలో సనత్‌నగర్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 'మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలు 1.67 కోట్ల మంది ఉన్నారు. ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తే నెలకు రూ.4500 కోట్లు... సంవత్సరానికి రూ.54 వేల కోట్లు అవుతుంది. మిగతా పథకాలు ఎలా అమలు చేస్తారు. 100 రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే వారి భరతం పడతాం. రుణమాఫీకే రూ.39వేల కోట్లు కావాలి. రైతుభరోసాకు రూ.24వేల కోట్లు కావాలి. ఇవన్నీ అమలు చేస్తే అదనంగా 1.25లక్షల కోట్లు అవసరం. కానీ నేటి బడ్జెట్ మేడిపండు చందంగా ఉందని' విమర్శించారు. బీఆర్ఎస్‌ను 100 మీటర్ల బొంద తవ్వి పెడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటున్నారని, గడ్డపారలు పట్టుకొని లంకెబిందెల కోసం తిరగడం ఆయనకు అలవాటేనని, అందుకే తవ్వుడు గురించి మాట్లాడుతున్నాడన్నారు. 24 ఏళ్లలో కేసీఆర్‌ను ఖతం చేస్తాం అంటూ ఎంతోమంది తీస్మార్ఖాన్‌లు వచ్చినా ఏమీ చేయలేకపోయారని, నీలాంటి బుడ్డర్‌ఖాన్‌లతో ఏమవుతుందని ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులను ధారాదత్తం చేస్తూ ఈ దద్దమ్మ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఈనెల 13వ తేదీన నల్లగొండలో తలపెట్టిన సభను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, పద్మారావు, ముఠాగోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి, దానం నాగేందర్, ఎమ్మెల్సీ మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం కట్టింది మేము..చూడాల్సింది మీరే

'కాళేశ్వరం ప్రాజెక్టు ఓ అద్భుతం, దానిని కట్టింది మా ప్రభుత్వమే. కాళేశ్వరం గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియని విషయాలు ఉంటే తెలుసుకోవచ్చు. కాళేశ్వరం కట్టిందే మేము.. అయితే చూడాల్సింది కాంగ్రెస్ పార్టీనే'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో కేటీఆర్ తనను కలిసిన మీడియా ప్రతినిధులతో కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రాజెక్టులో ఏవైనా చిన్నచిన్న ఇబ్బందులు ఉంటే సరిచేయాలి. అందుకు అవసరమైన పూర్తి యంత్రాంగం ప్రభుత్వం వద్ద ఉంది. మేడిగడ్డ సమస్యను చూపుతూ మొత్తం ప్రాజెక్టు పూర్తిగా విఫలమైందనే కుటిల ప్రయత్నం చేయడం.. సూర్యుడి మీద ఉమ్మడం లాంటిదే. ప్రాజెక్టులో తప్పులు జరిగితే బయటపెట్టాలని, ఏ విచారణకైనా సిద్ధమేనని గతంలోనే పదులసార్లు చెప్పాం' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం గొప్పతనంతోపాటు కాలువలు, పంప్‌హౌస్‌లు ఎన్ని ఉన్నాయని కాంగ్రెస్ తెలుసుకోవచ్చు. కానీ కాళేశ్వరం గురించి కాంగ్రెస్ నేతలకు కనీస ఇంగిత జ్ఞానం లేదు.అని కేటీఆర్ పేర్కొన్నారు. 'రాష్ట్రాన్ని నడుపుతున్న వ్యక్తి ఒక క్రిమినల్. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ. ఆయనకు క్రిమినల్ ఆలోచనలు తప్ప ఇంకొకటి లేదు. అధికారం ఆయన చేతిలో ఉంది కాబట్టి ఎవరిపైనైనా నిరభ్యంతరంగా చర్యలు తీసుకోవచ్చు'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

'కొండంత ఆశలు.. గోరంత అమలు లేని బడ్జెట్'



సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశ పరిచిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ...కొండంత ఆశలు... గోరంత అమలు లేని బడ్జెట్‌లా ఉందని ధ్వజమెత్తారు. రూ.19,746 కోట్ల వ్యవసాయ బడ్జెట్‌లో జీతాలే రూ.3 వేల కోట్లు పోతాయని, మిగతా డబ్బులో పంట బీమా, రుణమాఫీ, రైతుబంధు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా ఒక్క రైతు భరోసాకే రూ.22 వేల కోట్లు కావాలని, రుణమాఫీ ప్రకటన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని, బడ్జెట్‌పై కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతోందన్నారు.

బీఆర్ఎస్ ఒరవడిలోనే కాంగ్రెస్ బడ్జెట్: ఈటల



సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం ఒరవడిలోనే కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ఉందని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్ విమర్శించారు. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.2,75,891 కోట్లలో రూ.40 వేల కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టే ఆస్కారం కనబడటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను బట్టి చూస్తే మాత్రం రూ.5 లక్షల కోట్లు ఖర్చు పెడితేనే హామీలు అమలయ్యేలా కనబడుతోందని చెప్పారు. శనివారం బీజేపీ కార్యాలయంలో ఈటల మీడియాతో మాట్లాడుతూ 'రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీలకు ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లకు గాను లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని కాంగ్రెస్ చెప్పింది. అయితే బడ్జెట్‌లో కేవలం రూ.8 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు రూ.19,746 కోట్లే కేటాయించారు. రైతుబంధు (భరోసా) కోసం రూ.15 వేలు.. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామంది. ఇవన్నీ అమలు చేయాలంటే ఈ బడ్జెట్ ఎలా సరిపోతుంది? రుణమాఫీ ఏడాది ఉంటుందా లేదా? స్పష్టత ఇవ్వలేదు' అని ఈటల వ్యాఖ్యానించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం, వితంతువులకు, ఒంటరి మహిళలకు ప్రతినెలా రూ.4 వేలు ఇవ్వాల్సి ఉంది కానీ, వాటికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు.

ఇదండీ నేమ్ చేంజింగ్ ప్రభుత్వం

- కాంగ్రెస్ హామీలకు బడ్జెట్‌లో నిధులేవీ?.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుతం పాలన సాగిస్తున్నది నేమ్ చేంజింగ్ ప్రభుత్వమే తప్ప గేమ్ చేంజింగ్ ప్రభుత్వం కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. పాత పేర్లను మార్చి కొత్త పేర్లను పెడతామని మాట్లాడటమే తప్ప, ప్రగతి గేర్లను మార్చే ఆలోచన లేదని అన్నారు. శనివారం శాసనమండలి ఆవరణలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలసి ఆమె మీడియాతో మాట్లాడారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరిట ఆడబిడ్డల వివాహాలకు కేసీఆర్ ప్రభుత్వం రూ. లక్ష చొప్పున అందించేదని, దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. బడ్జెట్‌లో మాత్రం నిధులు కేటాయించలేదని ధ్వజమెత్తారు. ఆశా వర్కర్ల జీతాలను రూ.18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఇచ్చిన హామీని కూడా బడ్జెట్లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయిందని ధ్వజమెత్తారు. మైనారిటీల సంక్షేమానికి కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఒక్క నిమిషం కూడా విద్యుత్తు కోత లేదని, కానీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే రోజూ 3 నుంచి 4 గంటల పాటు కరెంటు పోతోందని విమర్శించారు.

ముమ్మాటికీ హామీల ఎగవేత బడ్జెట్టే..

- బీజేపీ ఎమ్మెల్యేలు

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రైతులకు, నిరుద్యోగులకు మొండిచేయి చూపిందని, ఇది ముమ్మాటికీ హామీల ఎగవేత బడ్జెట్ అని బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాలతో కలిసి మాట్లాడారు. ఆర్థిక మంత్రి భట్టి ప్రసంగం రాజకీయ ప్రసంగంలా ఉందని, ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేలా కనిపించడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తొలి బడ్జెట్ అన్నివర్గాల ప్రజలను నిరాశపరిచిందన్నారు. మీరు చెప్పిన హామీలు, గ్యారంటీలు బారెడు అని, కేటాయించిన నిధులు మాత్రం మూరెడే అని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ వైఫల్యాలను చెప్పే ప్రయత్నంపైనే ఫోకస్ చేశారని, అభివృద్ధి నిధుల కేటాయింపుపై దృష్టిపెట్టలేదని అన్నారు.

ఇది వాస్తవిక బడ్జెట్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ వాస్తవిక బడ్జెట్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితిపై వాస్తవాలను చెబుతూ ప్రజలను మెప్పించేవిధంగా ఆర్థిక క్రమశిక్షణతో కూడుకున్న బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ బడ్జెట్లు అరచేతిలో స్వర్గం చూపించేవిధంగా ఉండేవని, చెల్లని జీవోలు ఇచ్చి ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయని ఉదంతాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. పాత ప్రాజెక్టును పక్కకు పెట్టి కొత్త ప్రాజెక్టు పేరుతో ప్రజాధనం దుబారా చేసిందని ఆరోపించారు.

క్లుప్తంగా...

ప్రతిపక్ష నాయకుడికి చాంబర్ కేటాయించండి

స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతిపత్రం



సాక్షి, హైదరాబాద్: శాసనసభ లాబీల్లో ప్రతిపక్ష నాయకుడి అవసరాలకు అనుగుణంగా చాంబర్‌ను కేటాయించాలని బీఆర్ఎస్ శాసన సభా పక్షం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బీఆర్ఎస్ శాసనసభ్యులు శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. దశాబ్దాలుగా వినియోగిస్తున్న ప్రతిపక్ష నాయకుడి చాంబర్‌ను మూసివేసి ఇరుకున్న ఒకే గదిని కేటాయించడంపై బీఆర్ఎస్ ఎల్పీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. 39 మంది ఎమ్మెల్యేలు కలిగిన బీఆర్ఎస్ పార్టీ పక్షం నేతకు ప్రస్తుతం కేటాయించిన గది అవసరాలకు సరిపోదని, వీలుంటే పాత చాంబర్‌ను కేటాయించాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతిపక్ష నాయకుడికి కనీసం రెండు గదులతో కూడిన చాంబర్‌ను కలుపుకుని మొత్తం 3 గదులు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, యాదయ్య, చింతా ప్రభాకర్ తదితరులున్నారు.

20 నుంచి బీజేపీ విజయ సంకల్ప రథయాత్రలు

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ సెగ్మెంట్‌ల పరిధిలో ఈ నెల 20 నుంచి 29 వరకు విజయసంకల్ప రథ (బస్సు)యాత్రలకు బీజేపీ సిద్ధమైంది. త్వరలో పార్లమెంట్ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో పూరిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకు ఈ యాత్రలకు శ్రీకారం చుడుతోంది. ఒకవేళ కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లు కవర్ కాకపోతే మార్చి 1, 2 తేదీలకు వరకు పొడిగించే అవకాశముంది. తెలంగాణలోని 17 ఎంపీ సీట్లను ఇప్పటికే ఐదు క్లస్టర్లుగా విభజించిన విషయం తెలిసిందే. ఐదు క్లస్టర్లుగా వీటికి కృష్ణా, కొమురంభీమ్, శాతవాహన, కాకతీయ, భాగ్యనగర్ విజయ సంకల్ప యాత్రలుగా నామకరణం చేసినట్టు తెలిసింది. ఆయా క్లస్టర్ల పరిధిలో ఈ యాత్ర ఎక్కడ ప్రారంభించాలి, ఎక్కడ ముగించాలి అనేదానిపై తర్వలోనే షెడ్యూల్ విడుదల చేయనున్నారు.

దేశ ప్రగతి పీవీ పుణ్యమే

- బీజేపీ నేతల ప్రశంస

సాక్షి, హైదరాబాద్: భారత ఆర్థిక వ్యవస్థను తన మేధస్సుతో, ఆర్థిక సంస్కరణలతో పురోభివృద్ధిలో నిలిపిన మహనీయుడు దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని బీజేపీ నేతలు ప్రశంసించారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదంతో రాజకీయ పార్టీలకతీతంగా మోదీ ప్రభుత్వం భారతరత్న అవార్డులు ప్రకటించిందన్నారు. వారు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పీవీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ నాయకులు మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

'పెట్టుబడుల కోసం రేవంత్‌తో విదేశీ పర్యటన'



సాక్షి, హైదరాబాద్: విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు అక్టోబర్ 2న హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు శనివారం అసెంబ్లీకి వచ్చిన పాల్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత సీఎం రేవంత్, తాను కలిసి విదేశీ పర్యటనలకు వెళ్లాలనుకుంటున్నామని, ఈ పర్యటనలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. రేవంత్ సమర్థుడైన సీఎం అని, తమ్ముడు రేవంత్ నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కబడుతుందనే నమ్మకం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేస్తానని వెల్లడించారు.

ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ మోసం బయటపడింది

- కేసీఆర్‌ది అంకెల గారడీ
- కానీ కాంగ్రెస్‌ది అంకెలతో పాటు మాటల గారడీ
- హామీలు అమలుచేయకుండా తప్పించుకునే కుట్ర
- రాష్ట్ర బడ్జెట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజం



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రాష్ట్రానికి ఆ పార్టీ చేసిన మోసం బయటపడిందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పాలన అంకెల గారడీ అయితే.. కాంగ్రెస్‌ది అంకెలతో పాటు మాటల గారడీ సర్కార్ అని విమర్శించారు. ''మొత్తంగా ఈ బడ్జెట్.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్పుడు చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా తప్పించుకునేలా కనబడుతోంది. ఇది తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ చేసిన దారుణ మోసం''అని మండిపడ్డారు. బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదనలను చూస్తే.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన గ్యారంటీ.. ఇక అమలు కానట్టేనన్నారు. 'సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు (రూ. 28 వేల కోట్లు) ఏమాత్రం సరిపోవు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వమూ చేస్తోంది. గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు చెల్లించాల్సిన వడ్డీకి కూడా ఈ నిధులు సరిపోవు'అని వ్యాఖ్యానించారు.

అసలు 'రాజీవ్ ఆరోగ్య శ్రీ'అమలవుతుందా?

బడ్జెట్‌లో వైద్యరంగానికి రూ.11వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. అసలు 'రాజీవ్ ఆరోగ్య శ్రీ'ని తెలంగాణలో అమలు చేస్తుందా? దీనికోసం ఎన్ని నిధులు అవసరం? ఎంత కేటాయించారు? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. మైనారిటీలకు (15 శాతం జనాభాకి) రూ.2,200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. 50 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీల సంక్షేమానికి రూ.8 వేల కోట్లు మాత్రమే కేటాయించి బీసీలను మోసం చేసిందని విమర్శించారు.వ్యవసాయానికి రూ.19,746 కోట్లు కేటాయించారని, మరి రైతుబంధు (భరోసా), రైతు రుణమాఫీ, పంట బీమా, రైతు బీమా, వడ్డీ లేని పంటరుణాలు, విత్తనాభివృద్ధి పరిస్థితి ఏమిటని నిలదీశారు.

ఇక ఈ ఏడాది పంచాయతీ ఎన్నికలు లేనట్టేనా?

కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల్లో... మొదటి సమావేశంలోనే బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధం చేస్తామన్నారనీ కానీ ఆ వాగ్దానాన్ని తుంగలో తొక్కి బీసీలను నిలువునా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. బడ్జెట్ 73వ రాజ్యాంగ సవరణ గురించి చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అంబేడ్కర్ మాటలను ఉటంకించారు. కానీ అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. 'కాంగ్రెస్ 6 గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్ల గురించి గొప్పగా చెప్పుకున్నరు. బడ్జెట్‌లో కేటాయించింది మాత్రం రూ. 7,700 కోట్లు. మీరు వాగ్దానం చేసినట్లుగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల కట్టడానికి మొత్తం రూ. 22 వేల కోట్లు అవసరమైతే.. ఇచ్చింది రూ.7,700 కోట్లు మాత్రమే'అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

రామానాయుడు కుటుంబానికి హైకోర్టులో ఊరట

- గోపనపల్లి భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన డిక్లరేషన్ రద్దు

సాక్షి, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లి భూముల వ్యవహారంలో నిర్మాత రామానాయుడు కుటుంబానికి హైకోర్టులో ఊరట లభించింది. ఐటీ పార్క్ నిర్మాణం కోసం గోపనపల్లిలోని వీరి భూ సేకరణకు సెక్షన్ 6 (1) ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన డిక్లరేషన్‌ను కొట్టివేసింది. గోపనపల్లిలో భూ సేకరణకు సెక్షన్ 6 (1) ప్రకారం అధికారులు డిక్లరేషన్ జారీ చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ 2005లో నిర్మాత డి.రామానాయుడు ఆయన కుటుంబ సభ్యులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రామంలో వివిధ సర్వే నంబర్లలోని సుమారు 26 ఎకరాల భూమి తమదేనని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం తీర్పు వెలువరించింది. చట్టంలోని సెక్షన్ 4 (1) ప్రకారం భూ సేకరణ ప్రక్రియను ప్రారంభించే నోటిఫికేషన్ 2005, మార్చి 10న అధికారులు జారీచేశారు. అభ్యంతరాలను ఏప్రిల్ 4 వరకు ఆహ్వానించారు. తర్వాత.. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఈ అంశంపై విచారణ జరిపారు. సెక్షన్ 5-ఏ మేరకు నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తారు. అయితే డిప్యూటీ కలెక్టర్ విచారణ నివేదికను పిటిషనర్లకు కూడా ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారని పేర్కొంది. వాదనలు, రికార్డులను పరిశీలించామని.. చట్టప్రకారం డిక్లరేషన్ జారీలో విధాన పరమైన లోపాలున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది.

విచారణపై స్టే ఎత్తివేయండి

- హైకోర్టులో టీడీపీ నేత బొల్లినేని కృష్ణయ్య భార్య కౌంటర్ దాఖలు

సాక్షి, హైదరాబాద్: ఏపీలోని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత బొల్లినేని కృష్ణయ్యపై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో దాఖలైన కేసు విచారణపై స్టే ఎత్తేసి దర్యాప్తు జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని కృష్ణయ్య భార్య బొల్లినేని కృష్ణవేణి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె తరఫున సీనియర్ న్యాయవాది రఘునాథ్ పిటిషన్ దాఖలు చేశారు. 'బొల్లినేని కృష్ణయ్య, ఆయన తరఫు బంధువులు డాక్టర్ హేమమాలిని, డాక్టర్ వంకాయలపాటి శ్రీప్రసాద్ నేను తప్పుడు కేసులో ఇరికించానని పిటిషన్‌లో పేర్కొనడం అసత్యం. నా పెద్ద కూతురిని దత్తత తీసుకున్నట్లు చెబుతున్న హేమమాలిని దాని డాక్యుమెంట్‌ను కోర్టుకు సమర్పించలేదు. నా అనుమతి లేకుండా దత్తత ఎలా సాధ్యం? హేమ, శ్రీప్రసాద్‌లతో కుమ్మక్కై మంచి చదువు చెప్పిస్తానని చెప్పి నా కొడుకు, పెద్ద కూతురును భర్త 18 ఏళ్ల కిందట తీసుకెళ్లారు. చిన్న కూతురు మాత్రమే నా వద్ద ఉంది. నా పిల్లల పుట్టుకపై తప్పుడు రికార్డులు సృష్టించారు. పిల్లలను తిరిగివ్వాలన్న నన్ను తీవ్రంగా బెదిరించారు. విధిలేక కేసు పెట్టా'అని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. దీనిపై వాదనలను న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ నెల 16కు వాయిదా వేశారు. కాగా, భర్త, ఆయన తరఫు బంధువుల నుంచి భద్రత కల్పించాలంటూ కృష్ణవేణి వేసిన మరో పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు.. పిటిషనర్‌కు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు స్పష్టం చేస్తూ విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది.

ఉద్యోగాల కల్పనపై వివరణ ఇవ్వండి

- విద్యుత్ శాఖ అధికారులకు హైకోర్టు నోటీసులు



సాక్షి, హైదరాబాద్: విద్యుత్ శాఖలో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారంటూ దాఖలైన పిటిషన్‌లోని అంశాలపై వివరణ ఇవ్వాలని అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేస్తూ ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని టీఎస్ జెన్‌కో చైర్మన్, ఎండీ, టీఎస్‌పీజీసీఎల్ డైరెక్టర్ (హెచ్‌ఆర్)ను ఆదేశించింది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ డైరెక్టర్ (హెచ్‌ఆర్) చర్యలను సవాల్ చేస్తూ ఎ.శైలజతో పాటు మరో 14 మంది జూనియర్ అసిస్టెంట్లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ మండలంలో విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోయి జిల్లా కమిటీ ఎంపిక చేసిన వారికి ఇవ్వాల్సిన ఉద్యోగాలను అలా ఎంపిక చేయని వారికి కూడా ఇచ్చారని పేర్కొన్నారు. పదిమంది అధికారులతో పాటు అనధికారికంగా ఉద్యోగాలు పొందారంటూ 26 మందిని ప్రతివాదుల జాబితాలో చేర్చారు. 100 శాతం భూమిని కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, కొందరి వద్ద నుంచి లంచాలు తీసుకుని అధికారులు డోజర్ ఆపరేటర్, జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్, అకౌంట్స్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమించారని ప్రస్తావించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పుల్ల కార్తీక్ విచారణ చేపట్టారు. వాదనలు విన్న న్యాయమూర్తి...పిటిషనర్ల అభ్యంతరాలపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, విచారణ వాయిదా వేశారు.

రామ రాజ్యమా.. రాక్షస రాజ్యమా..?

ఎవరి పాలన కావాలో ప్రజలే తేల్చుకోవాలి

- పీవీని కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు
- నా చావుకోసం కేసీఆర్ తాంత్రిక పూజలు చేశారు.. ప్రజాహిత యాత్రలో బండి సంజయ్


మేడిపల్లిలో ప్రజాహిత యాత్రకు హాజరైన జనం (ఇన్‌సెట్‌లో) బండి సంజయ్

కోరుట్ల/మేడిపల్లి/కొండగట్టు: మోదీ రామరాజ్యం కావాలా?.. రాహుల్ రాక్షస రాజ్యం కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో ప్రజాహిత యాత్రకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. రాహుల్ కాదు.. రౌల్.. అంటే స్పానిష్ భాషలో తోడేలు లాంటి వాడని అర్థమని, అలాంటి రాహుల్ గాంధీని ప్రజలు నమ్మరని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పక్షాన నిలిచి, దేవుడిని హేళన చేసే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం చేసిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందని, మళ్లీ కాంగ్రెస్ పాలన వస్తే అక్కడ బాబ్రీ మసీదు కట్టిస్తారని విమర్శించారు. అయోధ్యలో రాముడు పుట్టాడని చెప్పడానికి ఆధారాలేమిటని కాంగ్రెస్ నేతలు చేస్తున్న వివాదాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన పీవీ నరసింహారావును కాంగ్రెస్ పార్టీ ఏనాడూ గుర్తించలేదని, పీవీ ఘాట్ కూల్చేస్తామని మజ్లిస్ వార్నింగ్ ఇస్తే, కాంగ్రెస్ కనీసం నోరు మెదపలేదన్నారు. పీవీ ఘాట్‌పై చేయి వేస్తే దారుస్సలాంను కూల్చేస్తామని వార్నింగ్ ఇచ్చిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన ప్రధాని మోదీ కులాన్ని ప్రశ్నించడం రాహుల్ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు.

బడ్జెట్ సాక్షిగా కాంగ్రెస్ మోసం..: బడ్జెట్ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు కావాలంటే కనీసం రూ.5 లక్షల కోట్లు కావాలని, ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని చెప్పారు. ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు ఏమాత్రం సంబంధం లేదని, హామీలు నెరవేర్చలేమని కాంగ్రెస్ పరోక్షంగా చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్ తాంత్రిక నిలయం..: కేసీఆర్ ఫామ్‌హౌస్ తాంత్రిక పూజలకు నిలయమని సంజయ్ ఆరోపించారు. ఫామ్‌హౌస్‌కు వెళ్లడానికి ప్రస్తుతం ఎవరూ సాహసం చేయడం లేదన్నారు. 'నా కాళ్లు, చేతులు పడిపోవాలని, నేను చనిపోవాలని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ తాంత్రిక పూజలు నిర్వహించారు'అని ఆరోపించారు. ఇతరుల నాశనం కోరుకునే వారు ఎవరైనా చివరకు వారే నాశనం అవుతారని బండి పేర్కొన్నారు.

రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలు గెలుస్తాం: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానా లు గెలవడమే ప్రజాహిత యాత్ర ముఖ్య ఉద్దేశమని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. శనివారం జగిత్యాల జి ల్లా కొండగట్టు అంజన్న ఆలయంలో ఆయన ప్రత్యేక పూజ లు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సన్మానించి, స్వామివారి ప్రసాదం అందజేశారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ, మోదీని మూడోసారి ప్రధాని చేయడమే యాత్ర ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొండగట్టు, వేములవాడ, ధర్మపురి ఆలయాలకు నిధులు కేటాయిస్తానని వాగ్దానం చేసి ఇవ్వలేదని విమర్శించారు. దేవుళ్లను, ప్రజలను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. ఈనెల 15 వరకు వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఇదండీ జగత్


నేనే అమెరికా ప్రెసిడెంటుని! బాగా గుర్తు పెట్టుకోండి!

ఆగ్నేయ మధ్య రైల్వే
నిర్వహణ పని కోసం టెండరు ప్రకటన
ఇ-టెండరు ప్రకటన నం: 36-Mech-BSPCAMC-SWL-51, తేదీ: 02/02/2024
పని: ఓపెన్ టెండరు ప్రాతిపదికన మూడు సంవత్సరాల కాలవ్యవధి కోసం BCN డిపో/ బిలాస్‌పూర్ యొక్క CNC సర్ఫేస్ వీల్ లేథ్ (BG) మోడల్ CNC-SWL-51 సమగ్ర వార్షిక నిర్వహణ కాంట్రాక్టు.
టెండరు విలువ: రూ.01,08,91,608/- (ఒక కోటి ఎనిమిది లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే), బయానా: రూ.02,04,500/- (రెండు లక్షల నాలుగు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), టెండరు తెరుచుట: 26.02.2024న 12.00 గం.
తదుపరి వివరాలు రైల్వే వెబ్‌సైట్ www.ireps.gov.inలో లభిస్తాయి. ఇ-టెండరు మినహా ఏదేని ఇతర విధానంలో టెండరు దాఖలు అంగీకరించబడదు.
సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీర్ (Frt)
CPR/10/422 S.E.C. రైల్వే, బిలాస్‌పూర్
South East Central Railway @secrail

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ : సైబర్‌సిటీ సర్కిల్ :: టెండరు ప్రకటన నం.10/23-24
రంగారెడ్డి జిల్లా స్టోర్స్‌లో నామినేటింగ్ / షిఫ్టింగ్ మరియు ఇతర పనుల కోసం TSSPDCL టెండర్లు జారీ చేయాలని భావించింది ... 1) ఇబ్రహీంబాగ్ డివిజన్‌లోని 3-Ph 5HP Agl LT Ext. 2) ఇబ్రహీంబాగ్ డివిజన్‌లో 0.7KM 11KV ఇంటర్‌లింక్ Ext. 3) ఇబ్రహీంబాగ్ డివిజన్‌లోని 1 నం. 3-Ph 54KW EV చార్జింగ్ స్టేషన్ Ext (ST). 4) ... 33/11KV ... SS ... 5) LT ... RR స్టోర్ ... 6) MRT యొక్క RR స్టోర్ ... 7) RR స్టోర్స్‌లో మెటీరియల్ లోడింగ్ & అన్‌లోడింగ్. 8) కొండాపూర్ డివిజన్‌లో 11KV ... 9) కొండాపూర్ డివిజన్‌లో 100KVA DTR Ext. 10) సైబర్ సిటీ సర్కిల్‌లో ... తదుపరి వివరాల కోసం www.tssouthernpower.com.gov.in & www.eauction.telangana.gov.in చూడండి.
సం/- SE/OP/సైబర్‌సిటీ, ... హైదరాబాద్-28
DIPR RO No.10329-PP/CL/Advt/1/2023-24, Dt: 10.02.2024

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No: E1/1674/3/2023 తేది: 10-02-2024
మొత్తం పనుల సంఖ్య: 2023-24 సంవత్సరానికి NCAP - TSPCB ఫండ్స్ క్రింద (01). బిడ్ దాఖలు ప్రారంభ తేది మరియు సమయం: 10-02-2024 సా.04.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం: 16-02-2024 సా.04.00 గం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in లో చూడవచ్చును. ఫోన్ నం: Dy.E.E, సంగారెడ్డి మున్సిపాలిటీ: 9849907770
సం/- మున్సిపల్ కమిషనర్, సంగారెడ్డి మున్సిపాలిటీ
DIPR RO No.10311-PP/CL/Advt/1/2023-24, Dt: 10.02.2024

THE TELANGANA STATE DAIRY DEVELOPMENT CO-OPERATIVE FEDERATION LIMITED
Vijaya Bhavan, Lalapet, Hyderabad - 500 017.
తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య, విజయ భవన్, లాలాపేట్, హైదరాబాద్ - 500017.
No.186/SE/TSDDCFL/2024 సంక్షిప్త టెండరు ప్రకటన తేదీ: 09-02-2024
DIPR RO No.10301-PP/CL/Advt/1/2023-24, Dt. 10.02.2024

ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతం

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) కీలక నిర్ణయం తీసుకుంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ఖాతాల్లో డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీ రేటు చెల్లించాలని నిర్ణయించింది. 2020–21 తర్వాత ఇదే అత్యధిక వడ్డీ రేటు! ''వడ్డీ రేటును సవరిస్తూ శనివారం ఈపీఎఫ్‌వో సెంట్రల్ బోర్డ్ ట్రస్టీలు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖకు ప్రతిపాదించారు'' అని కేంద్ర కార్మిక శాఖ వెల్లడించింది. చందాదారులకు అందుబాటులో ఉన్న ఇతర పెట్టుబడి మార్గాలతో పోలిస్తే ఈపీఎఫ్‌వో వడ్డీ రేటు ఎక్కువని పేర్కొంది. ఆర్థిక శాఖ ఆమోదం రాగానే సవరించిన వడ్డీ మొత్తాన్ని చందాదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 8 కోట్ల మంది ఈపీఎఫ్ చందాదారులు ఉన్నట్టు కార్మిక శాఖ వర్గాలు వెల్లడించాయి. 2019–20, 2020–21ల్లో ఈపీఎఫ్‌వో వడ్డీ రేటు 8.5 శాతం ఉంది. ఆ తర్వాతి సంవత్సరానికి దీనిని 8.1 శాతానికి కుదించారు. గత నాలుగు దశాబ్దాల్లో ఇదే కనిష్టం! అంతకు ముందు 1977–78లో వడ్డీ రేటు 8 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో 8.15 శాతం వడ్డీ రేటు చెల్లించారు.

వాసనలోనూ మర్మాలెన్నో..



సప్తవర్ణశోభిత పుష్పజాతుల వనంలో విహరిస్తే మన ముక్కుపుటాలను తాకే సువాసనలెన్నో. చూస్తే మనుషుల మనసుల్ని తేలికపరిచే పువ్వు లేకాదు మనుషులు సైతం చాలా ప్రత్యేకమైన వాసనలను వెదజల్లుతారని శాస్త్రాలు చెబుతున్నాయి. నానా రకాల వృత్తుల్లో, వాతావరణాల్లో మసలే మనుషులు వేర్వేరు దుర్వాసనల కంపు కొట్టడంలో కొత్తేముందని అనుకోవచ్చు. కానీ ఆ వాసనల్లోనే ఆరోగ్య రహస్యాలు, అనారోగ్యం బారిన పడబోతున్నామనే హెచ్చరించే ముందస్తు సంకేతాలు దాగున్నాయని పరిశోధకులు గుర్తించారు. మనకు మేలు చేసే ఎన్నో సూక్ష్మజీవుల రకాలకు మన శరీరం ఆలవాలం. వేర్వేరు చోట్ల నుంచి గ్రంథులు వెలువర్చిన స్రావాలతో ప్రతిచర్య జరిపిన సూక్ష్మజీవులు సరికొత్త రసాయనిక వ్యర్థాలను విడుదల చేస్తాయి. అవన్నీ చర్మ గ్రంథుల స్రావాలతో కలిసిపోయి చెమట రూపంలో బయటికొస్తాయి. ఈ చెమటలో దాదాపు 500 రకాల రసాయనాలు ఉంటాయని పరిశోధనల్లో తేలింది. మనిషి అనారోగ్యంగా ఉంటే ఆ మనిషి చెమట, శ్వాస ద్వారా వ్యక్తమయ్యే వాసన విభిన్నంగా ఉంటుంది. ఆ వాసనే మన ఆరోగ్య, అనారోగ్య వివరాలను చెప్పేస్తుందని ఐర్లాండ్‌లోని డబ్లిన్ సిటీ విశ్వవిద్యాలయంలోని అనలైటికల్ కెమిస్ట్రీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధకులు అయోఫీ మోరిన్ వ్యాఖ్యానించారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

గ్రీకుల కాలంలోనే ఉందట!

''మనం అనారోగ్యంగా ఉంటే మన నుంచి వెలువడే వాసన అంతకుముందు కంటే వేరుగా ఉంటుందట. గ్రీకుల కాలంలో వైద్యులు ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వారి వాసన చూసి ఆరోగ్యపరిస్థితి విషమించిందో లేదో చెప్పేవారు. శ్వాసను బట్టే కాలేయ వైఫల్యాన్ని కనిపెట్టేవారు. అతను నుంచి తీయని, ఫలాల వాసన వస్తుంటే చక్కెరవ్యాధి బారిన పడ్డట్లు లెక్క. ఇదే విషయాన్ని 1971లో నాటి నోబెల్ అవార్డు గ్రహీత, రసాయన శాస్త్రవేత్త లీనస్ పౌలింగ్ వెల్లడించారు. శ్వాస ద్వారా 250 రకాల వాయువులు వెలువడతాయని పేర్కొన్నారు. ఈ వాయు రసాయనాలనే వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ (వీఓసీ) అంటారు. వీఓసీలు ఉంటాయని పౌలింగ్ కనిపెట్టాక ఈ దిశలో పరిశోధనలు చేసిన ఇంకొందరు శాస్త్రవేత్తలు వందలాది వీఓసీలను గుర్తించగలిగారు. వీటిలో కొన్ని వాసన వస్తాయి. కొన్ని అస్సలు రావు. కానీ వాటిని పీల్చినపుడు తేడాను ముక్కు కనిపెట్టగలదు''

రోగాన్ని నర్సు కనిపెట్టిన వేళ

''స్కాట్లాండ్‌లో ఒక పెద్దాయనకు పార్కిన్సన్ వ్యాధి సోకింది. అయితే ఆయన నుంచి వెలువడే వాసనలో ఏదో తేడా ఉందని అతని భార్య, రిటైర్డ్ నర్సు జోయ్ మిల్నర్ గుర్తించి పరీక్షలు చేయించింది. దీంతో అతనికి పార్కిన్సన్ ఉందని 2005లో బయటపడింది. దీంతో పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులు ప్రత్యేకమైన వాసనను వెదజల్లుతారని గుర్తించి, ఆ దిశగా చేసే పరిశోధనల్లో నర్సు జోయ్‌ను భాగస్వామురాలిని చేశారు. శునకాలకు సైతం వాసనలను గుర్తించే అమోఘమైన శక్తి ఉన్నా ఆ వాసన ఏ రోగానికి చెందినదని గుర్తించే స్థాయిలో పరిశోధనలు జరగలేదు''

సాయపడుతున్న అనలైటికల్ టూల్ మాస్ స్పెక్ట్రోమీటర్

''ఈ దిశగా చేసే పరిశోధనలకు అనలైటికల్ టూల్ మాస్ స్పెక్ట్రోమీటర్ సాయపడుతోంది. చెమటలోని పోషకాలను వాడుకున్న బ్యాక్టీరియా అందులో ఇంకొన్ని సూక్ష్మజీవులను పెంచడంతో ఆ చెమట ప్రత్యేకమైన వాసనను సంతరించుకుంటుంది. అందుకే చర్మ వీఓసీలపైనే పరిశోధనలను ముమ్మరం చేశాం. కణాల రోగాల బారిన పడకుండా మంచి బ్యాక్టీరియా, మానవ కణాలు ఎలా సమన్వయంతో పనిచేస్తాయన్న దానిపైనా పరిశోధనలు చేస్తున్నాం'' అని పరిశోధకులు అయోఫీ మోరిన్ చెప్పారు.

ఎన్నికలకు ముందే సీఏఏ



త్వరలో నిబంధనలు: అమిత్ షా
- లౌకిక దేశంలో మతాధార చట్టాలకు తావులేదన్న హోం మంత్రి
- ముస్లింలను కాంగ్రెస్ తప్పుదోవ పట్టిస్తోందంటూ మండిపాటు

న్యూఢిల్లీ: పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్‌ల నుంచి 2014కు ముందు వలస వచ్చిన ముస్లిమేతర మైనారిటీలకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఉద్దేశించిన పౌరసత్వ (సవరణ) చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందే అమల్లోకి తెస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దాని అమలుకు సంబంధించిన నియమ నిబంధనలను త్వరలోనే జారీ చేస్తామని తెలిపారు. ఈ విషయంలో ఎవరికీ అనుమానం అక్కర్లేదన్నారు. శనివారం ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ వంటి లౌకిక దేశంలో మతాధారిత పౌర స్మృతులు ఉండేందుకు వీల్లేదని కుండబద్దలు కొట్టారు. ''పొరుగు దేశాల్లో ఊచకోతకు, మతపరమైన అణచివేతకు గురైన మైనారిటీలకు పౌరసత్వం కల్పిస్తామని అప్పట్లో కాంగ్రెస్ కూడా హామీ ఇచ్చింది. కానీ మత రాజకీయాల్లో భాగంగా తర్వాత దానిపై వెనక్కు తగ్గింది'' అని ఆరోపించారు. సీఏఏ ఎవరి పౌరసత్వాన్నీ రద్దు చేసేందుకు ఉద్దేశించిన చట్టం కాదని మంత్రి పునరుద్ఘాటించారు. ముస్లిం సోదరులను విపక్షాలు తప్పుదోవ పట్టిస్తూ కావాలనే సీఏఏకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నాయని ఆరోపించారు. వివాదాస్పద సీఏఏ అమలు బీజేపీ గత ఎన్నికల ప్రధాన హామీల్లో ఒకటి. ముఖ్యంగా పశ్చిమబెంగాల్లో పార్టీ బలపడేందుకు ఇదెంతగానో దోహదపడిందని అగ్ర నాయకత్వం భావిస్తోంది. ఆ మేరకు 2019లోనే నరేంద్ర మోదీ సర్కారు సీఏఏ చట్టాన్ని తీసుకొచ్చింది. దానిపై దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు రేగడం, హింసాకాండలో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడంతో అమలు వాయిదా పడుతూ వచ్చింది.

రాజకీయ పొత్తుల విషయంలో 'ఫ్యామిలీ ప్లానింగ్'పై బీజేపీకి నమ్మకం లేదని అమిత్ షా చమత్కరించారు. ఎన్డీఏలోకి కొత్త భాగస్వాములను తామెప్పుడూ స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ''సంకీర్ణ ధర్మాన్ని బీజేపీ ఎన్నడూ తప్పదు. చాలా రాష్ట్రాల్లో మేం ఏకైక పెద్ద పార్టీ అయినా మా భాగస్వాములకే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమిచ్చాం'' అని గుర్తు చేశారు. ''భాగస్వాములను వదలుకోవడం మాకు అలవాటు లేదు. స్వీయ సమీకరణాల రీత్యా కొందరు ఎన్డీఏను వీడుతున్నారు'' అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఎలాంటి సస్పెన్సూ లేదని, మరోసారి విపక్షంలో కూర్చోబోతున్నట్టు కాంగ్రెస్‌కు కూడా అర్థమైపోయిందని అమిత్ షా అన్నారు. ''జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370ని రద్దు చేశాం. ఈసారి బీజేపీకి 370, ఎన్డీఏకు 400 పై చిలుకు లోక్‌సభ స్థానాలిచ్చి ప్రజలు ఆశీర్వదించడం ఖాయం'' అని ధీమా వెలిబుచ్చారు. దేశ విభజనకు కాంగ్రెసే ప్రధాన కారణమని మంత్రి మండిపడ్డారు. ఆ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీకి భారత్ జోడో యాత్ర చేసే నైతిక అర్హతే లేదన్నారు. కొంతకాలంగా కాంగ్రెస్ నేతలు మళ్లీ దేశ విభజన గురించి మాట్లాడుతున్నారంటూ ఆ పార్టీ కర్ణాటక ఎంపీ డీకే సురేశ్ వ్యాఖ్యలనుద్దేశించి దుయ్యబట్టారు. వాటిని కాంగ్రెస్ కనీసం ఖండించడం లేదంటూ ఆక్షేపించారు. యూపీఏ పదేళ్ల పాలన తాలూకు పాపాలను, వాటిని తమ పదేళ్ల పాలనలో కడిగేసిన తీరును ప్రజల ముందుంచేందుకే శ్వేతపత్రం తెచ్చామన్నారు. సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలన్న ఉద్ధవ్ ఠాక్రే తదితరుల సూచన తమ దృష్టికొచ్చిందని చెప్పారు.

మోదీపై ప్రేలాపనలు రాహుల్ నైజం

ప్రధాని మోదీ సామాజిక వర్గాన్ని ఓబీసీగా 1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ సర్కారు, తర్వాత 2000లో కేంద్రంలో ఆ పార్టీ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వమే గుర్తించాయని అమిత్ షా గుర్తు చేశారు. అయినా మోదీ కులంపై రాహుల్ ఇప్పటికీ అనవసర ప్రేలాపనలు చేస్తున్నారంటూ దుయ్యబట్టారు. పబ్లిగ్గా పచ్చి అబద్ధాలు చెప్పడం, వాటిని పదేపదే పునరుద్ఘాటించడం ఆయనకు నైజంగా మారిందన్నారు.

దాడిలో భారత సంతతి వ్యక్తి మృతి



వాషింగ్టన్: అమెరికాలో భారత సంతతికి చెందిన మరో వ్యక్తి చనిపోయారు. డైనమో టెక్నాలజీ వ్యవస్థాపకుడు వివేక్ తనేజా(41)పై ఈ నెల 2వ తేదీన వాషింగ్టన్‌లోని అధ్యక్ష భవనం వైట్ హౌస్‌కు కొద్ది దూరంలో ఉన్న ఓ రెస్టారెంట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. దుండగుడు కిందపడిపోయిన తనేజా తలను పేవ్‌మెంట్‌కేసి బలంగా మోదడంతో ఆయన తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. పోలీసులు తనేజాను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 7వ తేదీన ఆయన తుదిశ్వాస విడిచారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పోలీసులు గుర్తించారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి 25 వేల డాలర్ల రివార్డు ప్రకటించారు. డైనమో సంస్థ అమెరికా ప్రభుత్వానికి టెక్నాలజీ సొల్యూషన్స్, అనలైటిక్స్ ప్రొడక్ట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తోంది.

త్వరలో పంజాబ్ ఎంపీ అభ్యర్థులు: కేజ్రీవాల్

చండీగఢ్: పంజాబ్‌తోపాటు కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్‌లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను పక్షం రోజుల్లో ప్రకటిస్తామని ఆ పార్టీ అగ్ర నేత కేజ్రీవాల్ ప్రకటించారు. పంజాబ్‌లోని ఖన్నాలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో కేజ్రీవాల్ మాట్లాడారు. రెండు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు గాను పంజాబ్‌లోని 13, చండీగఢ్‌లోని ఒక సీటు కలిపి మొత్తం 14 సీట్లకు ఆప్ అభ్యర్థుల పేర్లను రెండు వారాల్లో ప్రకటిస్తామని చెప్పారు. పంజాబ్‌ను దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్, అకాలీదళ్ పార్టీలు చెప్పుకోదగ్గ ఒక్క పనీ చేయలేదని విమర్శించారు.

ఆస్పత్రిలో చేరిన మిథున్ చక్రవర్తి

కోల్‌కతా: సీనియర్ బాలీవుడ్ నటుడు, బీజేపీ నేత మిథున్ చక్రవర్తి(73) కోల్‌కతాలోని ఆస్పత్రిలో చేరారు. ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో శనివారం ఉదయం 10.30 గంటల ఆయన ఆస్పత్రిలో చేరారు. ఎంఆర్ఐ, ఇతర పరీక్షలు జరిపినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. హిందీ, బెంగాలీ, ఒడియా, భోజ్‌పురి, తమిళ తదితర భాషల్లో 350కి పైగా చిత్రాల్లో నటించిన మిథున్ చక్రవర్తిని ప్రభుత్వం దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషణ్‌తో సత్కరించింది.

చిత్రకారుడు రామచంద్రన్ కన్నుమూత

న్యూఢిల్లీ: ప్రఖ్యాత చిత్రకారుడు ఎ.రామచంద్రన్ శనివారం కన్నుమూశారు. ఆయన వయస్సు 89 ఏళ్లు. కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న రామచంద్రన్ ఉదయం 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు రాహుల్ చెప్పారు. అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు లోధి రోడ్డులోని శ్మశాన వాటికలో జరుగుతాయని తెలిపారు. కేరళలోని అట్టింగల్‌లో 1935లో జన్మించిన రామచంద్రన్ అసలు పేరు అచ్యుతన్ రామచంద్రన్ నాయర్. రంగురంగుల ఆయిల్, వాటర్ కలర్ చిత్రాలెన్నిటికో ప్రాణం పోశారు. 2002లో లలిత కళా అకాడమీ ఫెలోగా ఎన్నికయ్యారు. కేంద్రం 2005లో రామచంద్రన్‌ను పద్మభూషణ్‌తో సత్కరించింది.

ఈశ్వరప్ప 'కాల్చివేత' వ్యాఖ్యల వివాదం

బెంగళూరు: దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని, ఇది ఇలాగే కొనసాగితే దక్షిణాదికి ప్రత్యేక దేశ డిమాండ్లు రావొచ్చేమో అని వ్యాఖ్యానించిన బెంగళూరు రూరల్ ఎంపీ డీకే సురేశ్‌పై కర్ణాటక బీజేపీ సీనియర్ నేత కేఎస్ ఈశ్వరప్ప మండిపడ్డారు. దావణగెరెలో గురువారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఈశ్వరప్ప మాట్లాడారు. ''దక్షిణభారత దేశం వేరే దేశంగా ఉంటే మంచిదంటూ వ్యాఖ్యలు చేసిన దేశ ద్రోహులు డీకే శివకుమార్, వినయ్ కులకర్ణిలను కాల్చి చంపేలా ఒక చట్టం తేవాలని ప్రధాని మోదీని వేడుకుంటున్నా''అని అన్నారు. డీకే సురేశ్ ధీటుగా స్పందించారు. 'ఎవరైనా నన్ను ఎందుకు షూట్ చేయాలి? ఈశ్వరప్ప టైమిస్తే నేనే ఆయన ఎదుటకు వెళ్తా. ఇది కన్నడిగుల భూమి'అని పేర్కొన్నారు. 'నాకోసం వెదకొద్దు. వారంలోగా నేనే మీ ముందుకు వస్తా. కాల్చుతారా? పాడుస్తారా? నిర్ణయించుకుని సిద్ధంగా ఉండండి'అని సురేశ్ పేర్కొన్నారు. దావణగెరె పోలీసులు ఈశ్వరప్పపై కేసు నమోదు చేసి, నోటీసు జారీ చేశారు.


ఇజ్రాయెల్ దాడుల్లో 44 మంది మృతి

రఫా: ఈజిప్టు సరిహద్దుల్లోని గాజా దక్షిణ ప్రాంత పట్టణం రఫాపై శనివారం ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 44 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో మూడు నెలల పసికందు సహా మొత్తం 13 మంది చిన్నారులున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం జరిగిన మరో దాడిలో రఫా సివిల్ పోలీస్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. పూర్తి స్థాయిలో హమాస్ మిలిటెంట్ల ఏరివేతే లక్ష్యంగా రఫాను ఖాళీ చేయించాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆర్మీకి ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. గాజాలోని ఇతర ప్రాంతాల్లో ఇజ్రాయెల్ జరుపుతున్న భీకర దాడుల నుంచి ప్రాణాలర చేతబట్టుకుని సుమారు 15 లక్షల మంది ప్రజలు రఫాలో ఆశ్రయం పొందుతున్నారు. తాజాగా, ఇక్కడ సైతం దాడులు మొదలు కావడంతో వీరంతా దిక్కు తోచని స్థితిలో పడ్డారు.

అఖండ భారత్‌కు ప్రతీక

అయోధ్య రామాలయంపై పార్లమెంటు తీర్మానం

- మన దేశ లౌకికత్వానికి ప్రతీక
- లోక్‌సభలో చర్చలో అమిత్ షా
- జన్మభూమికి దూరంగా కట్టారు
- రామాలయంపై కాంగ్రెస్ వాదన
- అఖిలపక్ష పరిశీలనకు డిమాండ్


లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ: అయోధ్య రామాలయాన్ని 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తికి పరిపూర్ణ ప్రతీకగా పార్లమెంటు అభివర్ణించింది. శనివారం ఈ మేరకు ఉభయ సభలు తీర్మానాలను ఆమోదించాయి. ఆలయ నిర్మాణం, రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ అంశంపై రాజ్యసభలో చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ లో స్పీకర్ ఓం బిర్లా తీర్మానాలు ప్రవేశపెట్టారు. ''శతాబ్దాల ఎదురుచూపుల అనంతరం సుపరిపాలన, ప్రజా సంక్షేమ రంగాల్లో నూతన శకానికి రామాలయ నిర్మాణం నాంది పలికింది. అది కేవలం రాళ్లు, ఇటుకలతో కూడిన నిర్మాణం కాదు. నమ్మకం, విశ్వాసాలతో నిండిన జాతి ప్రతీక. ఈ చారిత్రక క్షణాన్ని సాకారం చేయడంలో న్యాయవ్యవస్థ, పౌర సమాజం కూడా కీలక పాత్ర పోషించాయి'' అంటూ వారు కొనియాడారు. రామ మందిరంపై సుప్రీంకోర్టు తీర్పు దేశ లౌకికత్వ విలువలను ప్రతిఫలించిందని లోక్‌సభలో చర్చలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయపడ్డారు. మందిర నిర్మాణంలో సమాజంలోని అన్ని వర్గాలనూ ప్రధాని మోదీ భాగస్వాములను చేశారన్నారు. ప్రపంచంలో మరే దేశంలోనూ మెజారిటీ సామాజిక వర్గం ఇలా తమ మత విశ్వాసాలకు సంబంధించిన అంశంపై ఇంతటి సుదీర్ఘకాలం ఎదురు చూడాల్సి రాలేదన్నారు. జనవరి 22న మందిర ప్రారంభంతో మహోన్నత భారత్ దిశగా గొప్ప ప్రయాణం మొదలైందని, మన దేశం విశ్వగురువుగా ఆవిర్భవించేందుకు దారులు పడ్డాయని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఘనవిజయం సాధించి ప్రజల ఆకాంక్షలను మోదీ సర్కారు నెరవేరుస్తుందని చెప్పారు. చరిత్రాత్మక రథయాత్ర ద్వారా ఆలయ నిర్మాణంలో బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే ఆడ్వాణీ కూడా కీలక పాత్ర పోషించారని అమిత్ షా గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ చర్చ అనంతరం తీర్మానాలు సభలు ఆమోదం పొందాయి.

జన్మస్థలికి వందల మీటర్ల దూరంలో ఆలయ నిర్మాణం: కాంగ్రెస్

అయోధ్య రామాలయంపై కొత్త చర్చకు కాంగ్రెస్ తెర తీసింది. రామ మందిర నిర్మాణంపై రాజ్యసభ చేపట్టిన స్వల్ప వ్యవధి చర్చ ఇందుకు వేదికైంది. రాముని అసలు జన్మస్థలికి కొన్ని వందల మీటర్ల అవతల ఆలయాన్ని నిర్మించారని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ అన్నారు. కావాలంటే దీనిపై పరిశీలనకు ఎంపీలతో అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ నిర్మాణం పూర్తవకుండానే ప్రారంభించడం పూర్తిగా శాస్త్రవిరుద్ధమన్నారు. అసంపూర్తి ఆలయంలో పూజలు చేస్తే దేశానికే అరిష్టమని వాదించారు. పైగా ఆలయ ప్రారంభోత్సవంలో అన్ని నిబంధనలనూ యథేచ్ఛగా ఉల్లంఘించారని ఆయన ఆరోపించారు.

ఉభయసభలు నిరవధిక వాయిదా

పార్లమెంటు ఉభయసభలూ శనివారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. బడ్జెట్ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. 17వ లోక్‌సభకు ఇవే చివరి సమావేశాలు. ఈ ఐదేళ్లలో సభ 222 బిల్లులను ఆమోదించినట్టు స్పీకర్ తెలిపారు. ''అధికార, విపక్ష సభ్యులను నేనెప్పుడూ సమానంగానే చూశా. కాకపోతే సభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది.'' అని చెప్పుకొచ్చారు. మరోవైపు, రాజ్యసభ 263వ సమావేశాలు కూడా ముగిశాయని చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సభలో ప్రకటించారు. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేశారు.


శనివారం లోక్‌సభలో మాట్లాడుతున్న మోదీ

తరాల నిరీక్షణకు తెర

17వ లోక్‌సభలో కీలక నిర్ణయాలు: మోదీ

న్యూఢిల్లీ: పలు కీలకాంశాలపై దశాబ్దాల నిరీక్షణకు 17వ లోక్‌సభ తెర దించిందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతించారు. ఆర్టికల్ 370 రద్దు చేయడంతో పాటు చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. ''ఈ ఐదేళ్లు రిఫార్మ్ (సంస్కరణలు), పెర్ఫామ్ (పనితీరు), ట్రాన్స్‌ఫార్మ్ (మార్పు) కాలంగా సాగాయి. దేశమంతటికీ ఒకే రాజ్యాంగముండాలన్న ప్రజల కలను నిజం చేశాం. మరెన్నో సవాళ్లను దీటుగా ఎదుర్కొని అధిగమించాం. దేశానికి సరైన దిశానిర్దేశం చేశాం. ఫలితంగా భారీ మార్పుల దిశగా అమిత వేగంతో భారత్ దూసుకుపోతోంది. ఈ ప్రయాణంలో సభ్యులంతా భాగస్వాములయ్యారు'' అంటూ కొనియాడారు. పలు కీలక సంస్కరణలతో బలోపేతమైన భారత్‌కు ఈ ఐదేళ్లలో పునాదులు వేశామని పేర్కొన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని అభినందిస్తూ పార్లమెంటు బడ్జెట్ సమావేశాల చివరి రోజైన శనివారం లోక్‌సభలో స్పీకర్ ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చలో ఆయన పాల్గొన్నారు. ''17వ లోక్‌సభకు ఇది చివరి పని దినం. గొప్ప మార్పులకు, నిర్ణయాలకు వేదికగా నిలిచిన 17వ సభను దేశం ఎప్పటికీ ఆశీర్వదిస్తూనే ఉంటుంది'' అని అభిప్రాయపడ్డారు. రామాలయ అంశంపై బీజేపీపై విపక్షాలు పదేపదే విమర్శలు చేస్తూ వచ్చాయంటూ మోదీ మండిపడ్డారు. ''వాస్తవమేమిటంటే ఇలాంటి గొప్ప బాధ్యతలను తలకెత్తుకుని పూర్తి చేసే సామర్థ్యం అందరికీ ఉండదు. చేతులెత్తేసి పారిపోతారు'' అంటూ చురకలు వేశారు. ''ఆలయ నిర్మాణంపై ఈ రోజు సభలో జరిగిన చర్చలు మన సహానుభూతికి, సున్నితత్వానికి, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' అన్న మా ప్రభుత్వ దీక్షకు అద్దం పట్టాయి'' అన్నారు.

దేశ ఘనత పెంచనున్న ఎన్నికలు

రానున్న లోక్‌సభ ఎన్నికలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఘనతను మరింత పెంచుతాయని తనకు పూర్తి నమ్మకముందన్నారు. ''బ్రిటిష్ కాలం నాటి 'శిక్షాత్మక' చట్టాల స్థానంలో భారతీయ న్యాయ చట్టాలను తెచ్చాం. కరోనా సవాలును అధిగమించడంలో ప్రపంచ దేశాలకే భారత్ బాసటగా నిలిచింది. ప్రజల జీవితాల్లో ప్రభుత్వ జోక్యాన్ని వీలైనంతగా తగ్గించడమే ప్రజాస్వామ్య ప్రభుత్వ సామర్థ్యానికి గీటురాయి. 'కనీస ప్రభుత్వం, గరిష్ఠ పాలన' మన మూలమంత్రం'' అన్నారు.

రాజ్యసభలో ఉండే అర్హత మీకు లేదు

కాంగ్రెస్ సభ్యుడు జైరాం రమేశ్‌పై చైర్మన్ ధన్‌ఖడ్ ఆగ్రహం

న్యూఢిల్లీ: రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ శనివారం కాంగ్రెస్ సభ్యుడు జైరాం రమేశ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎల్‌డీ చీఫ్ జయంత్ సింగ్‌పై చేసిన కొన్ని వ్యాఖ్యలను చైర్మన్ ధన్‌ఖడ్ ఆక్షేపించారు. 'మీకు ఈ సభలో ఉండే అర్హతే లేదు. మీ తీరుతో నా కుమారున్ని కోల్పోయినప్పటి కంటే కూడా బాధ పడ్డా. ఒక దశలో రాజీనామా చేద్దామని కూడా అనిపించింది'' అంటూ మండిపడ్డారు. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారత రత్న పురస్కారంపై చర్చ సందర్భంగా ఆయన మనవడు, ఆర్ఎల్‌డీ చీఫ్ జయంత్ సింగ్‌కు ధన్‌ఖడ్ మాట్లాడే అవకాశమివ్వడంపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. ఏ నిబంధనల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారని నిలదీస్తూ జైరాం చేసిన వ్యాఖ్యలపై ధన్‌ఖడ్ ఆగ్రహించారు. ''జైరాం ఏమన్నదీ విన్నాను. ఆయన శ్మశానంలో సైతం విందారగించగల వ్యక్తి'' అంటూ తూర్పారబట్టారు.

నితీశ్ విందుకు ఎమ్మెల్యేలు డుమ్మా

పట్నా: బిహార్ అసెంబ్లీలో సోమవారం బలపరీక్ష జరగనుండగా శనివారం సీఎం నితీశ్ కుమార్ ఇచ్చిన విందుకు అధికార జేడీ(యూ) ఎమ్మెల్యేలు కొందరు డుమ్మా కొట్టారు! విందులో ఎమ్మెల్యేల నుంచి సంతకాలు సేకరించడం విశేషం. అనారోగ్య కారణాలతో రాలేకపోతున్నట్లు కొందరు ఎమ్మెల్యేలు ముందే సమాచారమిచ్చారని అనంతరం నితీశ్ మీడియాకు చెప్పారు. ''వారిలో కొందరు ఆదివారం పార్టీ శాసనసభాపక్ష భేటీకి వచ్చే అవకాశముంది. సోమవారం నుంచి మొదలయ్యే బడ్జెట్ సెషన్‌లో వారంతా సభలో ఉంటారు'' అని వివరించారు. 12వ తేదీన బలపరీక్ష ఉన్నందున తప్పక హాజరు కావాలంటూ జేడీయూ ఎమ్మెల్యేలకు విప్ జారీ చేసినట్లు సీఎం నితీశ్ చెప్పారు.

దేశానికి బాబా మోదీ అవసరం లేదు: ఒవైసీ

న్యూఢిల్లీ: కేంద్రం వైఖరిపై మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ నిప్పులు చెరిగారు. మోదీ ప్రభుత్వం ఒక వర్గానికో, మతానికో చెందిన ప్రభుత్వమా లేక యావద్దేశానికి ప్రభుత్వమా అని నిలదీశారు. దేశానికి బాబా మోదీ ప్రభుత్వం అవసరం లేదన్నారు. రామమందిర నిర్మాణంపై శనివారం సభలో చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''రామ మందిర ప్రారంభం ద్వారా ఒక మతంపై మరో మతం విజయం సాధించినట్లు సందేశం ఇవ్వదలిచారా? దేశంలోని 17 కోట్ల ముస్లింలకు ఏం సందేశమిస్తున్నారు? నేను బాబర్, జిన్నా, ఔరంగజేబ్ తరఫున మాట్లాడటం లేదు. రాముడిని గౌరవిస్తా. కానీ గాడ్సేను ద్వేషిస్తా. 'బాబ్రీ మసీదు జిందాబాద్, బాబ్రీ మసీదు ఎప్పటికీ ఉంటుంది' అంటూ ముగించారు.

పాక్‌లో సంకీర్ణం!

చేతులు కలుపుతున్న నవాజ్ షరీఫ్, బిలావల్
- పీఎంఎల్, పీపీపీలకు కలిపి 127 స్థానాలు
- మెజారిటీకి 7 సీట్లు తక్కువ
- ప్రధాని పదవిపైనే పీటముడి!
- మళ్లీ తెరపైకి షహబాజ్ పేరు
- ఇమ్రాన్ అభ్యర్థులకు 100 సీట్లు
- ఫలితాలు తారుమారు చేశారన్న మాజీ ప్రధాని

ఇస్లామాబాద్/లాహోర్: పాకిస్తాన్‌లో మరోసారి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ జైలుపాలవడమే గాక పాకిస్తాన్ తెహ్రీక్–ఎ–ఇన్సాఫ్ ఎన్నికల గుర్తు రద్దవడంతో స్వతంత్రులుగా బరిలో దిగిన ఆయన మద్దతుదారులు 100 స్థానాల్లో నెగ్గి ప్రబల శక్తిగా ఆవిర్భవించారు. అయితే 73 సీట్లు సాధించిన మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సారథ్యంలోని పీఎంఎల్ (ఎన్), 54 సీట్లొచ్చిన బిలావల్ భుట్టోకు చెందిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ మరోసారి చేతులు కలిపాయి. ప్రభుత్వ ఏర్పాటుకు 133 సీట్లు అవసరం కాగా ఆ రెండింటికి కలిపి 127 స్థానాలున్నాయి. శుక్రవారం రాత్రే పలు దఫాలుగా చర్చోపచర్చలు జరిపి ప్రభుత్వ ఏర్పాటుకు చేతులు కలిపేందుకు పీఎంఎల్, పీపీపీ అంగీకారానికి వచ్చాయి. మెజారిటీ సాధనకు 28 స్థానాల్లో నెగ్గిన చిన్న పార్టీలు, స్వతంత్రుల మద్దతు కోసం శనివారమంతా జోరుగా మంతనాలు సాగాయి. నవాజ్ ప్రయత్నాలు ఫలిస్తే రికార్డు స్థాయిలో నాలుగోసారి పాక్ ప్రధాని అవుతారు. అయితే ప్రధానిగా బిలావల్‌కే అవకాశమివ్వాలని పలువురు పీపీపీ సీనియర్ నేతలు డిమాండ్ చేస్తుండటంతో పరిస్థితి ఆసక్తికరంగా మారింది! కాకపోతే సైన్యం దన్ను నవాజ్‌కు కలిసొస్తుందంటున్నారు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఆయన ఇచ్చిన పిలుపుకు ఆర్మీ చీఫ్ అసీం మునీర్ కూడా మద్దతు పలకడం విశేషం. ''రాజకీయ సుస్థిరత పాక్‌కు తక్షణావసరం. అందుకు ప్రజాస్వామిక శక్తులన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ఏకీకృత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి'' అని శనివారం ఒక ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు! నవాజ్ పేరుకు పీపీపీ ఒప్పుకోని పక్షంలో బిలావల్‌కు అవకాశమిచ్చేందుకు పీఎంఎల్ కూడా అంగీకరించే ప్రసక్తే లేదని ఆ పార్టీ సీనియర్లు అంటున్నారు. మధ్యేమార్గంగా మరోసారి నవాజ్ సోదరుడు షహబాజ్ షరీఫ్ పేరును ప్రధాని పదవికి ప్రతిపాదించవచ్చని చెబుతున్నారు. దీనికి సైన్యం నుంచి కూడా అభ్యంతరం ఉండకపోవచ్చన్నది రాజకీయ వర్గాల మాట.

యథేచ్ఛగా అక్రమాలు!

మొత్తం 265 జాతీయ అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ముగిసి రెండు రోజులు దాటినా 10 చోట్ల ఇంకా ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది. ఎన్నికల ఫలితాల వెల్లడి విపరీతంగా ఆలస్యమవుతుండటంపై దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబుకుతున్నాయి. నిజానికి తమకే మెజారిటీ సమకూరిందని ఇమ్రాన్‌ఖాన్ ప్రకటించారు. కానీ అక్రమంగా ఫలితాలను పీఎంఎల్‌కు అనుకూలంగా మార్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ఫలితాల వెల్లడిలో జాప్యం చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.

భిన్న వర్గాల భాగస్వామ్యంతో చారిత్రక తప్పిదాలు సరిచేయొచ్చు

'సుప్రీంకోర్టు' వార్షిక ప్రసంగంలో సీజేఐ చంద్రచూడ్



న్యూఢిల్లీ: కోర్టులు నిర్ణయాత్మకమైన అద్భుత తీర్పులు ఇవ్వాలన్నా, చారిత్రక తప్పిదాలను సరిదిద్దాలన్నా భిన్న వర్గాల భాగస్వామ్యం ఉండాల్సిందేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. 1950 జనవరి 28న భారత సర్వోన్నత న్యాయస్థానం తొలిసారిగా కొలువుతీరిన సందర్భంగా ఏటా నిర్వహించే వార్షిక ప్రసంగాల రెండో విడతలో భాగంగా శనివారం సీజేఐ ప్రసంగించారు. ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ న్యాయమూర్తి హిలరీ చార్లెస్‌వర్త్‌కు స్వాగతం పలికారు. ''అంతర్జాతీయ న్యాయస్థానంలో భిన్న ఖండాల దేశాల ప్రాతినిధ్యం తప్పనిసరి. ఇది చారిత్ర తప్పిదాలను సరిచేయడంతో పాటు అంతర్జాతీయ న్యాయస్థానంలో యూరప్‌కేంద్ర సంస్కృతికి చరమగీతం పాడింది'' అన్నారు. ఎల్‌జీబీటీక్యూఐఏ+ వర్గాల కేసుల తీర్పుల్లో న్యాయమూర్తులు, న్యాయాధికారులు సున్నితంగా వ్యవహరించాలని సూచించారు.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం ¦ 11 ¦ ఫిబ్రవరి ¦ 2024



బ్యూటీ క్లిక్..

వర్ధమాన సినీనటి శ్రీలీల ఫొటోగ్రాఫర్ అవతారమెత్తింది. శనివారం కూకట్‌పల్లి వివేకానంద నగర్ డివిజన్ ఏఎస్‌రాజు నగర్ కాలనీలోని సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీలీల ఇలా కెమెరా పట్టుకుని క్లిక్‌మనిపించింది.



మృణాల్ ఠాకూర్



ప్రైడ్ షో

చేనేత వస్త్రం మెరిసింది.. ర్యాంప్‌పై హొయలు పోతూ మురిసింది. జూబ్లీహిల్స్‌లోని జామున్ రెస్టారెంట్ వేదికగా జరిగిన 'బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ నెక్ట్స్' షో అదుర్స్ అనేలా జరిగింది. షోలో భాగంగా లేటెస్ట్ వలయా-కపుర్తలా కలెక్షన్లను మోడల్స్ ప్రదర్శించి.. ఆకట్టుకున్నారు. సినీ నటి మృణాల్ ఠాకూర్ సైతం బ్లాక్ కలర్ డ్రెస్‌లో వావ్ అనిపించింది.





గ్రేటర్‌పై సర్కారు కుట్ర

నోటుకు ఓటు కేసులో దొరికిన రేవంత్ రెడ్డి

- రాజకీయ దురుద్దేశంతోనే నగరాభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్
- మెట్రో, ఫార్మా సిటీ రద్దుతో రాష్ట్ర ప్రగతికి నష్టం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ గ్రేటర్ కార్పొరేటర్ల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

సాక్షి, సిటీబ్యూరో: ఐఏఎస్ అధికారులపై ఆరోపణలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రే ఓటుకు నోటు కేసులో దొరికిన ఓ దొంగ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐఏఎస్ అధికారులపై ఆరోపణలు వస్తే వాస్తవాలను బయటపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఒక మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కుంగిందని, దాన్ని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని దుయ్యబట్టారు. చిన్న చిన్న లోపాలు ఉంటే ఎత్తి చూపాలి కానీ దాన్ని రాజకీయం కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌పై పగ పట్టినట్లుగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

అయోమయంగా కాంగ్రెస్ పాలన

కాంగ్రెస్ సర్కార్ రాజకీయ దురుద్దేశాలతో నగర అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాపాలన అందిస్తామంటూ పగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ సర్కార్.. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశం, స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలు జరగకుండా ఆపుతోందని దుయ్యబట్టారు. ఫార్మాసిటీ, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి కూడా దెబ్బతింటుందన్నారు. 60 రోజుల కాంగ్రెస్ పాలన అయోమయంగా ఉందన్నారు. 6 గ్యారంటీలలో ఉన్న 13 కార్యక్రమాలతో పాటు 420 హామీల అమలుకు రూ. 57 వేల కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించిందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కోసం రూ. 50వేల కోట్లకుపైగా అవుతుందన్నారు. రైతుబంధు, ఆసరా, రుణమాఫీ వంటి పథకాల అమలుకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారో బడ్జెట్‌లో చెప్పలేదని కేటీఆర్ ఉద్ఘాటించారు.

పార్టీ మారితే వచ్చే నష్టమేమీ లేదు

ఒక్కరో ఇద్దరో పార్టీ మారితే వచ్చే నష్టం ఏమీ లేదని.. అది వారి ఖర్మ అని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే టికెట్లు ఆశించి.. రాజకీయ కారణాలతో అవకాశం రాకున్నా పార్టీ కోసం నిబద్ధతతో పని చేశారన్నారు. ప్రతీ కార్పొరేటర్, పార్టీ శ్రేణులు చేసిన కృషితోనే నగరంలో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయగలిగిందని గుర్తు చేశారు.

అధికారులు సహకరించడం లేదు: మేయర్

రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి కారణంగా అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించడం లేదని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆరోపించారు. ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నగర అభివృద్ధిని అడ్డుకోవద్దన్నారు. స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలు, జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించే అంశాన్ని నిర్ణయించడం కోసమే ముఖ్యమంత్రిని కలిశానన్నారు. ఒక సాధారణ కార్పొరేటర్‌గా ఉన్న తనకు పార్టీ మేయర్‌గా అవకాశమిచ్చిందన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్, మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ముసి మూసీగా..

హైదరాబాద్.. రాష్ట్రానికి రాజధాని మాత్రమే కాదు. సంపదను సృష్టించే 'భాగ్య'నగరం కూడా. రాష్ట్ర అభివృద్ధికి గుండెకాయ వంటిది. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌పై ఆశలు పెట్టుకుంది. నగరంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తేనే సంక్షేమ పథకాలను అమలు చేయగలమని భావించింది. ఈ దిశగా విత్త మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో మూసీ ప్రక్షాళన, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమిచ్చారు. అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించారు. ఫార్మాసిటీ క్లస్టర్‌లను ఏర్పాటు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఐటీ రంగం అభివృద్ధి, విస్తరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఔటర్‌రింగ్‌రోడ్డు మార్గంలో 24 గంటల పాటు మంచినీటి సదుపాయాన్ని అందజేయనున్నట్లు పేర్కొంది. మరోవైపు ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 16 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారు. గ్రేటర్‌లో 200 యూనిట్‌ల వరకు విద్యుత్ వినియోగించే సుమారు 50.99 లక్షల విద్యుత్ కనెక్షన్‌లకు ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింపజేయనున్నారు. సుమారు 1.30 కోట్ల మందికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద లబ్ధి చేకూరనుంది. మరోవైపు నగరంలోని సుమారు 17.21 లక్షల మంది తెల్ల రేషన్‌కార్డుదారులకు రూ.500 వంటగ్యాస్ పథకంతో పాటు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2500 సహాయం లభించనుంది. హైదరాబాద్‌లో సంపదను పెంచి అందరికీ పంచాలనేదే తమ ధ్యేయమని ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో స్పష్టం చేసింది. పాతబస్తీ మెట్రో నిర్మాణానికి సైతం నిధులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల రూట్లో నిర్మించనున్న మెట్రో మార్గానికి పురపాలక శాఖకు కేటాయించిన నిధుల నుంచి ఖర్చు చేయనున్నారు.

– సాక్షి, సిటీబ్యూరో

బడ్జెట్‌లో గ్రేటర్‌కు పెద్దపీట

- భాగ్యనగరి.. ప్రగతి ఝరి
- రాష్ట్ర అభివృద్ధికి 'నగరమే
- సంపద సృష్టికి మరింత ఊతం
- పాతబస్తీ మెట్రోకు నిధులు
- కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా
- ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క







మూసీ @ వెయ్యి కోట్లు

సాక్షి, సిటీబ్యూరో: మూసీ నది అభివృద్ధి, ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందు కోసం శనివారం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్‌లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కోసం ఏకంగా రూ.1000 కోట్లు కేటాయించింది. భాగ్యనగరానికి పడమటి నుంచి తూర్పు వరకు మెలికలు తిరుగుతూ ఉండే ఈ నది.. నిజాం కాలంలో పరవళ్లు తొక్కింది. సుమారు 55 కిలోమీటర్ల పొడవుతో నగరంలో విస్తరించి ఉండగా.. మూసీకి పూర్వవైభవం కోసం గతంలో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటైంది. అయితే, ఇప్పటి వరకు అభివృద్ధి దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈక్రమంలో మూసీ సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది.

సింగపూర్ సంస్థతో సంప్రదింపులు

రానున్న 36 ఏళ్లలో మూసీ సమగ్రాభివృద్ధితో పాటు తూర్పు-పడమర మధ్య మెట్రో మార్గం నిర్మించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అంతేకాకుండా ఇటీవల దావోస్ పర్యటనలో భాగంగా ఉన్నతాధికారులతో కలిసి లండన్‌లోని థేమ్స్ నదిని పరిశీలించారు. ఆ నది తరహాలో మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈక్రమంలో మూసీ నవీకరణకు పలు అంతర్జాతీయ సంస్థలు సైతం ముందుకొస్తున్నాయి. ఇప్పటికే సింగపూర్‌కు చెందిన ఓ సంస్థ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. నిధుల కేటాయింపులోనూ ప్రాధాన్యం ఇవ్వడంతో మూసీ అభివృద్ధికి అడుగులు పడినట్టే.

నదికి ఇరువైపులా కట్టడాలు

మూసీ ప్రక్షాళనతో పాటు నదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు దాదాపు రూ.5,000 కోట్ల నిధులు అవసరమని గత ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సైతం ఏర్పాటు చేసింది. అయితే, నది అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేయలేదు. ఈక్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి మూసీ కార్యాచరణ చేపట్టారు. నదికి ఇరువైపులా ఎమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్ బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్, హోటళ్లు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే మూడు నెలల్లోనే పనులు ప్రారంభించాలని ఇప్పటికే సీఎం అధికారులను ఆదేశించారు.

ఆకస్మిక వరదలను తట్టుకునేలా..

ఆకస్మికంగా వచ్చే వరదలను మూసీలోకి మళ్లించేలా అధికారులు చర్యలు చేపట్టనున్నారు. అంతేకాకుండా నదీ పరివాహక ప్రాంతానికి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న చార్మినార్, తారామతి బారాదరితో పాటు ఇతర పర్యాటక ప్రాంతాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ డిజైన్ రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 55 కిలోమీటర్ల పొడవునా మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురానున్నారు.

అభివృద్ధి అడుగులు ఇలా..

- మూసీ ప్రక్షాళన, అభివృద్ధి, సుందరీకరణ కోసం తొమ్మిదేళ్ల క్రితం అప్పటి సర్కార్ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎంఆర్‌డీసీఎల్) ఏర్పాటు చేసింది. అయితే, కార్పొరేషన్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఇటీవల ఐఏఎస్ అధికారి ఆమ్రపాలిని నియమించే వరకు సంస్థ అలంకార ప్రాయంగానే ఉంది.
- గత ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం రూ.వందల కోట్లు కేటాయించనున్నట్లు ప్రకటించింది. కానీ, తొమ్మిదేళ్లలో విడుదల చేసింది కేవలం రూ.25 కోట్ల లోపే. ఆ మొత్తం కార్పొరేషన్‌లోని ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోయింది.
- అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించింది. థేమ్స్ నదిని సందర్శించడానికి ముందు ఉన్నతాధికారులు మొదటిగా సబర్మతి నదిని పరిశీలించారు. నది ప్రక్షాళన, అభివృద్ధిపై అక్కడి ఉన్నతాధికారులతోనూ చర్చించారు. అనంతరం లండన్, దుబాయ్ పర్యటనలో భాగంగా సీఎం ఆయా ప్రాంతాల్లోని రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులు పరిశీలించారు. పలు విదేశీ కంపెనీలు, డిజైన్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులతో సైతం చర్చలు జరిపారు.
- ఇటీవల సింగపూర్‌కు చెందిన మెయిన్హార్డ్ కంపెనీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో పాటు మూసీ అభివృద్ధికి అనుసరించాల్సిన ప్రాజెక్టుల నమూనాలపై సదరు కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, సిటీ చుట్టూ రాబోయే మెట్రో రైలు విస్తరణకు అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ నమూనాలు ఉండాలని సీఎం కంపెనీకి స్పష్టం చేశారు.

19.85 లక్షల గృహాలకు ఉచిత కాంతులు

గృహజ్యోతి పథకానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈ పథకానికి ప్రాధాన్యమిచ్చింది. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఇప్పటికే మంత్రి మండలి కూడా ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా నెలకు 200 యూనిట్ల లోపు వినియోగించేవారికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయనుంది. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 50.99 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఉచిత విద్యుత్‌కు 19.85 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. 100 యూనిట్ల లోపు 12 లక్షల మంది వినియోగిస్తుండగా.. మిగిలిన వారు 200 యూనిట్ల లోపు వాడుతున్నారు. గ్రేటర్ జిల్లాల నుంచి 19.85 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. వీరిలో 17.21 లక్షల మందికే రేషన్‌కార్డులు కలిగి ఉండటం గమనార్హం. మిగిలిన దరఖాస్తుదారులకు కూడా త్వరలోనే రేషన్ కార్డులు జారీ చేసి, వారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు ప్రకటించడం గమనార్హం.

పేదలకు 'అభయహస్తం'

అభయ హస్తం పథకాలకు ఊతం లభించింది. హైదరాబాద్ పరిధిలో సుమారు 30 లక్షల గృహోపయోగ వంటగ్యాస్ వినియోగదారులుండగా.. అందులో దారిద్ర్యరేఖకు దిగవనున్న దాదాపు 17.21 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఎల్పీజీ సిలిండర్ ధర రూ.955 ఉండగా.. ఇకపై రూ.500కే అందనుంది. మరోవైపు నగరంలోని 24 నియోజకవర్గాల్లో ఇళ్లు లేని కుటుంబాలు పది లక్షల వరకు ఉండగా.. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఒక్కో నియోజకవర్గానికి 3,500 కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. స్థలం కలిగిన సుమారు రెండు లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సహాయం అందనుంది.

- హైదరాబాద్ పరిధిలో సుమారు 24,74,325 కుటుంబాలు అభయహస్తం పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అందులో ఐదు గ్యారంటీ పథకాల కోసం దాదాపు 19,01,256 కుటుంబాలు.. రేషన్‌కార్డు, ఇతరత్రాల కోసం 5,73,069 కుటుంబాలు అర్జీలు పెట్టుకున్నాయి. ఈక్రమంలో అభయహస్తం పథకాల అర్హతకు తెల్ల రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. మహానగరం మొత్తం మీద సుమారు 40 లక్షల పైనే కుటుంబాలు ఉన్నట్టు అంచనా. ఇందులో ఆదాయ వర్గాలకు సంబంధించిన 10 లక్షలు మినహా మిగిలిన 30 లక్షల కుటుంబాలు పేద, మధ్య తరగతి వర్గాలే. అందులో తెల్లరేషన్ (ఆహారభద్రత) కార్డు కలిగిన కుటుంబాలు 17.21 లక్షలు మాత్రమే ఉన్నాయి.
- ఢిల్లీ తరహాలో మండలానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనుండటంతో పేదలకు సీబీఎస్‌సీ సిలబస్ అందుబాటులోకి రానుంది. మరోవైపు మహానగర పరిధిలో అద్దె భవనాలలో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు చేకూరనున్నాయి.



అసెంబ్లీకి వస్తున్న బీఆర్ఎస్ నగర ఎమ్మెల్యేలు

పేరుకే 'రాచకొండ'

- సొంత భవనమే లేని అతిపెద్ద కమిషనరేట్
- సంవత్సరాలుగా ప్రహరీ నిర్మాణంతోనే సరి
- బడ్జెట్‌లో కేటాయింపుల్లేక సాగని పనులు

విస్తీర్ణ పరంగా దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమిషనరేట్ రాచకొండ. కానీ.. తాజాగా దీనికి రాష్ట్ర బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరగలేదు. గ్రేటర్‌లోని మూడు పోలీసు కమిషనరేట్లలో సొంత, శాశ్వత భవనం లేని కమిషనరేట్ కూడా రాచకొండే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కావడంతో కనీసం నూతన భవన నిర్మాణానికి ప్రత్యేక నిధుల కేటాయింపులు చేస్తారని ఉన్నతాధికారులు భావించారు. కానీ.. ఎప్పటిలాగే కొత్త ప్రభుత్వం కూడా రాచకొండకు ప్రత్యేక పద్దు కేటాయించకపోవడం గమనార్హం. శివార్లలో పెరుగుతున్న జనాభా, అభివృద్ధితో పాటు ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం దాదాపు ఎనిమిదేళ్ల క్రితం రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు రూపమిచ్చింది. సైబరాబాద్‌తో పాటు మేడ్చల్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలను కలుపుతూ ఏర్పడిన ఈ కమిషనరేట్ పరిధి పరంగా దేశంలోనే అతిపెద్ద కమిషనరేట్‌గా అవతరించింది. కొన్నాళ్లు గచ్చిబౌలిలో ఉన్న సైబరాబాద్ కమిషనరేట్‌లో కొనసాగింది. ప్రస్తుతం నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి డీసీపీ కార్యాలయం రాచకొండ కమిషనరేట్‌గా మారింది. అనేక వివాదాల తర్వాత రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు ప్రభుత్వం 86 ఎకరాలను కేటాయించింది. ఇందులో కమిషనరేట్‌కు శాశ్వత భవనం కోసం మేడిపల్లిలో 56 ఎకరాలు, యాదాద్రిలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్ క్వార్టర్స్ కోసం 33 ఎకరాలను కేటాయించారు. ఇన్నేళ్లుగా కమిషనరేట్ భవన నిర్మాణానికి భూమి పూజ, ప్రహరీ నిర్మాణ పనులు మినహా అడుగు ముందుకు పడకపోవడమే విడ్డూరం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001. ఫోన్ : 0891-2537792, 93245 17291. ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా వుంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేది.28.02.2024 న సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు : మెస్సర్స్ సన్‌షైన్ ఇన్‌ఫ్రా ఇంజనీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుతం దివాలా మరియు దివాలా కోడ్ : 2016 క్రింద లిక్విడేషన్ ప్రక్రియలో ఉంది), 5-42-32ఎ, 2వ అంతస్తు, 6/13-14, బ్రాడీపేట, గుంటూరు-511002 మరియు హామీదారు(లు) / తనఖాదారు(లు) : 1) శ్రీమతి గుడిపల్లి లలిత కుమారి, భర్త. జి వి సుబ్బారావు, 5-42-32-ఎ, 2వ అంతస్తు, 6/13-14, బ్రాడీపేట, గుంటూరు-522002. 2) లేటు శ్రీ చల్లా నాగ ఏకాంబరేశ్వర రావు యొక్క చట్టరీత్యా వారసులు, తండ్రి. వెంకటేశ్వర్లు, నెహ్రూ వీధి దగ్గర, వండిల్లపల్లి, చీరాల, వేటపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. 3) శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి, తండ్రి. కొండారెడ్డి, 6-292/3, పద్ది బజార్, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316. 4) శ్రీ రవి శివ రెడ్డి, తండ్రి. వెంకట రెడ్డి, 2-161, దొడ్డకారి వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316. 5) శ్రీ మక్కెన సురేష్, తండ్రి. వెంకట కోటయ్య, డోర్ నెం.28/71, లోయర్ వీధి, కొత్తపేట, వినుకొండ, గుంటూరు జిల్లా-522647, ఆంధ్రప్రదేశ్. 6) శ్రీమతి మస్తాం వర్కాలయ, భర్త. సోమేశ్వర రావు, జి.ఎస్.పాలెం, భాజీ పాలెం గ్రామం, పిట్టలవానిపాలెం మండలం, గుంటూరు జిల్లా-522001. 7) శ్రీ దొడ్డ శ్యామ్ సుందర్ రెడ్డి, తండ్రి. వెంకట రెడ్డి, నిర్మల గ్రామర్ స్కూల్ ఎదురు టిప్ లేన్, 10వ వార్డు, విజయ టాకీస్ దగ్గర, మార్కాపురం, ప్రకాశం జిల్లా-523316 (ఆం.ప్ర). 8) శ్రీమతి దిగ్గంపూడి కల్పన, భర్త. డి. భాస్కర రెడ్డి, 1-216/171, కార్తికేయ నగర్, నాచారం, హైదరాబాద్-500076. 9) శ్రీ దిగ్గంపూడి భాస్కర రెడ్డి, 1-216/171, కార్తికేయ నగర్, నాచారం, హైదరాబాద్-500076. 10) శ్రీ వెన్నపుపల్లి భాస్కర రెడ్డి, తండ్రి. రమణ మూర్తి, 8-1-5241, సుమిత్ర నగర్, బద్వేల్, కడప జిల్లా-516227, ఆంధ్రప్రదేశ్. 11) శ్రీ కుర్నపల్లి రామారావు, తండ్రి. శ్రీ పాపారావు, ఫ్లాట్ నెం 103, ఇంటి నెం.8-3-324, కృష్ణ అపార్ట్‌మెంట్స్, యెల్లారెడ్డి గూడ, అమీర్‌పేట, హైదరాబాద్-500073 (తెలంగాణ). 12) శ్రీమతి కుమ్మరెడ్డి వెంకట రమ, భర్త. టి. దుర్గారెడ్డి, డి.నెం.8-3-228/219/ఎ, 4వ అంతస్తు, రహమత్ నగర్, యూసుఫ్‌గూడ-500045, తెలంగాణ. 13) శ్రీమతి కుమ్మం రెడ్డి ప్రశాంతి, భర్త. కె. చంద్రమోహన్ రెడ్డి, డి.నెం.8-3-228/219/ఎ, 4వ అంతస్తు, రహమత్ నగర్, యూసుఫ్‌గూడ-500045, తెలంగాణ. 14) శ్రీ గుడిపల్లి వెంకట సుబ్బారావు, తండ్రి. వెంకట నారాయణ, 5-6-6, 1వ లేన్, 7వ క్రాస్, బ్రాడీపేట, గుంటూరు-522002, ఆం.ప్ర. 15) శ్రీమతి మక్కెన రమాదేవి, భర్త. ఎమ్. వెంకట కోటయ్య, ఇంటి నెం.28-72, సినిమా ఆఫీస్ వెనుక వైపున, కొత్తపేట, వినుకొండ, గుంటూరు-522647, ఆంధ్రప్రదేశ్. 16) శ్రీమతి సి.హెచ్. వెంకటేశ్వరమ్మ, భర్త. సి.హెచ్.ఎన్. ఏకాంబరేశ్వర రావు, నెహ్రూ వీధి దగ్గర, వండిల్లపల్లి, చీరాల, వేటపాలెం, ప్రకాశం జిల్లా-523184, ఆం.ప్ర. 17) శ్రీమతి కుందూరు శ్రీలత, భర్త. కె. కృష్ణ మోహన్ రెడ్డి, 1-202, బిఎవి, చెన్నకేశవ నగర్, మార్కాపురం, ప్రకాశం జిల్లా-523316, (ఆం.ప్ర). 18) శ్రీ మక్కెన వెంకట కోటయ్య, ఇంటి నెం.28-72, సినిమా ఆఫీస్ వెనుక వైపున, కొత్తపేట, వినుకొండ, గుంటూరు-522647, ఆంధ్రప్రదేశ్.

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.103,25,73,399.20 పై (అక్షరాల నూట మూడు కోట్ల ఇరవై ఐదు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల తొంభై తొమ్మిది రూపాయలు ఇరవై పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తుల వివరములు : 1) రంగారెడ్డి జిల్లా, శేర్లింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామం, జనార్ధన్ హిల్స్ వద్ద గల సర్వే నెం.60 లోని ప్లాట్ నెం.5,6,7,8,9 & 10 నందు మొత్తం విస్తీర్ణం 2929 చ.గజాలలోని 270 చ.గజాలు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల భూమి నందు "తిరుమల ప్లాటినమ్" అను పేరుతో గల భవనం కాంప్లెక్స్ యొక్క పడమర భాగంలోని 9000 చ.అ.లు విస్తీర్ణంలోని 2వి (వి2) అను పేరుతో గల రెండవ అంతస్తు మరియు సెల్లార్‌లోని ఐదు కార్ పార్కింగ్‌లు మరియు సబ్ సెల్లార్‌లోని 5 కార్ పార్కింగ్‌లు మరియు కామన్ ఏరియాలతో గల శ్రీ గుడిపల్లి వెంకట సుబ్బారావు, తండ్రి. వెంకట నారాయణ గారికి చెందిన కొనుగోలుదారుని ఉపయోగం కొరకు ప్రత్యేకంగా తయారు చేయబడినది. హద్దులు : తూర్పు : లిఫ్ట్, మెట్లు, కారిడార్ మరియు భూమి యజమానికి చెందిన భాగం, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు రోడ్డు, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు భూమి.
(అమ్మకం డీడ్ దస్తావేజు నెం.4734/2015/ఎస్.ఆర్.ఓ., కూకట్‌పల్లి తేది.08.06.2015 ప్రకారం ఆస్తి)

బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ : 94414 09063

రిజర్వు ధర : రూ.5,96,70,000/- (అక్షరాల ఐదు కోట్ల తొంభై ఆరు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.59,67,000/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల : రూ.5,96,700/- (అక్షరాల ఐదు లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)

2) రంగారెడ్డి జిల్లా, శేర్లింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామం, జనార్ధన్ హిల్స్ వద్ద గల సర్వే నెం.60 లోని ప్లాట్ నెం.5,6,7,8,9 & 10 నందు మొత్తం విస్తీర్ణం 2929 చ.గజాలలోని 270 చ.గజాలు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల భూమి నందు "తిరుమల ప్లాటినమ్" అను పేరుతో గల భవనం కాంప్లెక్స్ యొక్క పడమర భాగంలోని 9000 చ.అ.లు విస్తీర్ణంలోని 3వి (వి3) అను పేరుతో గల రెండవ అంతస్తు మరియు సెల్లార్‌లోని ఐదు కార్ పార్కింగ్‌లు మరియు సబ్ సెల్లార్‌లోని 5 కార్ పార్కింగ్‌లు మరియు కామన్ ఏరియాలతో గల శ్రీ గుడిపల్లి వెంకట సుబ్బారావు, తండ్రి. వెంకట నారాయణ గారికి చెందిన కొనుగోలుదారుని ఉపయోగం కొరకు ప్రత్యేకంగా తయారు చేయబడినది. హద్దులు : తూర్పు : లిఫ్ట్, మెట్లు, కారిడార్ మరియు భూమి యజమానికి చెందిన భాగం, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు రోడ్డు, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు భూమి.
(అమ్మకం డీడ్ దస్తావేజు నెం.9300/2015/ఎస్.ఆర్.ఓ., కూకట్‌పల్లి తేది.14.10.2015 ప్రకారం ఆస్తి)

రిజర్వు ధర : రూ.5,96,70,000/- (అక్షరాల ఐదు కోట్ల తొంభై ఆరు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.59,67,000/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల : రూ.5,96,700/- (అక్షరాల ఐదు లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది మరియు సమయం : 28-02-2024, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
ఇ.ఎమ్.డి సమర్పించుటకు ఆఖరి తేది & సమయం : 27-02-2024, సా॥ 4.00 గం॥ల లోపు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి బాకీలు/ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ గమనించి ప్లే చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 09.02.2024
స్థలం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటను గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిగణించబడును.

గడువులోగా ప్రాజెక్ట్‌లు పూర్తి చేయండి

- బిల్డర్లకు రెరా సభ్యుడు శ్రీనివాస్ సూచన
- 'రూఫ్ అండ్ ఫ్లోర్.కామ్' ప్రాపర్టీ షో ప్రారంభం

సాక్షి, సిటీబ్యూరో: నగరవాసుల సొంతింటి కలను సాకారం చేసేందుకు హైటెక్ సిటీలోని మేదాన్ ఎక్స్ పో సెంటర్లో 'రూఫ్ అండ్ ఫ్లోర్.కామ్' ప్రాపర్టీ షో శనివారం ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజుల ఈ షో ను తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్-రెరా) సభ్యులు కె.శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేయడం లేదనే ఫిర్యాదులు కస్టమర్ల దగ్గరి నుంచి బాగా వస్తున్నాయని అన్నారు. దీంతో కస్టమర్లకు ఇంటి అద్దెతో పాటు బ్యాంకు నెలవారి వాయిదాలూ (ఈఎంఐ) చెల్లించాల్సి వస్తుందని, ఇది వారికి అదనపు భారంగా మారుతుందని చెప్పారు. అందుకే బిల్డర్లు కొనుగోలుదారులకు ఇచ్చిన గడువులోగా ప్రాజెక్టులను నిర్మించాలని సూచించారు. సుమారు రెండు వందలకు పైగా నిర్మాణ సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. అపర్ణా, వాసవి, రాజపుష్ప, రాధే గ్రూప్, అంకురా వంటి నిర్మాణ సంస్థలు నివాస, వాణిజ్య సముదాయాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేశాయి.

బీఆర్ఎస్‌కు డిప్యూటీ మేయర్ గుడ్‌బై?

సాక్షి, సిటీబ్యూరో/సికింద్రాబాద్: కొంతమంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారా? ఈ అనుమానం ఆ పార్టీ నాయకులను వేధిస్తోంది. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి సైతం పార్టీ మారొచ్చనే ఊహాగానాలు వారిని మరింత కలవర పెడుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినట్టు తెలిసింది. పార్టీలో రాజకీయ భవిష్యత్తుపై హామీ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేతో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా..అధిష్ఠానం పట్టించుకోలేదంటూ ఇప్పటికే మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. ఈ నేపథ్యంలో సిట్టింగ్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేర బోతున్నట్టు సమాచారం. స్థానిక ఎమ్మెల్యేతో ఆమెకు అంతర్గత విభేదాలు ఉండటం కూడా ఇందుకు ఒక కారణంగా తెలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో నిర్వహించిన సమావేశానికి సైతం ఆమె డుమ్మా కొట్టారు. కాగా, బీఆర్ఎస్ కార్మిక విభాగ నాయకుడు మోతె శోభన్‌రెడ్డి 'సాక్షి'తో మాట్లాడుతూ.. పార్టీ నేతల తీరు తనను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కనీసం రెండు నిమిషాల అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా పార్టీ పెద్దలు తమను అవమానిస్తున్నారనే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నామని చెప్పారు.

తక్కువ మార్కులొచ్చాయని.. 'నారాయణ' విద్యార్థి ఆత్మహత్య



వినయ్(ఫైల్)

మాదాపూర్: మార్కులు తక్కువ రావడంతో మనస్థాపానికి గురైన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాలు.. చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తికి చెందిన టి.ధన్‌పాల్ కుమారుడు తాన్నేటి వినయ్(17) మాదాపూర్ నారాయణ కాలేజీలోని ఐఐటీ అకాడమీలో లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాడు. అయితే, ఇటీవలి ప్రవేశ పరీక్షలో తక్కువ మార్కులు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈక్రమంలో శనివారం ఉదయం 11 గంటలకు హాస్టల్‌లోని 408 గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. పక్క గదిలోని విద్యార్థులు గమనించి కాలేజీ ప్రిన్సిపాల్‌కు విషయం చెప్పారు. విద్యార్థులతో కలసి ప్రిన్సిపాల్ గదిలోకి ప్రవేశించి వినయ్‌ని ఫ్యాన్ నుంచి కిందికి దించారు. సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి అప్పటికే వినయ్ మృతి చెందినట్టు తెలిపారు. ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు.

సంస్మరణ



మీ ఆశయాలు, ఆదర్శాలు మాకు చిరస్మరణీయం
19వ వర్ధంతి సందర్భంగా స్మరించుకుంటూ
భార్య: బత్తలపల్లి నరసమ్మ
కుమార్తెలు - అల్లుళ్ళు
రాజశ్రీ - కీ॥శే॥ బి.సి. నరసింహా రెడ్డి Class -1 Contractor
సరిత - డా॥ ఎ. రఘురామి రెడ్డి
అరుణ - డా॥ ఎస్. నరసింహా రెడ్డి
విజయ - టి. మురళీకృష్ణ రెడ్డి Business
మనుమరాండ్రు: మాధవి, స్నిగ్ధ, దివ్య, లాస్య, సిరి
మనుమలు: నవీన్, సందీప్, నీహార్, నిఖిల్
స్వర్గీయ బి.వి. సుబ్బా రెడ్డి గారు
క్లాస్-1 కాంట్రాక్టర్, హైదరాబాద్
మరణం : 11-02-2005
RAJASRI INFOTECH
RAJASRI SOFT SOLUTIONS PVT LTD.

అదనపు కలెక్టర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా డి.శ్రీనివాస్ రెడ్డికి పోస్టింగ్ ఇస్తూ రెవెన్యూ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా ఎన్నికల నేపథ్యంలో పలువురు తహసీల్దార్లకు స్థానచలనం కలిగింది. సికింద్రాబాద్ ఆర్డీఓ అన్వర్ హుస్సేన్‌ను నల్లగొండకు, అంబర్‌పేట తహసీల్దార్లు భిక్షపతి, యూఎల్‌సీ తహసీల్దార్ నర్సయ్యను సంగారెడ్డికి బదిలీ చేశారు.

Union Bank of India — అసెట్ రికవరీ బ్రాంచ్

249/3RT, 1వ అంతస్తు, SR నగర్ మెయిన్‌రోడ్, హైదరాబాద్ - 500038.

ఇ వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవని, దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన ఇందులో దిగువ పేర్కొన్న బకాయిలు రాబట్టుకునేందుకు సదరు ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

1\. ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) మెసర్స్ IBIS పేపర్ ప్రొడక్ట్స్, ప్రాతినిధ్యంవహించువారు దాని మేనేజింగ్ పార్ట్‌నర్స్ శ్రీ సదాశివ మరియు శ్రీమతి కె. సంగీత, 3-2-63/2/201-P, రోడ్ నం.19, భవానీనగర్, మల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి -జిల్లా500076. పార్ట్‌నర్స్ కమ్ కో-ఆబ్లిగెంట్స్: 2) శ్రీ సదాశివ తండ్రి లింగప్ప, 3-4-63-11, అరవిందనగర్, రామాంతపూర్, హైదరాబాద్-500020, 3) శ్రీమతి ఎ. లక్ష్మీబాయి భర్త ఎ. గోపాల్‌రావు, ఇంటి నం.1-9-202/E/1, MCH కాలనీ, ఈస్ట్ రామ్‌నగర్, ముషీరాబాద్, హైదరాబాద్-500020, 4) శ్రీమతి టి. సునీతాబాయి భర్త టి. శేఖర్‌రెడ్డి, ఇంటి నం.1-42, సుల్తాన్‌పూర్, పరిగి, వి.వి.రంగారెడ్డి, తెలంగాణ-501501, పార్ట్‌నర్స్ కమ్ కో-ఆబ్లిగెంట్స్ కమ్ తనఖాపెట్టిన వ్యక్తులు: 5) శ్రీమతి ఎం. కవిత భర్త దామోదర్ రెడ్డి, ఇంటి నం.1-9-278/49/ఎ/1/1/ఎ, న్యూ బాలాజీ నగర్, అడిక్‌మెట్, రామ్‌నగర్, హైదరాబాద్-500020, 6) శ్రీమతి కె. సంగీత భర్త కె. యాదగిరిరెడ్డి, ఫ్లాట్ నం.4, ఇంటి నం. 8-7-69/PH/1/4, ఇంద్రప్రస్థ కాలనీ, ఫేజ్-1, బి ఎన్ రెడ్డి నగర్, హైదరాబాద్-500070, తనఖాపెట్టిన వ్యక్తులు: 7) శ్రీ ఎ. గోపాల్‌రావు, ఇంటి నం.1-9-202/E/1/B/1, MCH కాలనీ, ఈస్ట్ రామ్‌నగర్, హైదరాబాద్-500020, 8) శ్రీ దామోదర్ రెడ్డి, ఇంటి నం. 1-9-278/49/ఎ/1/1/ఎ, న్యూ బాలాజీ నగర్, అడిక్‌మెట్, రామ్‌నగర్, హైదరాబాద్-500020, 9) శ్రీ కె. యాదగిరిరెడ్డి, ఫ్లాట్ నం.4, ఇంటి నం.8-7-9/PH/1/4, ఇంద్రప్రస్థ కాలనీ, ఫేజ్-1, బి ఎన్ రెడ్డి నగర్, హైదరాబాద్-500070.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ ఋణం: 31.12.2023 నాటికి రూ.98,38,344.74/-తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడుతున్న సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

1\. శ్రీ ఎం. దామోదర్ రెడ్డి మరియు శ్రీమతి కవితలకు చెంది ఉండి, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, రాంనగర్, అడిక్‌మెట్, బాలాజీనగర్ వద్ద గల 150 చ.గజాలు లేదా 125.41 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన భూమిపై గ్రౌండ్‌ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి నం.1-9-278/49/ఎ/1/1/ఎ గల జి+1 ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం: శ్రీమతి గాచె సువర్ణకు చెందిన ఇంటి పోర్షన్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: రోడ్డు, పశ్చిమం: పొరుగువారి ఇల్లు.

రిజర్వు ధర: రూ. 95,93,000/- బయానా: రూ. 9,60,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 96,000/-

2\. శ్రీ కె. యాదగిరిరెడ్డి మరియు శ్రీమతి కె. సంగీతలకు చెంది ఉండి, హైదరాబాద్, బి ఎన్ రెడ్డి నగర్, ఫేజ్-I, ఇంద్రప్రస్థ కాలనీవద్ద గల 150 చ.గజాలు లేదా 125.41 చ.మీటర్ల విస్తీర్ణం కలిగి ఉండి సర్వే నం.58/1/పి, ఇంటి నం.8-7-69/PH/1/4, ఫ్లాట్ నం.4 గల ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం.14, తూర్పు: ఫ్లాట్ నం.5, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 83,18,000/- బయానా: రూ.8,32,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.84,000/-

3\. శ్రీ ఎ. గోపాల్‌రావు కి చెంది ఉండి, హైదరాబాద్, ఈస్ట్ రాంనగర్, MCH కాలనీ, వద్ద గల 80.06 చ.గజాలు విస్తీర్ణం గల ఇంటి నం.1-9/202/ఇ/1/బి/1, గ్రౌండ్‌ఫ్లోర్, ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం: ఇంటి నం.1-9-202/ఇ/1/బి/2, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: ఇంటి నం.1-9-202/ఇ/1/బి/1/1/ఎ, పశ్చిమం: రోడ్డు.

రిజర్వు ధర: రూ.41,28,000/- బయానా: రూ.4,13,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.42,000/-

తేది:05-02-2024 తదుపరి వివరాలకు సంప్రదించండి: 8999983702

2\. ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) యర్ర శాలినిరాణి భర్త వై. విజయ్‌చందర్, ఇంటి నం.SRT 517, సనత్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500018 మరియు శ్రీమతి యర్ర శాలినిరాణి భర్త యర్ర విజయ్‌చందర్, ఇంటి నం.SRT 432 (7-2-653), సనత్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500018, కో-ఆబ్లిగెంట్ 2) వై. విజయ్‌చందర్, ఇంటి నం.SRT 517, సనత్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500018 మరియు వై. విజయ్‌చందర్, ఇంటి నం.SRT 432 (7-2-653), సనత్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500018. సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ ఋణం: 31.01.2024 నాటికి రూ.55,61,936.09 తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు

విక్రయించబడుతున్న సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

శ్రీమతి యర్ర శాలినిరాణి భర్త వై. విజయ్‌చందర్ కు చెంది ఉండి తెలంగాణ, హైదరాబాద్, సనత్‌నగర్, IH కాలనీ వద్ద గల ఇంటి నం.7-2-653 (SRT/432) గల ఆవరణలోని 150 చ.గజాలలో 35 చ.గజాల అవిభాజ్య వాటా భూమితో పాటు కామన్ ఏరియాలు మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియాతో సహా 1350 చ.అడుగుల విస్తీర్ణం గల పూర్తి గ్రౌండ్‌ఫ్లోర్ యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నం.SRT/431, దక్షిణం: ఇంటి నం.SRT/433, తూర్పు: రోడ్డు, పశ్చిమం: ఇంటి నం.SRT/447.

సేల్ డీడ్ నం.2405/2014, తేది: 20.12.2014, ఎస్ఆర్‌వో ఎస్ఆర్ నగర్ వద్ద నమోదైనది.

గూగుల్ కో-ఆర్డినేటర్: 17.454146,78.446246

రిజర్వు ధర: రూ.44,00,000/- బయానా: రూ.4,40,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.44,000/-

తేది:07-02-2024 తదుపరి వివరాలకు సంప్రదించండి: 7044147702

ఇ-వేలం తేది మరియు సమయం: 14.03.2024 మ.12:00 గం. నుండి సా.5:00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్ www.mstcecommerce.com

బయానా దాఖలుకు చివరి తేది: వేలం జరిగే సమయం వరకు

పైన తెలిపిన ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 02.03.2024న మ.1.00 గం. మరియు సా.5.00 గం. మధ్య

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం https://www.unionbankofindia.co.in, https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp' లో ఏర్పాటు చేసిన లింకు రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కోసం దర్శించండి https:www.mstcecommerce.com/auctionhome/ ibapi/index.jsp. ఆసక్తిగల బిడ్డరు అధీకృత అధికారులు, 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ, మొబైల్ నం.9391315006 వారిని సంప్రదించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు.
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు ఋణం యొక్క ఋణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్

సాక్షి సండే క్లాసిఫైడ్స్



SPOKEN ENGLISH

- మీరు ఇంట్లో ఉండి ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? స్పోకెన్ ఇంగ్లీష్ హోమ్ ట్యూటర్. మీ ఇంటి వద్దనే నేర్పబడును. హౌస్‌వైఫ్స్, ఎంప్లాయిస్, బిజినెస్ మేన్ & VIPs (Any Time, Any Place). ఫోన్: 8686545420. [H-787980]



- వట్టినాగులపల్లి, శంకర్‌హిల్స్ కాలనీ, ఈదుల నాగులపల్లి, గౌతమీనగర్, మహారాజ పేట, గౌతమీనగర్ (ఫేజ్-2)లో ప్లాట్స్ కావలెను / కొనబడును. ఫోన్: 7082116353, 9885949834. [H-787987]
- రాజధాని రైతులకి కేటాయించిన కమర్షియల్/ రెసిడెన్షియల్ ప్లాట్స్ అమరావతిరోడ్ CRDA అప్రూవల్ ప్లాట్స్ 11000 నుండి 15000 & కన్వర్షన్ ప్లాట్స్ 7500 మాత్రమే. ఫోన్: 9849098989 [G-705]
- గుంటూరు సిటీలో గోరంట్ల అంజలి, కల్పతరువు, GPR, భాష్యం, సాసైటీ, రెడ్డిపాలెం, పెదకాకాని, ఇన్నర్ రోడ్డు, JKC రోడ్, లాం, చలపతి, జనచైతన్య ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర॥ 9948779955 [G-6663]

COMMERCIAL

- కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా 2000 చ. అడుగుల కమర్షియల్ స్పేస్, గ్రౌండ్ ఫ్లోర్ అద్దెకివ్వబడును. ఆఫీస్ / ట్యుటోరియల్ /డయాగ్నోస్టిక్ సెంటర్‌కు అనుకూలం. సంప్ర: 9866333026 / 8885870000 [HA-13037]
- 3 Floor Commercial Building With Lift On Main Road Beside Nagaram Bus Stop Near ECIL, 3000 Sft. Call After 2pm. Call: 9985634595. [H-189649]

BUILDING & CONSTRUCTIONS

- రత్న బిల్డర్స్: కన్‌స్ట్రక్షన్‌లో 27 సం॥ల అనుభవంగల ఇంజనీర్‌గా మంచి క్వాలిటీ మెటీరియల్స్‌తో మీ సొంత స్థలంలో వాస్తు ప్రకారంగా కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 9705027207. [H-793689]

LEASE
G+3 (6000 Sft) - Commercial Building for Lease. Hastinapuram 2KM From LB Nagar on Sagar Road. Earlier Girls Hostel. Suitable for Hostels/ Old Age Homes/ Offices.
9441180889

FLAT FOR SALE

- Ready to Occupy: 2BHK E/W, 1200 Sqft + Car Parking, Full Furnished Solar Energy, 80' Feet Road, Venkatadri Nagar, Sujata Nagar, VSP 8764366909, 9346234992. [HA-96427]
- Nagaram Shilpa Nagar HMDA Approved East, West Facing New 2 BHK Flats Water, Vasthu, All Amenities Ready to Move. PH: 9000244475 / 9000800025 [H-787894]
- 34th Floor, 3 BHK, 1746 Sq.ft, Prestige High Fields, Financial District, 1.8 Cr, Immediate Sale. No Negotiation: 7660951982. [H-788291]

HOUSE FOR SALE

- హయత్‌నగర్ మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు, S/F, 1600 Sft కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. త్రాగు నీరు, డ్రైనేజీ కూడా కలదు. కేవలం 99 లక్షలు. ఫోన్: 9849688626. [HA-1544]
- హేమానగర్, బోడుప్పల్ G+2 Ind ఇల్లు అమ్మకం 200 గ॥లు 2996 sft ప్లింత్ ఏరియా అన్ని వసతులు కలవు. Wood Work నో బ్రోకర్స్. ఫోన్: 8712820537. [H-189648]
- HOUSE FOR Sale, K.K.Nagar Phase-2 Colony, Gandhamguda, Hydershakote, Hyd.G+1,West Facing, Individual Building, 150 Sq.yds. PH: 9705617218,7702006814 [H-787723]
- 20 Flats in G+5 Building 520 Sq.yds, Getting Monthly Rent 3.5 Lacks, at Kundan Nagar Colony, Neknampur Road, Poppalguda. For Sale Price: 8.5 Crores. PH: 9908420786. [HA-801528]
- Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1 2 BHK, +2 BHK W.F. 150 yds, 2400 sft, 1.20 Cr. N/S 175 yds, 2800 Sft, 1.40 Cr. 100% V. Ready to Occ. PH: 9394837211, 9676621311. [HA-1857]
- 3 Storied 5 BHK Building Near TV Studio, Ramanthapur, For Sale Agents Please Excuse. PH: 9440064249. [H-801586]
- Ghatkesar MRO Office Back Side New INDP House 135 Sqy E/F, 2 BHK Fully Woodwork, Car Parking Direct Owner. PH: 8919463265 / 9010017543. [HA-1042]

PLOTS FOR SALE
Hyd - Vijayawada Highway
Just 6 Kms From Ramoji Film City
Highway Facing Venture
HMDA , TS RERA Approved Plots Available
SHILPI PROPERTIES
93462 41415

- Chintal HMT Road, Near Chintal Bus Stop 5th House G+1, 135 sqy N/S Face Roads, 24 K Rents Available. 1.90CR Slightly Negotiable. PH: 8142488887 / 9885747773. [H-793683]

LAND FOR SALE

- హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్ళేదారిలో నార్కెట్‌పల్లి దగ్గర 10 ఎకరాల వ్యవసాయం భూమి అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ & బోర్ వాటర్ సౌకర్యం కలదు. సంప్ర: 93463 63436 [G-3129]
- నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకి, 5 గుంటలు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 6304614531. [H-787929]
- హైదరాబాద్, చేవెళ్లలో మెయిన్ రోడ్ ఫేస్, గేటెడ్ కమ్యూనిటీ & విల్లాస్ ప్రాజెక్ట్ కోసం అనువుగా ఉన్న 27 ఎకరాల భూమి అమ్మకమునకు కలవు. ఫోన్: 8125919986. [HA-3256]
- యాచారం మం., R.R జిల్లా, తార్ రోడ్డు బిట్ 10 ఎ. వ్యవసాయ భూమి అమ్మబడును & డెవలప్‌మెంట్ ఇవ్వబడును. కాల్/ వాట్సాప్ మెసేజ్: 6301345737. [HA-2112]
- 14AC Sandal Coconut Garden Nr RJY Airport Nandrada Dosaka Yalapally 2) 7AC Nr Bhimvaram Sivadevuni Chikkala. PH: 9502724444 [H-788425]

LEASE / RENT

- MASABTANK 100 Feet Main Road, Maruti Showroom Building : Dana Chambers 4000 Sqft Office Space Available for Lease / Rent, 3rd Floor Plug and Play Furnished Extent, Hyderabad Cell: 7013130724. [HA-13038]
- Neredmet x Roads, Beside Ganesh Temple, G+2 Floor, 12,000 Sft, Each FLR 4000 Sft Commercial Building For Rent. Cont: 9966118060 / 9849209257. [H-801664]

PLOT FOR SALE

- గజం కేవలం 2500/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్ తో ప్లాట్లు అమ్మకానికి కలవు. ఫోన్: 8919577389. [HA-9977]
- షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో బెంగ్లూర్ హైవే NH.44 DTCP Norms ఓపెన్ ప్లాట్లు అతి తక్కువ ధరలో అమ్మబడును నో బ్రోకర్స్. ఫోన్: 9948953694/9866608313 [HA-3634]
- శ్రీశైలం హైవే ఆమనగల్ దగ్గరలో అతి తక్కువ ధరకే Open Plots కేవలం గజం 2099/- & కందుకూరు దగ్గరలో గజం కేవలం 4,499/- మాత్రమే. Dhana Real Estate. ఫోన్: 7799266772. [HA-13039]
- జనగాం జిల్లాకి అతి దగ్గరలో DTCP RERA అప్రూవ్డ్ చ.గ॥ 3600/- ఫాం లాండ్ చ.గ॥ 2100/- లాంచింగ్ ఆఫర్‌లో గలవు ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే త్వరపడండి. ఫోన్: 7416591078. [H-801477]
- గజం కేవలం 495,666,999 మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్ 24 EMIs సదుపాయం. కోట్లలో ఆదాయం. Vasudha Infra Chaitnyapuri. ఫోన్: 7702173969. [HA-1041]
- బెంగుళూరు హైవే కొత్తూరు(నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్‌గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర॥ 7799893899 [G-3127]
- విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & Rera అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. ఫోన్: 9989032598. [HA-3622]
- షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో గజం 15999/- వేలకే HMDA, APPROVED తో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9030591797. [H-787928]
- శ్రీశైలం హైవే ఫేసింగ్ @ కడ్తాల్, DTC P.L.P No. 135/22, రెరా అప్రూవ్, బ్యాంక్ లోన్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్స్ కలవు. ఫోన్: 9849588299. [HA-127]
- భువనగిరి వరంగల్ హైవే కి ఎయిమ్స్ దగ్గరలో గజానికి ఫార్మ్ ల్యాండ్ 4000, GP 3500, HMDA 7000 మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9010212991/9912182727. [H-787721]
- 2 వేలకే 1 గజం భూమి, మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు భూమి ఉంటే ఆర్థిక ఎదుగుదల, ఆశ్చర్యం 100% వాస్తు. ఫోన్: 9912611128 / 9652520462. [H-787791]
- VJA అమరావతి రాజధాని మంగళగిరి, బెంజి సర్కిల్‌కి 4 కి.మీ. బందరురోడ్డు, గన్నవరం, కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 16,500/- సంప్ర : ✆ 93906 65999 [B-205]
- 514 గ॥ల సెమి కమర్షియల్ కార్నర్ ప్లాటు 66 & 40 ఫీట్లు రోడ్లు కల్గినది. @ బొంగుళూరు X రోడ్స్, విశ్వేశ్వరయ్య కాలేజ్ ప్రక్కన. ఫోన్:9848465657/8639880852. [HA-3604]
- Uppal Bagayath 670, 930, 840 Sq.yds & Peerjadiguda 80, 100, 150, 180, 200 Sq.yds Plots Kalavu. Ready to Const. No. Brokers. PH: 9000289905. [H-788145]
- Prime Location 2-Plots (Commercial & Residential) 200.sq.yrd, East Face, at Manikonda, near Golden Temple. Call:7659008048. [HA-96534]
- Launching Offer Rs. 3,975/- Per yard (Fixed). New Farm Land Venture. Near Banglore Hiway & Balanagar, Shadnagar. 60 ft BT Road Face. Organic Fruits & Srigandham Plantations. Free Maintenance, 24 hrs Security. PH: 8919508229. [HA-13045]
- Gandipet: 900 Sq.yds, Commercial Plot For Sale West Facing, 30 ft Rd, 130 ft Road facing, Clear Property. PH: 9885271600 / 9182559677. [H-788289]
- LB Nagar, Chitra Layout, HUDA, Gated Community, 620 Sq.yds Plot, 80 ft Road, Clear Property. PH: 9885271600/ 9182559677 [H-788290]
- 450 Sq.yards Walkable From Ramachandraguda, Panchayathi, Mansanpally. Rs. 20k Per sq.yard. Call: 8790766170. [H-787935]
- Farm Plots @ 2250/- sq.yd @ Near Balanagar, Bangalore High Way, DTCP Norms, Fruit Plantation, Red Soil, Gtd Community. PH: 9652860980. [HA-31386]
- Vijayawada Hi-Way, Toopranpet, Near Ramoji Film City, HMDA, RERA Aprvd Plots for Sale. Shilpi Properties Loan Available. PH: 9063987369 [HA-31052]
- Very Cheap 1210 Sq.yds, With Precast Compoundwall, Gate 20 Lakhs (Fixed). 88 K.M to Bowenpally, 2K.m to NH-44. PH: 9908820474. [HA-681]
- Plots/Lands Sale & Purchase in Maheshwaram, Mansanpally, Kolthur & Srisailam Highway Areas Call me: 9642532598, 8497915506. [H-788283]
- Kundanpally Inside ORR, Exit-8, Near Keesara. 200 Sq.yds 2 Plots East Facing Rs.35,000P.Sq.Yard. Gated Comm, Genuine Buyers. Call: 9394853247, 9059163247. [HA-13016]
- Near Shamshabad, Hyd-Bangalore Hiway Well Developed Villa Plots Our Price 12,500/-. Market Price 24,000/- Per Yard. Cont: 9121423425. [HA-14203]
- DRR group Alair Town Municipal Limits, DTCP, L.P No. 2/2023, Rera Approved Hyderabad, Warangal Highway Plots. PH: 9347997666. [HA-126]
- Medchal ORR Muneerabad Commercial Plot For Sale 900/1800 sq yards East facing, 100 Feet BT road Multi Purpose Use Zone Call: 9177089519 / 9676284621. [H-787978]

VILLA PLOTS FOR SALE

- Mumbai Highway Facing, DTCP & RERA Apved, Residential Villa Plots @ Sadashivpet, Clear Title, Resale Assurance, Agents Welcome. PH: 6304702495 [HA-1209]

TO-LET

- మీకు నచ్చిన ఏరియాలో 1,2,3 BHK & ఆఫీస్ షేరింగ్ రూమ్స్ రెంట్‌కి చూపించబడును. సంప్ర: సువర్ణ సొల్యూషన్స్. ఫోన్: 8247888908 / 9603505268. [HA-14211]
- SHOPS For Rent Secunderabad & Begumpet Metro Station. 112sft to 2300 Sft Suitable For Food Courts, Gym/Mandi Biryani Center. Call: 8008002033, 8008002032. [HA-96486]
- 2000 sft Furnished A/c Office 2nd Fl babukhan Millennium Center Somajiguda Facing Hussain Sagar With 2 Car Parkings Owner PH: 9390351136 / 7416162278. [H-793582]
- 1040 Sq.yds Open Plot Mumbai Highway Facing Just 2 KMS From Sangareddy, Available Long Lease / Rent. PH: 9000420025. [HA-96322]



FOR SALE

- Decorative Laminates (8x4) Clearance Sale Plain & Assorted Designs Also Compacts 2.5m For Partitions, Almirahs, Etc. Whatsapp: 7337489894. Email: bbjyothi.bbl@gmail.com [HA-9085]
- Spa Furniture Beds, Chairs, Reception Counter, ACs (5) & Other Good Condition Items For Immediate Sale Cont: 9965187777 [H-787725]

ASTROLOGY

VAASTU

- మీ ఇల్లుకు, వ్యాపార/విద్యా సంస్థలకు, పరిశ్రమలకు, గోడౌన్స్‌కు, పొలములకు, ప్లాట్లకు అవసరమైన మార్పులు చేసుకొని 3 నెలలో అద్భుతమైన ఫలితాలు పొందండి. 25 సం॥ల అనుభవంగల వాస్తు పండితులు. సంప్ర: 9440875412. [H-793688]

BUSINESS SERVICE



- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-801583]

BUSINESS OFFER

- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710 [G-1433]
- ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & Infra కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly రిటర్న్స్ & ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. ఫోన్: 8464919899. [HA-1038]
- మంచి రన్నింగ్‌లోఉన్న ఉడిపి హోటల్ వెంటనే అమ్మకం / లీజుకు కలదు @ కృష్ణా నగర్ కాలనీ, (శ్రీనగర్ కాలనీ - అమీర్‌పేట్) గ్రీన్ బావార్చి వెనకాల, సంప్ర: 9849056777. [HA-787893]

PERSONAL CARE




CHANGE OF NAME

- I, Chandrakantha W/o Anup Kumar Dubey R/o: H.No. 9-1-364 /B/74/2, Opp Bapu Ghat, Langar House Mentioned My Name In METLIFE India Insurance Company Pvt Ltd N. Chandrakantha Changed to CHANDRAKANTHA Both Names Are Same Person. [H-787933]
- I, Anusha W/o Rakesh Reddy Mekala R/o: Flat No 302, Jubilee Hills County Apts, Road No.11 J.hills, Changed My Name from ANUSHA to ANUSHA REDDY MEKALA for all purpose. [H-787932]
- I, ARRABELLY SRILATHA W/o Narsinga Rao Arrabelly R/o # 45 Ground Floor, Sai Nagar Road, Boduppal, Hyd-92, has changed my name as TAKKALLAPALLY SRILATHA for all records purpose [H-801589]
- I, Hemanth Gundabolu S/o Gundabolu Venkata Koteswara Rao, R/o 8-3-988/341/7/8/6 Flat No 102, Radhakrishna Residency, S B H Colony, Srinagar Colony, Khairatabad, Hyderabad, Telangana 500073, have changed my name and shall hereafter be Known as GOURRAV GUNDABOLU [UA-40004]

OLD AGE HOME

- ఒమేగా హోంకేర్ వంట/ఇంటి పని చేయుటకు, వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను 24 గం॥లు చూసుకొనుటకు మీ ఇంటి వద్దనే కేర్ టేకర్స్‌ను పంపబడును. హైదరాబాద్. ఫోన్: 8977639664 / 8977639665. [H-793687]

TOURS & TRAVELS



- 5/5 నర్మదాపుష్కరాలు, ఓంకారేశ్వర్, 20/5 చార్‌ధామ్ యాత్ర, 6/6 కాశీ, అయోధ్య, గయ 16/6 కాశీ, నేపాల్, ముక్తినాథ్ ఫోన్: 8121682275 / 9849747093. [H-788130]

TV-REPAIRS

- MI, LG, Sony, Samsung మొ॥గు అన్ని కంపెనీల LED టీవీ రిపేర్ చేయబడును. అనుభవంగల టెక్నీషియన్ లక్ష్మీ ఎలక్ట్రానిక్స్. ఫోన్: 7995837063 [H-788144]



- డ్రైవర్స్ కావలెను (సూపర్‌వైజర్ ఉప్పల్లో కావలెను) ఫ్రెషర్స్ అర్హత డిగ్రీ, జీతం 15 వేలు, డ్రైవర్ అర్హత SSC, హెవీ లైసెన్స్, జీతం: 20 వేలు+Inc. ఫోన్: 9493994748, 8096538381. [HA-13043]
- వంటపని, ఇంటిపని ఇంట్లోనే ఉండి చేయుటకు అనుభవమున్న ఒక జత మనుషులు కావలెను. నివాసం రోడ్ 10 C, జూబ్లీహిల్స్. సంప్ర: 9394837900, 9959461199 [HA-1545]
- వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. ఫ్రీ/వు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-801588]
- అనుభవంగల గ్రాఫిక్ డిజైనర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, సూ॥వైజర్, హెవీ డ్రైవర్, హా॥కి॥ బాయ్స్ లోడింగ్ బాయ్స్ కావలెను. లక్డీకాపూల్. 23215566/9100222333. [H-788287]
- మీ అర్హతకు తగిన జాబ్ కోసం తిరిగి విసిగిపోయారా? బాయ్స్ & గర్ల్స్ డోంట్ వర్రీ మన స్టాఫ్ ఫర్ సాల్వ్ యువర్ ప్రాబ్లం. సువర్ణ సొల్యూషన్స్. 9032875856, 9603505268. [HA-14212]
- ఈ నెల 3వ వారంలో అమెరికా వెళుతున్న మాకు ఇంటి, వంట పనులు చేయుటకు ఆడమనిషి కావలెను. అమెరికా విజిటింగ్ వీసా కలిగినవారు మాత్రమే సంప్రదించగలరు ✆ 92904 15199 [B-790484]
- రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్‌కి House Wifes, RTD ఎంప్లాయిస్, Fresh / Exp పర్సన్స్ Male/Female కావలెను. No Age లిమిట్. ఫోన్: 6304914366. [H-801476]
- ప్రముఖ ఆయుర్వేదిక్ షాప్‌లో పని చేయుటకు Male/Female టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఉచిత వసతి+భోజనం. సంప్ర: 9493671108 [H-801666]
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యాభర్తలు & గార్డెన్ వర్క్ ఆవులను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-13030]
- బాలాజీ గ్రూప్ (A.P., T.S & న్యూ ఢిల్లీ నెం-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు వంట/ ఇంటి పని, బేబీకేర్ కొరకు MF వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9133271122 / 9052671122. [H-787781]

నరదిష్టి తీస్తామంటూ రూ.లక్షతో పరార్

బంజారాహిల్స్: నరదిష్టిని తీసివేస్తామంటూ ఇద్దరు మహిళలు రూ.లక్షతో ఉడాయించిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బంజారాహిల్స్ రోడ్డునెంబర్–7లోని శ్రీ దుర్గాహోమ్ స్ప్రింగ్స్‌లో నివసించే కరుణ చిట్టినేని, మాదాపూర్‌లో ప్రీ స్కూల్‌ను నడుపుతుంది. ఈ నెల 9న ఇద్దరు మహిళలు ఆమె ఇంటికి వచ్చి బంజారాహిల్స్ రోడ్డు నెంబర్–4లో ఎల్లమ్మ గుడికి విరాళం కోసం వచ్చినట్లు చెప్పడంతో కరుణ వారికి కొంత విరాళం ఇచ్చింది. అనంతరం మీరు నరదిష్టిని ఎదుర్కొంటున్నారని, దానిని తీసివేస్తే మంచి జరుగుతుందని ఆ ఇద్దరు మహిళలు కరుణతో చెప్పుకొచ్చారు. వారి మాటలు నమ్మిన కరుణ వారు చెప్పినట్లుగా రూ. లక్ష నగదు, నిమ్మకాయ, మిర్చి, బియ్యం తీసుకువచ్చింది. డబ్బును గుడ్డ సంచిలో ఉంచమని చెప్పింది. పూజ చేసినట్లుగా చేసిన ఆ ఇద్దరు అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత గుడ్డ సంచి విప్పి చూడగా రూ.లక్ష నగదు లేవు. దీంతో మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్



బంజారాహిల్స్: ఫార్మా రంగానికి మంచి భవిష్యత్ ఉందని ఫార్మసీ విద్యార్థులు సదరు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎ. రామకిషన్ అన్నారు. బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్–ఉలూం ఫార్మసీ కాలేజీ రెండు రోజుల పాటు నిర్వహించనున్న సింక్రో ఫార్మా–2024 కాన్ఫరెన్స్‌కు ఆయన హాజరై ప్రసంగించారు. ఫార్మసీ రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి సపోర్ట్‌ను ఇస్తున్నాయని స్టార్టప్‌ల కోసం ఎన్నో పథకాలు ఉన్నాయని విద్యార్థులు వారి వద్ద ఉన్న సరికొత్త ఆలోచనలతో వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫార్మా రంగంలో నిత్యం ఏదో ఒక పరిశోధన జరుగుతూనే ఉంటుందని, విద్యార్థులు ఎప్పుడూ కూడా వినూత్నంగా ఆలోచించేందుకు ప్రయత్నించాలన్నారు. విశిష్ట అతిథి డాక్టర్ రెడ్డీస్ ఆర్బిని ఫార్మస్యూటికల్ సర్వీసెస్ సీఈవో అఖిల్ రవి మాట్లాడుతూ.. తమ సంస్థలో పురుషులతో సమానంగా మహిళలకు కూడా అవకాశాలు కల్పిస్తున్నామని ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ అనేది రోజురోజుకు మారిపోతూ ఉందని విద్యార్థులు వాటిపై ఎప్పటికప్పుడూ అప్‌గ్రేడ్ అవుతూ ఉండాలన్నారు. అనంతరం కాలేజ్ న్యూస్ లెటర్‌తో పాటు కాలేజ్ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మహ్మద్ వలియుల్లా, సొసైటీ గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్, మసూర్ అబ్దుల్ ఖదీర్, అక్బర్ అలీఖాన్, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ కోనేరు, ఆమెర్ జావెద్ పాల్గొన్నారు.

‘యాత్ర–2’ వీక్షించిన వైఎస్‌ఆర్ అభిమానులు



థియేటర్ వద్ద సంబరాలు చేసుకుంటున్న వైసీపీ నాయకులు

హిమాయత్‌నగర్: హైదరాబాద్ నగరంలో యాత్ర–2 సినిమాను వైఎస్. రాజశేఖర్ రెడ్డి అభిమానులు, వైఎస్‌ఆర్‌సీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటూ వీక్షిస్తున్నారు. తాజాగా జననేత జగనన్న యాత్ర– 2 సినిమా విడుదలైన సందర్భంగా హైదరాబాద్ నారాయణగూడ శాంతి థియేటర్‌లో పార్టీ నాయకులు సంబరాలు జరుపుతూ తమ అభిమాన నాయకుడి సినిమాను ప్రేక్షకులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ ముషీరాబాద్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి సత్తి సూరిబాబు, పార్టీ నాయకులు వెంకటరామిరెడ్డి, పాకల డానియల్, బానోతు రాజకుమార్, కొకుట్ల రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

తప్పుల సవరణకు ప్రత్యేక బృందాలు

- ఆరు గ్యారంటీల దరఖాస్తుల్లో 8000లకు పైగా పరిశీలన
- ఖైరతాబాద్‌లో క్షేత్రస్థాయిలో సర్వే షురూ
- మూడ్రోజుల్లో పూర్తి చేస్తామంటున్న అధికారులు

బంజారాహిల్స్: ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ సిలిండర్ రాయితీ కోసం చేసుకున్న దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సవరించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభించాయి. ఆరు గ్యారంటీ పథకాల కోసం ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజీగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిధిలో 80,000లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో మహాలక్ష్మీ పథకం దరఖాస్తులు చాలామంది వివరాలు సరిగ్గా ఇవ్వకపోగా మరికొంత మంది తప్పుగా రాశారు. గ్యాస్ ఏజెన్సీ పేరు, కనెక్షన్ నెంబర్ కూడా చాలా మంది రాయలేదు. ఇలా నియోజకవర్గ పరిధిలో ఎనిమిది వేలకు పైగా దరఖాస్తుల్లో తప్పులు దొర్లినట్లు అధికారులు పేర్కొన్నారు.

◆ సవరణలపై శిక్షణ..

ఆహార భద్రత కార్డు నెంబర్ సరిగ్గా ఉండి ఎల్‌పీజీ నెంబర్ తప్పుగా నమోదైన వాటిని గుర్తించిన ప్రభుత్వం వాటిని సరిచేసేందుకు గ్యాస్ వినియోగదారుల పేరు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ ఏజెన్సీ పేరు, ఆధార్, ఆహార భద్రతాకార్డు నెంబర్ వివరాలతో ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్–17, జూబ్లీహిల్స్ సర్కిల్–18 పరిధిలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది బృందాలుగా ఏర్పడి దరఖాస్తుల తప్పులను సవరిస్తున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించి తప్పుల సవరణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. సాంకేతికంగా యాప్ నిర్వహణపై అవగాహన కలిగిన సిబ్బందిని ఈ బృందాల్లో ఏర్పాటు చేశారు. తప్పుల సవరణ ఎలా చేయాలనే అంశంపై వారికి శిక్షణ ఇచ్చారు. ఈ బృందాల్లో ఉద్యోగులకు తప్పుల దొర్లిన జాబితాను అందించారు. ప్రతి దరఖాస్తుదారుడు తమ వద్దకు వచ్చే సిబ్బందికి సహకరించి తమ ఆధార్‌కార్డు, ఆహార భద్రతాకార్డు, ఎల్‌పీజీ గ్యాస్ పాస్ పుస్తకం అందుబాటులో ఉంచుకొని సహకరించాలని ఖైరతాబాద్ సర్కిల్–17 ఉప కమిషనర్ జగన్ సూచించారు.



ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు సేకరిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

చెక్కుల పంపిణీ

హిమాయత్‌నగర్: హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలో పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం కార్పొరేటర్ మహాలక్ష్మీ రామన్ గౌడ్ పంపిణీ చేశారు. బషీర్‌బాగ్ సంజయ్ గాంధీ నగర్ బస్తీలకు చెందిన జగ్గా భార్గవి, మంచాల శ్రీలత చెక్కులు అందుకున్నారు.

విషం తాగి వ్యక్తి ఆత్మహత్య

ఖైరతాబాద్: టీఎస్ ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్‌ఐ శ్రీరాములు వివరాల ప్రకారం.. చింతలబస్తీ వీర్‌నగర్‌లో ఉండే రావూరి సునీల్ ప్రభాకర్(40) ట్రాన్స్‌కో ఆర్టిజన్ గ్రేడ్–4 ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఈ నెల 7న ఉదయం ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా వెళ్లి రాత్రి 10.30సమయంలో ఖైరతాబాద్ ఐసీఐసీఐ బ్యాంకు బస్టాప్ వద్ద దారిలో వెళ్లే ఓ వ్యక్తి ఫోన్ తీసుకొని ఆయన సోదరుడికి ఫోన్ చేసి తాను విషం తాగానని, హాస్పిటల్‌కు తీసుకువెళ్లాలని కోరాడు. హుటాహుటిన వారు అక్కడికి చేరుకుని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అప్పులతో మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకొని ఉంటాడని ఆయన కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వ్యక్తిపై దాడి

వెంగళరావునగర్: ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వ్యక్తిపై మరో వ్యక్తిదాడి చేసిన ఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం.. బి.విశ్వనాథ్ భిక్షాటన చేస్తూ ప్రతిరోజూ ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తుంటాడు. శుక్రవారం రాత్రి జవహర్‌నగర్ వైన్స్‌షాపు వద్ద ఫుట్‌పాత్‌పై నిద్రించాడు. శనివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి వచ్చి అతని దుప్పటి తీసి దూర్భాషలాడాడు.అంతేగాకుండా విశ్వనాథ్‌పై దాడి చేసి గాయపరిచాడు. విశ్వనాథ్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

స్నానానికి వెళ్లొచ్చేలోగా చోరీ

వెంగళరావునగర్: స్నానానికి వెళ్లొచ్చేలోగా మహిళకు చెందిన నగదు, విలువైన వస్తువులు చోరీకి గురైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పి.నిర్మల, బాబూరావు దంపతులు కొంతకాలంగా మధురానగర్‌లో నివసిస్తుంటారు. ఈనెల 9న రాత్రి 7.30 గంటలకు నిర్మల తన హ్యాండ్ బ్యాగ్‌ను డైనింగ్‌హాల్‌లో పెట్టి స్నానానికి వెళ్లింది. అనంతరం బయటకు వచ్చి కిచెన్ గదిలోకి వెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఏదో అలికిడి అయింది. హడావుడిగా హాల్లోకి వచ్చి చూస్తే ఎవరూ కనిపించ లేదు. అయితే తలుపు తెరిచి ఉంది. తన హ్యాండ్ బ్యాగ్ మాత్రం కనిపించ లేదు. హ్యాండ్‌బ్యాగ్‌లో చైన్లు,ఉంగరాలు, గాజులు, రూ.40వేలు నగదు ఉన్నాయి ఆ బ్యాగ్‌ను దొంగిలించుకుపోయినటు గ్రహించి చుట్టు పక్కల వెతికినా కనిపించలేదు. శనివారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సోలార్ విద్యుత్‌తో ఎన్నో లాభాలు



సోలార్ ప్యానెల్ టాప్‌కాన్‌ను ఆవిష్కరిస్తున్న జానయ్య తదితరులు

బంజారాహిల్స్: సోలార్ విద్యుత్‌తో గృహ, వాణిజ్య వినియోగదారులకు ఎన్నో లాభాలున్నాయని టీఎస్ రెడ్కో ఎండీ జానయ్య అన్నారు. గ్రీన్‌టెక్ ఇండియా, అదానీ సోలార్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్‌లోని హయత్ ప్లేస్ హోటల్‌లో అధిక సామర్థ్యం గల అదాని సోలార్ ప్యానెల్ టాప్‌కాన్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పర్యావరణానికి మేలు చేకూర్చే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు సైతం ఇస్తున్నాయని ఇది వరకు నగరాల్లో మాత్రమే సోలార్ విద్యుత్ వాడకం ఎక్కువగా ఉండేదని.. ప్రస్తుతం జిల్లాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వినియోగం పెరిగిందన్నారు. రాయితీ ఇస్తుండటంతో వినియోగదారులు సైతం ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సెసిల్ అగస్టీన్, అదానీ సోలార్ సంస్థ ప్రతినిధి ప్రశాంత్, గ్రీన్ టెక్ సంస్థ ఎండీ సత్య కరిణ్ గన్నారపు పాల్గొన్నారు.

తప్పుడు చలానా విధించారంటూ పోస్ట్

వ్యక్తిపై కేసు నమోదు

బంజారాహిల్స్: తప్పుడు చలానా విధించారంటూ ఓ వ్యక్తి ట్రాఫిక్ అధికారులను దూర్భాషలాడుతూ పోస్ట్ చేయడంపై ట్రాఫిక్ ఈ–చలాన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేశారు. చాంద్రాయణగుట్ట సాదత్‌నగర్‌కు చెందిన ముస్తఫా అల్తాఫ్ పేరు మీద ఉన్న ఏపీ 11ఏటీ2656 నెంబర్ గల గ్లామర్ బైక్‌కు గత నెలలో ఈ–చలానా (చలానా నెంబర్: హెచ్‌వైడీ16ఈసీ241709166) విధించారు. దీనిపై జనవరి 21న తన వాహనానికి తప్పుడు చలానా విధించారంటూ ముస్తాఫా అహ్మద్ అనే వ్యక్తి ‘రిపోర్ట్ అజ్ యాప్’లో ఫిర్యాదు చేశారు. దీంతో పాటు ఈ–చలానా అధికారులపై పరుష పదజాలంతో దూర్భాషలాడుతూ పోస్ట్ చేశారు. ఫిర్యాదులను పరిశీలించే క్రమంలో ముస్తాఫా అహ్మద్ పోస్ట్‌ను కూడా తిలకించారు. అయితే చలానా విధించిన బైక్ వివరాలను పరిశీలించగా నిబంధనల ప్రకారమే చలానా విధించినట్లు నిర్ధారించారు. అయితే ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరు, చలానా విధించిన బైక్ రిజిస్ట్రేషన్ అయిన వ్యక్తి పేరు వేర్వేరుగా ఉండడంతో నకిలీ వాహనంగా గుర్తించి ముస్తఫా అహ్మద్‌పై కేసు నమోదు చేశారు.

బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

మాజీ డిప్యూటీ మేయర్, బాబా ఫసీయుద్దీన్



రొనాల్డ్ రాస్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్లు

హిమాయత్‌నగర్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల వంటి నియంతల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని, ప్రజల పక్షాన ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు అవకాశం ఇచ్చారని జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్పొరేటర్ల విషయంలో ప్రోటోకాల్ సమస్యపై లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డితో కలిసి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌కి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తించి.. తల్లి మనసు కలిగిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పక్షాన ఉంటారని, త్వరలో బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. జీహెచ్‌ఎంసీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్లానింగ్‌తో ఉన్నారన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తనపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాలుగా వేధించారని, ఈ విషయం పార్టీ అధినాయకులందరికీ విన్నవించినా పట్టించుకోలేదన్నారు. త్వరలో పోలీస్ కమిషనర్‌ను కలిసి దీనిపై ఫిర్యాదు చేస్తానని ఫసియుద్దీన్ పేర్కొన్నారు. తాను పార్టీ మారానని భయపడి కేటీర్ హుటాహుటిన తెలంగాణ భవన్‌లో కార్పొరేటర్లతో అత్యవసర మీటింగ్ పెట్టారన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కార్పొరేటర్లను వేధిస్తుంటే పట్టించుకోని కేటీఆర్ ఇప్పుడు ఏం మాట్లాడుతారని ప్రశ్నించారు.

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయ రంగం



హనుమంతరావును సన్మానిస్తున్న దృశ్యం

బంజారాహిల్స్: ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల దృష్ట్యా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని న్యూఢిల్లీలోని మానవ అభివృద్ధి సంస్థ అధ్యాపకులు ప్రొఫెసర్ డి.నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగం, తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఐసీఎస్ఎస్‌ఆర్ దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ‘తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు–మూల్యాంకనం’ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికీ దేశంలో 80 శాతం మంది వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారని, రెండు దశాబ్దాల క్రితం దేశ జీడీపీ వృద్ధిలో వ్యవసాయ రంగం ఉత్పత్తులు 52 శాతంగా ఉండగా ప్రస్తుతం 18 శాతం మాత్రమేనన్నారు. భారత్ లాంటి పెద్ద దేశంలో వ్యవసాయ రంగం ఉత్పత్తులు తగ్గడం అంటే రానున్న రోజుల్లో తీవ్ర కొరతను ఎదుర్కోబోతున్నట్లుగా ఆయన హెచ్చరించారు. ముంబాయిలోని ఇందిరాగాంధీ అభివృద్ధి పరిశోధన సంస్థ మాజీ డైరెక్టర్, ఉపకులపతి ప్రొఫెసర్ మహేంద్రదేవ్ ‘భారతదేశం 100 అవకాశాలు–సమస్యలు–ఆర్థికాభివృద్ధికి సూచనలు’ అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఆర్థికాభివృద్ధి సభ్యులు ప్రొఫెసర్ సీహెచ్.హనుమంతరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యంరెడ్డి, వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, జ్యోతిరాణి, పుష్పాచక్రపాణి, ఏవీఆర్ ఎస్‌రెడ్డి, వడ్డాణం శ్రీనివాస్, రేవతి పాల్గొన్నారు.

విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం



వెంగళరావునగర్: విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే దిశలో కేంద్రం పావులు కదుపుతుందని, ఈ చర్యలను సమష్టిగా అడ్డుకోవాల్సిన బాధ్యత విద్యుత్ శాఖలోని అన్ని యూనియన్లపై ఉందని వక్తలు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐఎఫ్ఈఈ) జాతీయ సమావేశం 1104 యూనియన్ ఆధ్వర్యంలో వెంగళరావునగర్ డివిజన్ జీటీఎస్ కాలనీ ప్రాంగణంలో శనివారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ (ఢిల్లీ) అమర్‌జిత్ కౌర్, తెలంగాణా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (న్యూఢిల్లీ), మాజీ ఎంపీ మల్లు రవి హాజరై మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న విద్యుత్ ఉద్యోగులు, అధికారులు, ఇంజినీర్ల యూనియన్ల అసోసియేషన్లను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికే ఏఐఎఫ్ఈఈ ఆవిర్భవించినట్లు పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసుకుంటూ, ప్రైవేటీకరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఒకవైపు ఇతర దేశాలన్నీ టెక్నాలజీలో ముందుకు వెళ్తుంటే మోదీ మాత్రం గుడులు, గోపురాల పేర్లతో మతాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజా చైతన్యం ద్వారానే ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అదే విధంగా దేశంలో కూడా అన్ని రంగాల్లోని కార్మికులు సమష్టిగా కృషి చేస్తే తప్పకుండా బీజేపీని గద్దె దింపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌శర్మ, కృష్ణబోయర్, జి.ఎస్.ముహ్మద్ సయీముల్లా, పద్మారెడ్డి, నేపాల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రామేశ్వర్ పాండేల్, ఎన్‌సీసీఓఈఈ నాయకులు రత్నాకర్, బీసీ రెడ్డి పాల్గొన్నారు.

దారి దోపిడీ ముఠా అరెస్టు

పంజాగుట్ట: దారి దోపిడీకి పాల్పడిన ఆరుగురిని అరెస్టు చేసినట్లు పంజాగుట్ట ఏసీపీ ఎస్.మోహన్ కుమార్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శోభన్, డీఐ క్రాంతికుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. మలక్ పేటకు చెందిన మహమ్మద్ జుబైర్ గత నెల దుబాయి నుంచి నగరానికి వచ్చాడు. బోయిన్‌పల్లికి చెందిన స్నేహితులు సయ్యద్ ఆఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అబ్దుల్ నదీమ్, షేక్ నవాజ్ జుబేర్‌ను పార్టీ ఇవ్వాలని అడిగారు. ఈ నెల 3న రాత్రి మహమ్మద్ సమీర్ తన బంధువుకు చెందిన హ్యుందాయి ఐ–20 (టీఎస్07జెసి1169) కారును అద్దెకు తీసుకుని, అందరూ కలిసి కారులో బోయిన్‌పల్లి ప్రాంతంలో మద్యం తాగారు. కారును నడుపుతున్న సమీర్ మద్యం తాగలేదు. డబ్బుల కోసం దోపిడీ చేయాలని నిర్ణయించుకుని పలు ప్రాంతాల్లో తిరుగుతూ అర్ధరాత్రి అమీర్‌పేటకు వచ్చారు. అదే సమయంలో ఆర్.ఎస్ బ్రదర్స్ ప్రాంతంలో స్నేహితునికి డబ్బులు ఇవ్వడానికి నడుచుకుంటూ వెళ్తున్న రాజీవ్ కుమార్, దిలీప్ అలియాస్ దీపక్, బచన్ కుమార్‌ను వారు అడ్డగించారు. కారులో ఉన్న వారందరూ కలిసి ఆ ముగ్గురిపై దాడి చేసి, రూ.10 వేల నగదు, సెల్‌ఫోన్ తీసుకుని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేశారు. సయ్యద్ ఆదిల్ గతంలో ద్విచక్ర వాహనం దొంగతనం కేసులో అరెస్టు అయ్యాడని ఏసీపీ మోహన్ కుమార్ తెలిపారు.

విద్యా రంగానికి మరిన్ని నిధులు కేటాయించాలి

లిబర్టీ: విద్యా రంగానికి కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని ఇంకా పెంచాలని దళిత బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటిక్యాల గణేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమైక్య కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో విద్యకు 7.75 శాతం మాత్రమే నిధులు కేటాయించారని, బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. విశ్వ విద్యాలయాల మౌలిక సదుపాయాల కల్పనకు రూ.500 కోట్లు కేటాయిస్తే ఏమాత్రం సరిపోదని ప్రతి యూనివర్సిటీకి రూ.2 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

సీవరేజ్ పనుల పరిశీలన

శ్రీనగర్‌కాలనీ: రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ వనం సంగీత అన్నారు. శనివారం ఎల్లారెడ్డిగూడలోని వాటర్‌వర్క్స్ కార్యాలయం సమీపంలో జరుగుతున్న సీవరేజ్ పనులను పరిశీలించారు. నేతలు వనం శ్రీనివాసయాదవ్, అభిగౌడ్, మధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి దరఖాస్తుల పరిశీలన

బంజారాహిల్స్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్ల విద్యుత్ పథకం అమలుపై విద్యుత్ అధికారులు క్షేత్ర స్థాయిలో దరఖాస్తుల పరిశీలనతో పాటు లబ్ధిదారుల ఎంపికను చేపట్టారు. నియోజకవర్గ పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, వెంకటేశ్వరకాలనీ, హిమాయత్‌నగర్, సోమాజిగూడ డివిజన్లలో లైన్‌మెన్లతో పాటు ఏఈలు, డీఈలు ఇంటింటికి తిరుగుతూ సర్వే చేపడుతున్నారు. ప్రజాపాలనలో ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్‌కార్డు, కరెంటు బిల్లు, ఫోన్ నెంబర్లను సేకరిస్తున్నారు. ఈ నెల 15వ తేదీలోపు ఈ సర్వే పూర్తి చేసి వచ్చే నెల నుంచి గృహజ్యోతి పథకం అమలుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

స్పా సెంటర్‌పై పోలీసుల దాడి, అరెస్టు

బంజారాహిల్స్: స్పా ముసుగులో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్న నిర్వాహకుడితో పాటు మరో ముగ్గురిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. యూసుఫ్‌గూడ శ్రీనగర్‌కాలనీ సాగర్ ట్రైల్స్‌లో మల్కాజిగిరి వసంతపురికాలనీకి చెందిన రాపూడి రాజు అనే వ్యక్తి లగ్జరీ స్పా సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. అయితే స్పా సెంటర్ ముసుగులో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్నారంటూ పోలీసులకు అందిన సమాచారం మేరకు స్పా సెంటర్‌పై దాడులు నిర్వహించి నిర్వాహకుడు రాజుతో పాటు ఓ విటుడు, మరో ఇద్దరు యువతులను అరెస్టు చేశారు.

సైట్–3లో ఈవ్ టీజింగ్‌కు అడ్డుకట్ట వేయండి

రహమత్‌నగర్: డివిజన్‌లో సైట్–3లో ఈవ్ టీజింగ్‌కు అడ్డుకట్ట వేయాలని బీజేపీ నాయకులు కృష్ణమోహన్ అనుప్‌కుమార్, శరణ్ రెడ్డి, సూర్యకుమార్, శ్రీనివాస్, భాస్కర్ బోరబండ డీఐ భూపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైట్–3 ప్రాంతంలోని విజ్ఞేశ్ బేకరీ ప్రాంతంలో అల్లరి మూకలు అరుగులపై తిష్ట వేసి అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. అలాగే సైట్–3 బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాల వెనుక భాగాన ఉన్న ప్రదేశంలో మద్యం సేవిస్తూ కేకలు వేస్తూ భయందోళన గురిచేస్తుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో పోలీసులు గస్తీని మరింత పెంచుతామని డీఐ హామీ ఇచ్చారు. సైట్–3 బస్తీ నాయకులు తిరుపతి, ప్రవీణ్, జనార్దన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

Wanted

■ అన్‌లోడర్స్ కావలెను. 8 గం॥ డ్యూటి Age: 25 years - 45 yrs ఆధార్‌కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం+ESIC+PF కలదు. ✆ 91000 28528 [G-1436]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ కుషాయగూడ ఏరియాలో 12 గం. డ్యూటీ చేయుటకు Only Male సెక్యూరిటీ గార్డులు కావలెను. PF, ESI, GST లతో జీ: 15,000/- వ॥ 50 సం॥ లోపు, Q: Min. 10th ✆ 97053 59007 [B-782179]

■ కనీసం 15 సంవత్సరాలు డ్రైవింగ్ లో అనుభవం కలిగి (డ్రైవింగ్ లైసెన్స్) Benz/BMW/Audi కార్లు నడుపుటకు డ్రైవర్లు కావలెను. గచ్చిబౌలి, మణికొండ, నార్సింగ్, నానక్‌రామ్‌గూడ, షేక్ పేట్ పరిసరప్రాంతాల వారికి ప్రాధాన్యత ఆసక్తి గల వారు ఉ. 9.30 గం॥ నుండి 6 గం॥ లోపు సంప్ర: 040-27150282, 27173663, 8179987124 [H-787986]

■ రాంకీ ఫౌండేషన్ (NGO) TI ప్రాజెక్ట్ లో పని చేయుటకు మహిళ ఫీల్డ్ వర్కర్స్ కావలెను. జీ: 10,500+TA, అర్హత: 10th, ఇంటర్ పాస్. ఫోన్: 9000773178. E-mail: rfti@ramky.com [H-787891]

■ సాయిలీల ఆర్ట్స్ నందు ఫ్లెక్స్ ప్రింటింగ్ డిజైనర్స్ జీ. 15k-20k & ఆపరేటర్స్, అకౌంటెంట్ జీ. 10k-15k అర్జెంట్‌గా కావలెను. డా॥ ఎ.ఎస్ రావునగర్. ఫోన్: 9989827166. [H-788140]

■ 24 గంటలు ఇంట్లో ఉంటూ వంట పని లేదా బేబికేర్ చేయుటకు ఏ బాదరబందీ లేని మహిళలు కావలెను. జీతం: 18000/-, భోజనం+వసతి. ఫోన్: 7801022363. [HA-801525]

■ అన్నపూర్ణ హోమ్ కేర్‌లో వృద్ధులు, పేషెంట్లు చూసుకొనుటకు ఆయాలు, కేర్ టేకర్స్ స్త్రీ/పురుషులు, & నర్సులు ANM, GNM కావలెను. ఫ్రీ వసతి+భోజనము, జీతం: 15000/- To 30000/-. ఫోన్ 9390427694. [H-788066]

■ పూజిత హోంకేర్: పేషెంట్ను, బేబికేర్, ఇంటి / వంట పని చేయుటకు స్త్రీలు, పురుషులు, కేర్ టేకర్స్ కావలెను. రూం+భోజనం ఫ్రీ. జీతం: 15-20 వేలు. ఫోన్: 8801821210. [H-793583]

WALK-IN-INTERVIEW
Applications are invited from the interested candidates for the following posts under Production department. Eligible and willing candidates for the walk-in-interview report on 18-02-2024 at 11 am to 4 pm at our company.
Department : Production
Skill : Distillation Column Operators
Experience : 01 to 04 years
Qualification : B.Sc & Intermediate
Skill : GC Operators
Experience : 01 to 03 years
Qualification : B.Sc
Interested candidates with past experience may appear for interview in person with relevant credentials and recent photographs.
Location at: M/s. Vardhaman Solvents and Chemicals Pvt. Ltd., Plot # 115, 116 & 124, 125 Phase II, Industrial Development Area, Pashamylaram, Patancheru, Sangareddy. Contact: 9381346117 & 9849844942

■ వర్కింగ్ పార్ట్‌నర్ ఆఫీస్ కొరకు నమ్మకమైన (Female) లేడీ టెలి కాలర్స్ కావలెను. వయస్సు 20 to 40 సం॥ టైమ్ 10am to 7pm అమీర్‌పేట్ & యూసఫ్‌గూడ. సంప్ర: 7730020742. [H-787968]

■ మెహిదీపట్నం దగ్గర - అత్తాపూర్ రోడ్డు, జ్యోతి నగర్ పిల్లర్ నెం. 87-88 నందు ఇంట్లో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. రూమ్ ఇవ్వబడును. ఫోన్: 9885890222/8008885795. [HA-1194]

■ హైదరాబాద్‌లో పని చేయుటకు వంట వాళ్ళు,పిల్లలను చూసుకోవడానికి అర్జెంటుగా స్త్రీలు కావలెను 9 to 6 & 24 గం॥ కొరకు కావలెను. సంప్ర: 9985159897. [H-787924]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-801584]

■ SST Food Plaza తట్టిఅన్నారం (నాగోల్ - బండ్లగూడ) నందు పనిచేయుటకు స్టెవార్డ్/ సూపర్‌వైజర్స్, క్యాషియర్స్ (M/F) & కర్రీ మాస్టర్స్ కావలెను. ఫ్రీ భోజనం+వసతి కలదు. ఫోన్: 9133776789 & 7997666888. [H-801470]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 డ్రైవింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ Wanted Commercial Vehicle Driver For Ashok Leyland in Shamirpet, Turkapally. Contact Number: 9618089998. [HA-5783]

■ Wanted Experienced B.com/ M.com Candidates for Accounts office at Jeedimetla. PH: 9848204466, mail resumes to ymreddy77@gmail.com [HA-2690]

■ Urgently Require Well Experienced Collection Executive for a large commercial Complex at Secunderabad. Walk in Interview on 7th Feb 24 at 1pm at CTC Welfare Association, Park Line, Paradise Secunderabad. Call: 7893564581. [H-787970]

■ Wanted Drivers & (Supervisor Work in Uppal) Q.Min. Degree, Freshers 15k + Drivers Q: SSC, Heavy License. Sly. 20k+Inc Drivers Exp 1yr. PH: 9493994748, 8096538381. [HA-13044]

■ Wanted Microbiologist, Blow Molding & Other Technicians For Water Plant At Shamirpet. PH: 9618089998. [HA-5784]

■ OAK Leaf High School, Mallampet, Dundigal, Gandimaisamma(M)Exp.(All Subjects)M/F,PET's,ఫ్లోర్‌ఇంచార్జెస్,PRO's, Mktg, Exe.కావలెను.9666213335, 8886777467. [T-3057]

■ Wanted Full Time Consultants Cardiologist, Pediatrician, Neonatologist, Gynecologist, Duty Medical Officers Nursing Staff and PRO, For Dhruva Hospitals, Hyderabad. PH: 7396644690 [HA-675]

■ Wanted Female Receptionist, Male HR Manager For Dental Clinic in Kukatpally, Hyderabad. Contact: 9494616262. [HA-14984]

■ Reputed Kotak Hiring Retired & VRS (Bankers & Govt), Homemakers, Professionals, Business People For Fixed Salary + Inc. Shekar Ph: 9948740619 [HA-13036]

■ Wanted Experienced Marketing Executive And Marketing Manager For Corrugated Boxes Sales. Contact: 9866334455. [H-801658]

FACULTY TEACHERS

■ A Well Reputed School In Nagole Requires Preprimary, Primary & MID - School Teachers For All Subjects. For Queries: 9100022230/31 [H-1241973]

■ Wanted Teachers Primary All Subjects Higher Biology Physics Chemistry English Social Reputed School in Ramanthapur We want full time teachers Ph:8498088747/6300961342 [HA-5777]

■ Wanted Lady School Assistants Inter or Degree English Medium LKG to VII Sterling Model School, Medchal Road, Kallkal. PH: 8019130160. [HA-31033]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు | జోన్ సెంటర్స్
సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
దిల్‌సుఖ్‌నగర్ 9912348016 | రాజేంద్రనగర్ 9010202372
ఎల్.బి.నగర్ 9912225475 | కూకట్‌పల్లి 9912225476
తార్నాక 9010202751 | బాలానగర్ 9951602997
సికింద్రాబాద్ 9010299013 | మల్కాజ్‌గిరి 9505507562
చిక్కడపల్లి 9010188892 | మెహిదీపట్నం 9912225468
అబిడ్స్ 9705144457 | చందానగర్ 9010213322
అమీర్‌పేట్ 9505507563 | ఉప్పల్ 7095250115
వివరాలకు: 6-3-1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

క్లుప్తంగా...

నేడు సీఎల్పీ భేటీ

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) ఆదివారం సమావేశం కానుంది. సీఎల్పీ నేత రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరగనున్న ఈ సమావేశంలో సాగునీటి ప్రాజెక్టులే ఎజెండాగా చర్చించనున్నారు. ఈనెల 12న సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనుండటంతో ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం రేవంత్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయనున్నారు. శ్వేతపత్రం ప్రకటనలో భాగంగా పదేళ్లలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన వైఫల్యాలపై నీటి పారుదల మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

సోనియాను కలిసిన ఎంపీ వెంకటేశ్ నేత



సాక్షి, న్యూఢిల్లీ: పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేత కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని కలిశారు. ఆయన శనివారం పార్లమెంటులో తొలిసారి సోనియాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల 6న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో వెంకటేశ్ నేత ఆ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ 'వార్‌రూం'

చైర్మన్‌గా పవన్ మల్లాది

సాక్షి, హైదరాబాద్: రానున్న పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ వార్‌రూంను ఏర్పాటు చేసింది. ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అనుమతి మేరకు ఈ వార్‌రూంకు చైర్మన్‌గా టీపీసీసీ నేత పవన్ మల్లాదిని నియమించారు. కో చైర్మన్లుగా సందేశ్ సింగాల్కర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మన్నె సతీశ్, రుద్ర సంతోష్, శిక్షణ, యువజన విభాగానికి వసీం దాషా, ఆరోన్ మీర్జా, అనలిస్టుగా కుమ్మరి శ్రీకాంత్, సోషల్ మీడియాకు గిరిజా షేట్కర్, నవీన్ పట్టెంలకు బాధ్యతలు అప్పగిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరించింది

బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్



సాక్షి, న్యూఢిల్లీ: గత ఐదేళ్ల కాలంలో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో సహకరించిందని బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ తెలిపారు. 17వ లోక్‌సభ చివరి రోజున జరిగిన చర్చలో బీబీ పాటిల్ మాట్లాడుతూ, ఐదేళ్లలో ఎంపీలు తమ నియోజకవర్గ సమస్యలను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచేందుకు స్పీకర్ ఎంతో సహకరించారని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులకు బీబీ పాటిల్ ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎంపీగా జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మరో 17 మంది



సాక్షి, హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మరో 17 మందిని కేంద్రమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నియమించారు. కార్యవర్గ సభ్యులుగా నియమితులైనవారిలో వివిధ మోర్చాల మాజీ అధ్యక్షులు, వివిధ జిల్లాల పార్టీ మాజీ అధ్యక్షులున్నారు. వీరిలో బీజేవైఎం మాజీ అధ్యక్షుడు ఎ.భానుప్రకాశ్, మహిళామోర్చా మాజీ అధ్యక్షురాలు కె.గీతామూర్తి, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొప్పు బాషా, ఎస్టీ మోర్చా మాజీ అధ్యక్షుడు జె.హుస్సేన్ నాయక్, ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు ఆలె భాస్కర్‌రాజ్ ఉన్నారు. ఇంకా జిల్లాల మాజీ అధ్యక్షులు బి.లక్ష్మీనరసయ్య, రావుల రాజేందర్, ఎం.నరేందర్‌రెడ్డి, డి.శ్రీకాంత్‌రెడ్డి, టి.సదానందరెడ్డి, కంకణాల శ్రీధర్‌రెడ్డి, పీవీ శ్యాంసుందర్‌రావు వి.వీరబ్రహ్మచారి, డాక్టర్ రాజవర్ధన్ రెడ్డి, కె.యుగదీశ్వర్, వి.రవిచందర్‌రావు, సీహెచ్.భాస్కరరెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ ఖాతాలోకి కోదాడ మున్సిపాలిటీ

కోదాడ: సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పీఠాలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో చేరాయి. శనివారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చైర్‌పర్సన్‌గా సామినేని ప్రమీల, వైస్‌చైర్మన్‌గా కందుల కోటేశ్వరరావులను ఎన్నుకున్నారు. కోదాడ మున్సిపాలిటీలో 35 స్థానాలుండగా 2019 మున్సిపల్ ఎన్నికల్లో 25 సీట్లు బీఆర్ఎస్, 8 స్థానాలు కాంగ్రెస్, ఒకటి టీడీపీ, ఒకటి సీపీఐ గెలుచుకున్నాయి. వీరిలో బీఆర్ఎస్ కౌన్సిలర్ ఒకరు మరణించారు. అప్పట్లో బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్ వనపర్తి శిరీష చైర్‌పర్సన్‌గా, వెంపటి పద్మ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు పలువురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు గత నెల 27వ తేదీన ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో కొత్త చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లను ఎన్నుకున్నారు.

ప్రభుత్వం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి

రాష్ట్ర అప్పులు, మిత్తీలతో తీవ్ర భారం..

- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్య
- గతంలో తెలంగాణను అబద్ధాలకు పర్యాయపదంగా మార్చారు
- మేం వాస్తవాల ఆధారంగా బడ్జెట్ రూపొందించాం... కాళేశ్వరంపై కాగ్ రిపోర్టును అసెంబ్లీలో పెడతాం
- విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు చేపడుతున్నట్టు వెల్లడి



శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న డిప్యూటీ సీఎం భట్టి. చిత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఇన్నాళ్లూ తెలంగాణను అబద్ధాలకు పర్యాయపదంగా మార్చారని.. ఆ అబద్ధాలు వినడం అలవాటైన వారికి తమ బడ్జెట్ కొత్తగా అనిపించవచ్చని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత బడ్జెట్ రూ.2.90 లక్షల కోట్లుగా పెడితే వాస్తవంగా వచ్చినది రూ.2.20 లక్షల కోట్లేనని చెప్పారు. నీటిపారుదల శాఖ చేసిన అప్పులపై రూ.16 వేల కోట్లను వడ్డీ కింద కట్టాల్సి వస్తోందన్నారు. అప్పులు చేసిన రైతులు మిత్తీలు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నట్టుగా.. ఇరిగేషన్ శాఖ అప్పులు, మిత్తీలతో ప్రభుత్వం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. శనివారం శాసనసభ వాయిదాపడ్డాక అసెంబ్లీలోని తన చాంబర్‌లో రేవంత్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. ''ఈ బడ్జెట్ ప్రతిపాదనలు మొదట్లో నిష్ఠూరంగా అనిపించినా.. మిగతా ఏడాదంతా వాస్తవాలు చెప్పవచ్చన్నదే మా ఉద్దేశం. వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్ రూపొందించేందుకు ఉన్న కాస్త సమయంలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రయత్నించారు..''అని వివరించారు.

మేడిగడ్డకు అందరినీ ఆహ్వానిస్తున్నాం..

ఈ నెల 13న మేడిగడ్డ సందర్శన కోసం అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను తీసుకెళతామని రేవంత్ చెప్పారు. ''బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ వస్తారా, ఇతరులను పంపుతారా అనేది వారి ఇష్టం. 13న నల్లగొండలో బీఆర్ఎస్ సభ ఉన్నందున.. మరో తేదీన వస్తామని బీఆర్ఎస్ వాళ్లు చెప్పినా తీసుకెళ్లేందుకు మేం సిద్ధం. కాళేశ్వరంపై కాగ్ రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెడతాం. విజిలెన్స్ ప్రాథమిక విచారణ ఆధారంగా అధికారులపై చర్యలు చేపట్టాం. సాంకేతిక నిపుణుల బృందం నివేదిక, జ్యుడీషియల్ విచారణలో తేలే అంశాల ఆధారంగా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు చేపడతాం. ఇతర శాఖలపైనా సమీక్షించి మోతాదుకు మించి తప్పిదాలు జరిగినట్టు తేలితే చర్యలు తీసుకుంటాం..''అని రేవంత్ పేర్కొన్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతపై 12న వివరంగా చర్చిస్తామని తెలిపారు. ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని, అవసరం లేకున్నా కమీషన్ల కోసం చేపట్టిన ప్రాజెక్టుల టెండర్లు రద్దు చేస్తామని పేర్కొన్నారు.

'అమరుల జ్యోతి'పైనా విచారణ!

హుస్సేన్‌సాగర్ తీరాన నిర్మించిన అమరుల జ్యోతి, అంబేడ్కర్ విగ్రహం, కొత్త సెక్రటేరియట్ నిర్మాణ అంచనాలు, చెల్లింపులు, నాణ్యతా లోపం మీద విచారణకు ఆదేశిస్తున్నామని రేవంత్ చెప్పారు. ''అమరుల జ్యోతి దేనికోసం కట్టారో, అందులో ఏముందో తెలియదు. అద్భుతాల పేరిట తక్కువ ఖర్చులో పూర్తయ్యే పనికి ఎక్కువ ఖర్చు చేయడం సరికాదు. ఫార్ములా-ఈ రేసింగ్‌పై సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ ఇచ్చిన సమాధానాన్ని పరిశీలిస్తున్నాం. ఐఏఎస్ అధికారులు అక్రమంగా భూములు కొనుగోలు చేసిన అంశంపై ఏసీబీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం..''అన్నారు. గతంలో జాతీయ రహదారులు, గుట్టలు, సాగులో లేని భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని.. తాము సాగుచేసే రైతులు, కౌలుదారులకు మాత్రమే రైతు భరోసా ఇస్తామని చెప్పారు. రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో చర్చిస్తున్నామన్నారు. మహిళలకు లబ్ధి చేకూరే పథకాలను ముందుగా చేపడుతున్నట్టు వివరించారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఆరోగ్యభద్రత కార్డుకు రేషన్‌కార్డు లింక్‌ను వేరుచేస్తామని తెలిపారు. అసెంబ్లీ బీఏసీ భేటీకి హరీశ్‌రావును అనుమతించడం స్పీకర్ విచక్షణకు సంబంధించినదన్నారు. 2014లో టీడీపీ తనను బీఏసీకి నామినేట్ చేసినా ఎర్రబెల్లికి ఒక్కరికే అవకాశమిచ్చి తనను బయటికి పంపారని గుర్తు చేశారు.

నేను మాట్లాడేది తెలంగాణ భాష

విపక్ష నేతలను దూషిస్తున్నట్టుగా వస్తున్న విమర్శలపై రేవంత్ స్పందిస్తూ.. ''ఆ మాటల విషయానికి వస్తే.. నేను మాట్లాడుతున్నది తెలంగాణ భాషే కదా..''అని వ్యాఖ్యానించారు. తనను కలసిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అనుమానించడం సరికాదన్నారు. తమ నేత జగ్గారెడ్డి చెప్పినట్టుగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరాలనుకుంటే.. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.



కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు

ఆర్టీసీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- వంద కొత్త బస్సుల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- కార్మికుల పెండింగ్ బకాయిల చెల్లింపుల కోసం రూ.281 కోట్ల చెక్కును ఆర్టీసీ ఎండీకి అందజేసిన సీఎం
- మహాలక్ష్మి పథకాన్ని విజయవంతం చేసిన ఘనత ఆర్టీసీదేనని ప్రశంస

సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, రాజధాని, తదితర 100 ఆర్టీసీ కొత్త బస్సులను ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. నెక్లెస్‌రోడ్డు అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిల చెల్లింపు కోసం రూ.281 కోట్ల చెక్కును ఆర్టీసీ ఎండీకి అందజేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులు 90రోజుల పాటు నిరవధిక సమ్మె చేసినా, 36 మంది కార్మికులు ప్రాణత్యాగం చేసినా పట్టించుకోని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఆర్టీసీ కార్మికులు ముఖ్యమైన పాత్రను పోషించారన్నారు. ఆరు గ్యారంటీలలో మొట్టమొదటి హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులదేనని అభినందించారు. మరిన్ని కొత్త బస్సుల కొనుగోలుపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా సీఎం ఆర్టీసీ ఎండీకి సూచించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈ 60 రోజుల్లో 15.21 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, దీంతో వారికి రూ.535 కోట్లు ఆదా అయిందని చెప్పారు. సజ్జనార్ మాట్లాడుతూ, శ్రీశైలం రూట్‌లో కొత్తగా 10 ఏసీ బస్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

జూన్ నాటికి 1,325 బస్సుల పెంపు

కాగా, జూన్ నాటికి 1,325 బస్సులను దశలవారీగా వాడకంలోకి తెచ్చేలా ఆర్టీసీ ప్లాన్ చేసింది. అందులో 712 పల్లెవెలుగు, 400 ఎక్స్ ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి/రాజధాని బస్సులున్నాయి.

ప్రజాస్వామ్యానికి బీజేపీ తూట్లు

- జస్టిస్ చంద్రకుమార్ ఆరోపణ
- ప్రజాస్వామ్య రక్షణ సమితి ఆవిర్భావం



బంజారాహిల్స్ (హైదరాబాద్): దేశంలో ప్రజాస్వామ్య విలువలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు. ప్రజాస్వామ్య రక్షణ సమితి ఆవిర్భావ సమావేశం శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్రం ఎన్నికల కమిషన్‌ను నిర్వీర్యం చేసిందని, న్యాయ వ్యవస్థను తమ చేతుల్లోకి తీసుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూసిన వారిని దింపేసిన చరిత్ర ప్రజలకు ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సొంతంగా అధికారంలోకి వచ్చిందని అనుకోవద్దని హితవు పలికారు. అధికారంలోకి రావడానికి వారి కృషి ఉండవచ్చు కానీ, తామంతా కలిసి గెలిపించామన్నారు. కర్ణాటకలో కూడా బీజేపీ ఓడిపోవడానికి ఎన్నో సంస్థలు కలిసి పనిచేశాయని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు, మద్యం, బహుమతులు ఇచ్చే వారిని వ్యతిరేకించాలన్నారు. ఓట్ నీడ్ గ్యారంటీ అధ్యక్షురాలు సాగరాబేగం మాట్లాడుతూ మళ్లీ బీజేపీ ప్రభుత్వం వస్తే ప్రజాస్వామ్యం చచ్చిపోతుందని హెచ్చరించారు. అనంతరం కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జస్టిస్ చంద్రకుమార్, ఉపాధ్యక్షునిగా ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ మజీద్ షోయబ్, కార్యదర్శిగా డాక్టర్ గోపీనాథ్ తదితరులను ఎన్నుకున్నారు. త్వరలోనే రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ అన్వర్ కుమార్, పేట భాస్కర్, దీపక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూట గడవడమూ కష్టమే!

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు.. బీఆర్ఎస్ పాలనపై భట్టి విక్రమార్క ఫైర్
- అవసరం లేని ఆర్భాటాలకు డబ్బు ఖర్చు చేశారు.. కాళేశ్వరం వంటి నిరర్థక ఆస్తులను సృష్టించారు

సాక్షి, హైదరాబాద్: స్వేచ్ఛా తెలంగాణలో తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకోవడం సంతోషకరమని.. కానీ గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రానికి కూడా ఆర్థిక కష్టాలు వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించి, పూటగడవడం కూడా కష్టమనే స్థాయికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని మండిపడ్డారు. ప్రణాళిక, హేతుబద్ధత లేకుండా చేసిన అప్పులు సవాల్‌గా మారాయన్నారు. అయితే రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంతోషాలే తమ ముఖ్యమని, మెరుగైన సంక్షేమ పాలన అందించడం తమ లక్ష్యమని.. ఇప్పటికే దుబారా ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టామని వివరించారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగం సందర్భంగా.. బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''గత ప్రభుత్వ ప్రతి బడ్జెట్ వాస్తవానికి చాలా దూరంగా ఉంది. రాష్ట్ర రాబడిని పెంచి చూపి.. ఎన్నో పథకాలకు నిధులు కేటాయిస్తున్నామనే భ్రమ కల్పించారు. దళితబంధు పథకానికి గత బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు ప్రతిపాదిస్తే.. ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. కాగ్ లెక్కల ప్రకారం.. 2021-22 బడ్జెట్ కేటాయింపులతో పోల్చితే ఎస్సీల అభివృద్ధికి రూ.4,874 కోట్లు, ఎస్టీల అభివృద్ధికి రూ.2,918 కోట్లు, బీసీల అభివృద్ధికి రూ.1,437 కోట్లను ఖర్చు చేయలేదు. 2014-15 నుంచి 2023-24 వరకు వడ్డీలేని రుణాల కోసమని.. రైతులకు రూ.1,067 కోట్లు కేటాయించి, రూ.297 కోట్లే ఖర్చు చేశారు. మహిళలకు రూ.7,848 కోట్లు కేటాయించి, రూ.2,685 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. మా ప్రభుత్వం వాస్తవానికి దగ్గరగా రాబడులు అంచనా వేసి.. దానికి అనుగుణంగా పథకాలకు కేటాయింపులు చేసింది.

100 శాతం ఇళ్లకు నీళ్లు అబద్ధం

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ రక్షిత తాగునీరు పూర్తిగా అందుబాటులోకి రాలేదు. గత ప్రభుత్వం రూ.35,752 కోట్ల ఖర్చుతో మిషన్ భగీరథ పూర్తి చేశామని గొప్పలు చెప్పింది. కానీ రాష్ట్రంలో రక్షిత మంచినీరు లేని గ్రామాలెన్నో ఉన్నాయి. తప్పుడు నివేదికలతో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులు రాలేదు.

రైతుబంధుతో అనర్హులకే ఎక్కువ లాభం

రూ.2 లక్షల రుణమాఫీకి త్వరలోనే కార్యాచరణ ఉంటుంది. రైతుల ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తాం. రైతులకు పెట్టుబడి సాయం పేరిట గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభించింది. కానీ దీనిద్వారా అసలు రైతుల కన్నా పెట్టుబడిదారులు, అనర్హులే ఎక్కువ లాభం పొందారు. సాగులో లేని, సాగు యోగ్యంకాని కొండలు, గుట్టలు, రోడ్లు ఉన్న భూములకు కూడా రైతుబంధు ఇచ్చారు. పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ కంపెనీలు కొనిపెట్టుకున్న వేలాది ఎకరాలకు రైతుబంధు సొమ్ము అందింది. ఇది అక్రమం. దీనిని పునఃసమీక్షించి అర్హులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు అందిస్తాం. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇవ్వడానికి మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నాం. ఫసల్ బీమా యోజన ఆధారంగా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తాం. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం.

కొందరికి ఆభరణంగా.. అందరికీ భారంగా..

ధరణి కొందరికి భరణంగా, మరికొందరికి ఆభరణంగా, చాలా మందికి భారంగా మారింది. గత ప్రభుత్వ తప్పులతో చాలా మంది సొంత భూమిని అమ్ముకోలేకపోయారు. ధరణి సమస్యల పరిష్కారానికి ఐదుగురు సభ్యులతో కమిటీ నియమించాం.

కాంట్రాక్టర్ల కోసమే ప్రాజెక్టులు..

గత ప్రభుత్వం నిపుణులు, మేధావుల సూచనలను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడలతో.. సాగునీటి, ఆర్థిక రంగాలను అతలాకుతలం చేసింది. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం తెలంగాణకు శాపంగా మారింది. రూ.లక్షల కోట్ల ఖర్చులో అవినీతి ఎంతో తేల్చాల్సిన బాధ్యత మాపై పడింది. అవినీతి, అనాలోచిత విధానాలు, అవకతవకతలపై విచారణ జరిపిస్తాం.

ఓటాన్ అకౌంట్ ఎందుకంటే..

కేంద్రం ఈ నెల 1న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతో రాష్ట్రంలో కూడా ఓటాన్ అకౌంట్ పెట్టాల్సి వచ్చింది. కేంద్రం పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాక.. రాష్ట్రంలోనూ పూర్తి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించాం..'' అని భట్టి తెలిపారు.

'ఓటాన్ అకౌంట్'పై రేపు చర్చ

శాసనసభలో భట్టి, మండలిలో శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రసంగం



మండలిలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న శ్రీధర్‌బాబు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం శనివారం శాసనసభ, శాసనమండలిలో ప్రవేశ పెట్టిన '2024-25 ఓటాన్ అకౌంట్'బడ్జెట్‌పై సోమవారం సాధారణ చర్చ జరుగుతుంది. అసెంబ్లీలో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలిలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రసంగ పాఠం చదివారు. భట్టి విక్రమార్క ఒక గంట 24 నిమిషాలు, శ్రీధర్‌బాబు ఒక గంట 18 నిమిషాల టైమ్ ప్రసంగానికి తీసుకున్నారు. శాసనసభలో బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత భట్టి విక్రమార్కను సీఎం రేవంత్‌తోపాటు పలువురు మంత్రులు అభినందించారు. మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబులు మర్యాదపూర్వకంగా కలిసి బడ్జెట్ ప్రతులు అందజేశారు.

రేపు ఉభయసభల్లో సాధారణ చర్చ

ఓటాన్ అకౌంట్‌పై సోమవారం అసెంబ్లీ ఉభయసభల్లో చర్చ జరగనుంది. ఉభయసభలు ఈ నెల 12న ఉదయం 10 గంటలకు వేర్వేరుగా సమావేశమై బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చ జరుపుతాయి. పద్దులపై ప్రత్యేకంగా ఎలాంటి చర్చ లేకపోవడంతో సోమవారమే బడ్జెట్‌పై జరిగే చర్చ ముగియనుంది. ఈ నెల 13న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగుతుందని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. అయితే సోమవారమే ద్రవ్య వినిమయ బిల్లును కూడా ఆమోదించి నిరవధిక వాయిదా వేసే అవకాశమున్నట్టు తెలిసింది. ఈ నెల 13న నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగసభ నిర్వహిస్తుండగా, అదే రోజు మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు రావాల్సిందిగా నీటి పారుదలశాఖ అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను ఆహ్వానించింది. సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు కూడా మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లేందుకు సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో 13న అసెంబ్లీ సమావేశాలు జరిగేదీ, లేనిదీ సోమవారం స్పష్టం రానుంది.

మరో రెండు రోజుల పాటు పొడిగింపు..?

బడ్జెట్ సమావేశ తేదీలు, ఎజెండాలో బీఏసీ అనుమతితో స్వల్ప మార్పు జరిగే అవకాశం ఉందని సమాచారం. మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించి ఈనెల 12న అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేయడంతో పాటు ప్రజెంటేషన్ ఇచ్చేందుకు నీటి పారుదల శాఖ సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. 13న మేడిగడ్డ సందర్శన అనంతరం 14 15 తేదీల్లో బడ్జెట్ పై చర్చ, ద్రవ్యవినిమయ బిల్లు ఆమోదం వంటి అంశాలు ఎజెండాలో ఉండే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

సీఎం కావాలని రూ.5 వేల కోట్లు దాచాడు

ఏడాదిదాకా అందుకే హరీశ్‌కు మంత్రి పదవి ఇవ్వలేదు

- సుమన్‌లా ఇంకోసారి చేస్తే నేరుగా వెళ్లి కొడతాం: జగ్గారెడ్డి



జగ్గారెడ్డితో కలిసి బాల్కసుమన్‌కు బూటు చూపెడుతున్న మెట్టు సాయికుమార్

సాక్షి, హైదరాబాద్: 2018 ఎన్నికలకు ముందు అప్పటి మంత్రి హరీశ్‌రావు రూ.5 వేల కోట్లు దాచిపెట్టినట్టు తమకు సమాచారం ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఆ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కావాలన్న ఉద్దేశంతోనే రూ.5 వేల కోట్ల లిక్విడ్ క్యాష్‌ను హరీశ్‌రావు దాచిపెట్టారని, అందుకే ఆయనకు సంవత్సరం వరకు మంత్రి పదవి కూడా ఇవ్వలేదని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ఫిషర్‌మెన్ సెల్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి మాట్లాడుతూ, హరీశ్‌రావు డబ్బులు ఈఎన్‌సీ హరిరామ్ దగ్గర ఉన్నాయని, వాటిని బయటపెట్టాలని సీఎం రేవంత్‌కు లేఖ రాస్తానని అన్నారు. హరీశ్‌రావుతో పాటు కవిత, సంతోష్‌లు కొన్ని వేల కోట్ల రూపాయలు దాచిపెట్టారని, అందుకే మార్కెట్‌లో డబ్బులు కనిపించడం లేదని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎత్తులు వేస్తాడని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నీతులు చెబుతాడని జగ్గారెడ్డి విమర్శించారు. కేసీఆర్ గతంలో కిషన్‌రెడ్డిని రండ అన్నాడని, అయితే కిషన్‌రెడ్డికి పౌరుషం లేదు కాబట్టి ఆయన మౌనంగా ఉన్నాడని, కానీ రేవంత్‌కు పౌరుషం ఉంది కాబట్టి పిసికేస్తున్నాడని వ్యాఖ్యానించారు. తిట్ల పురాణానికి కేసీఆర్ గురువైతే కాంగ్రెస్ నేతలు కేసీఆర్‌కే గురువులు అని, బాల్క సుమన్ లాంటి వాళ్లు మరోమారు అలా చేస్తే తామే నేరుగా వెళ్లి కొట్టి వస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సొమ్మును కేసీఆర్ అనుభవించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం ప్రజల సొమ్మును ప్రజలే అనుభవిస్తున్నారని జగ్గారెడ్డి చెప్పారు.

రాష్ట్ర ఆర్థిక పునరుజ్జీవనానికి పునాది: ఉత్తమ్



సాక్షి, హైదరాబాద్: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ దూరదృష్టితో కూడుకున్నదని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నాశనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి ఈ బడ్జెట్ పునాది వేసిందన్నారు. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతికి పాల్పడిన వారందరినీ విచారించి శిక్షిస్తామని పేర్కొన్నారు. నీటి పారుదల శాఖకు రూ.28,024 కోట్లు కేటాయించడాన్ని స్వాగతించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు.

అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్: పొంగులేటి



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను పునర్నిర్మించే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తొలిసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ఉందని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిందని, ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందని వెల్లడించారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో జాగ్రత్తగా ఆదాయ వ్యయాలను ఆకళింపు చేసుకుంటూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని, అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇచ్చిందని, ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి అవసరమైన బడ్జెట్‌ను కేటాయించిందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలమున్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు సాయం అందించడానికి బడ్జెట్లో రూ.7 వేల కోట్లు ప్రతిపాదించడం సంతోషకరమని పొంగులేటి అన్నారు.

వాస్తవిక దృక్పథంతో బడ్జెట్: మంత్రి జూపల్లి



సాక్షి, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని భారీ అంచనాలకు ఆస్కారం లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోడంపై దృష్టి పెట్టామని, అందుకే డాంభికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్‌ను రూపొందించామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ లోపభూయిష్ట ఆర్థిక విధానాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో నెట్టినట్టిందని జూపల్లి వ్యాఖ్యానించారు.

మాది ప్రజా సంక్షేమ బడ్జెట్: మంత్రి పొన్నం



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ బడ్జెట్ ప్రవేశపెట్టిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కేటాయింపులున్నాయని, తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్లు, మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి, రూ.500 గ్యాస్‌లకు కలిపి రూ.53,196 కోట్ల కేటాయింపులు జరిగాయని వివరించారు. అలాగే బీసీ సంక్షేమం కోసం రూ.8,000 కోట్లు, బీసీ గురుకుల భవనాల కోసం రూ.1,546 కోట్లు కేటాయించడం గొప్ప విషయమని పొన్నం పేర్కొన్నారు.

పీఆర్సీ వినతుల స్వీకరణ షురూ

మార్చి 4 వరకు గడువు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పే రివిజన్ కమిటీ (పీఆర్సీ) క్షేత్రస్థాయి నుంచి వినతులు, సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఉపక్రమించింది. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలు, పెన్షనర్లు, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు, ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేసే సంస్థల నుంచి నేరుగా లేదా రాతపూర్వకంగా, పోస్టు ద్వారా, ఆన్‌లైన్ పద్ధతిలో మార్చి 4వ తేదీ వరకు సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు పీఆర్సీ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. పేస్కేల్ సవరణ, కనిష్ఠ, గరిష్ఠ వేతనాలు, ఫిట్‌మెంట్, ఇంక్రిమెంట్, డీఏతో పాటు ఉద్యోగులకు అందే అలవెన్సులు తదితర అంశాలపై పోస్టు ద్వారా వినతులు, సూచనలు ఇవ్వదలిస్తే చైర్మన్, పే రివిజన్ కమిటీ, 8వ అంతస్తు, బీఆర్‌కేఆర్ భవన్, హైదరాబాద్-500022 చిరునామాకు పంపించాలని సూచించారు. ఆన్‌లైన్ పద్ధతిలో అయితే tsprc.02.2023@gmail.comకు మెయిల్ చేయాలని పేర్కొన్నారు.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 11-2-2024



బాలీవుడ్ లవ్‌స్టోరీ మూవీలపై 'ఆరెంజ్ పీల్ థియరీ' మీమ్స్ వెల్లువెత్తుతున్నాయి. పాత సీన్స్‌కు కొత్త క్యాప్షన్లు కనిపిస్తున్నాయి.

తల్లితో కమెడియన్ అంచల్ అగర్వాల్



వైరల్

తొక్కలో ప్రేమ
ఆరెంజ్ పీల్ థియరీ

'మీరు ప్రేమిస్తున్న వ్యక్తి మిమ్మల్ని నిజంగా ప్రేమిస్తుంది లేదా ప్రేమిస్తున్నాడు అనేది క్షణాల్లో తెలుసుకోవాలనుకుంటున్నారా? దీనికి ఒక మార్గం ఉంది. అదే ఆరెంజ్ పీల్ థియరీ' అంటూ ఇంటర్నెట్‌లో మొదలైన సందడి వైరల్ కావడానికి ఎంతో టైమ్ పట్టలేదు.

లవ్ లిట్మస్ టెస్ట్‌గా భావించే 'ఆరెంజ్-పీల్-థియరీ' సోషల్ మీడియా వైరల్ ట్రెండ్‌గా మారింది. ఈ ట్రెండ్‌లో భాగంగా ఎన్నో మీమ్స్ వస్తున్నాయి. తాజాగా కమేడియన్ అంచల్ అగర్వాల్ 'ఆరెంజ్ పీల్ థియరీ'పై తన తల్లితో కలిసి చేసిన వీడియో వైరల్ అయింది. 7 మిలియన్‌ల వ్యూస్ దక్కించుకుంది.

ఇంతకీ ఏమిటి ఆరెంజ్ పీల్ థియరీ?

సింపుల్‌గా చెప్పాలంటే ఒక ఆరెంజ్‌ను లవర్‌కు చూపిస్తూ....

'నా కోసం ఈ ఆరెంజ్ తొక్క తీయగలవా?' అని అడగాలి. లవర్ వెంటనే 'ఓకే' అంటే మనది నిజమైన ప్రేమ!

ఇది సిల్లీ టెస్ట్‌గా అనిపిస్తున్నప్పటికీ ఇంటర్‌నెట్ లోకవాసులలో చాలామంది దీన్ని స్ట్రిక్ట్‌గా ఫాలో అవుతున్నారు. ఈ వైరల్ ట్రెండ్ పుణ్యమా అని ఆరేంజ్ ఫలాలు తెగ అమ్ముడవుతున్నాయట!

శభాష్ శా'రీనా'సింగ్



శారీ వర్కవుట్ వీడియోలతో ఇంటర్నెట్‌లో ఫేమ్ అయింది ఫిట్‌నెస్ కోచ్ రీనాసింగ్. చీరకట్టుతో పుష్-అప్స్, పుల్-అప్స్, స్క్వాట్స్, జంప్స్‌లాంటి ఎక్సర్‌సైజులు చేస్తూ నెటిజనులను ఆకట్టుకొంటుంది. పాత, కొత్తా అనే తేడా లేకుండా ఆమె వీడియోలు వైరల్ అవుతూనే ఉంటాయి. రీనాసింగ్ తాజా వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో 21.3 మిలియన్‌ల వ్యూస్‌ను సాధించింది.

'వర్కవుట్‌ల సమయంలో సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలని సిఫారసు చేసినప్పటికీ సౌకర్యంగా అనిపిస్తే చీర ధరించి వ్యాయామాలు చేయడం పొరపాటేమీ కాదు. అయితే గ్రిప్ తప్పకుండా ఉండడానికి అవసరమైన ఫుట్‌వేర్ ధరించాలి' అంటుంది యోగా ట్రైనర్ అనూష రామ్.



అయ్ బాబోయ్ ఇదేంటండీ!
ఆపరేషన్ థియేటర్‌లో ప్రి-వెడ్డింగ్ ఫొటోషూట్

'వెర్రి వెయ్యి విధాలు' అంటారు. ఆ జాబితాలో అర్జంటుగా చేర్చదగ్గ వెర్రి ఇది. కర్నాటకలోని చిత్రదుర్గ ప్రభుత్వ ఆస్పత్రిలోని కాంట్రాక్ట్-బేస్డ్ ఫిజీషియన్ అభిషేక్ తన ప్రి-వెడ్డింగ్ షూట్ కోసం అందరిలాగా ఆహ్లాదకరమైన, అందమైన ప్రదేశాన్ని ఎంచుకోలేదు. ఏకంగా ఆపరేషన్ థియేటర్‌నే ఎంచుకున్నాడు. ఈ వీడియోలో బెడ్‌పై పడుకున్న పేషెంట్‌కు సర్జరీ చేస్తున్నట్లు డాక్టర్ నటిస్తుంటే, కాబోయే శ్రీమతి సర్జరీకి తనవంతుగా సహకరిస్తున్నట్లు నటించింది. (ఉత్తుత్తి) ఆపరేషన్ పూర్తికాగానే (ఉత్తుత్తి) పేషెంట్ లేచి 'ఇప్పుడు నాకు ఫరవాలేదు' అన్నట్లుగా కూర్చోవడం మరో వినోదం.

ఆపరేషన్ థియేటర్‌లో కెమెరాలు, లైట్‌లతో హడావిడి చేస్తున్న వ్యక్తులు కనిపిస్తారు.

ఈ వీడియో వీర లెవెల్లో వైరల్ కావడం మాట ఎలా ఉన్నా సదరు డాక్టర్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

ఈ వీడియో పుణ్యమా అని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని లోపాల నుంచి వెర్రితలలు వేస్తున్న ప్రి-వెడ్డింగ్ షూట్‌ల వరకు ఎన్నో విషయాలపై గరం గరంగా నెటిజనులు చర్చ చేస్తున్నారు.

చేవగల ఆట ఈ చేప ఆట

'గిల్లి దండ' 'దాగుడు మూతలు' 'గచ్చకాయల ఆట' ఈ డిజిటల్ తరానికి అపరిచితం. 'ఆరోజులే వేరు' అనుకునేవాళ్లకు ఆన్‌లైన్‌గేమ్ 'ఏక్ మచ్లీ పానీ మే గై' మళ్లీ పాతరోజులకు తీసుకువెళుతుంది. స్నేహితులు అందరినీ ఒక దగ్గరికి చేరుస్తుంది. ప్రస్తుతం ఇది ఇంటర్నెట్‌లో వైరల్ గేమ్‌గా మారింది. కంటెంట్ క్రియేటర్ మాన్ తోమర్ ఈ వీడియో గేమ్‌ను మొదట ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు.

వృత్తాకారంలో కూర్చొని వీలైనంత ఎక్కువమందితో ఈ గేమ్ ఆడవచ్చు. గ్రూప్‌లోని ఒక మెంబర్ 'ఏక్ మచిలీ' అని గేమ్‌ను స్టార్ట్ చేయాలి. మూడో మెంబర్ చప్పట్లు కొడుతూ 'చప్పక్' అనడంతో ఆట ఊపందుకుంటుంది. ఇది సరదా ఆట అయినా సరే గ్రౌండ్ రూల్స్ స్ట్రిక్ట్‌గా ఉంటాయి. కౌంటింగ్‌ను మరిచిపోయి తడబడే వారిని గేమ్ నుంచి తప్పిస్తారు.

తన స్నేహితులతో కలిసి ఈ గేమ్‌ను ఇంటర్‌నెట్‌కు పరిచయం చేసిన మాన్ తోమర్ 'గేమ్ ఆడే ముందు నియమాల గురించి తెలుసుకోండి. గేమ్‌ను వైరల్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు' అంటున్నాడు.





ఈ చిరుహాసం మంచుపూల కవిత్వం



ఆరు సంవత్సరాల వయసు ఉన్న కశ్మీరి ట్విన్ సిస్టర్స్ జైబా బింటీ తలిబ్, జైనబ్ బింటీ తలిబ్ వీడియో ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారింది. కశ్మీర్‌లో ఫస్ట్ స్నోఫాల్‌ను సెలబ్రెట్ చేసుకోవడానికి సంబంధించిన వీడియో ఇది. ఒకేరకం దుస్తులు ధరించి, మంచుతో నిండిన వీధిలో నిలబడి 'హమ్ యహా పే బహుత్ జాదా ఎంజాయ్ కర్ రహే హై, మస్తీ కర్ రహే హై' అంటూ పిల్లలు ముద్దు ముద్దుగా మాట్లాడుతున్న మాటలు నెటిజనులను ఆకట్టుకుంటున్నాయి. పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్ర 'షాయరీ ఆన్ స్నో' క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఈ వీడియో పదకొండు మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది.

ఔరా ఐరన్ మ్యానుడా!



రష్యన్ ఇంజినీర్, యూట్యూబర్ అలెక్స్ బుర్కాన్ రియల్ ఐరన్ మ్యాన్ సూట్‌ను రూపొందించి ఆన్‌లైన్ కమ్యూనిటీని ఆశ్చర్యంలో ముంచెత్తాడు. 'రియల్-లైఫ్ ఐరన్ మాన్ సూట్ విత్ ఏ రిపల్సర్ బ్లాస్ట్' క్యాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది.

'క్లిష్టమైన డిజైన్‌తో రూపొందించిన ఐరన్ మ్యాన్ సూట్‌కు సంబంధించి అలెక్స్ బుర్కాన్ ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను నెటిజనులు ప్రశంసిస్తున్నారు. తన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించి అలెక్స్ ఎదుర్కొన్న సాంకేతిక సవాళ్లు, టెస్టింగ్ దశలను తెలియజేసేలా ఉంటాయి ఈ వైరల్ వీడియోలు.

'రియల్ లైఫ్ టోనీ స్టార్క్' అంటూ అలెక్స్‌ను ఆకాశానికెత్తాడు ఒక నెటిజెన్. నిజానికి సైన్స్-ఫిక్షన్ టెక్‌కు సంబంధించి అలెక్స్‌కు ఇది ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్ ఏమీ కాదు. గతంలో కూడా ఆశ్చర్యం కలిగించే ఎన్నో పరికరాలను తయారు చేసి గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కాడు.

హెల్త్

కంటితో చూసేందుకు ఉపయోగపడే కీలకమైన భాగం కంటి వెనక ఉండే రెటీనా. రెటీనా మధ్య భాగం (మాక్యులా) అరుగుదలకు లోనుకావడమో లేదా క్రమంగా అక్కడి కణాలు దెబ్బతినడంతో కొంతమందికి నేరుగా ఎదుట చూసేది స్పష్టంగా కనిపించదు. ఇలా జరగడాన్ని సెంట్రల్ విజన్ లాస్ అంటారు. ఇలా సెంట్రల్ విజన్ మసకబడి పోవడాన్ని ఏజ్ రిలేటెడ్ మాక్యులార్ డీజనరేషన్ (ఏఎమ్‌డీ)గా పేర్కొంటారు. అప్పుడు కేవలం పక్కభాగాల్లోని దృశ్యాలే స్పష్టంగా కనిపిస్తాయి. అంటే పెరిఫెరల్ విజన్ మాత్రమే బాగుంటుంది. ఏఎమ్‌డీ ఉన్నవారిలో వయసు పెరుగుతున్న కొద్దీ చూపు తగ్గడం ఎక్కువవుతుంది. దురదృష్టంలోని కొద్దిపాటి అదృష్టమేమిటంటే చూపు పూర్తిగా కోల్పోవడం జరగదు. గతంలో కంటే ఈ కేసులు ఇప్పుడు కాస్త ఎక్కువగా నమోదు కావడం ఆందోళనగొలిపే అంశం. ఈ సమస్యపై అవగాహన కోసమే ఈ కథనం.



ఏజ్ రిలేటెడ్ మాక్యులార్ డీజనరేషన్ అంటే...?

ఏజ్ రిలేటెడ్ మాక్యులార్ డీజనరేషన్ (ఏఎమ్‌డీ) సాధారణంగా 50 ఏళ్ల తర్వాత మొదలవుతుంది. కొన్నిసార్లు ఇది కేవలం వయసు పైబడటం వల్లనే కాకపోవచ్చు. ఇందులో కోల్పోయిన దృష్టిని పూర్తిగా మళ్లీ రాబట్టలేకపోయినప్పటికీ... ఉన్న చూపును పదిలంగా కాపాడుకునే చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

ముప్పును తెచ్చే అంశాలు (రిస్క్ ఫ్యాక్టర్స్)...

'ఏజ్ రిలేటెడ్ మాక్యులార్ డీజనరేషన్' అనే పేరును బట్టి ఇది పెరిగే వయసుతో వచ్చే ముప్పు అనిపించినప్పటికీ, మరికొన్ని అంశాలూ ఏఎమ్‌డీకి కారణమయ్యే అవకాశముంది. అవి... • కుటుంబంలో మాక్యులార్ డీజనరేషన్ చరిత్ర ఉండటం (ఫ్యామిలీ హిస్టరీ). • ఊబకాయం • పొగతాగే అలవాటు • అదుపులోలేని హైబీపీ • ఆహారంలో కొవ్వు పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం.

కారణాలు...

• అల్ట్రా వయొలెట్ కిరణాలకు ఎక్కువగా ఎక్స్‌పోజ్ కావడం. • డయాబెటిస్ • ఇన్ఫెక్షన్లు • తీసుకునే ఆహారంలో కొన్ని రకాల పోషకాలు లోపించడం.

ఏఎమ్‌డీలో రకాలు...

ఇందులో రెండు రకాల ఏఎమ్‌డీలు ఉన్నాయి. అవి... డ్రై అండ్ వెట్.

డ్రై (అట్రోఫిక్) మాక్యులార్ డీజనరేషన్ ఏఎమ్‌డీలలో 90 శాతం ఈ రకానికి చెందినవే. రెటీనా మధ్యభాగంలో 'డ్రూసెన్' అని పిలిచే పసుపుపచ్చరంగు లైపోప్రొటీన్ కణాలు పేరుకుపోవడం వల్ల ఆ భాగం పలుచబారుతుంది. ఇది తక్షణం కాకుండా... క్రమక్రమంగా జరుగుతుంది. చాలామందిలో పూర్తిగా చూపు కోల్పోవడమన్నది జరగదు. కొందరిలో ఈ 'డ్రై' మాక్యులార్ డీజనరేషన్ 'వెట్'గా కూడా మారవచ్చు.

వెట్ (ఎగ్జుడేటివ్) మాక్యులార్ డీజనరేషన్

ఇందులో రెటీనా మధ్యనుండే మాక్యులార్ భాగంలో కొత్త రక్తనాళాలు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తాయి. దాంతో అక్కడి రక్తనాళాల నుంచి రక్తంతోపాటు కొంత ద్రవమూ స్రవిస్తుంది. ఈ స్రావాలను 'ఎగ్జుడేట్' అంటారు. ఇలా స్రవించిన చిక్కటి ద్రవం... మాక్యులా భాగంలో ఒక ఉండలా గడ్డ కడుతుంది. ఇది సరిగ్గా రెటీనా మధ్యభాగంలో ఉండటంతో... చూపునిచ్చే ప్రక్రియకు అడ్డుగా వస్తుంది. ఇలాంటి వెట్ ఏఎమ్‌డీ కేసులు మొత్తం కేసుల్లో కేవలం 10 శాతం మందిలోనే కనిపిస్తుంటాయి. ఏఎమ్‌డీలలో ఇది కాస్త తీవ్రమైన కండిషన్. ఇది క్రమక్రమంగా కాకుండా... చాలా కేసుల్లో వెంటనే దృష్టిలోపానికి కారణమవుతుంది.

ఏఎమ్‌డీలో మూడు దశలు ఉంటాయి. మొదటి (అర్లీ) దశలో మాక్యులాలో మార్పులు చోటు చేసుకున్నప్పటికీ చూపు కోల్పోవడం ఇంకా జరగదు. మధ్య (ఇంటర్మీడియట్) దశలో చూపు కొద్దిగా మసకబారడం (బ్లర్ కావడం)తో పాటు, కనిపించే దృశ్యం అలలు అలలుగా కనబడవచ్చు. ఇక చివరిదైన లేట్ / అడ్వాన్స్‌డ్ దశలో చూపు పూర్తిగా మసకబారుతుంది. అయితే వెట్ ఏఎమ్‌డీలో సమస్య నేరుగా అడ్వాన్స్‌డ్ దశలోకి వెళ్తుంది.

లక్షణాలు...

మాక్యులా దెబ్బతింటే... మెదడుకు సరైన సమాచారం చేరక... ముందు కనిపిస్తున్న దృశ్యం ఏమిటో గ్రహించడంలో ఇబ్బంది కలుగుతుంది. ఫలితంగా ఏఎమ్‌డీ ఉన్నవారిలో ఈ కింది లక్షణాలు కనిపిస్తాయి. • వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు దృశ్యం స్పష్టంగా చూడలేకపోవడం. • చూపు మసకబారడం (బ్లర్‌డ్ విజన్) • రంగుల్ని స్పష్టంగా గ్రహించలేకపోవడం. • నేరుగా గీసినట్టుండే సరళరేఖలు... ఒంపు తిరిగినట్లుగా, అలాగే అలలు అలలుగా ఒంగినట్లుగా కనిపించడం. • చూసే దృశ్యం మధ్యన ఏదో నల్లటి అడ్డంకి (బ్లాక్ స్పాట్/డార్క్ స్పాట్) ఉన్నట్టు కనిపించడం... ఈ చివరి రెండు లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం తప్పనిసరి.

నివారణ... పొగతాగే అలవాటును పూర్తిగా మానేయడం; అన్ని పోషకాలు అందేలా మంచి ఆహారాన్ని తీసుకోవడం; బరువు పెరగకుండా నియంత్రించుకోవడం; ఎల్లప్పుడూ దేహానికి తగినంత వ్యాయామం అందించడం; అల్ట్రా వయొలెట్ కిరణాలనుంచి రక్షించుకోవడం కోసం ప్రొటెక్టివ్ గ్లాసెస్ / బ్రిమ్‌డ్ క్యాప్ ధరించడం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్స్‌ను అదుపులో ఉంచుకోవడం.

మేనేజ్‌మెంట్ / చికిత్స...

చికిత్సతో ఏఎమ్‌డీని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాకపోయినప్పటికీ... చూపు మరింతగా కోల్పోకుండా నివారించవచ్చు. కొన్నిసార్లు చికిత్స తర్వాత కూడా లక్షణాలు మళ్లీ మళ్లీ కనిపించే అవకాశాలూ లేకపోలేదు. పోషకాహారాలు ఇవ్వడం, కొన్ని మందుల ద్వారానూ అలాగే ఫొటో డైనమిక్ థెరపీ, లేజర్ థెరపీ అనే ప్రక్రియతో చికిత్స అందించవచ్చు.

పోషకాలతో: దేహంలో కొన్ని రకాల పోషకాల లోపాలు ఉన్నప్పుడు ఏఎమ్‌డీ వచ్చే అవకాశాలు ఎక్కువ. అప్పుడు విటమిన్-సి, విటమిన్-ఈ, ల్యూటిన్, జింక్, కాపర్, జీయాగ్జాంథిన్ వంటి పోషకాలు, బీటా-కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే పదార్థాలతో చికిత్స అందిస్తారు.

మందులతో: అఫ్లిబెర్సెప్ట్, రానిబిజుమాబ్, బెవాసిజుమాబ్, ఫ్యారిసిమాబ్, బ్రోల్యుసిజుమాబ్ వంటి కంటిలోకి ఇచ్చే ఇంజెక్షన్స్‌తో చికిత్స అందిస్తారు.

లేజర్ ఫొటో కోయాగ్యులేషన్ థెరపీ: దీన్ని వెట్ ఏఎమ్‌డీ రకం చికిత్సలో ఉపయోగిస్తారు. ఈ సమస్య చికిత్స కోసం మరిన్ని అధునాతన ప్రక్రియలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. వాటిలో కొన్ని... ఫొటో రిసెప్టార్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్, జీన్ థెరపీ (జన్యుపరమైన సమస్యలను చక్కదిద్దడానికి), అలాగే సమస్య తీవ్రత వల్ల చూపు బాగా దెబ్బతిన్నవారికి చిప్స్‌లాంటి విజువల్ ఇంప్లాంట్స్‌ను రెటీనాలో అమర్చి చికిత్స చేసే అవకాశాలు సమీప భవిష్యత్తులో చాలా త్వరగానే అందుబాటులోకి రానున్నాయి.

నిర్ధారణ పరీక్షలు...

ఏఎమ్‌డీలో తొలిదశల్లో లక్షణాలు కనిపించడం చాలా అరుదు. కాబట్టి వీలైనంతవరకు ఒక వయసు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికోసారైనా కంటి పరీక్షలు, ముఖ్యంగా రెటీనాకు సంబంధించినవి చేయించుకుంటూ ఉంటే చూపు కోల్పోయే పరిస్థితి ఉండదు. నిర్ధారణ పరీక్షల్లో... 1) నిటారుగా ఉండే రేఖల గ్రిడ్‌ను చూపించడం ద్వారా నిర్వహించే ఏమ్స్‌లర్ గ్రిడ్ టెస్ట్; 2) కంట్లో మందు వేసి కంటిపాప విశాలంగా అయ్యాక చేసే పరీక్ష (డయలేటెడ్ ఐ ఎగ్జామినేషన్); 3) పసుపు రంగు డై ఇంజెక్షన్ తర్వాత ఫ్లోరెసీన్ యాంజియోగ్రఫీ; 4) కంటి వెనకభాగంలోని రెటీనాను చూపే 'ఆప్టికల్ కొహెరెన్స్ టోమోగ్రఫీ' (ఓసీటీ) అనే ఇమేజింగ్ పరీక్ష; 5) లేజర్ లైట్ రిఫ్లెక్షన్‌తోనూ అలాగే ఓసీటీ స్కానింగ్‌తో నిర్వహించే 'ఆప్టికల్ కొహెరెన్స్ టోమోగ్రఫీ యాంజియోగ్రఫీ (ఓసీటీఏ-ఆక్టా) అనే పరీక్షలతో ఏఎమ్‌డీని నిర్ధారణ చేస్తారు. 6) ఇండోసయనిన్ గ్రీన్ అనే పరీక్షను అవసరమైతే చేస్తారు.



డాక్టర్ కె. రవి కుమార్ రెడ్డి, సీనియర్ కంటి వైద్య నిపుణులు

మెడి టిప్
పిల్లల్లో యూరినరీ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం...

పిల్లలో... అందునా మూడేళ్లలోపు పిల్లల్లో ఇవి చాలా సాధారణంగా కనిపిస్తుంటాయి. మగ పిల్లలతో పోలిస్తే అమ్మాయిల్లో ఎక్కువ. వీటిని యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లనీ, సంక్షిప్తంగా యూటీఐ అని చెబుతుంటారు. వీటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలివి... • పిల్లలు తగినంతగా నీళ్ల తాగేలా జాగ్రత్త తీసుకోవాలి. • వదులుగా ఉండే దుస్తులు వేయాలి. • పిల్లల విసర్జక అవయవాలను వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలి. ఇన్ఫెక్షన్స్ వస్తున్న సమయాల్లో మూత్రవిసర్జన తర్వాత ఆ ప్రాంతాన్ని గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయాలి. (ఇందుకోసం సబ్బు నీళ్లు వాడకూడదు). • పిల్లలకు మంచి టాయిలెట్ అలవాట్లు నేర్పాలి. అంటే సరిగా మూత్రవిసర్జన చేయడం, (మొత్తం మూత్రం బయటకు వచ్చేవరకు మూత్రవిసర్జన చేయడం వంటివి, మూత్రవిసర్జన తర్వాత ప్రైవేట్ పార్ట్స్ కడుక్కోవడం వంటివి). • నీళ్ల తొట్టిలోని నీళ్లకు సబ్బు కలిపి నురగవచ్చేలా చేసి, తొట్టిలోనే స్నానం చేయించడం (బబుల్ బాత్) వల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ రావచ్చు. అందుకే తరచూ యూటీఐ వస్తున్న పిల్లలకు బబుల్‌బాత్ చేయించకూడదు. ఈ జాగ్రత్తల తర్వాత కూడా తగ్గకపోతే డాక్టర్‌ను కలవాలి. వారు తగిన యాంటీబయాటిక్ మందులతో త్వరగా తగ్గేలా చూస్తారు.



ఆరు నెలల లోపు చిన్నపిల్లలు కొందరిలో... వాళ్లు బాగా నవ్వుతున్నా, వేగంగా కాళ్లూచేతులు కదిలిస్తున్నా వెంటనే వాంతులు అవుతుంటాయి. అప్పటివరకూ వాళ్లు చురుగ్గా ఆడుతుండటం చూసిన తల్లిదండ్రులకు... అంతలోనే ఎదురైన ఆ సంఘటన ఎంతగానో ఆందోళన కలిగిస్తుంది. నిజానికి అది ఏమాత్రం అపాయకరం కాని ఒక కండిషన్. దాన్ని 'గ్యాస్ట్రో ఈసోఫేజియల్ రిఫ్లక్స్' అంటారు. ఈ కండిషన్ కారణంగానే ఈ నెలల పిల్లలకు ఈ తరహాలో వాంతులవుతుంటాయి.

కొందరు నెలల పిల్లలు నవ్వితే వాంతులెందుకు?



చిన్నారుల పొట్ట కింది భాగంలో లోయర్ ఈసోఫేగస్ స్ఫింక్టర్ అనే కండరాలు పొట్ట లోపలికి వెళ్లిన ఆహారాన్ని మళ్లీ పైకి రాకుండా నొక్కిపెడతాయి. కొందరిలో ఈ స్ఫింక్టర్ కండరాలు ఉండవలసిన దాని కంటే వదులుగా (రిలాక్స్‌డ్‌గా) ఉండే అవకాశం ఉంది. అప్పుడు పాలు, ద్రవాలు (యాసిడ్ కంటెంట్స్) కడుపు లోంచి ఈసోఫేగస్ వైపునకు నెట్టినట్లుగా బయటకు వస్తాయి. అలా వెనక్కు రావడాన్ని 'రిఫ్లక్స్' అంటారు. చిన్నతనంలో చాలా మంది పిల్లల్లో సాధారణంగా కనిపించే ఈ సమస్య... వారికి మూడు నుంచి తొమ్మిది నెలలు వచ్చే నాటికి స్ఫింక్టర్ కండరం బలపడటంతో దానంతట అదే తగ్గిపోతుంది.

వాంతులు అనే లక్షణం అనేక ఇతర ఆరోగ్య సమస్యల్లోనూ కనిపిస్తుంటుంది. కొన్ని సందర్భాల్లో కొద్దిమంది పిల్లల్లో వాంతులతో పాటు ఒకవేళ పసరుతో కూడుకున్న వాంతులు (బిలియస్ వామిటింగ్), వాంతుల్లో రక్తపు చారిక కనిపించడం, వాంతులతో పాటు విరేచనాలు కనిపిస్తుంటే మాత్రం మరికొన్ని ఇతర కారణాల గురించి ఆలోచించాల్సి ఉంటుంది. అలాగే కొన్ని సందర్భాల్లో వాంతులు అదేపనిగా అవుతున్నప్పుడు యాంట్రల్ వెబ్, ఇంటస్టినల్ మొబిలిటీ డిజార్డర్స్ (పేగు కదలికల్లో సమస్యలు), హెచ్. పైలోరీ ఇన్ఫెక్షన్, పెప్టిక్ అల్సర్, ఆహారం సరిపడకపోవడం (ఫుడ్ అలర్జీస్), హయటస్ హెర్నియా వంటి ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయేమోనని తప్పక అన్వేషించాలి. ఆర్నెల్లు దాటిన వారు మొదలుకొని, రెండేళ్ల వరకు పిల్లల్లో వాంతులవుతూ, పై లక్షణాలు కనిపిస్తుంటే అప్పుడు వారిలో ఇంకేమైనా ఆరోగ్య సమస్యలున్నాయేమోనని అదనపు పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.

నిర్ధారణ పరీక్షలు...

గ్యాస్ట్రో ఈసోఫేజియల్ రిఫ్లక్స్ సమస్యను బేరియం ఎక్స్-రే పరీక్ష, మిల్క్ స్కాన్, 24 గంటల పీహెచ్ మానిటరింగ్, ఎండోస్కోపీ వంటి పరీక్షలతో నిర్ధారణ చేస్తారు.

చికిత్స... చాలామంది పిల్లల్లో ఇది దానంతట అదే తగ్గిపోతుంది. ఒకవేళ వాంతులు కావడం మరీ ఎక్కువగా ఉంటే అలాంటి పిల్లలకు ద్రవపదార్థాలు తక్కువగా ఇవ్వడం, ప్రోకైనెటిక్ డ్రగ్స్ (ఉదాహరణకు సిసాప్రైడ్, మెటాక్లోప్రమైడ్ వంటి మందులు), ఎసిడిటీ తగ్గించే మందులు వాడటం చాలావరకు ఉపశమనాన్నిస్తుంది. అలాగే ఈ సమస్య ఉన్న పిల్లలను పాలుపట్టిన వెంటనే పడుకోబెట్టకపోవడం, తల కొద్దిగా ఎత్తున ఉంచి పడుకోబెట్టడం, తిన్న వెంటనే పొట్టపై ఒత్తిడి పెంచే (ఇంట్రా అబ్డామినల్ ప్రెషర్ కలిగించే) యాక్టివిటీస్ వంటి వాటికి దూరంగా ఉంచాలి. ఈ సమస్య ఉన్న పిల్లల్లో వ్యాధి తీవ్రత మరీ ఎక్కువగా ఉంటే ఫండోప్లికేషన్ అనే ఆపరేషన్ అవసరం పడవచ్చు.



డాక్టర్ రమేశ్ బాబు దాసరి, సీనియర్ పీడియాట్రీషియన్



సాకేత్-రామ్‌కుమార్ జోడీకి టైటిల్

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ స్టార్, భారత డేవిస్‌కప్ ప్లేయర్ సాకేత్ మైనేని ఖాతాలో 16వ ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్ చేరింది. రామ్‌కుమార్ రామనాథన్‌తో జోడీ కట్టిన సాకేత్ చెన్నై ఓపెన్ ఏటీపీ చాలెంజర్-100 టోర్నమెంట్‌లో డబుల్స్ విజేతగా నిలిచాడు. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో సాకేత్-రామ్‌కుమార్ జంట 3-6, 6-3, 10-5తో భారత్‌కే చెందిన రిత్విక్ చౌదరి- నిక్కీ పునాచా ద్వయంపై గెలుపొందింది. సాకేత్ జోడీ ఒక ఏస్ సంధించగా, 2 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఆఖరిదాకా పోరాడిన రిత్విక్-నిక్కీ జంట 2 ఏస్‌లు సంధించి ఒకసారి డబుల్ ఫాల్ట్ చేసింది. మరో వైపు ఇదే టోర్నీ సింగిల్స్‌లో భారత స్టార్ ప్లేయర్ సుమిత్ నగాల్ టైటిల్ పోరుకు అర్హత సంపాదించాడు. సెమీఫైనల్లో 26 ఏళ్ల నగాల్ 6-3, 6-4తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన డలిబర్ విర్సినాపై విజయం సాధించాడు. నేడు జరిగే ఫైనల్లో సుమిత్... ఇటలీ ఆటగాడు లుకా నర్దితో తలపడతాడు. మరో సెమీస్‌లో లుకా నర్ది 6-4, 4-6, 7-6 (8/6)తో చున్ సిన్ సెంగ్ (చైనీస్ తైపీ)పై చెమటోడ్చి నెగ్గాడు.

కోహ్లి ఆడటం లేదు!

- టెస్టు సిరీస్‌కు పూర్తిగా దూరం
- శ్రేయస్ అయ్యర్‌పై వేటు
- కొత్తగా ఆకాశ్‌దీప్‌కు అవకాశం
- ఇంగ్లండ్‌తో తర్వాతి 3 టెస్టులకు భారత జట్టు ప్రకటన


ఆకాశ్‌దీప్




శ్రేయస్

న్యూఢిల్లీ: భారత స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లి 13 ఏళ్ల టెస్టు కెరీర్‌లో క్రికెటేతర కారణాలతో తొలిసారి పూర్తిగా ఒక టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. వ్యక్తిగత సమస్యల కారణంగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు టెస్టుల్లో ఆడని కోహ్లి ఇప్పుడు మిగిలిన మూడు టెస్టులనుంచి కూడా తప్పుకున్నాడు. అతను చివరి మూడు టెస్టులు ఆడటంపై మొదటినుంచీ సందేహంగానే ఉన్నా శనివారం బీసీసీఐ సెలక్షన్ కమిటీ అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించింది. కోహ్లి సమస్య ఏమిటనేది బయటకు తెలియకపోయినా బోర్డు ఉన్నతాధికారులకు అతని గైర్హాజరుపై స్పష్టత ఉంది. అయితే జట్టును ఎంపిక చేసే ముందు మరోసారి అతనితో మాట్లాడిన తర్వాతే సెలక్టర్లు టీమ్‌ను ప్రకటించారు. రోహిత్ శర్మ నాయకత్వంలో 17 మంది సభ్యుల బృందాన్ని మిగిలిన మూడు టెస్టుల కోసం అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. గాయాల కారణంగా వైజాగ్ టెస్టుకు దూరమైన కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలను జట్టులోకి ఎంపిక చేశారు. అయితే వీరు ఆడటం ఫిట్‌నెస్‌కు లోబడి ఉంటుందని సెలక్టర్లు స్పష్టం చేశారు. రాహుల్ ఇప్పటికే పూర్తిగా కోలుకున్నాడని సమాచారం ఉండగా జడేజా తన సొంత మైదానంలో మ్యాచ్ ఆరంభ సమయానికి కోలుకుంటాడని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

వరుస వైఫల్యాలతో...

టీమ్ ఎంపికలో కీలక మార్పు శ్రేయస్ అయ్యర్‌ను పక్కన పెట్టడమే. అతను వెన్ను నొప్పితో బాధపడుతూ మూడో టెస్టుకు దూరమయ్యే అవకాశం ఉందని రెండు రోజుల క్రితం వినిపించింది. అయితే అంతర్గత సమాచారం ప్రకారం శ్రేయర్ పూర్తి ఫిట్‌గా సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నాడని... అతని పేలవ ఫామ్ కారణంగానే వేటు పడినట్లు తెలిసింది. ఈ సిరీస్‌లో నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను వరుసగా 35, 13, 27, 29 పరుగులు మాత్రమే చేశాడు. స్పిన్‌ను చాలా బాగా ఆడగలడని పేరున్న అయ్యర్ సొంత గడ్డపై ఇలా విఫలం కావడంతో సెలక్టర్లు పక్కన పెట్టక తప్పలేదు. గత 13 ఇన్నింగ్స్‌లలో అతను ఒక్క అర్ధసెంచరీ కూడా చేయలేదు.

సిరాజ్ వచ్చేశాడు...

పనిభారం కారణంగా గత టెస్టులో విశ్రాంతినిచ్చిన హైదరాబాదీ పేసర్ సిరాజ్‌ను మళ్లీ జట్టులోకి తీసుకున్నారు. మరో పేసర్ ముకేశ్ కుమార్ కూడా తన స్థానం నిలబెట్టుకున్నాడు. ముగ్గురు పేసర్లు అందుబాటులో ఉన్నా... సెలక్టర్లు మరో పేసర్ ఆకాశ్‌దీప్‌ను ఎంపిక చేశారు. బెంగాల్‌కు చెందిన ఆకాశ్ 29 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 103 వికెట్లు తీశాడు. ఇటీవల దక్షిణాఫ్రికా వన్డే సిరీస్‌కు ఎంపికైనా...మ్యాచ్ అవకాశం రాలేదు. శనివారం ప్రకటించిన జట్టునుంచి అవేశ్, సౌరభ్ కుమార్‌లను తప్పించగా...జురేల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్ తమ స్థానాలు నిలబెట్టుకున్నారు. రాహుల్ మైదానంలోకి దిగినా...అయ్యర్ స్థానంలో వీరిద్దరిలో ఒకరు ఆడటం ఖాయం. భారత్, ఇంగ్లండ్ మధ్య ఈ నెల 15నుంచి రాజ్‌కోట్‌లో, 23నుంచి రాంచీలో, మార్చి 7నుంచి ధర్మశాలలో మూడు, నాలుగు, ఐదు టెస్టులు జరుగుతాయి.

జట్టు వివరాలు:

రోహిత్ (కెప్టెన్), బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి, గిల్, రాహుల్, పటిదార్, సర్ఫరాజ్, జురేల్, భరత్, అశ్విన్, జడేజా, అక్షర్, సుందర్, కుల్దీప్, సిరాజ్, ముకేశ్, ఆకాశ్‌దీప్.

ఆరో ప్రపంచకప్ వేటలో...


- భారత యువ జట్టు సిద్ధం
- నేడు అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్
- ఆస్ట్రేలియాతో భారత్ తుది పోరు
- మ.గం.1.30 నుంచి 'స్టార్ స్పోర్ట్స్-1'లో ప్రసారం

బెనోని (దక్షిణాఫ్రికా): డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఆరో ప్రపంచకప్ లక్ష్యంగా అంతిమ సమరానికి సన్నద్ధమైంది. ఈ టోర్నీలో పరాజయమెరుగని భారత జట్టు ఆదివారం జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. డిఫెండింగ్ చాంపియన్ ఈ టోర్నీలో అసాధారణ ఫామ్‌లో ఉంది. కుర్రాళ్ల మెగా ఈవెంట్ చరిత్రలో తొమ్మిదోసారి టైటిల్ వేటకు అర్హత సాధించిన భారత్‌కు ఫైనల్ ప్రత్యర్థిపై మంచి రికార్డు ఉంది. ఆసీస్ ఐదుసార్లు ఫైనల్ చేరింది. పాక్ (1988, 2010), దక్షిణాఫ్రికా (2002)లపై గెలిచిన ఆసీస్‌కు 2012, 2018లలో జరిగిన ఫైనల్స్‌లో మాత్రం రెండు సార్లు భారత్ చేతిలో పరాభవం ఎదురైంది. ఇప్పుడు ఇదే రికార్డును ఈ టోర్నీలోనూ అజేయ భారత్ కొనసాగించాలని ఆశిస్తోంది. ప్రస్తుత టోర్నీలో జట్ల బలాబలాల విషయానికి వస్తే యువభారత్ ఆల్‌రౌండ్ షోతో జైత్రయాత్ర చేస్తోంది. బ్యాటింగ్‌లో కెప్టెన్ ఉదయ్ సహరణ్ (389 పరుగులు), ముషీర్ ఖాన్ (338), సచిన్ దాస్ (294) సూపర్ ఫామ్‌లో ఉన్నారు. బౌలింగ్‌లో సౌమీ పాండే (17 వికెట్లు) స్పిన్ మాయాజాలం ప్రత్యర్థి బ్యాటర్లను కట్టిపడేస్తోంది. మరో వైపు ఆసీస్ తరఫున ఓపెనర్ హ్యారీ డిక్సన్ (267 పరుగులు), కెప్టెన్ హ్యూగ్ వేగన్ (256) రాణించారు. బౌలింగ్‌లో కలమ్ విడ్లెర్ (12 వికెట్లు), టామ్ స్ట్రేకర్ (12 వికెట్లు) ప్రత్యర్థి బ్యాటర్లపై ప్రభావం కనబరిచారు. విజయాల పరంగా కూడా ఆసీస్... భారత్ లాగే దీటైన ప్రదర్శన చేసింది. సూపర్ సిక్స్‌లో విండీస్‌తో మ్యాచ్ వర్షంతో రద్దవగా మిగతా ఐదు మ్యాచ్‌ల్లోనూ గెలిచి అజేయంగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఇరుజట్ల మధ్య ఫైనల్ హోరాహోరీగా జరిగే అవకాశముంది.


ట్రోఫీతో కెప్టెన్లు ఉదయ్, వీగన్

పట్టు బిగించిన హైదరాబాద్

- తొలి ఇన్నింగ్స్‌లో నాగాలాండ్ 206 ఆలౌట్
- తనయ్ త్యాగరాజన్‌కు 7 వికెట్లు


తనయ్

సాక్షి, హైదరాబాద్: రంజీ ట్రోఫీలో హైదరాబాద్ మళ్లీ 'ఎలైట్' డివిజన్‌కు అర్హత సంపాదించేందుకు సిద్ధమైంది. ప్లేట్ డివిజన్‌లో నాగాలాండ్‌తో జరుగుతున్న సెమీ ఫైనల్లో తనయ్ త్యాగరాజన్ (7/63) స్పిన్ జోరుకు హైదరాబాద్ మ్యాచ్‌ను శాసించే స్థితిలో నిలిచింది. శనివారం 383/5 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆటకొనసాగించిన హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌ను 462/8 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ బ్యాటర్ ప్రజ్ఞయ్ రెడ్డి (47) రాణించాడు. అనంతరం నాగాలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 206 పరుగులకే ఆలౌటైంది. లెఫ్టార్మ్ స్పిన్నర్ తనయ్ వరుస విరామాల్లో ప్రత్యర్థి జట్టును చావుదెబ్బ తీశాడు. జాషువా (50; 6 ఫోర్లు, 1 సిక్స్), జగన్నాథ్ (44), రంగ్‌సెన్ జొనాథన్ (41) రాణించారు. హైదరాబాద్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 256 భారీ ఆధిక్యం లభించింది. దీంతో ఫాలోఆన్ ఆడిన నాగాలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 20 పరుగులు చేసింది. నాగాలాండ్ మరో 236 పరుగులు వెనుకబడి ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే హైదరాబాద్ ఫైనల్ చేరుతుంది. 'ప్లేట్ డివిజన్'లో తుది పోరుకు అర్హత సాధించే రెండు జట్లు వచ్చే సీజన్ కోసం 'ఎలైట్' డివిజన్‌కు అర్హత సాధిస్తాయి.

ఫైనల్లో నిఖత్ జరీన్



సోఫియా: భారత టాప్ బాక్సర్ నిఖత్ జరీన్ స్ట్రాంజా మెమోరియల్ బాక్సింగ్ టోర్నీలో తన జోరు కొనసాగిస్తూ తుది పోరుకు అర్హత సాధించింది. రెండు సార్లు ప్రపంచ చాంపియన్ అయిన నిఖత్ ఏకపక్ష సమరంలో గెలిచి ఈ టోర్నమెంట్‌లో ఫైనల్లోకి ప్రవేశించింది. 50 కేజీల విభాగంలో శనివారం జరిగిన సెమీస్‌లో నిఖత్ 5-0 స్కోరుతో స్థానిక బాక్సర్ జ్లాటిస్లోవ్ చుకనోవాపై విజయం సాధించింది. తొలి రౌండ్‌లో నిఖత్ జాగ్రత్తగా ఆడగా బల్గేరియా బాక్సర్ కూడా పోటీనిచ్చింది. దాంతో స్కోరు 3-2తో ముగిసింది. అయితే తర్వాతి రెండు రౌండ్లలో ఆమెకు ఎదురు లేకుండా పోవడంతో 5-0, 5-0తో రౌండ్లు సొంతమయ్యాయి. ఓవరాల్ స్కోరింగ్‌తో చివరకు 5-0తో నిఖత్‌దే పైచేయి అయింది. నేడు జరిగే ఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన సబీనా బొబొకులోవాతో నిఖత్ తలపడుతుంది. 66 కేజీల విభాగంలో మరో భారత బాక్సర్ అరుంధతి చౌదరి కూడా ఫైనల్‌కు చేరగా... పురుషుల 51 కేజీల విభాగంలో భారత బాక్సర్ అమిత్ పంఘాల్ కూడా ఫైనల్లోకి అడుగుపెట్టాడు.

ఆంధ్రకు కీలక ఆధిక్యం

తొలి ఇన్నింగ్స్‌లో యూపీ 198 ఆలౌట్


శశికాంత్

విజయనగరం: రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా ఉత్తర ప్రదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర ఆటగాడు శశికాంత్ (5/54) రెండో రోజు బౌలింగ్‌లో విజృంభించాడు. దీంతో ఆంధ్రకు తొలి ఇన్నింగ్స్‌లో 63 పరుగుల ఆధిక్యం లభించింది. శనివారం 236/4 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఆంధ్ర 95.1 ఓవర్లలో 261 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ రికీభుయ్ (94; 10 ఫోర్లు, 1 సిక్స్) తన ఓవర్‌నైట్ స్కోరుకు 4 పరుగులే జతచేసి... సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కరణ్ షిండే (45), రికీ భుయ్ అవుటయ్యాక ఆంధ్ర ఇన్నింగ్స్ కూలేందుకు ఎంతో సేపు పట్టలేదు. రెండో రోజు 25 పరుగులే చేసిన ఆంధ్ర 6 వికెట్లను కోల్పోయింది. యశ్ దయాళ్, అంకిత్ చెరో 3 వికెట్లు తీశారు. అయితే ఆ తర్వాత యూపీ తొలి ఇన్నింగ్స్‌లో 51.5 ఓవర్లలో 198 పరుగులకే ఆలౌటైంది. ఆర్యన్ జుయల్ (60) రాణించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆడిన ఆంధ్ర ఆట నిలిచే సమయానికి 4.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 19 పరుగులు చేసింది. ప్రశాంత్ (4 బ్యాటింగ్) క్రీజులో ఉండగా, మహీప్ (14) అవుటయ్యాడు. ప్రస్తుతం ఆంధ్ర 82 పరుగుల ఆధిక్యంలో ఉంది.

భారత్ శుభారంభం


హర్మన్‌ప్రీత్

భువనేశ్వర్: ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ హాకీ టోర్నీని భారత జట్టు ఘనంగా మొదలు పెట్టింది. శనివారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 4-1 గోల్స్ తేడాతో స్పెయిన్‌పై విజయం సాధించింది. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ సింగ్ (7వ నిమిషం, 20వ ని.) రెండు గోల్స్ సాధించగా...జుగ్‌రాజ్ సింగ్ (24వ ని.), లలిత్ ఉపాధ్యాయ్ (50వ ని.) ఒక్కో గోల్ చేశారు. స్పెయిన్ ఆటగాళ్లలో మిరాలెస్ మార్క్ (34వ ని.) ఏకైక గోల్ కొట్టాడు. మాజీ కెప్టెన్ మన్‌ప్రీత్ సింగ్‌కు ఇది 350వ అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. నేడు జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది.

మళ్లీ ఓడిన టైటాన్స్

కోల్‌కతా: ప్రొ కబడ్డీ లీగ్‌లో తమ పేలవ ప్రదర్శనను కొనసాగిస్తూ తెలుగు టైటాన్స్ మరో ఓటమిని మూటగట్టుకుంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 55-35 స్కోరుతో టైటాన్స్‌పై విజయం సాధించింది. తెలుగు జట్టు తరఫున మిలాద్ జబారి 9, ప్రఫుల్ జవారే 8, పవన్ సెహ్రావత్ 6 పాయింట్లు సాధించగా...బెంగాల్ ఆటగాళ్లలో నితిన్ కుమార్ 13 పాయింట్లతో చెలరేగాడు. టైటాన్స్‌కు ఓవరాల్‌గా 19 మ్యాచ్‌లలో ఇది 17వ పరాజయం. మరో మ్యాచ్‌లో పట్నా పైరేట్స్ 44-23 స్కోరుతో యు ముంబాపై గెలుపొందింది.

ఘంటసాల 50వ వర్ధంతి ప్రత్యేకం

మధుర కంఠశాల



జయ జననీ పరమ పావని జయ జయ భారత జననీ... దేశం తాలూకు ప్రేమ స్పష్టంగా వినిపించిన గాత్రం. 'మన దేశం'లోని ఈ పాట ఎవర్‌గ్రీన్. కలవర మాయె మదిలో.. నా మదిలో... కన్నుల లోన గారడి ఆయే... 'పాతాళ భైరవి'లో అదే గాత్రం ప్రేమ కురిపించింది. శేషశైలవాస.. శ్రీవెంకటేశా... 'వెంకటేశ్వర మహత్మ్యం'లో ఆ గాత్రంలోని భక్తిభావం అద్భుతం. ఎట్టాగో ఉన్నాది ఓ లమ్మీ... ప్రేయసితో గారాలు పోయింది ఆ గాత్రం.. జగమే మాయ బతుకే మాయ.. వేదాలలో సారమింతేనయా.. 'దేవదాసు'లో మత్తు నింపిన గాత్రం అది.. లేచింది నిద్ర లేచింది మహిళాలోకం... 'గుండమ్మ కథ'లో సమాజాన్ని మేల్కొల్పిన గాత్రం అది. దైవ భక్తి, దేశ భక్తి, ప్రేమ, విరహం, ఉత్సాహం... ఇలా అన్నింటినీ మధురంగా పలికించిన కంఠం అది. అందుకే ఘంటసాల దూరం అయినా ఆ స్వరం దూరం కాలేదు.. తెలుగు ప్రజల మనసుల్లో అలా నిలిచిపోయింది. ఆ 'మధుర కంఠశాల' ఘంటసాల 50వ వర్ధంతి నేడు. ఈ సందర్భంగా ఘంటసాల మాస్టారు జీవితంలోని కొన్ని విశేషాలు ఈ విధంగా...

ఘంటసాల వెంకటేశ్వర రావ్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా గుడివాడ సమీపంలోని చౌటుపల్లిలో 1922 డిసెంబరు 4న సామాన్య కుటుంబంలో జన్మించారు. తండ్రి పేరు సూరయ్య, తల్లి పేరు రత్తమ్మ. ఘంటసాలకు సంగీతమంటే ప్రాణం. స్వతహాగా మంచి గాయకుడైన ఆయన శ్రీ నారాయణతీర్థుల తరంగాలను వినసొంపుగా పాడేవారు. మృదంగ వాయిద్యంలో కూడా ఘంటసాలకి మంచి ప్రవేశం ఉంది. ఆయన పాటలు పాడటంతో పాటు నృత్యం కూడా చేసేవారు. శ్రీ నారాయణ తీర్థుల తరంగాలను పాడటంలో తండ్రికి సహాయంగా ఉండేవారు ఘంటసాల. అలా పాటలు పాడుతూ, నృత్యాన్ని అభినయించే ఘంటసాలను అందరూ 'బాల భరతుడు' అని పిలిచేవారు. ఒకానొక సందర్భంలో ఘంటసాల సంగీత కచేరీ చేస్తున్నప్పుడు కొందరు ఆయన సంగీత పరిజ్ఞానాన్ని హేళన చేశారు. ఆ హేళనను ఆయన ఒక సవాల్‌గా స్వీకరించి, సంగీతంలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించటానికి విజయనగరం వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అయితే అందుకు ఆయన కుటుంబ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో తన బంగారు ఉంగరం విక్రయించి, సంగీతం నేర్చుకోవడానికి విజయనగరం చేరుకున్నారు. అక్కడ ఓ కళాశాలలో ప్రవేశం పొంది, విద్వాన్ పట్టాతో కళాశాల నుంచి బయట ప్రపంచంలోకి అడుగుపెట్టారు. తన 14వ ఏట వయొలిన్ విద్వాంసుడు ద్వారం వెంకటస్వామి నాయుడు ప్రోత్సాహంతో పట్రాయని సీతారామశాస్త్రి వద్ద శాస్త్రీయ సంగీతం అధ్యయనం చేశారు. హఠాత్తుగా తన తండ్రి సూరయ్య మృతి చెందడంతో మేనమామ శ్రీ ర్యాలి పిచ్చి రామయ్య వద్దకు చేరుకున్నారు ఘంటసాల. ఆ తర్వాత 1944 మార్చి 4న ఆయన కుమార్తె సావిత్రిని పెళ్లాడారు. సమీప బంధువైన సినీరంగ ప్రముఖుడు సముద్రాల రాఘవాచారి ఆశీస్సులతో 1944లో మద్రాసు చేరుకుని, గాయకుడిగా అవకాశాల కోసం ఏడాది పాటు ఎదురు చూశారు ఘంటసాల. 1945లో తొలిసారి 'స్వర్గసీమ' సినిమాలోని 'గాజులపిల్ల..' అనే పాట ద్వారా ఆయన గొంతు తెలుగు వారికి పరిచయమైంది. ఈ పాటకు ఆయన అందుకున్న పారితోషికం రూ. 116. ఆ తర్వాత ఎన్నో గీతాలు పాడారు. అలాగే తెలుగులో దాదాపు ఎనభై చిత్రాలకు, తమిళం, కన్నడంలో కొన్ని చిత్రాలకు సంగీతదర్శకత్వం వహించారు. ఇక ఘంటసాలకు దేశభక్తి కూడా ఎక్కువే. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుపాలయ్యారు. ఘంటసాల చివరిగా పాడిన పాట 'యశోదకృష్ణ' సినిమాలోని 'చక్కనివాడే భలే టక్కరివాడే..'. ఆ తర్వాత ఆయన తన జీవితమంతా పరితపించిన భగవద్గీత ప్రయివేటు రికార్డును పూర్తి చేసి, మరణించారు. జీవిత చరమాంకంలో చేసిన భగవద్గీత ఆయనకు శాశ్వత కీర్తిని సంపాదించి పెట్టింది. 1972లో హైదరాబాద్ రవీంద్రభారతిలో కచేరీ చేస్తుండగా ఆయనకు గుండెలో నొప్పిగా అనిపించడంతో ఆస్పత్రికి వెళ్లారు. దాదాపు నెల రోజులు ఆస్పత్రిలో ఉన్నారు. ఆ తర్వాత కొన్నాళ్లు బాగానే ఉన్నారు. అయితే ఆ తర్వాత అనారోగ్యంపాలు కావడంతో ఒక విలేకరి సూచించిన నాటు మందు వాడారు. అది వికటించడంతో ఆరోగ్యం ఇంకా క్షీణించింది. చివరికి 1974 ఫిబ్రవరి 11న ఘంటసాల తుది శ్వాస విడిచారు. 'శ్రీనివాసా... బాధ లేకుండా పోతే ఫర్వాలేదు' అని చనిపోయే నాడు ఉదయం ఆస్పత్రిలో అన్నారట. ఘంటసాల పలికిన చివరి మాట ఇదేనట. తెలుగు చిత్రసీమ ఉన్నంతవరకూ నిలిచిపోయేలా పాటల రూపంలో మధురాన్ని పంచిన ఘంటసాల 52 ఏళ్ల వయసుకే దూరమయ్యారు. ఘంటసాలకు నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు సంతానం.

ఓ నిర్మాత మన సినిమాలోని పాటలన్నీ హిట్ కావాలని సంగీత దర్శకుడు ఇళయారాజాకి చెప్పారట. అయితే ఇది ఒక్క ఘంటసాలగారికే సాధ్యం అన్నారట ఇళయరాజా. ఈయనే కాదు.. అప్పట్లో ఏ సంగీతదర్శకుడికైనా తొలి ప్రాధాన్యం ఘంటసాలకే. పాటలు మాత్రమే కాదు.. పద్యాలు పాడటంలోనూ ఘంటసాల సూపర్. కొంతమంది సంగీత దర్శకులు వారి సినిమాల్లోని పద్యాలను ఘంటసాలతోనే పాడించుకున్నారు. స్వతహాగా ఘంటసాలకు కూడా పద్యాలు పాడటం అంటే చాలా ఇష్టం. 'తెనాలి రామకృష్ణ' సినిమాలో చాలా పద్యాలు ఉంటాయి. తొలుత ఈ పద్యాలను పాడినందుకు ఘంటసాల పారితోషికం తీసుకోలేదట. 'పద్యాలే కదా ఫర్వాలేదులే' అన్నారట. కానీ ఈ చిత్రనిర్మాత బీఎస్ రంగా పద్యానికి వంద రూపాయల చొప్పున లెక్కగట్టి ఘంటసాలకి ఇచ్చారట. అలాగే 'రహస్యం' (1967) సినిమాకు ఎంతో ఇష్టపడి సంగీతం ఇచ్చారట ఘంటసాల. కానీ ఆ సినిమా ఫ్లాప్ కావడంతో ఘంటసాల చాలా నిరాశ చెందారట. అలాగే తిరుమలేశునిపై ఎక్కువ పాటలు స్వరపరిచి, గానం చేసిన గాయకుల్లో ఘంటసాల పేరు ముందు వరుసలో ఉంటుంది.

రీల్స్


మకరంద్, అనుష్యా, రాజ్ అర్జున్, కంగన, గూడూరు నారాయణ రెడ్డి, యాటా సత్యనారాయణ

అప్పుడేం జరిగిందో యువతకు తెలియాలి

- గూడూరు నారాయణ రెడ్డి

బాబీ సింహా, వేదిక, మకరంద్ దేశ్‌పాండే, రాజ్ అర్జున్, అనుష్యా త్రిపాఠి ప్రధాన పాత్రల్లో నటించిన పీరియాడికల్ ఫిల్మ్ 'రజాకార్'. 'సైలెంట్ జెనొసైడ్ ఆఫ్ హైదరాబాద్' (హైదరాబాద్‌లో జరిగిన నిశ్శబ్ద మారణహోమం) అనేది ట్యాగ్‌లైన్. యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా మార్చి 1న విడుదల కానుంది. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం నిజాం పాలన, సామాన్య ప్రజలపై రజాకార్ల క్రూరమైన చర్యలు, నిజాం పాలన నుంచి ప్రజలు విముక్తి పొందేలా సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన వ్యూహాత్మక ప్రయత్నాలు వంటి అంశాల నేపథ్యంతో 'రజాకార్' సినిమా రూపొందినట్లు తెలుస్తోంది. ఈ సినిమా హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ శనివారం ముంబైలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నటి-దర్శక-నిర్మాత కంగనా రనౌత్ మాట్లాడుతూ- ''రజాకార్' సినిమా పట్ల చిత్ర యూనిట్ చూపిస్తున్న అంకితభావం, తపన నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి'' అన్నారు. ''చరిత్రలో గుర్తుంచుకోవాల్సిన, గౌరవించుకోవాల్సిన ఓ అధ్యాయాన్ని 'రజాకార్' సినిమాగా తీశాం. 15 ఆగస్టు 1947-17 సెప్టెంబరు 1948ల మధ్య నిజాం పాలనలో ఏం జరిగింది? అనే అంశాలు ఈ తరం యువతీ యువకులకు తెలియాల్సిన అవసరం ఉంది'' అన్నారు నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి. ''నిరంకుశత్వం, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన వారి పరాక్రమాన్ని ఈ సినిమాలో వెండితెరపై చూపించే ప్రయత్నం చేశాం'' అన్నారు దర్శకుడు యాటా సత్య నారాయణ.


రకుల్ ప్రీత్ సింగ్

శూర్పణఖ?

రామాయణం ఆధారంగా హిందీలో దర్శకుడు నితీష్ తివారి ఓ భారీ బడ్జెట్ ట్రయాలజీ ఫిల్మ్‌ను తెరకెక్కించనున్నారని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. దాదాపు రెండేళ్లుగా జరుగుతున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ తుది దశకు చేరుకున్నాయి. దీంతో నితీష్ తివారి ఈ సినిమాలోని నటీనటుల ఎంపికపై దృష్టి సారించారు. ఈ సినిమాలోని రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, హనుమంతునిగా బాబీ డియోల్, విభీషణుడిగా విజయ్ సేతుపతి, రావణుడిగా యశ్ నటిస్తారనే ప్రచారం సాగుతోంది. తాజాగా శూర్పణఖ పాత్రలో రకుల్‌ప్రీత్ సింగ్ నటిస్తారనే టాక్ వినిపిస్తోంది. రకుల్‌కు ఆల్రెడీ నితీష్ స్టోరీ చెప్పారని, లుక్ టెస్ట్ కూడా పూర్తయిందని టాక్. కాగా ఈ సినిమా గురించిన అధికారిక ప్రకటన ఈ వేసవిలో రానుందని, 2025 చివర్లో తొలి భాగం విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్ టాక్. మరోవైపు ఈ నెలలో రకుల్‌ప్రీత్ సింగ్ వివాహం జాకీ భగ్నానీతో జరగనుంది.

ట్రైలర్ బాగుంది

- విశ్వక్ సేన్


శివ కందుకూరి, విశ్వక్ సేన్

''భూతద్ధం భాస్కర్ నారాయణ' ట్రైలర్ బాగుంది. శివ బాగా చేశాడు. ఈ సినిమా హిట్టవ్వాలి'' అన్నారు హీరో విశ్వక్ సేన్. శివ కందుకూరి, రాశీ సింగ్ జంటగా పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించిన చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. స్నేహాల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముడుంబై నిర్మించిన ఈ సినిమా మార్చి 1న రిలీజ్ కానుంది. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ వేడుకలో విశ్వక్ సేన్ అతిథిగా పాల్గొన్నారు. ''భూతద్ధం భాస్కర్ నారాయణ' యునిక్ క్రైమ్ థ్రిల్లర్'' అన్నారు శివ కందుకూరి. ''అందరి ఇంటి ముందు ఉండే దిష్టి బొమ్మ గురించి ఈ చిత్రం ఉంటుంది'' అన్నారు పురుషోత్తం రాజ్.

అందుకే ఈ వేడుకకి వచ్చాను

- నిఖిల్ సిద్ధార్థ్


నిఖిల్, అభినవ్

''మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' సినిమాని విడుదలకు ముందే కొందరికి చూపించారు. ఈ మూవీ చూసినవాళ్లు పాజిటివ్‌గా స్పందించారని తెలిసింది. వాళ్ల మంచి రివ్యూ తెలుసుకుని ఈ ట్రైలర్ లాంచ్ వేడుకకి వచ్చాను. ఈ సినిమా పెద్ద హిట్ కావాలి'' అని హీరో నిఖిల్ సిద్ధార్థ్ అన్నారు. అభినవ్ గోమఠం, వైశాలీ రాజ్ జంటగా తిరుపతి రావు ఇండ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా'. భవాని కాసుల, ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్ .వి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 23న విడుదలవుతోంది. ఈ చిత్రం ట్రైలర్‌ను నిఖిల్ సిద్ధార్థ్ విడుదల చేశారు. ''హీరోగా నాకు చాన్స్ ఇచ్చిన తిరుపతి రావు గారికి థ్యాంక్స్. ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో చూడాలి'' అన్నారు అభినవ్ గోమఠం. ''కంటెంట్ బాగున్న మా చిత్రాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నా'' అన్నారు తిరుపతి రావు. ''ఇది మా తొలి చిత్రం. రామ్ మోహన్ రెడ్డిగారి సహకారంతో నిర్మించాం'' అన్నారు కాసుల భవాని.

త్వరలో చౌర్య పాఠం


త్రినాథరావు, ఇంద్రరామ్

''నక్కిన నరేటివ్స్ బ్యానర్‌ని ప్రారంభించడం సంతోషంగా ఉంది. 'చౌర్య పాఠం' టీజర్ అదిరిపోయింది.. సినిమా కూడా అదిరిపోతుంది'' అని త్రినాథరావు నక్కిన అన్నారు. దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన నక్కిన నరేటివ్స్ బ్యానర్‌ని స్థాపించి, తొలి ప్రయత్నంగా 'చౌర్య పాఠం' సినిమా నిర్మించారు. ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ జంటగా నటించారు. నిఖిల్ గొల్లమారి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్ లాంచ్ వేడుకని హైదరాబాద్‌లో నిర్వహించారు. త్రినాథ రావు నక్కిన మాట్లాడుతూ- ''చౌర్య పాఠం'కి అద్భుతమైన కథ, విజువల్స్ అందించిన కార్తీక్ ఘట్టమనేనికి థ్యాంక్స్. త్వరలో సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం'' అన్నారు. ''క్రైమ్ కామెడీ డ్రామాగా 'చౌర్య పాఠం' రూపొందింది'' అన్నారు నిఖిల్ గొల్లమారి.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



యాదవ/కట్న ప్రసక్తి లేదు/M.Tech, IIT/ C.Govt. ఇన్‌స్పెక్టర్/ఇన్‌కమ్ టాక్స్ Dept/ 85000/-PM/6' ఎత్తు/29 సం။ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14207]

SC హిందూ మాదిగ/M.Tech/C.Govt. Sr.Asst./పోస్టల్ Dept/50,000/-PM/ 5'5" ఎత్తు/28 సం။ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14207]

వాల్మీకి బోయ/M.Tech/ C.Govt. Asst.ఇంజినీర్/BHEL/80,000/-PM/6' ఎత్తు/29 సం။ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14207]

క్రిస్టియన్ మాల /కట్న ప్రసక్తి లేదు/29/ 5'11"/M.Tech, NIT/ Govt.స్టీల్ ప్లాంట్ మేనేజర్/1 Lakh. PM/అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14207]

బ్రాహ్మిణ్/Y79/పెన్షనర్, Hyd, చెడు అలవాట్లు లేవు. మంచి ఆరోగ్యం బాదర బందీలు లేవు, శాకాహార వరునికి శాకాహార వధువు కావలెను. నో బ్రోకర్స్. 9848161339 [HA-14216]

దేవాంగ/(CAST No bar)/40yrs, 5'5"/ Fair/M.Tech/MCA/IRPM వరునకు చదువుకున్న, దైవభక్తి గల వధువు కావలెను. (డైరెక్ట్). సంప్ర : 7036361292 [HA-14216]

రాజులు, యూనియన్ బ్యాంక్‌లో ఉద్యోగం, సొంత ఇల్లు, 46 సం., 2వ పెళ్ళి వెల్‌సెటిల్డ్ వరుడికి కుల ప్రసక్తి లేని సంప్రదాయమైన వధువు కావలెను. డైరెక్ట్ 9573428169. [B-782175]

రెడ్డి: 41 / 6' / B.F.A / 30 Cr / Fair / Late Marriage వరునికి 1వ, 2వ వధువు కావలెను. Please don't Call, Send Profile only. Birth details must. Whatsapp - 8297949999 [W-788997]

Reddy/Groom/30/ 5'8" / B.Tech (Civil)/ 5Cr./ Govt. A.E. Seeks Bride B.Tech/ Any Degree. Contact: Prabhakar Reddy. 9391198332 [H-801667]

Reddy/Groom/ 35 / 5'9" / MCA-LLB Advocate/ 15 Crores Property/1.5 Lak P/M. Seeks Bride . Contact: Prabhakar Reddy. 9391198332 [H-801667]

Reddy/Groom/28 /5'10"/ MD. (General)/ 25Cr/Handsome. Seeks Bride Doctor only. Contact: Prabhakar Reddy. 9391198332 [H-801667]

Reddy/Groom/ II Marriage-33/5'9"/ B.Tech/ IIIT/ C.Govt.Officer/15Lac P/A. Seeks Bride Any Degree. Contact: Prabhakar Reddy. 9391198332 [H-8016673]

★

డైరెక్ట్: విశ్వబ్రాహ్మణ/2వ పెళ్లి/ 48y, డిగ్రీ, ప్రై. జాబ్ 50K pm, Hyd లో స్వంత ఇల్లు & ప్రాపర్టీ ఉన్న వరునికి తగిన వధువు కావలెను. Ph: 9618346855 [HA-96528]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/ kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech / MS / H1 / USA * 1996/ 5'11"/50Cr *1997/5'9"/60Cr *1995/5'9"/50 Cr *1994/5'8"/30Cr *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS /H1 /USA *1997/6'/ 400Cr *1995/5'10"/70Cr *1995/6'/20Cr *1989/5'8"/200K. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1990/ 5'7"/ 50Cr *1991/5'11"/100Cr *1994/6'/15Cr *1986/5'7"/150K/ * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/Canada(PR)/B.Tech / MS/1992/ 6'/300K/30Cr *UK/H1/MS/1994/5'11"/1.5 Cr/yr *Aus-Citizen/1996/6'/25Cr *Cont : K.C. Reddy -Hyd. Ph: 9347807015

Reddy/MBBS/ MD /1995 /5'10"/400Cr *1996/6'/50Cr *DM/1994/5'10"/75Cr *1993/ 5'10"/ 50Cr *1989/5'9"/30Cr. * Cont: K.C. Reddy- Ph: 9347807015/ 9849321309

Reddy/IIT/SWE/India *1994/5'9"/ 1Cr/ yr/ 30Cr *1994/5'11"/70L/yr/25Cr *1996/ 5'6"/40L/ yr/ 20Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/Business/1994 /5'10"/ Contractor/100Cr *1995/5'9"/500Cr *1990/6'/1000Cr * Cont : K.C.Reddy-Hyd- Ph: 9347807015/9849321309

Reddy/Business/B.Tech/1990/5'10"/ 20L/M. Income/25Cr *1996/6'/100Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/Divorcee /B.Tech /Business/ 1994/5'11"/250Cr *1981/5'8"/500Cr * 1995/ 5'10"/(IIT)USA Job/20Cr. * Cont. K.C.Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Divorcee/ Catholic/V.Hand some Boy/B.Tech/MBA/ 30L/yr/ 5Cr/ 1987/6'/ *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015/9849321309

వరుడు కావలెను

Reddy / MBBS/MD / DM / 1994/5'6"/ 100Cr *MS/1993/ 5'2"/20Cr(Ent) *MD/ 1998/ 5'7"/50Cr.*Cont. K.C.Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/Doctor/ USA * 1995 / 5'7" * 1996/5'2"/20Cr *1996/5'8"/40Cr * 1992/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/SWE/India *1994/5'5"/ 15Cr *1996/5'7"/50Cr *1996/5'6"/6Cr *1998/5'4"/20Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1995/ 5'6"/ 6Cr *1996/5'5"/12Cr *1994/ 5'4"/10Cr *1997/5'5"/10Cr *1990/ 5'8"/160K/30Cr * Cont: K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/Rich Family/ B.Tech/1995/ 5'5"/ 70Cr *1997/5'4"/150Cr *1994/ 5'6"/100 Cr *1995/5'8"/100Cr. *Cont: K.C.Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/Rich Family *B.Tech/ 1993/ 5'3"/500Cr/ *1994/5'3"/200Cr *2000/ 5'5"/100Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/ 9849321309

Reddy/IIT/IIM/B.Tech/MBA *India/ 1998 /5'3 1/2"/70L/yr *1996/5'6" *2001/5'5". *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/ IIT/MS/H1/USA *1994/5'4"/ 10Cr *1999/5'6"/100Cr *1996/5'7" *1997/ 5'4"/200K. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/Divorcee /India *1985/5'5"/ 400 Cr *MBBS/ MD/1986/5'6"/50Cr *1994/ 5'5"/ 100Cr *1993/5'8"/40Cr.* Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/Divorcee (USA) *Doctor/ MD/ DM/1992/5'3"/8Cr *MS/H1/1986/5'6"/40Cr *1986/5'6"/15Cr *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309 [D-537]

గౌడ్/35/5'6"/MS. అష్టమాలజీ 1 yr *38/5'7"/ MBBS, DP అనస్థీషియా *39/6'0"/MD GEN. మెడిసిన్ *37/5'7"/MD GEN. మెడిసిన్ *31/5'10"/MD అనస్థీషియా *30/5'5"/MDS అబ్బాయిలకు తగిన డాక్టర్ అమ్మాయిలు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S. రాములు గౌడ్ 8790690309 [H-801667]

రెడ్డి/లేట్ మ్యారేజ్/34y/ నెలకు లక్ష రూపాయల ఆదాయం, Hyd లో సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి టీచర్ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ / విడో Ok కుల, కట్న ప్రసక్తిలేదు. డైరెక్ట్ Ph:7989079290 [H-801473]

★★

డైరెక్ట్/45/ ప్రభుత్వ ఉద్యోగము చేయు చున్న వరుడికి కుల, మత, వయసు, ఆస్తి, ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్-Ph: 83417 12438. [L-806378]

రెడ్డి, 34/5'5"/ కులం పట్టింపు లేదు. B.Tech, Softwaree / HR Manager / Asset Land / Vizag. అందమైన వధువు కావలెను. ఫోన్: 89852 80939 [V-776793]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి MS (USA), MBA (ISB), 30, 5' 11", Manager, 36 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 32, 5' 11", SWE, 350 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Engineer, 300 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", Sr Analyst 115 K, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MBA, 25, 5' 6", Analyst, 80 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5'7", H1, USA, Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 25, 5' 5", Doctor, 40 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 25, 5' 6", SWE, 100 K, 2 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MBA, 30, 5' 8", Sr Analyst, 30 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 10", SWE, 140 K, 35 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 31, 6' 1", PG Doctor, Rich Family, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, M Tech, 33, 6', 16 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 26, 5' 7", Deloitte, 10 L P/A, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి BE, MBA (ISB), 27, 5' 4", 28 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 6", PG Doctor, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. [LETTER]

డైరెక్ట్ కమ్మ 38/5'9"/M.C.A., 85PM, బిజినెస్ చేయు వరుడికి 1st, 2nd, విడో, డైవోర్స్ వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్నా ok. ఫోన్: 93920 51565 [V-786752]

Rtd. Principal, Communication Skills Trainer (62 / FC / No Property) Seeks Alliance With Educated Women. (Above 54). NoBrokers. Cont: 83320 70712. [N-1189950]

వరుడు కావలెను



వడ్డెర/ M.Sc / C.Govt.స్టెనో గ్రాఫర్ / రైల్వే/45,000/-PM /5'4"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14207]

బెస్త, అగ్నికుల క్షత్రియ, గంగపుత్ర/ B.Tech/C.Govt.P.O/SBI బ్యాంక్/52000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14207]

రెడ్డి/కుల పట్టింపు లేదు/29Yrs/ 5'6" ఎత్తు/MBBS డాక్టర్/Own Clinic/15 ఎకరాల భూమి/సంపూర్ణ కుటుంబం గల వధువుకు జాబ్/బిజినెస్ ఉన్న వరుడు కావలెను. Ph/Whats App: 9642248792 [HA-14207]

రజక/B.Tech / C.Govt.Asst.మేనేజర్/ కెనరా బ్యాంక్ / 55000/-PM / 5'4" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14207]

క్రిస్టియన్ మాల/25/5'4"/ B.Tech/ Govt. A.E/పంచాయతీరాజ్ Dept/ 40,000/-PM అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14207]

బ్రాహ్మణ/ 25/5'3" / ఇంటర్ * 29/5'4"/ B.Sc *33/5'3"/ఇంటర్ *35/5'3"/B.Sc వధువులకు వరులు కావలెను. పురోహితులు కూడా సంప్ర : Ph: 7842635086 [HA-14207]

రెడ్డి/విడో/60y/ రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్ ఏ బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8125864267 [H-801526]

పద్మశాలి/విడో/ 51y/ డిగ్రీ/ప్రైవేట్ జాబ్/సొంత ఇల్లు/8 ఎకరాల ల్యాండ్ గల వధువుకి కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-801526]

రెడ్డి/49y/విడో/5'4"/V.Fair/Govt. Teacher/25 ఎకరాల మాగాణి/సొంత ఇల్లు & రెంట్స్/పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. ఇల్లరికం OK. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7093717220 [H-801526]

రెడ్డి/(కుల పట్టింపు లేదు)/30y/5'3"/పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను (ఆస్తి పట్టింపు లేదు) Photos whatsapp send me Ph: 9885492498 [H-801526]

కాపు/35y/కుల పట్టింపు లేదు/2ndమ్యారే/ Govt.ఎంప్లాయ్/70K PM/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8374802603 [H-801526]

కాపు/1st Marriage/28y/M.Tech/1L P/M/ 4 ఎ॥ ఫాంల్యాండ్ గల సాంప్రదాయ కుటుంబపు వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9985746131 [H-787790]

రెడ్డి/విడో/55Y/Fair / Hyd లో Own House (Rents)/Business 1) పాప U.S.A లో సెటిల్డ్/ ఏ భాదర బందీ లేని Well Settled అందమైన ఏకైక వధువుకు FC/ BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-787790]

రెడ్డి/లేట్ మ్యారేజ్/30Y/MBA/70K p/m కోట్ల ప్రాపర్టీ, రెంట్స్ గల ఏకైక వధువుకు వరుడు కావలెను ఫోన్: 6309344166 [H-787790]

SC మాల/23/5'5"/B.Tech (Civil) NIT, A.E.E/IES Cadre/70,000/- p/m గల అందమైన సాంప్రదాయ కుటుంబపు వధువుకు తగిన వరుడు కావలెను. (Software or Govt) Ph: 7095019114 [H-787790]

కాపు/డైవర్సీ /25Y / B.Tech / SWE/ 90,000/- P/m/Own House & Own Plots గల పిల్లలు లేని వధువుకు తగిన వరుడు కావలెను ఫోన్: 9840667754 [H-787790]

రెడ్డి/26y/5'5"/ M.Tech/ G. Employ/ 85K pm/ 15 Cr ప్రాపర్టీ. రెడ్డి/28y/5'4"/ MBBS/ MD/MS, 2 Lakhs pm, 30 Cr ప్రాపర్టీ కలిగిన వధువులకు వరులు కావలెను. Ph: 8019468462, 8897213126 [H-801478]

రెడ్డి/40y/5'4"/ Fair/ G. Employ/ Late Marriage/ 20 Acres Mango తోట, 15 Cr ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Job/ Business Ok. Ph: 7396608019, 8019484384 [H-801478]

కమ్మ/45y/5'5"/ MBA/ బిజినెస్/2 లక్షలు నెలకు, 20 Cr ప్రాపర్టీ కలిగిన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8019484384, 7396608019 [H-801478]

వైశ్య/53y/5'4"/ విడో/Own Restuarant/ 3 లక్షలు నెలకు, 40 Cr ప్రాపర్టీ కలిగిన వధువుకి వరుడు కావలెను. పిల్లలు ఉన్నా Ok, కుల ప్రసక్తిలేదు. Ph: 7396608019, 8019484384 [H-801478]

2వ వివాహము/Govt.Emp/ 3,00,000 (PM)/ కోట్ల ప్రాపర్టీ కలిగిన అమ్మాయికి అందమైన అబ్బాయి కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలున్నా OK. Any Profection సంప్ర : 9381696641 [HA-14216]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు / A:30, H:5'5"/Own Business Well settled గల అందమైన వధువుకి వరుడు కావలెను (illarikam) OK. Ph: 9849337176 [HA-14216]

SC మాల & క్రిస్టియన్/M.Tech/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM/ 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. 9676995093, 9515755529 [HA-14216]

SC మాదిగ & క్రిస్టియన్/ B.Tech/ C.Govt. Asst మేనేజర్/SBI/5'5" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. 9676995093, 9703978131 [HA-14216]

రెడ్డి/విడో/వయస్సు: 28, ఎత్తు : 5'4", చామన ఛాయ రంగు గల అందమైన వధువుకి వరుడు కావలెను. ఇల్లరికం అయినా పరవాలేదు, సొంత వ్యాపారము కలదు (కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు). Ph: 8143011223 [HA-14216]

FC/60yrs/5'4"/V.Fair/Pvt. టీచర్, పెన్షనర్ /సొంత ఇల్లు, రెంట్స్, 10 ఎకరాల వ్యవసాయ భూమి గల వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 7816050204 [HA-14216]

SC (Mala)/ 26yrs, 5'5"/LLM, Working in Law Firm Pvt. Only daughter, wheat colour, looking suitable Groom. Cont: 9848333840. Strictly No brokers please. [HA-14216]

Reddy/Bride/ 27/ 5'7"/ B.Tech (BITS) USA, Seeks Groom MS USA, Contact : Prabhakar Reddy, Ph: 9391198332 [H-801667]

★

SC. మాదిగ/B.Sc./M.L.T, ప్రైవేట్ జాబ్, 25,000/-PM ఎత్తు 5'3" 27 సం॥రాల అందమైన వధువుకు వరుడు కావలెను. Contact : 9949696031 [J-1257205]

రెడ్డి డాక్టర్/1990/ 5'-10" MD. (DVL)/డెర్మటాలజిస్ట్ / 15 Cr ప్రాపర్టీ/ పేరెంట్స్ Hydలో సెటిల్డ్ వధువుకు/ Hydలో వెల్ సెటిల్డ్ / 5'-11" పైన ఎత్తు గల రెడ్డి వరుడు కావలెను. సెల్: 9440461893. [K-1187377]

వేదికలు



2nd మ్యారేజ్ లకు మాత్రమే! అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయ బడును. నో రిజిస్ట్రేషన్ ఫీ. సంప్ర : 7013226716 [HA-14213]

మైత్రి రెడ్డి మ్యారేజ్‌బ్యూరో Only for Reddys No రిజిస్ట్రేషన్ Fee/ Only Settlement Full Local/ Abroad సంబంధాలు చూడబడును. Fast Settlement GS.REDDY. Ph: 8897213126, 8019468462 [H-801478]

కేవలం యాదవ / కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజా యాదవ్. www.gokulmarriage.com, HYD: 9440831748, GUNT: 9440759945, VSP: 9441735157. [HA-13041]

కమ్మ, కాపు, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, OC, BC, SC, ST, డాక్టర్, ఇంజినీర్, సాఫ్ట్‌వేర్, Govt. 1వ, 2వ, డైవర్సీ, విడోలకు ఫాస్ట్ సెటిల్‌మెంట్ కొరకు సంప్ర : 9247217621 [HA-14216]

పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారా! వ్యక్తిగతంగా పెళ్లి సంబంధాలు చూడాలా!! సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, అబ్రాడ్,VIP అన్ని కులాలకు Fast Settlement పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1995]

15లో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriagelines.com ✆ 98490 58673, వాట్సప్: 94401 57931, 94407 85888 [B-613]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 7702955854 [H-793580]

ఫ్రీ రిజిస్ట్రేషన్. అన్ని కులముల వారికి Govt/సాఫ్ట్‌వేర్/ గెజిటెడ్/MBBS/PG/ NRI/PVT/బిజినెస్/1వ/2వ/లేట్/ AP/ TS 15 సం॥ Exp. Ph: 9989140444 [HA-31363]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093016945 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14219]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14219]

Brahmin-Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14219]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093016945 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14219]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14219]

★

14/04/2024 బ్రాహ్మణ వధూ-వరుల స్వయంవరం (Online) Free Registration Bhavani Matrimony, Hyd. Ph: 9704656103/ (9533608887 - Whats app No.) [HA-683]

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt., Doctors, MNC Matches, Late & 2nd Matchesకై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-644]

★★

Kalyani Matrimony గౌడ, కాపు మరియు అన్ని కులాలవారి ఉన్నతమైన సాంప్రదాయబద్ధమైన పెండ్లి సంబంధాల కొరకు వెంటనే సంప్ర: Ph: 8500747535, 9533133969 kalyanimatrimony.in [H-801522]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: 1800/- for 4 Lines (Chennai + Bengaluru + Delhi + Mumbai) 450/- Extra Line
Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
* Color 25% Extra
హైదరాబాద్ : 99122 25453 | వరంగల్ : 99516 02872
మెదక్ : 99122 25456 | నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 | మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 | ఖమ్మం : 99516 02868

తెల్లవారుజామున లారీ విధ్వంసం

- ముందు వెళ్తున్న గేదెల లారీని ఢీకొట్టి.. డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సును ఢీకొన్న వైనం
- ఏడుగురి దుర్మరణం
- 25 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు.. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో ఘటన



నుజ్జునుజ్జయిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

సాక్షి, అమరావతి/కావలి: డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ లారీ విధ్వంసం సృష్టించింది. ముందు వెళ్తున్న ఓ గేదెల లోడు లారీని మితిమీరిన వేగంతో బలంగా కొట్టింది. ఆ తర్వాత అదుపు తప్పి రోడ్డు డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులోని నలుగురు ప్రయాణికులతోపాటు మూడు వాహనాల డ్రైవర్లు దుర్మరణం చెందారు. మరో 25 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి సమీపంలో చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగింది. హైదరాబాద్ నుంచి నాయుడుపేటకు గేదెల లోడుతో ఓ లారీ వెళ్తోంది. కావలి మండలం ముసునూరు టోల్‌ప్లాజా సమీపంలోకి వచ్చేసరికి వెనుక నుంచి మితిమీరిన వేగంతో ఐరన్ రీల్స్ లోడుతో వస్తున్న కంటైనర్ లారీ గేదెల లారీని ఢీకొట్టింది. దీంతో గేదెల లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన డ్రైవర్ దీపక్(29) లారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. గేదెల లారీని ఢీకొన్న తర్వాత ఐరన్ రీల్స్ లారీ అదుపు తప్పి రోడ్డు డివైడర్ మీదుగా అవతలి వైపునకు దూసుకెళ్లి చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్తున్న 'వేమూరి కావేరి'ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో నెల్లూరు జిల్లా రాపూరు మండలం పెనుబర్తికి చెందిన ఐరన్ రీల్స్ లారీ డ్రైవర్ సొంటి వేణు (22) మృతి చెందాడు. చెన్నైకి చెందిన బస్సు డ్రైవర్ మునుస్వామి తంబియార్ (35)తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న కృష్ణాజిల్లా నాగాయలంకకు చెందిన కొప్పాడి తంబిస్వామి (40) ఘటనా స్థలంలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హైదరాబాద్‌కు చెందిన వివాహిత అట్టల్ రూప(39), మరో ఇద్దరు చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు.

సై అంటే సై..

టీడీపీ, జనసేన నేతల మధ్య పొత్తు కుంపట్లు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నా టీడీపీ, జనసేన పార్టీల మధ్య సీట్ల సిగపట్లు ఏమాత్రం తగ్గడంలేదు. ఎవరికి వారు సై అంటే సై అంటూ కత్తులు నూరుతున్నారు. రెండు పార్టీల అధినేతలు పొత్తు కుదుర్చుకున్నా కింది స్థాయిలో నేతలు, కేడర్ మనసులు మాత్రం కలవడంలేదు. ముమ్ముందు కూడా కలిసి పనిచేసేందుకు కేడర్ సంసిద్ధంగాలేని పరిస్థితి కనిపిస్తోంది. దీంతో రాష్ట్రంలో చాలాచోట్ల రెండు పార్టీల నేతల మధ్య పొత్తు అస్సలు పొసగడంలేదు. పైగా.. కలిసి పనిచేస్తున్నట్లు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ఎప్పుడో ప్రకటించినా ఇప్పటివరకు ఒక్కడుగు కూడా వారిరువురూ ఆ దిశగా ముందుకు వేయలేదు. సీట్ల సర్దుబాటు నుంచి ఉమ్మడి మేనిఫెస్టో, ఉమ్మడి సభల వరకు అన్నీ ప్రకటనలకే పరిమితమయ్యాయి. కలిసి పనిచేయడానికి ఇద్దరు నేతలు ఆరాటపడుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఇరు పార్టీల నేతలు కత్తులు దూసుకుంటున్నారు. అలాగే, సీట్ల సర్దుబాటుపై కొన్నినెలలుగా చర్చలు జరగడమే తప్ప ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం వెల్లడించకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు.. తమకు 50కి పైగా సీట్లు కేటాయించాలని జనసేన కోరుతుండగా, 15 సీట్లు ఇవ్వడానికి కూడా బాబు సిద్ధంగాలేరు. ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తామని రెండునెలల క్రితం ప్రకటించినా ఇంతవరకూ ఆ ఊసేలేదు. అంతేకాక.. ఇద్దరు అధినేతలు కలిసి ఉమ్మడిగా సభలు నిర్వహిస్తారని ప్రకటించినా అదీ జరగలేదు. బాబు 'రా కదలిరా' సభలకు పవన్ వెళ్తారని ప్రచారం చేసినా ఆయన వెళ్లలేదు. సీట్ల సర్దుబాటు కుదరకపోవడంవల్లే ఏ నిర్ణయం తీసుకోలేక సతమతమవుతున్నారు.

సీఎం సీటుపైనా సిగపట్లు..

ఇలా మొత్తంగా రెండు పార్టీలు పొత్తు కుదుర్చుకున్నా కింది స్థాయిలో నేతలు, కేడర్ మనసులు మాత్రం కలవలేదు. ముమ్ముందు కూడా కలిసి పనిచేసేందుకు కేడర్ సంసిద్ధంగాలేని పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు.. సీఎం అభ్యర్థిత్వంపై సోషల్ మీడియాలో రెండు పార్టీలు కత్తులు నూరుకుంటున్నాయి. చంద్రబాబు సీఎం అభ్యర్థిత్వాన్ని పవన్‌కల్యాణ్ బలపరుస్తున్నా ఆ పార్టీ నేతలు, కేడర్ మాత్రం అంగీకరించడంలేదు. పైగా పవనే సీఎం అభ్యర్థని ప్రచారం చేస్తున్నాయి. దీనిపై టీడీపీ నేతలు మండిపడుతూ జనసేనకు అంత సీన్‌లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

జిల్లాలో నువ్వా నేనా?

ఇదిలా ఉంటే.. నియోజకవర్గాల్లో మాత్రం రెండు పార్టీల నేతలు సీటు తమదంటే తమదంటూ పోటీపడుతూ గొడవలకు దిగడంతో జిల్లాల్లో పరిస్థితి ఇంకా ఇబ్బందికరంగా మారింది. పలు నియోజకవర్గాల్లో ఆ రెండు పార్టీల నేతలు బలప్రదర్శనకు దిగుతూ నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్నారు.

రాజమండ్రి రూరల్‌లో రాజుకున్న విభేదాలు

ఇక తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ సీటు టీడీపీ, జనసేన నేతల మధ్య విభేదాలు రాజేసింది. అక్కడి నుంచి మళ్లీ తానే పోటీచేస్తానని సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెబుతుండగా సీటు తనదేనని జనసేన నేత కందుల దుర్గేశ్ తొడకొడుతున్నారు. ఇలా రెండు పార్టీల నేతలు ఇప్పటికే బహిరంగంగా గొడవలు పడే పరిస్థితి నెలకొంది. తాజాగా.. బుచ్చయ్య చౌదరి స్థానికంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో తన సీటును ఆపడానికి దుర్గేష్ ఎవరని ప్రశ్నించారు. దీనిపై దుర్గేశ్ వర్గం మండిపడుతూ ప్రతి విమర్శలు చేసింది.

తెనాలిపై మనోహర్, రాజా పట్టు..

ఇక తెనాలి సీటు కోసం జనసేన కీలకనేత నాదెండ్ల మనోహర్, టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజా పోటీపడుతుండడం రసవత్తరంగా మారింది. సీటు తనదేనని మనోహర్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేయగా, రాజా మాత్రం ఇంకా నిర్ణయం జరగలేదని చెబుతూ తానే పోటీచేస్తానని చెబుతున్నారు. రాజాకు సీటు ఇవ్వకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే రీతిలో రాజా అనుచరులు తొడలు కొడుతున్నారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ సీటు తమదేనని జనసేన నేతలు ప్రకటించుకోవడంతో అక్కడి టీడీపీనేత భూమా అఖిలప్రియ మండిపడుతున్నారు. అనంతపురం అర్బన్ సీటు కోసం రెండు పార్టీల నేతలు బహిరంగంగా విమర్శలు చేసుకుంటున్నారు. ధర్మవరం సీటుపైనా రెండు పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుపతి సీటుపైనా జనసేన నేతల వ్యాఖ్యలతో టీడీపీ నాయకులు చిర్రుబుర్రులాడుతున్నారు.

పిఠాపురంలో పోటాపోటీ..

- కాకినాడ జిల్లా పిఠాపురంలో టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన ఇన్‌చార్జి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మధ్య విభేదాలు ముదిరి పాకానపడ్డాయి. ఇటీవల జరిగిన రెండు పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో ఇద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఈ సీటు తనదేనని చెబుతూ ఒకసారి ఓడిపోయిన వారికి సీటు ఎలా ఇస్తారని వర్మను ఉద్దేశించి మాట్లాడారు. దీనికి ప్రతిగా పార్టీ అధినేతలే ఓడిపోయిన పరిస్థితి ఉందంటూ పవన్ విషయాన్ని వర్మ గుర్తుచేశారు. దీంతో గొడవ జరిగి ఇరు వర్గాలు కుర్చీలు విసురుకునే పరిస్థితి ఏర్పడింది.
- అలాగే, కాకినాడ రూరల్ సీటును జనసేన నేత పంతం నానాజీకి ఇస్తారనే ప్రచారంతో టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కారాలు నూరుతున్నారు. సీటు తనకు ఇవ్వకపోతే పార్టీకి రాజీనామా చేస్తానని ప్రకటించారు.
- అమలాపురం నియోజకవర్గంలో ఇరు పార్టీల నేతలు సీటు తమదంటే తమదని ప్రచారం చేసుకుంటున్నారు.
- రాజోలు సీటును పవన్ తమదేనని ప్రకటించినా అక్కడి టీడీపీ నేతలు మాత్రం ఇంకా ఆశలు పెట్టుకుని హడావుడి చేస్తున్నారు.
- ఇక ఉమ్మడి పశ్చిమ గోదావరిలో పోలవరం సీటు జనసేనకు ఇస్తున్నారనే ప్రచారంతో అక్కడి టీడీపీ నేతలు భగ్గుమంటున్నారు.
- నర్సాపురం సీటు జనసేనకు ఇస్తే ఊరుకునేది లేదని స్థానిక టీడీపీ నేతలు హెచ్చరిస్తున్నారు.
- అలాగే, కృష్ణా జిల్లాలోనూ రెండు, మూడు నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య గందరగోళం వాతావరణం నెలకొంది. విజయవాడ పశ్చిమ నుంచి తాను పోటీచేస్తున్నట్లు జనసేన నేత పోతిన మహేశ్ హడావుడి చేస్తుండగా టీడీపీ నేతలు జలీల్‌ఖాన్, బుద్ధా వెంకన్నలు అతనికి అంత సీన్‌లేదని ఎద్దేవా చేస్తున్నారు.

బాలికల ఆత్మహత్యలు.. ప్రభుత్వ హత్యలే

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

భువనగిరి క్రైం: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో ఇటీవల జరిగిన బాలికల ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. భువనగిరి పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌ను శనివారం బాధిత కుటుంబాలతో కలిసి ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. విద్యార్థినులు భవ్యశ్రీ, వైష్ణవిల మరణాలపై విచారణను వేగవంతం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో సైకాలజిస్టులను నియమించాలని సూచించారు. భువనగిరిలో విద్యార్థినులను తరలించే ఆటో డ్రైవర్ పాత్రను పోలీసులు నిగ్గుతేల్చాలన్నారు. ఈ ఘటనపై అసెంబ్లీలో ఇంతవరకు అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎవరూ మాట్లాడకపోవడం దారుణమని ప్రవీణ్ ఆవేదన వ్యక్తంచేశారు. పేద విద్యార్థినుల కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరికి అన్యాయం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కేసు విచారణలో జాప్యం జరుగుతుండటంతో ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వెంటనే మృతిచెందిన విద్యార్థినుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కసుకుంట్ల పాండు, రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు రాజు, జిల్లా మహిళా కన్వీనర్ కొమ్ము సరిత, జిల్లా కార్యదర్శి కొప్పు ప్రకాశ్, జిల్లా ఇన్‌చార్జ్ ఉప్పల జహంగీర్ పాల్గొన్నారు.



హాస్టల్ సిబ్బందిని విచారిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్

ఫుడ్ పాయిజన్‌తో ఇద్దరు వలస కార్మికుల మృతి

- మరొకరి పరిస్థితి విషమం
- పెద్దపల్లి జిల్లా ఇటుకబట్టీల్లో ఘటన

సాక్షి,పెద్దపల్లి: ఫుడ్ పాయిజన్‌తో ఇద్దరు వలస కార్మికులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన పెద్దపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపేటలోని చోటు చేసుకుంది. ఒడిశా నుంచి వలస వచ్చిన 35 మంది కార్మికులు ఇటుకబట్టీలో పనిచేస్తున్నారు. మంగళవారం సాయంత్రం మార్కెట్‌కు వెళ్లి చికెన్ కాళ్లు, తలకాయలు, కోడి చర్మం కొనుగోలు చేశారు. కార్మికులంతా బట్టీల వద్ద వంట చేసుకొని తిన్నారు. బుధవారం ఉదయం నుంచే కార్మికులకు ఫుడ్‌పాయిజన్‌తో వాంతులు, విరోచనాలు అయ్యాయి. అయితే బట్టీల నిర్వాహకులు విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో గురువారం కార్మికుల పరిస్థితి విషమించింది. వారిని బట్టీల నిర్వాహకులు హుటాహుటిన కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శనివారం చికిత్స పొందుతున్న వారిలో చంద్రశేఖర్ భరికా (54), లలిత(26) మృతి చెందారు. 13 మందిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా, 12 మంది ఆరోగ్యం కుదుటపడింది. ఒకరి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి తరలించారు. స్వల్ప అస్వస్థతకు లోనైన 8మంది కూలీలు శుక్రవారం పెద్దపల్లి ఆస్పత్రిలో చేరగా, వారిలో నలుగురు డిశ్చార్జ్ కాగా, మరో నలుగురు చికిత్స పొందుతున్నారు. కార్మికుల మృతదేహాలకు కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి వారి స్వస్థలాలకు తరలించారు. విషయం తెలుసుకున్న బసంత్‌నగర్ ఎస్ఐ వెంకటేష్, పెద్దపల్లి తహసీల్దార్ రాజ్‌కుమార్ ఘటనా స్థలికి వెళ్లి విచారణ చేపట్టారు.



వలసకూలీ లలిత మృతదేహం

స్పీకర్ పదవిని తిరస్కరించా..

కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: తనను శాసన సభాపతిని చేస్తామన్న ప్రతిపాదనను నిరాకరించానని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చెప్పారు. ఆయన శనివారం అసెంబ్లీ లాబీల్లో విలేకరులతో మాట్లాడుతూ కేబినెట్ విస్తరణలో తనకు మంత్రి పదవి లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ మూర్ఖంగా వ్యవహరించారని, రేషన్ బియ్యం సరఫరాలో, ధాన్యం సేకరణలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

క్లుప్తంగా...

మరిన్ని ఆధారాల సేకరణలో ఏసీబీ

శివ నవీన్‌ను కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో పిటిషన్

సాక్షి, హైదరాబాద్: హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగం మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తుల వ్యవహారంలో మరిన్ని ఆధారాల సేకరణపై ఏసీబీ దృష్టి పెట్టింది. ఎనిమిది రోజుల కస్టడీలో శివబాలకృష్ణ నుంచి సేకరించిన కొత్త అంశాలకు సంబంధించి పక్కా ఆధారాలు సేకరించడంలో ఏసీబీ అధికారులు నిమగ్నమైనట్టు తెలిసింది. మరోవైపు శివబాలకృష్ణకు బినామీగా ఉంటూ పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టడంలో కీలకంగా ఉన్న శివబాలకృష్ణ సోదరుడు శివ నవీన్‌ను సైతం ఏసీబీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శివనవీన్‌ను సైతం కస్టడీకి తీసుకుంటే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే ఏసీబీ కోర్టులో శివ నవీన్ కస్టడీకోసం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. శివబాలకృష్ణ తన కన్ఫెషన్ రిపోర్టులో పేర్కొన్న మేరకు నాటి పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్‌ను విచారించేందుకు ఏసీబీ అధికారులు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు సమాచారం.

132 మంది తహసీల్దార్లకు స్థానచలనం

మరో 32 మంది ఎస్‌డీసీలు, డీసీలకు కొత్త పోస్టింగులు

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ల ప్రతిపాదనలకు అనుగుణంగా పలు తహసీల్దార్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. అలాగే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు (ఎస్‌డీసీ), డిప్యూటీ కలెక్టర్లు (డీసీ) పలువురికి పోస్టింగులు, మరికొందరికి స్థానచలనం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లకు కొత్తగా పోస్టింగులు, బదిలీలు చేపట్టగా.. 132 మంది తహసీల్దార్లకు బదిలీలు పూర్తి చేసింది. మల్టీ జోన్-1లో 84 మంది తహసీల్దార్లకు స్థానచలనం కలగగా, మల్టీజోన్-2 పరిధిలో 48 మంది తహసీల్దార్లు కొత్త స్థానాలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ శనివారం ఉత్తర్వులిచ్చారు.

సింగరేణి పీఆర్వో శ్రీకాంత్‌కు జర్నలిజంలో డాక్టరేట్



సాక్షి, హైదరాబాద్: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రజాసంబంధాల అధికారి శ్రీరాముల శ్రీకాంత్‌కు నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. 'రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్- ఏ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్'అన్న అంశంపై ఇష్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో శ్రీకాంత్ పరిశోధన చేశారు. సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో సోషల్ మీడియా బలమైనపాత్ర పోషిస్తోందని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలోనూ సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందన్న విషయాన్ని పరిశోధన పత్రంలో సమర్పించారు.

'వీఆర్‌ఏ'లపై ఐదుగురు సభ్యులతో కమిటీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రప్రభుత్వం వీఆర్‌ఏలకు సంబంధించిన అంశాలపై అధ్యయనానికి ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో సభ్యులుగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ఆయన నియమించిన అధికారి, జీఏడీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఉంటారు. సీసీఎల్‌ఏ కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. వీఆర్‌ఏల అంశంపై త్వరగా సిఫార్సులు ఇవ్వాలని ఈ కమిటీకి ప్రభుత్వం సూచించింది. శనివారం ఈ మేరకు రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీచేశారు.

విశాఖ-హైదరాబాద్‌కు ఎయిర్ ఇండియా కొత్త సర్వీస్

గోపాలపట్నం (విశాఖ పశ్చిమ): విశాఖ నుంచి హైదరాబాద్‌కు కొత్త సర్వీస్‌ను శనివారం విశాఖ విమానాశ్రయంలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ రాజారెడ్డి ప్రారంభించారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థ ఈ సర్వీస్‌ను నడుపుతోంది. ఇది ప్రతీ మంగళ, గురు, శని, ఆదివారాల్లో ఉంటుందని పేర్కొన్నారు. రాత్రి 7.05 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి 8 గంటల ప్రాంతంలో హైదరాబాద్‌కు చేరుకుంటుంది.

వీఏఎస్, టీపీబీవో పరీక్షల తుది 'కీ' విడుదల

సాక్షి, హైదరాబాద్: పశు సంవర్ధక శాఖ పరిధిలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్(వీఏఎస్), పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్(టీపీబీవో) ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన అర్హత పరీక్షల తుది 'కీ'ని శనివారం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) విడుదల చేసింది. అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లతోపాటు తుది 'కీ'ని వెబ్‌సైట్‌లో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి సంబంధించి ఎలాంటి అభ్యంతరాలను ఇకపై పరిగణించబోమని స్పష్టం చేశారు.



'ఆమె'కు అవకాశమిస్తే.. సైన్స్‌కు ఆకాశమే హద్దు

మహిళలు ఎంత ముందుకెళ్తున్నా 'సైన్స్'లో వెనుకబాటు..

(రమేష్ గోగికారి)

'ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం' అంటూ ఎన్నో ఉపోద్ఘాతాలు.. రిజర్వేషన్ల కోసం పోరాటాలు.. ఎంతో కొంత మార్పు.. అయినా ఏదో వెలితి. కొన్ని రంగాలకే, ఓ స్థాయి వరకే మహిళలు పరిమితమవుతున్న పరిస్థితి. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో, పరిశోధనల్లో వారు చాలా తక్కువ. మరి మహిళల మేధాశక్తి ఏమైనా తక్కువా? పురుషులతో సమానంగానే కాదు.. ఒకింత ఎక్కువే చేసి చూపగలమని నిరూపించిన మేరీ క్యూరీ వంటి శాస్త్రవేత్తలు ఎందరో. మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉన్నప్పుడే ఇంత సాంకేతికత, అభివృద్ధి జరుగుతుంటే.. 'ఆమె' తోడుంటే ఇంకెంత గొప్ప ఆవిష్కరణలు వస్తాయో, మరెంత అభివృద్ధి సాధ్యమో. చేయాల్సిందల్లా.. 'ఆమె'కు అవకాశమివ్వడమే.

రెండేళ్లపాటు ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ మొదలు.. భవిష్యత్తుపై భయం రేపుతున్న వాతావరణ మార్పుల (క్లైమేట్ చేంజ్) వరకు ఎన్నో సవాళ్లు. వాటిని ఎదుర్కొనే మార్గాలు, పరిష్కారాలను చూపగలిగేది సైన్స్ అండ్ టెక్నాలజీ. ప్రస్తుతం అత్యుత్తమ నైపుణ్యమున్న పరిశోధకుల కొరత ఈ రంగాలను వెంటాడుతోంది. ఇలాంటి సమయంలో ఆదుకోగలిగినది మహిళా శక్తే. ఇన్నాళ్లూ బాలికలు, మహిళలకు విద్యలో, అభిరుచికి తగిన రంగాల్లో సరైన అవకాశాలు అందక.. వారిలోని సామర్థ్యం వృథాగా పోతోంది. వారికి తగిన అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తే.. ఆకాశమే హద్దుగా వినూత్నమైన, విభిన్నమైన, అత్యాధునిక ఆలోచనలు, సాంకేతికతలను సృష్టించడం, అభివృద్ధి చేయడం వీలవుతుందనేది నిపుణుల మాట. ఇందుకోసం విద్యా రంగంలో బాలికలకు సమాన అవకాశాలు దక్కేలా చూడాలని.. శాస్త్ర, సాంకేతిక, పరిశోధన రంగాల్లో వారి సామర్థ్యాన్ని వెలికితీసేలా చర్యలు చేపట్టాలని వారు సూచిస్తున్నారు.

మేరీ క్యూరీకి నివాళిగా..: శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, తగిన ప్రోత్సాహం కోసం 'మహిళలకు సైన్స్ కావాలి.. సైన్స్‌కు మహిళలు కావాలి' అని 'ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక విభాగం (యునెస్కో)' నినాదం ఇచ్చింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త మేరీ క్యూరీ జయంతి అయిన ఫిబ్రవరి 11వ తేదీని 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ విమెన్ అండ్ గర్ల్స్ ఇన్ సైన్స్'గా నిర్వహించాలని 2015లో నిర్ణయించింది. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

'స్టెమ్' రంగాల్లో ప్రోత్సాహం అవసరం: దశాబ్దాల ఎదురుచూపుల తర్వాత మన పార్లమెంటు 'మహిళా రిజర్వేషన్ల బిల్లు'ను ఆమోదించింది. అది చట్టరూపమూ దాల్చింది. 'నారీ శక్తి' అంటూ కేంద్ర ప్రభుత్వం రిపబ్లిక్ డే రోజున త్రివిధ దళాల్లో మహిళాశక్తిని చాటింది. ఈ 'నారీ శక్తి' మరింత విస్తృతమై 'స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడికల్)' రంగాల్లో సత్తా చాటితే.. దేశ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది.

'నోబెల్'కే ఘనతనిచ్చిన మేరీ క్యూరీ



ఆధునిక ఫిజిక్స్ రూపునిచ్చిన శాస్త్రవేత్తల్లో మేరీ క్యూరీ ఒకరు. రెండు వేర్వేరు రంగాల్లో నోబెల్ పొందిన ఏకైక శాస్త్రవేత్త ఆమె. రేడియో ధార్మిక మూలకాలైన రేడియం, పోలోనియంలను క్యూరీ గుర్తించారు. ఆ రేడియం పేరు మీదుగానే రేడియేషన్ పదం పుట్టింది. ఈ పరిశోధనకుగాను 1903లో 'ఫిజిక్స్ నోబెల్' అందుకున్నారు. తర్వాత కెమిస్ట్రీలో పరిశోధనకు 1911లో 'కెమిస్ట్రీ నోబెల్' పొందారు. తన పరిశోధనల సమయంలో క్యూరీ ఎంతగా రేడియేషన్‌కు గురయ్యారంటే..ఆమె రాసిన నోట్ పుస్తకాల నుంచి ఇప్పటికీ రేడియేషన్ వెలువడుతోంది.

అణుశక్తికి మార్గం చూపిన చీన్ షుంగ్ వు



చైనాలో పుట్టినా అమెరికాలో స్థిరపడి అణుశక్తికి బాటలు వేసిన శాస్త్రవేత్త చీన్ షుంగ్ వు. అణుబాంబుల తయారీ కోసం 'మాన్‌హట్టన్ ప్రాజెక్టు'లో ఆమె కీలకపాత్ర పోషించారు. రసాయనిక ప్రక్రియల ద్వారా యురేనియం ఉత్పత్తి చేసే విధానాన్ని ఆవిష్కరించారు.

కంప్యూటర్‌కు 'భాష' నేర్పిన గ్రేస్ హోపర్



తొలి ఎలక్ట్రానిక్-డిజిటల్ కంప్యూటర్ 'యూనివాక్'ను రూపొందించిన బృందంలో కీలక పాత్ర పోషించింది అమెరికన్ శాస్త్రవేత్త గ్రేస్ హోపర్. 'బైనరీ' భాషలోకి మార్చే తొలి కంపైలర్ ప్రోగ్రామ్‌ను రూపొందించినది ఆమెనే. 'కోబాల్' ప్రోగ్రామ్ రూపకల్పనలోనూ ఈమెది కీలకపాత్రే.

ప్రపంచగతిని మార్చిన మహిళా శాస్త్రవేత్తలు మరెందరో...

- 1910వ దశాబ్దంలోనే కుష్టు రోగానికి చికిత్సను కనుగొన్న అలైస్ అగస్టా బాల్..
- సూర్యుడు సహా విశ్వంలోని నక్షత్రాలన్నీ ఎక్కువభాగం హైడ్రోజన్, హీలియంతోనే నిండి ఉన్నాయని తొలిగా ప్రతిపాదించిన బ్రిటీష్-అమెరికన్ అంతరిక్ష శాస్త్రవేత్త సెసిలియా పేన్ గాపోష్కిన్..
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసా తమ ప్రయోగాల్లో కంప్యూటర్లను వినియోగించడానికి ముందు.. స్పేస్ ప్రయోగాల సమయాన్ని, వాటి ప్రయాణతీరును కచ్చితంగా గణించి చెప్పిన 'హ్యూమన్ కంప్యూటర్' కేథరిన్ జాన్సన్..
- ఇన్సూలిన్, పెన్సిలిన్, విటమిన్ బీ12 వంటి బయోరసాయనాల అణు నిర్మాణాన్ని ఎక్స్-రే క్రిస్టలోగ్రఫీ సాయంతో గుర్తించే విధానాన్ని అభివృద్ధి చేసిన డొరోతీ హాడ్కిన్ (ఇన్సూలిన్ వంటి బయో మాలిక్యూల్స్‌ను కృత్రిమంగా తయారు చేయడానికి ఈ విధానం తోడ్పడింది).

మన దేశం నుంచీ ఎందరో..

- మొక్కల కణాల్లో శక్తి ఉత్పాదనకు కీలకమైన 'సైటోక్రోమ్ సీ' అనే ఎంజైమ్‌ను గుర్తించిన మధ్యప్రదేశ్ శాస్త్రవేత్త కమలా సాహోనీ
- కేన్సర్‌ను నిరోధించే 'వింకా ఆల్కలాయిడ్స్', మలేరియా చికిత్స కోసం వాడే ఔషధాలపై పరిశోధన చేసిన రసాయన శాస్త్రవేత్త అసిమా చటర్జీ (పశ్చిమబెంగాల్)..
- మైక్రోవేవ్ పరికరాలపై పరిశోధన చేసి, మన దేశంలో తొలి మైక్రోవేవ్ రీసెర్చ్ ల్యాబ్ నెలకొల్పిన శాస్త్రవేత్త రాజేశ్వరి చటర్జీ (కర్ణాటక)..

ఇటీవలి కాలాన్ని చూస్తే..

- కోవిడ్ వైరస్ ధాటిని ముందే గుర్తించి హెచ్చరించిన భారత శాస్త్రవేత్త, డబ్ల్యూహెచ్‌ఓ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యా స్వామినాథన్..
- పుణె వైరాలజీ ల్యాబ్‌లో కోవిడ్ వైరస్‌ను ఐసోలేట్ చేసి..కోవ్యాక్సిన్ రూపకల్పనకు మార్గం వేసిన ల్యాబ్ డైరెక్టర్ ప్రియా అబ్రహం..
- అగ్ని-4,5 క్షిపణుల రూపకల్పన ప్రాజెక్టుకు హెడ్‌గా వ్యవహరించిన శాస్త్రవేత్త టెస్సీ థామస్.. ఇలా ఎందరో మహిళా శాస్త్రవేత్తలు ఈ రంగంలో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులలో మహిళల శాతం: **33.3%**	చూడటానికి ఈ శాతం ఓ మోస్తరుగానే ఉన్నా.. కొన్ని విభాగాల్లోనే మహిళలకు అవకాశాలు అందుతున్నాయి.
మహిళా పరిశోధకులకు సమాన అవకాశాలిస్తున్న దేశాలు: **30**	చాలా దేశాల్లో మహిళా పరిశోధకుల సంఖ్య అతి తక్కువ. కీలక పరిశోధనలు చేసే అవకాశం, నిధుల వంటి అంశాల్లో వివక్ష ఎదురవుతోంది.
'స్టెమ్' విభాగాల్లోని విద్యార్థుల్లో మహిళలు: **35%**	మెడికల్, కొంతవరకు టెక్నాలజీ రంగంలోనే మహిళలు ఎక్కువ. తల్లిదండ్రులు, ఫ్యాకల్టీ ఈ రంగాల దిశగా బాలికలను ప్రోత్సహిస్తున్నారు.
ఇప్పటివరకు నోబెల్ పొందిన మహిళలు: **22 మంది**	పరిశోధన రంగంలో మహిళల భాగస్వామ్యం పెరిగినా.. ఉన్నతస్థాయి పోస్టులు, పరిశోధక బృందాలకు నేతృత్వం వహించే అవకాశాలు తక్కువ. దీనితో మంచి ప్రతిభ ఉన్నా అవార్డులకు, గుర్తింపునకు నోచుకోవడం లేదు.

UN WOMEN (యునెస్కో గణాంకాల ప్రకారం..)

ఈ తీరు సమాజానికి నష్టం



మహిళలకు సైన్స్‌లో తగిన అవకాశాలొస్తే అద్భుతాలు సృష్టించగలరు. కానీ సమాజంలో మహిళలను డాక్టర్లు, టీచర్లు వంటి కొన్ని రంగాలవైపే మళ్లిస్తున్నారు. వినూత్న ఆలోచనలను, ఆవిష్కరణలను, అభివృద్ధి చెందే అవకాశాలను సమాజం కోల్పోతోంది. బాలికల్లో స్కూల్ స్థాయి నుంచే సైన్స్ పట్ల ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తున్నాం.
- మర్లిన్ మనాస్, ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపాల్

తగిన ప్రోత్సాహం కావాలి



నాకు సైన్స్, మేథమేటిక్స్ అంటే చాలా ఇష్టం. ఈ సబ్జెక్టుల్లో అన్ని అంశాలను ఆకళింపు చేసుకుని చదువుతున్నా.. భవిష్యత్తులో పరిశోధనలు చేసి, సమాజానికి పనికొచ్చే ఆవిష్కరణలు చేయాలని ఉంది. తగిన ప్రోత్సాహం అందిస్తే సాధిస్తానన్న నమ్మకముంది.
- కేవన్ శ్రీచరణి, ఇంటర్ ఫస్టియర్, మొయినాబాద్

నేడు (ఫిబ్రవరి 11న) 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ విమెన్ అండ్ గర్ల్స్ ఇన్ సైన్స్' సందర్భంగా..

సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు మార్గాలు రూపొందించాలి

హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌కోషి, జస్టిస్ కె.లక్ష్మణ్



కార్యక్రమానికి హాజరైన జస్టిస్ శ్యామ్ కోషి, జస్టిస్ లక్ష్మణ్

సాక్షి, హైదరాబాద్: సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మార్గాలను రూపొందించాల్సిన అవసరం ఉందని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌కోషి, జస్టిస్ కె.లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాలపై చర్చించేందుకు హైదరాబాద్ అనువైన ప్రదేశమన్నారు. రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీలో సైబర్ నేరాలపై వర్క్‌షాప్‌ను జస్టిస్ శ్యామ్ కోషి, జస్టిస్ లక్ష్మణ్ ప్రారంభించారు. అనంతరం వీరు మాట్లాడుతూ..అట్టడుగు వర్గాల ప్రజలకు సైబర్ నేరాలపై వారిని అప్రమత్తం చేయాల్సి ఉందన్నారు. లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో జరగాలని కేంద్రం కోరుకుంటోందని, తద్వారా అవినీతికి చెక్ పెట్టే చర్యలు చేపడుతోందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. వెంకట జ్యోతిర్మయి, జస్టిస్ అతుల్ శ్రీధరన్, జస్టిస్ నిర్మల్ కుమార్, జస్టిస్ శక్తివేల్, జస్టిస్ అనూప్ చిట్కారా, జస్టిస్ రవినాథ్ తిలహరి, జస్టిస్ స్వర్ణకాంత శర్మతో పాటు జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ మంగరి రాజేందర్ పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీ అవగాహన స్ట్రీట్ ప్లే పోటీలు

ఈనెల 25 వరకు ఎంట్రీలకు కేంద్ర హోంశాఖ ఆహ్వానం

సాక్షి, హైదరాబాద్: సైబర్ నేరాల కట్టడికి అవగాహననే అస్త్రంగా ప్రయోగించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇండియన్ సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ఆధ్వర్యంలో సైబర్ సేఫ్ ఇండియా అన్న ఇతివృత్తంతో సైబర్ క్రైం అవగాహన స్ట్రీట్‌ప్లే పోటీలను నిర్వహిస్తోంది. ఆసక్తి ఉన్న వారి నుంచి ఎంట్రీలు ఆహ్వానిస్తోంది. ఎంట్రీలు పంపేందుకు ఫిబ్రవరి 25 చివరి తేదీ అని అధికారులు తెలిపారు. https:// www. mygov. in/ task/ cyber& awareness& street& play& contest/ లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైం జాబ్స్ పేరిట సైబర్ మోసాలు, అనధికారిక లోన్‌యాప్స్ మోసాలు, సెక్స్‌టార్షన్, పార్సిల్ స్కాం, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టం ఆధారిత మోసాలు, చిన్నారులు, మహిళలపై సైబర్ వేధింపులు అనే అంశాలపై 15 నిమిషాలకు మించకుండా స్ట్రీట్ ప్లేను తీసి అప్‌లోడ్ చేయాలని సూచించారు.

ఏపీలో పొత్తులపై త్వరలోనే స్పష్టత

పెద్ద కుటుంబం ఉండాలన్నదే మా విధానం

- కొన్ని ఘటనల్లో, రాష్ట్రాల్లో పరిస్థితుల వల్లో మిత్రపక్ష పార్టీలు బయటకు వెళ్తాయి
- ఏ పార్టీనీ ఎన్డీఏలోంచి గెంటేయలేదు
- ఎకనామిక్స్ టైమ్స్ సమ్మిట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా



సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులపై మరికొన్ని రోజుల్లో స్పష్టత వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. పొత్తులపై కొద్ది రోజులు వేచి చూడాలని అన్నారు. ఎకనామిక్స్ టైమ్స్ ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 'దక్షిణాదిలో టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోదీ సహా మీతో చర్చలు జరిపారు. ఏపీలో ఎన్డీఏ విస్తరణ జరుగుతోందా'అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'కూటమిలు, ప్రభుత్వాల ఏర్పాటు వేదికలపై జరగవు. సరైన సమయం రావాలి. కొద్ది రోజుల్లోనే దీనిపై స్పష్టత వస్తుంది'అని చెప్పారు. అకాలీదళ్‌ని కలుపుకొనే విషయంపై చర్చలు సాగుతున్నాయని, ఇంకా నిర్ణయం జరగలేదని తెలిపారు. బీజేపీ సిద్ధాంతాలు, ఎజెండాలపై ఓ స్థిరాభిప్రాయంతో నిలకడగా ఉందని, దీనికి అనుగుణమైన కొందరు మిత్రులు వస్తారు, మరికొందరు బయటకు వెళతారని అన్నారు. కొన్ని సంఘటనల కారణంగానో లేక రాష్ట్రాల్లోని ప్రత్యేక రాజకీయ పరిస్థితుల దృష్ట్యానో మిత్రపక్ష పార్టీలు బయటకు వెళ్తాయన్నారు. ఇంతవరకు ఏ పార్టీనీ బీజేపీ ఎన్డీఏలోంచి బయటకు గెంటియ్యలేదని స్పష్టం చేశారు. ప్రతి సందర్భంలోనూ బీజేపీ కూటమి ధర్మాన్ని పాటించిందని అన్నారు. చాలా చోట్ల మహా కూటమిలు కట్టి విజయం సాధించాక కూడా చిన్న కూటమిల నుంచి ముఖ్యమంత్రులను చేశామని చెప్పారు. కొన్ని చోట్ల పార్టీ పూర్తి సంఖ్యలో సీట్లు గెలిచినా, మిత్రపక్షాలకు సముచితమైన స్థానం కల్పించామన్నారు. ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోయేందుకే ప్రయత్నించామని తెలిపారు. కుటుంబ పరంగా ఫ్యామిలీ ప్లానింగ్ బావుంటుంది కానీ, రాజకీయంగా ఎంత పెద్ద కుటుంబం ఉంటే అంత మంచిదని తాము నమ్ముతున్నామని, పెద్ద కుటుంబం ఉండేందుకు ప్రయత్నం చేస్తామని, అందులోకి అందరినీ స్వాగతిస్తామని అమిత్ షా వివరించారు. పొత్తులపై పార్టీ రాజనీతి ఎలా ఉంటుందన్న ప్రశ్నకు స్పందిస్తూ.. 'జనసంఘ్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు మా మౌలిక సిద్ధాంతం ఒక్కటే. ఇందులో ఎలాంటి మార్పు లేదు. ఒకవేళ భవిష్యత్తులో మా సిద్ధాంతంలో మార్పులు వస్తే దానికి సరిపోయే వాళ్లు మాత్రమే మాతో వస్తారు, వారందరినీ స్వాగతిస్తాం'అని అమిత్ షా స్పష్టం చేశారు.

'నారాయణ'లో వడ్డీ దుకాణం!

టీడీపీ ఎన్నికల ఫండ్ కోసం నగదు వసూళ్లు

- రూ.5 వడ్డీకి ప్రకాశం, నెల్లూరు జిల్లాల వారితో వ్యాపారం
- 4 రోజుల్లోనే రూ.650 కోట్లు వసూలు
- ఆ నగదును రహస్య ప్రాంతంలో దాచిన వైనం
- అక్కడి నుంచి జిల్లాలకు తరలింపు!
- చంద్రబాబుకు బినామీగా నారాయణ
- నారాయణ కాలేజీలో డ్రగ్స్ విక్రయిస్తున్నట్లూ ఆరోపణలు
- అదే సమాచారంతో శుక్రవారం కళాశాలలో డ్రగ్స్ కంట్రోల్ అధికారుల సోదాలు



కాలేజీలోకి వెళుతున్న వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, ఆయన ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన నారాయణ విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణ డబ్బు వసూళ్ల వ్యహారం వెలుగులోకి వచ్చింది. వడ్డీ ఆశ చూపించి రాబోయే ఎన్నికల కోసం నెల్లూరు, ప్రకాశం జిల్లాల వ్యాపారుల నుంచి వందల కోట్లు వసూలు చేసిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. నారాయణకు చెందిన నెల్లూరులోని నారాయణ వైద్య కళాశాల కేంద్రంగా ఈ వసూళ్లు జరిగాయి. దీనికోసం ఈ కాలేజీలో వారం క్రితం 4 కౌంటర్లు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా రూ.650 కోట్లు వసూలు చేసి, రహస్య ప్రదేశానికి తరలించినట్లు సమాచారం.

రూ.5 వడ్డీకి ..

విద్యా సంస్థల అధినేత అయిన నారాయణకు మార్వాడీలు, వ్యాపారులతో మంచి సంబంధాలు ఉన్నాయి. విద్యా సంస్థల కోసం వ్యాపారులతో తరచూ లావాదేవీలు నిర్వహించేవారు. దీంతో గత ఎన్నికల్లోనూ ఇలాగే రూ.2 వడ్డీకి రూ.400 కోట్లు వసూలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఈసారి 2 రూపాయల వడ్డీకి వ్యాపారులు ముందుకు రాకపోవడంతో ఐదు రూపాయలకు పెంచారు. ఈమేరకు ప్రకాశం, నెల్లూరు జిల్లాల వ్యాపారులు, మార్వాడీలకు సమాచారమిచ్చారు. వడ్డీ పెరగడంతో అనేక మంది వ్యాపారులు, మార్వాడీలు క్యూ కట్టారు. ఇలా నాలుగు రోజుల్లోనే రూ.650 కోట్లు సేకరించినట్లు సమాచారం. వ్యాపారులే కాకుండా, నారాయణ సంస్థలో పనిచేసే ఉద్యోగుల నుంచి కూడా నగదు సేకరించారు. ఈ సొమ్ముకు ఆధారాలు ఉండకూడదన్న ఉద్దేశంతో ఎవరికీ రశీదులు ఇవ్వలేదు. అందుకు బదులుగా టోకెన్ల ద్వారా లావాదేవీలు నిర్వహించారు. వ్యాపారులు నగదు చెల్లించగానే టోకెన్లు ఇచ్చారు. వడ్డీ కావాల్సిన వారికి ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తామని, లేదంటే ఏడాది తర్వాత అసలు, వడ్డీ కలిపి ఇస్తామని వ్యాపారులకు చెప్పారు. నారాయణ కళాశాలలో వడ్డీ వ్యాపారం బయటకు పొక్కడంతో దుకాణాలు మూయించేశారు. నగదును రహస్య ప్రాంతంతో దాచేశారు. అక్కడి నుంచి పార్టీ అధినేత సూచనల మేరకు అభ్యర్థులకు చేరవేస్తారు.

నారాయణ ఇష్టారాజ్యం

చంద్రబాబుతో అత్యంత సన్నిహిత సబంధాలు కలిగి, ఆయన బినామీగా ఉన్న నారాయణ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందే చంద్రబాబు ఆర్థిక వ్యవహారాలు చూసుకునేవారు. ప్రతి ఎన్నికల సమయంలో తన విద్యా సంస్థల నుంచే డబ్బు సేకరించి చంద్రబాబుకు పంపుతుంటారు. అంతే కాదు తన విద్యా సంస్థల ఉద్యోగుల ద్వారానే సర్వేలు చేయించేవారు. 2014లో చంద్రబాబు సీఎం కాగానే నారాయణకు ఎమ్మెల్సీ కట్టబెట్టి ఏకంగా మంత్రిని చేశారు. చంద్రబాబు కేబినెట్‌లో కీలక మంత్రిగా ఉంటూ ఆయన బినామీగా నారాయణ రాజధాని భూసేకరణ నుంచి అన్నింటా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడిన విషయం తెలిసిందే. నారాయణ విద్యా సంస్థల్లోనూ విద్యార్థులపై అమానుష ఘటనలు పలుమార్లు వెలుగుచూశాయి. విద్యార్థుల బలవన్మరణాలకూ దారి తీశాయి. ఇటీవలి కాలంలో నారాయణ వైద్య కళాశాలలో డ్రగ్స్ కూడా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. రెండేళ్ల క్రితం ఓ వైద్యుడు మత్తు ఇంజక్షన్ చేసుకొని మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవలి కాలంలో విద్యార్థులు అనేక మంది మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని తల్లిదండ్రుల నుంచి పలు ఫిర్యాదులు వచ్చాయి. కళాశాలలో నిషేధిత మందుల విక్రయాలు జరుగుతున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు పోలీసుల సహాయంతో నారాయణ వైద్య కళాశాలలో సోదాలు చేశారు.

సైబర్ క్రైం చట్టాలను పటిష్టపర్చాలి

ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక మహాసభలో వక్తలు



ట్రోల్'పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు, రచయితలు

ఖమ్మంగాంధీచౌక్: మహిళలపై జరుగుతున్న ట్రోలింగ్‌ను అరికట్టాలంటే సైబర్ క్రైం చట్టాలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరముందని పలువురు రచయిత్రులు పేర్కొన్నారు. ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక (ప్రరవే) ఏడో మహాసభలు శనివారం ఖమ్మంలో ప్రారంభమయ్యాయి. 'మహిళలపై ట్రోలింగ్'ప్రధానాంశంగా ప్రరవే జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ మహాసభల్లో ప్రధాన కార్యదర్శి కేఎన్.మల్లీశ్వరి సభ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా 15 మంది రచయిత్రుల రచనలతో రూపొందించిన 'ట్రోల్'పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్త్రీవాద రచయిత్రులు ఓల్గా, ప్రతిమ, తిరునగరి దేవకీరాణి, భూమిక సత్యవతి తదితరులు మాట్లాడుతూ...సమాజంలో పితృస్వామ్య భావజాలమే మహిళలపై ట్రోలింగ్స్‌కు కారణమన్నారు. వ్యక్తిత్వ హననం కూడా పెరిగిపోయిందని దీంతో ఆత్మహత్యలు కూడా చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలతోపాటు సాహిత్యకారులు, రచయిత్రులు, జర్నలిస్టులు, మేధావులపై కూడా దాడులు జరుగుతున్నాయన్నారు. సమాజంలో ట్రోలింగ్స్‌ను ఎదుర్కొనేతత్వం పెరగాల్సి ఉందని 'ట్రోల్'వంటి రచనలు ఎదురించే స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సమావేశంలో రచయిత్రి కాత్యాయనీ విద్మహే, సీనియర్ పాత్రికేయుడు జీఎస్ రామ్మోహన్‌తోపాటు తెలుగు రచయితలు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.